ಶ್ರೀ ಪುಲ್ಲಕವಿ ವಿರಚಿತ

ಶ್ರೀಶೈಲ ಪಂಡಿತಾರಾಧ್ಯ ಚರಿತ್ರಮು

ಪ್ರಕಾಶಕರು :
ಶ್ರೀ ಜ. ನಿ. ಪುಸ್ತಕ ಭಂಡಾರ
ನಂ. ೪೯, ಹೆಚ್. ಬಿ. ಸಮಾಜ ರೋಡ್
ಬೆಂಗಳೂರು-೪

25.5.1970.

శ్రీమత్ఫుల్లకవి ప్రణీతంబైన

శ్రీశైల పండితారాధ్య చరిత్రము

ಪ್ರಕಾಶಕರು:
ಶ್ರೀ ಜ. ನಿ. ಪುಸ್ತಕ ಭಂಡಾರ
ನಂ. ೪೯, ಹೆಚ್. ಬಿ. ಸಮಾಜ ರೋಡ್
ಬೆಂಗಳೂರು-೪

ఆశ్రయదాతలు

శ్రీ చెన్నిగావి చన్నవీరప్పగారు, బిజాపురము

(సర్వాధికారము శ్రీ నిడుమామిడి శ్రీశైల పీఠమునకు చేరినది)

వెల, రూ. ౫—౦—౦

ముద్రకులు

ఓరియంట్ పవర్ ప్రెస్, బెంగళూరు 2

శ్రీ సచ్చిదానంద పవర్ ప్రెస్, బెంగళూరు 1

ప్రబోధ ప్రింటింగ్ ప్రెస్, బెంగళూరు 2



ಸೂರ್ಯಸಿಂಹಾಸನಾಧೀಶ್ವರ ಶ್ರೀಮನ್ನಿಡುಮಾಮಿಡಿ ಶ್ರೀಶೈಲ ಸಂಸ್ಥಾನಾಧೀಶ್ವರ
ಶ್ರೀ ೧೦೮ ಜಗದ್ಗುರು ಚನ್ನಬಸವರಾಜ ದೇಶಿಕೇಂದ್ರ ಶಿವಾಚಾರ್ಯ ಮಹಾಸ್ವಾಮಿಗಳವರು

శ్రీమజ్జగద్గురు శ్రీశైల పండితారాధ్య సూర్యసింహాసనాధీశ్వర

శ్రీమన్నిడుమామిడి శ్రీశైల మహా సంస్థానాధిప

శ్రీ ౧౦౮ జగద్గురు చెన్నబసవరాజ దేశికేంద్ర

శివాచార్య మహాస్వాములవారి

చరణారవింద సన్నిధియందు

శ్రద్ధా భక్తిపూర్వకముగ

ఈ గ్రంథరత్నము

సమర్పితము

సంపాదక మండలి

ఆస్థాన విద్వాన్, శివాద్వైతవిద్యాభూషణ
వే॥ బ్ర॥ శ్రీ. ఎం. జి. నంజుండారాధ్య

విమర్శవిశారద, ధర్మసంశోధనాసక్త
శ్రీ. జి. టి. అక్కులయ్య దీక్షిత

ది॥ విద్వాన్, శ్రీ. సాధు నంజుండశాస్త్రీ
కావ్యకలానిపుణ, శ్రీ. లక్ష్మీ నరసింహ శాస్త్రీ

“ ಶ್ರೀಶೈಲಪಂಡಿತಾರಾಧ್ಯಚರಿತ್ರೆ”ಯ ಪ್ರಧಾನ ಸಂಪಾದಕರಾದ
ಆಸ್ಥಾನ ವಿದ್ವಾನ್ ಶ್ರೀ ಎಂ. ಜಿ. ಸಂಜುಂಡಾರಾಧ್ಯರು, ವಿಮರ್ಶವಿಶಾರದ ಶ್ರೀ ಜಿ. ಟಿ. ಅಕ್ಕ್ಯಲಯ್ಯ ದೀಕ್ಷಿತರು

మున్నుడి

వీరశైవమతస్థాపకులగు పంచాచార్యుల యుత్పత్తి యునికి, ప్రాచీనత మొదలగు విషయముల గూర్చిన వివరములు తెలుపు గ్రంథములలో వైదిక యుగమునకుఁ జెందిన సుప్రబోధ స్వాయంభువాది శివాగమములు ప్రథమ ప్రమాణములుగా గణింపఁ దగియున్నవి. ఐతిహాసికయుగమునకు సంబంధించిన వాఙ్మయములోఁ జేర్పఁదగినవి దేశభాషారచిత కావ్యములు, శాసనాదికములునై యున్నవి. పంచాచార్య సింహాసనములలో ఉత్తర హిందూస్థానమున హిమవత్కేదార కాశీక్షేత్రముల నెలకొన్న ఏకోరామ, విశ్వారాధ్యపీఠములకు సంబంధించిన వాఙ్మయములో దేశభాషాకృతులింతవఱకంతగా లభింపకున్నను, ఆ పీఠములకయి కలియుగారంభమునుండి వేర్వేఱు కాలములలో సనాతన భూపాలురుగావించిన దానములకుఁ బ్రసక్తించిన శాసన సామగ్రి పుష్కలముగానున్నది. దక్షిణ హిందూస్థానమున నెలకొన్న మిగిలిన రేణుక (రేవణసిద్ధ) మరుళసిద్ధ, పండితారాధ్యపీఠములకు సంబంధించిన యత్యంత ప్రాచీన శాసనసామగ్రి విరళముగనున్నను దేశభాషారచిత కావ్యములు మాత్రము కొన్ని పరిశోధకులకు లభించుచున్నవి. రేణుకాచార్యునకు సంబంధించినంతలో సంస్కృతభాషలో క్రీ॥ శ॥ 960 ప్రాంతమున సిద్ధనాథకవి రచించిన రేణుకవిజయముగాక యర్వాచీన కవులుకొందఱు కన్నడ భాషలో

రచించిన దేవణకిన్నరపురాణము, రేణుక సాంగత్యము మున్నగు కృతులు కొన్ని యుండెననియున్న వెలువడి ప్రచారమందున్నవి. మల్లికార్జునునకు సంబంధించినంతలో, కన్నడమున ప్రావల్లి పంపనగరి హరీశ్వర కవి రచితమయిన మల్లికారాధ్యరగడ మను పద్యకావ్యమొకటి దొరకి దాని గద్యానువాదము 1949వ సంవత్సరములో వెలువడిన "మకుళసిద్ధాంక" మను గ్రంథమునఁ బ్రకటితమయియున్నది. ఆంధ్రదేశాంతర్గతమయిన శ్రీశైల పండితారాధ్య పీఠమునకు సంబంధించిన పద్యకృతులాంధ్ర భాషలో పుల్లయని రచించిన 'పండితారాధ్యచరిత్రము' ఇదిగాక కుమారకవి రచించిన "విరూపాక్షమాహాత్మ్యము" అనునవి లభించు చున్నవనియు, వాసితాళపత్రప్రతులు శ్రీ సిద్ధనామండి పీఠ మునఁ గలవనియుఁ గొంతకాలమునుండి తెలియుచున్నది. శ్రీశైలపీఠస్థులు నా మిత్రులు శ్రీ చిదిరెమఠము వీరభద్రశర్మగారు కాశిలో విద్యాభ్యాసమొనర్చు కాలముననే 1933 ప్రాంతమున వారు నాకు వ్రాయుచుండిన లేఖలలో వీనియునికిని గూర్చి యుదాహరించియుండిరి. దానిని బట్టియే పిమ్మట శ్రీ వీరభద్రశర్మ గారు కాశిలో విద్యాభ్యాసము ముగించి స్వదేశమునకు మరలి వచ్చి 1938 సంవత్సరములో శ్రీశైలాశ్రమములో "విభూతి" అను మాసపత్రికను ప్రారంభించినప్పుడు నేను 1939-40 సంవత్సర ములలో ఆ పత్రికయందు ప్రకటించిన" ఆచార్యసంచికలు"

అను వాసములోఁ బూర్వోక్తమయిన యాకృతులు కొన్నిటిని గూర్చియుఁ జేర్చొనియున్నాను. ఆ కృతులలో పుల్లకవి పండితారాధ్యచరిత్రము నేఁడు శ్రీ సిద్ధమాంబిడి సంస్థానపక్షమున సుందరముగా ముద్రితము వెలువడుట సంతోషదాయకము. పండితారాధ్యచరితమునకు సంబంధించిన దేశభాషాకృతి యిదివఱకు లోపమైయుండుటయు నేఁడు తీఱినందుకు శైవులు, ఆంధ్రభాషాభిమానులు గూడ సంతసింపఁదగియున్నది. వీరశైవ పంచాచార్యులలోని చతుర్థాచార్యుఁడు పండితారాధ్యుని గూర్చియుఁ దత్పరంపరకుఁ జేరిన జగద్గురు మహాస్వాములగూర్చియు విశేష వివరములు దెలుపు కావ్యమింతకన్న సమగ్రమైనది మఱియొక్కటి మనకింతవఱకు దొరకలేదు. పాల్కురికి సోమనాథకవి ద్విపదకావ్యముగా రచించిన "పండితారాధ్య చరిత్రము", దానికి శ్రీనాథుఁడొనర్చిన పద్యానువాదము (అలభ్యము, అముద్రితము) శివలెంకమంచన పండిత, శ్రీపతి పండిత, మల్లికార్జున పండిత అను శైవపండితత్రయములోఁ గడపటివాఁడును, బసవేశ్వరుని సమకాలికుఁడునగు మల్లికార్జున పండితునకు సంబంధించినవేగాని వీరశైవ పంచాచార్యులలోని యాచార్య పండితునకు సంబంధించినవిగావు. ఆ లోపమును బాగుగా నెఱింగియేయున్నది. కావున నాయనామ్నాయమునకు పుల్లకవి పండితారాధ్య చరిత్రమును గూర్చి యెవరు నెట్టి దుర్వ్యాఖ్య

మలకు లోనుగావలసిన యవసరములేదు. ఫుల్లకవి తన కృతికి "పండితారాధ్యచరిత్ర" మనియే పేరిడి యాశ్వాసాంతగద్యలలోఁ గూడ దానినట్లే పేర్కొనినాఁడు. కాని లోకమునకుఁ బూర్వోక్తగ్రంథమున సందేహములు కలుగునవకాశము లేకుండుటకయి సంపాదకులీగ్రంథమును శ్రీశైల పండితారాధ్య చరిత్ర మను పేరుతోఁ బ్రకటించినారు.

కృతికర్త ఫుల్లకవి క్రీ॥ శ॥ 1800 ప్రాంతమువాఁడు. భారద్వాజగోత్రియుఁడగు నార్వేల నియోగి బ్రాహ్మణుఁడు. గౌరీబిదనూరు తాలూకాలోని హోసూరు గ్రామవాసి. ఈతఁడు కృతిని ప్రబంధఫక్కినే రచించినాఁడు. ఈతని కవిత గణింపఁదగినంత ప్రౌఢమును గాదు. పేలవమును గాదు. పద్య రచనముకన్న వచనరచన ప్రౌఢతరముగనున్నది. అందుఁ బలుతావుల బాణుని కాదంబరి ఛాయలు గూడఁ గాననగును. పద్యములలోఁ జిత్రకవితారీతులఁగూడ సందులందుఁ బ్రదర్శించి నాఁడు. శ్రీ విరూపాక్ష శివాచార్య మహాస్వాములు (క్రీ॥ శ॥ 1000 ప్రాంతము) వారి చరిత్రము మొదలుకొని యీ పండితారాధ్యపీఠమునధిష్ఠించిన స్వాములలోఁ బేరెన్నికగన్న కొందఱు స్వాముల చరిత్రముల మాత్రమే వివరించుచు, ఏడాశ్వాసముల కృతిగా నీతఁడు దీనిని రచించినాఁడు. శ్రీపతి పండితుఁడు, శ్రీ విరూపాక్ష స్వాములవారి సంచారములోఁ గాక

క్షేత్రమున వారితో వాదమున నోడి వారివలన దీక్షనొంది శిష్యుఁడయినవార్త యీకృతిమూలమునఁదెలియు కొన్ని క్రొత్త విశేషములలో నొకటి. దీని తాళపత్రప్రతి కొంత శిథిలముకాఁగా 1900 సంవత్సర ప్రాంతమున నప్పటి శ్రీ నిడుమామిడి మహాస్వాములు వారియాజ్ఞపయి అప్పప్ప యనుకవి శిథిల భాగములఁ బూరించినట్లు తెలియుచున్నది. ఈతఁడు మిక్కిలి యప్రౌఢుఁడు గఁగాన్పించును. ఈతని రచన కడుంగడుఁ బేలవమయి యెడనెడ ఛందోభంగాది దోషములతోఁగూడఁ గూడియున్నది. పుల్లకవి కృతిలో నాల్గవ యాశ్వాసములోని కొన్ని పద్యములును, అయిదాఱాశ్వాసములు పూర్తిగాను శిథిలముకాఁగా వానిని అప్పప్పకవి కేవలము తన సొంతకవిత్వముతో మరల రచించి నట్లున్నది. పుల్లకవి తననాఁటికి నిడుమామిడి పీఠాధిపత్యము వహించిన శ్రీ ఇమ్మడి కరిబసవరాజస్వాములు (క్రీ॥ శ॥ 1775–1815) వారి చరిత్రముతోఁ దనకావ్యమును ముగింపఁగాఁ అప్పప్పకవి తాను శిథిలభాగ పూరణముగావించు నవసరమున, దరువాతి స్వాములు మఱి మూవుర చరిత్రములను దాను స్వయముగా రచించి సప్తమాశ్వాసము (ఉత్తరార్థము), అష్టమాశ్వాసములుగాఁ గూర్చియున్నాఁడు. వానినిగూడఁ జేర్చియే సంపాదకులీకృతిని బ్రకటించినారు.

ఈ గ్రంథమునకు శ్రీ అక్కులయ్య దీక్షితులు గారు

తెలుఁగున వ్రాసినపీఠికయు, ఆస్థానవిద్వాన్ శ్రీ నంజుండారాధ్యులవారు కన్నడమున రచించిన యుపోద్ఘాతమును వారి విపుల పరిశోధనలకు, ఈ పండితారాధ్యపీఠచరిత్రముతో వారికిఁగల విశేషపరిచయమునకుఁ బ్రబలాదర్శకములుగనుండి సత్యాన్వేషణపరములయి యిలరారుచున్నవి. నన్నెచోడుఁడు ఘూహాయు వంశము నాతని గురువు జంగమ మల్లికార్జునయోగి కాలాముఖశైవసంప్రదాయమునకుఁ జెందినవారని నన్నెచోడుని కుమారసంభవమును సావధానముగఁ జదివినవారికిఁ దోఁపఁగలదు. మఱియు నా జంగమ మల్లికార్జునుఁడా జన్మబ్రహ్మచారి యనియే నన్నెచోడు వర్ణనలవలన వ్యక్తమగును. ఇట్టి పరిస్థితులలోఁ గెరెయు పద్మరసు తాత సకలేశ్వర మాదరసు (ఏడువందల వత్సరములు వర్ధిల్లిన చిరజీవిగా బసవపురాణాదులలో వర్ణితుఁడయినవాఁడు) నన్నెచోడుని గురువు జంగమ మల్లికార్జునుఁడు కాఁదగునని తలంచెడివారి యూహ సమంజసము గాదనియే నేఁదలంతును. శివలెంకమంచన, మల్లికార్జున పండితులు పండితోపపదాంకితులగుటకుఁ గారణము వారుగూడ శ్రీశైల పండితారాధ్యపీఠమునకు శిష్యులయి యుండుటచేతనే కాఁబోలునను తలంపుగూడ సరిగాదనియే నాయభిప్రాయము. ఆనాఁడు భిన్న భిన్న మతస్థులలో (పాశుపతులలో, జైనులలోఁగూడ) నిట్టి పండితోపపదము గలవారు పలువురుండినట్లు వాఙ్మయము వలన

శాసనములవలనఁ దెలినగును. పండితారాధ్యసింహాసనము సూర్యనామాంకితమగుటకు, పండిశబ్ద పర్యాయమగు "సూరి" పదమునకు సూర్యశబ్దమునకుఁగల సన్నిహిత సంబంధము కారణము దగునని శ్రీ నంజుండారాధ్యులవారు గావించిన నిర్వచనము, సత్యముమాట యెట్లున్నను హృదయంగమమగు చాతుర్యమునకు మాత్రము స్ఫోరకముగానున్న దని తలంచుచున్నాను. అది సత్య సన్నిహితమును గావచ్చును.

గ్రంథము చివరను జేర్చిన యనుబంధములు తొమ్మిది జిజ్ఞాసువులకు మిక్కిలి యుపయోగకరములయినవి. పుల్లకతనకృతిలో వర్ణింపక విడిచిన స్వాములనామములు, లములువి మున్నగు వివరములెనిమిదవ యనుబంధమునఁ జూపబడిన పీఠపట్టపల్లరినుండి తెలియనగును.

గ్రంథముద్రణము సుందరముగనున్న విషయము మున్నే పేర్కొనియుంటిని. కాని తత్పరిష్కరణము మాత్రము కొంతలోప సంశ్లిష్టముగ నున్నదని మనవి చేయుచున్నాను. గ్రంథము కన్నడ దేశమున బెంగళూరులో ముద్రితమగుట, సంపాదకుల కాంధ్రభాషా వ్యాకరణ విధులతోఁ దగినంత పరిచయము, పరిపాటిలేకుండుట, కారణములుగా, పరుష (క, చ, ట, త, ప) సరళాక్షర (గ, జ, డ, ద, బ) రేఫద్వయ అర్ధానుస్వార వివేచనములు సరిగాఁ బాటింపఁబడక పెక్కులప

ముద్రణములు దొరలినవి ఎత్వవిశిష్టాక్షరములు, ఒత్వ విశిష్టములుగాఁగొన్ని యెడల ముద్రితమయినవి. అందుచేఁ గొన్ని పద్యపాదములలో యతిభంగదోషభ్రమ పాఠకులకుఁగలుగ నేర్చును. కొండొకతావులఁ గవి ప్రయుక్తములని తలంపనగు నుత్తమ పాఠములు పుటలయడుగునఁ బాఠాంతరములు గాఁజూపఁబడి యుపపాఠములు గ్రంథమధ్యమున ముద్రింపఁ బడినవి. ఇట్టిలోపములన్నియు గ్రంథపునర్ముద్రణమున కవసరము గలిగినప్పుడు శ్రద్ధతో సరిచేయఁబడి గ్రంథము నిర్దుష్టముగఁ బ్రకటితమగుఁ గావుతమని యభిలషింతును.

ఈ కృతికి మున్నుడి వ్రాయుటకు హేతువు మిత్రుల యాదరానురోధమేగాని నా యర్హత మాత్రము కాదని నివేదించుచున్నాను. ప్రాజ్ఞలోకము నాయువజ్ఞతను క్షమించుఁ గాతయుని ప్రార్థించుచున్నాను. మొదటి నాలుగాశ్వాసములలోని ప్రధాన దోషములకిప్పుడిందు శుద్ధ పత్రిక చేర్పఁ బడినది.

కాకినాడ
జయసంవత్సర జ్యేష్ఠ
శుద్ధ సప్తమి
సోమవారము
7—6—54

ఇట్లు
భక్తపాద రేణువు.
బండారు తమ్మయ్య.

పీఠిక

"శ్రీశైల పండితారాధ్య చరిత్ర" త్రిలింగ (తెలుగు) భాషలో ప్రబంధముగా రచియింపబడి తాటియాకులలో వ్రాయబడి యున్నట్టి ప్రతులు కొన్ని శ్రీమన్నిడుమామిడి శ్రీశైల సంస్థాన మునందును భక్తాదులవద్దను యుండి ముద్రణకు ప్రయత్నించు కాలమునకు అనేక ప్రతులు నశింపు బొంది పోవుటచే ౪ ప్రతులను మాత్రము సంపాదింప సాధ్యపడినది. లభ్యమైన ఈ ప్రతులలో గూడా కొంత కొంత భాగము లేకపోవుటచే, ఈ పండితారాధ్య చరిత్ర నాధారపరచుకొని అప్పప్పకవి, ఇడుగూరు రుద్రకవి రచించిన పండితారాధ్య చరిత్ర, విరూపాక్ష మాహాత్మ్యము అను హస్త లిఖిత ప్రతులనుండీ ఖిలభాగములను సంగ్రహించి గ్రంథము సంపూర్ణమొనర్పబడినది.

ఈ చరిత్ర రచించిన కవి బ్రాహ్మణులలో ఆర్వేలవారు అను తెగకు చేరిన భారద్వాజ గోత్రజుడగు పుల్లకవి. ఇతడు శ్రీ వీరభద్రస్వామి కంకితముగా ఈ కృతి రచించినాడు. కవి ప్రాచీనుడు కాడు; ఇంచుమించు రెండునూరేండ్లకు పూర్వముండినవాడని దెలియుచున్నది.

ఈ చరిత్ర రచనకు మూలమును "మఠస్థల" మని ప్రథమాశ్వాసాంత్యమునందు కవి చెల్పినాడు, మఠస్థలమను గ్రంథమొకటుండినదని వినుచున్నాము. అందులో పంచమఠముల (పంచ జగద్గురు సింహాసనముల) ఇతిహాసములున్నవట; ఆ గ్రంథము లభ్యముగాలేదు. కవి రచించిన ఈ ప్రబంధమునకంతటికిని మఠస్థలమే ఆధారముగాక యుండును; యెందుకన మఠస్థల రచనానంతర ఇతిహాసముగూడ ఈ చరిత్రలో చెప్పబడి యున్నది. గనుక ఈ చరిత్ర ప్రాచీన ఇతిహాస భాగమునకు

మతస్థలమును, తదితర ఇతిహాసమునకు శాసన పత్రాది ఇతరాధారములను గైకొని కవి ఈ చరిత్రను సంపూర్ణమొనర్పగలిగినాడు.

ఈ చరిత్రరచనకు కవి పౌరాణిక రచనా పద్ధతి నవలంబించి యుండుటవలన కథా ప్రారంభమునకు ద్వాపరయుగ సంబంధము గలిగిన సూతశౌనకాది మునులును, భూలోకవార్త నెరుంగించుటకు నారదమహర్షిని చూపక తప్పినది గాకపోయినది. మరియు శ్రీ కల్యాణ బసవేశ్వరాది ఆధునిక శివశరణులను ప్రాచీనులైనట్లు చిత్రించియు, శివలింగముద్భవాది మహాత్మ్యముల జూపుచూ రచన సాగించినాడు. గాని చారిత్రకాంశములను దెల్పుటలో కవి చాలవరకు సత్యమునె గైకొన్నాడని అనేక యుదాహరణముల నుండి దెలియుతున్నది.

ఈ చరిత్రలో కవిదెల్పినవారిని గురించియు, వారల ఇతిహాసములను గురించియు ఈ చరిత్రయందేగాక ఇతరములైన గ్రంథ, శాసన, పత్రములలో మనము చూడవచ్చును. అట్టి గొన్ని విషయములు ఇచ్చట చూపబడినవి.

శ్రీశైలము—మతములు

ఈ చరిత్రయందు శ్రీశైలము అను నొక పర్వతమున్ను ఆ పర్వతముపై సూర్యసింహాసనమను నొక జంగమ మఠమును జెప్పబడినవి. ఇందులో జెప్పబడిన శ్రీశైలముయొక్క ప్రశంస మహాభారతము, స్కాందాది పురాణములందు వ్రాబడియుండుటచే, ఇప్పటికి సుమారు 3000 యేండ్లకు పూర్వమె ప్రసిద్ధిగాంచియుండిన పర్వతమైయుండినదని దెలియుచున్నది. స్కాందపురాణాంతర్గత శంకరసంహితలో ఈ పర్వతముపైన నొక జంగమమఠ ముండినట్లు దెలియుచున్నది (౧౮ అ. ౯౨ శ్లో) శ్రీశైలముపై ప్రాచీన

మైనది యొక మఠము గలదనియు దానిని "స్యాందోకియా" అనువాడు కట్టించెననియు, స్యాండోకియా అను పేరునకు టిబేటు భాషలో "బ్డే-బైడ్" అని దెల్పినదనియు, దీనినె సంస్కృతభాషాంతరీకరణమున "శంకర" అనబడినదనియూ క్రీ. శ. ౬౭౫ లో యిండియాకు వచ్చిన చీనాయాత్రికుడైన ఇట్సింగ్ దెల్పినాడు. ఈ మఠమునకే "పారావత మఠము" అను పేరున్నట్టు క్రి. శ. ౪౦౫ లో యిండియాకు వచ్చిన చీనా యాత్రికుడు "ఫాహియాన్" అనువాడు వ్రాసినాడు. వీటిని బట్టి కైలాస శంకర సంకల్పముతో శ్రీశైలముపై మఠమేర్పడినదనియు, దానికి పర్వతమఠము (అదియె పారావత మఠమను పదభేద మొందియుండును) అను పేరు గల్గినదనియు జెప్పు ఆగమవాక్యములు సత్యమని యేర్పడ గలదు. మరియు మల్లికార్జున పండితారాధ్య చరిత్రకు విపులమైన పీఠిక వ్రాసిన కీ. శే. డా|| చి, నారాయణరావు యం. ఏ. పి. హెచ్.డి గారు విశేష పరిశ్రమమొనర్చి తెలుసుకొన్నదానినుండీ క్రీ. శ. ౧ శతాబ్ది (ఇప్పటికి ౨౦౦౦ యేండ్లు) నాటికే శ్రీ పర్వతముపైన శైవ మఠము యుండేదని మనము నిశ్చయింపవచ్చునని వ్రాసినారు (౩౪౪ పుట). వీటినుండి శ్రీశైలము, ఆ పర్వతమున గల పండితారాధ్య జగద్గురు మఠము మిగుల ప్రాచీన కాలమునుండీ యుండినదనుట స్థిరపడుచున్నది.

వీరశైవమునకు సంబంధించి మఠములు మరికొన్ని శ్రీశైలముపై యుండినవని జనవాడుక గలదు. పంచ మఠము అను పేరు శ్రీశైలముపై శిథిలావశేషములుగల యొక స్థలమునకుండుటచే వీరశైవ మతస్థాపనాచార్యుల పంచపీఠములవియేయై యుండుననిగూడా గొందరు దలంచుచుందురు.

శ్రీశైలముపై గల మఠములను గురించి దెల్పునపుడు వాటిలో శాసనములలో గానవచ్చెడి మఠములను దెల్పినవారు చిలుకూరి నారాయణరావుగారు. వాటిని మల్లికార్జున పండితారాధ్య చరిత్ర పీఠికలో వ్రాసినారు (౨౪౫ పుట) అవ్వటి బసవ. గణ, సారంగ, గోళకి, నరలోక సూరియన్ తిరుమఠం అను పేర్లు ఆ మఠములకున్నట్లు దెల్పినారు.

మరియొకటు గురురాజకవి సంస్కృత మల్లికార్జున పండితారాధ్య చరిత్రకు పీఠిక వ్రాసిన ఆస్థాన విద్వాన్ యస్. ఆర్. కరిబసవశాస్త్రిగారు (మైసూరు) వీరు తెల్పుటలో నంది, ఘంటా, మూల, తీర్థ, సారంగ మఠములను పేర్లున్నట్లు వ్రాసినారు. (౧౩ పు.) ఇంకను అనేక మఠములుండినవన్నారు. ఏ ఆధారముతో వీరు వ్రాసినదినీన్ని తెలుపలేము.

మరియు శ్రీశైలముపై గల మఠములను దెల్పునది మద్రాసు హైకోర్టు 1885 సం|| రం 50 నెం|| అపీలు జడ్జిమెంటు అందులో విభూతి, రుద్రాక్ష, వటసిద్ధ, అత్తిబత్తి, గుండ మఠమున్నట్లు దెల్పబడినది.

ఈ మఠములలో యేదిగాని రేవణ, మరుళ, ఏకోరామ, పండిత, విశ్వారాధ్యాది నామములతోగాని, లేక ఈ పంచాచార్యులకు సంబంధించిన వీర, సద్ధర్మ, వైరాగ్య, సూర్య, జ్ఞాన సింహాసనములను పేర్లతోగాని పిలువబడియుండలేదు. గనుక వీనిలో పంచాచార్యులకు సంబంధించిన యొక సింహాసనము అథవా మఠము తప్ప తదితరమఠములు ఆచార్యులకు సంబంధించినవిగావని తెలియుచున్నది. పై దెల్పిన మఠములలో "నరలోక సూరియన్ తిరుమఠము అను దానిలో తిరు = శ్రీ అని నిఘంటువు (శబ్దార్థచంద్రిక) దెల్పును. నరలోక = భూలోక. సూరియన్ =

సూర్య అను పదముండుటచే ఇది సూర్యసింహాసనమునకు గల్గిన యొక పేరేగాని అన్యముగాదు. మరియు "నరలోక సూరియన్ తిరుమఠము"ను గురించి దెల్పిన శాసనము మధుర సుందరేశ్వర దేవాలయపు ౩-వ గోపురముయొక్క తూర్పు గోడపైన తమిళ ములో లిఖింపబడినది. అందులో "నరలోక సూరియన్ తిరు మఠము మాహేశ్వరులకు భుక్తికిన్ని పూలతోటను వేయుటకున్ను 'పగనూరు' (PAGANUR) అను గ్రామములో కొన్ని భూములను దానమొనర్చినట్లు" వ్రాయబడినది. (MADRAS EPIGRAPHY REPORT 1915 No 4.) మధురలో శ్రీ నిడు మామిడి శ్రీశైలపీఠపు శాఖా మఠమున్నది చారిత్రకమేగదా! అందులోయున్న మాహేశ్వరుని (చరంతి) చే ఈ భూదానము జరిగినదనియు, అప్పటికి మధుర మఠములో యున్నవారిని నర లోక సూరియన్ తిరు మఠస్థులని సంబోధించినారనియు దెలియు చున్నది గనుక శ్రీశైల నరలోక సూరియన్ తిరుమఠము శ్రీశైల సూర్యసింహాసనమే నగును.

మరియొక 'మూలమఠము' అనునదిగూడా తదితర మఠ ములకన్న మూలమగుటచే ఈపేరున్ను సూర్యసింహాసన మఠము దైయుండును. ఇంకొకటి 'గుండ మఠము' ఇది చంద్రగుండ మఠమైయుండును. చంద్రగుండ మఠమను పేరయొక ప్రాచీన మఠము శ్రీశైలమున గలదని శ్రీశైల యితిహాసమను గ్రంథము తెల్పును (౧౧౬ పు.) సూర్య సింహాసనాధిపతులలో యొకరికి చంద్రగుండ దేశికేంద్రులను పేరున్నది. వీరినుండీ సూర్య సింహాసన మఠమునకు యొకప్పుడు చంద్రగుండ మఠమను పేరును గల్గియుండును. ఈ విషయమునె కుప్పిగి చన్నబసవస్వామి పురాణము

"ఆ మఠంగళొళ్ చంద్రగుండద | శ్రీమఠవు రాజిప్పుదల్లిరె ||
నేమదిం తనువాంత పట్టద | స్వామి కరిబసవేశ నెంబువ ||
నామదిం దొప్పిహరు యనుపమ పుణ్యవర్తనరు "|| (౧౩ పుట)

శ్రీశైలమున గల మఠములలో చంద్రగుండ మఠమనునది యొకటి గలదు అచ్చట పట్టద కరిబసవస్వామి (పండితారాధ్య పరంపరలోనివారు) యుండిరని దెల్పినది. గనుక గుండ మఠము చంద్రగుండ మఠమనియేగాని అన్యముగాదు. మల్లికార్జున పండితారాధ్య (క్రి.శ.౧౨) చరిత్రను ద్విపదగా రచించిన పాల్కురికి సోమనాథుడు దెల్పుటలోగూడా శ్రీశైలముపై యొక మఠమున్నట్లును, అది పల్లవరాజులచే గట్టింపబడినట్లు "భువి బల్లవ వంశమున బుట్టి.......శ్రీగిరికేతెంచి........యొక్క మఠముగల్పించి........ బహత్త వినియోగమును సతి | ప్రీతినర్పించి........" (బహత్త వినియోగములు = ౬౨ బిరుదులు) అనియూ దెల్పుచున్నాడు. (పర్వత ప్రకరణము) క్రి. శ. ౫ శతాబ్దినాటికే పల్లవరాజులు లింగధారులు (వీరశైవులు) యై యుండిరని మామల్లపురం, తిరుచునాపల్లి, కంచి మొదలగు శిలాశాసనములు దెల్పుచున్నవి (సౌత్ యిండియన్ ఇన్స్క్రిప్షన్స్ ౧-వ వాల్యం) శ్రీశైలముపై వెలసిన భారతీయ శిల్పము పల్లవ శిల్పమును బోలియున్నదని పాశ్చాత్య పండితులు నిర్ణయించినట్లు చి|| నారాయణరావుగారి టీకలో వ్రాయబడినది (౩౪౭ పుటం) గనుక ప్రాచీనకాలమున పల్లరాజులచే నిర్మింపబడిన మఠమే సూర్యసింహాసన మఠమైయుండి. దానినే మూలమఠము, చంద్రగుండ మఠము మొదలగు పేర్లచే అప్పుడప్పుడు పిలిచియుండిరని నిశ్చయింపవచ్చును. పాల్కురికి సోమనాథుని కాలమునకు ముందే ఆ పీఠాధిపతులు శ్రీశైలము

విడచి నిజమామిడి చేరియుండిరి ; గనుకనే సోమనాథుడు ఈ పీఠాధి (మఠాధి) పతులను చెప్పక విడుచుటకు కారణమైయున్నది.

కర్నూలు జిల్లా ఆత్మకూరు నందును, అనంతపురము జిల్లా గుంతకల్లునందును యున్నట్టి భిక్షావృత్తులు అను బిరుదుచే బిల్వ బడు మఠాధిపతులు శ్రీశైలముపై తమ మఠమొకటున్నట్టు మద్రాసు హైకోర్టు 50/1885 అఫిల్ కేసు మొదలగు వ్యాజ్యములలో దెల్పుకొన్నారు. గాని వారు యేమఠమందు నివసింపుచుండిరో చెప్పలేరు. తమదీ సూర్యసింహాసనమందురు గాని ఆధారములు జూపలేరు. చి|| నారాయణరావుగారు శాసన పరిశోధనలనుండీ దెలుసుకొన్నదానిని బట్టి ఇట్లు దెల్పినారు "శ్రీశైలము మీద అయిదు మఠములు గలవని వాటిలో వీరశైవ సిద్ధభిక్షావర్తి మఠము ప్రసిద్ధికెక్కినదనీన్ని పరిశోధకులంటున్నారు గాని ఈ మఠమును గురించి శాసనములేమి చప్పకున్నవి.................... ఈ మూడు ప్రమాణములు మాత్రం కనబడుచున్నవి. శ్రీశైలం మీద వీరశైవ సిద్ధ భిక్షావృత్తి మఠము యితని పేరనె వెలసి యుంటుందనుకుంటె అది ౧౬-వ శతాబ్దము (క్రి. శ.) నుంచీన్ని ఉన్నదని మాత్రము చెప్పవలెను (పీఠిక 343 పుట.) 'ఉంటుం దనుకుంటె' అని సందేహించి యుండిన ౧౬-వ శతాబ్దానంతరమే అని నిర్ణయించినారు.

భిక్షావృత్తులు శ్రీశైలము పై గల మల్లికార్జునస్వామి దేవాలయమున ధర్మకర్తలుగను, మరియు ఆ స్వామి అర్చకులు నైయున్నటు మద్రాస్ హైకోర్టు 50/1885 వ్యాజ్యములో చెప్ప బడినది. ఇదే విషయము తాటిపర్తి రామేశ్వర దేవాలయమున గల యొక శిలాశాసనమందును గలదు. (సౌత్ యిండియన్

యిన్స్క్రిప్షన్స్ వాల్యూం 4-వ పే. 271) మరియు క్రీ. శ. ౧౪౪౦లో యుండిన శ్రీనాథ కవి 'శివరాత్రి మాహాత్మ్య (౨౯-వ అ.)ము'ను రచించి శ్రీశైలముపై యుండిన శాంత భిక్షావర్తి శిష్యుడగు పువ్వులపు ముమ్మడి దేవశాంతునికి కృతిసమర్పణ మొనర్చినాడు. ఆ గ్రంథమున "..........స్వస్తిశ్రీ పర్వత శ్రీ స్వయంభూ శ్రీలింగ చక్రవర్తి శ్రీ మల్లికార్జున శ్రీమహాదేవుని ముఖమంటపమున మఠాశీనులై ....వెలసియుండు శ్రీశాంత భిక్షావర్తి యతీశ్వరుండు శివకథా విధానంబు ప్రొద్దులు పుచ్చుచు దినమూల భృత్యుండగు పువ్వులపు ముమ్మడి దేవయ్య శాంతునిం గనుంగొని నీపేరిట....... కవిత్వంబున నీ కథ యుపన్యసింపుమని మహాప్రసాదంబని సత్కృతి సార్వభౌముండగు శ్రీనాథకవి వరేణ్యుని కృపావిశేషంబు నన్ గాంచి శ్రీ మల్లికార్జున మహాదేవ .... ఏకోరామేశ్వర, పండితారాధ్యాది చాతుర్వర్ణ్యంబు గల్గిన మ........ * " (అ. ౧, పు. 3), అని దెల్పబడినది.

శ్రీనాథుడు తాను రచించిన శివరాత్రి మాహాత్మ్యమున వీరశైవ జగద్గురు పీఠాచార్యులన ఏకోరామ, పండితారాధ్యులను నల్వురిని వర్ణించినాడు ; అంతకుమించి మరేమి అందులో దెలుపలేదు. శ్రీశైల భిక్షావర్తులు శ్రీశైల జగద్గురు పండితారాధ్య పరంపరలోని పీఠస్థులై యుండిన భిక్షావర్తులకు పండితారాధ్య సంబంధమును జూపియుండును. శాంతభిక్షావర్తి సమక్షమున యుండియూ, అతనిని దెల్పియూ, ఆచార్యులను వర్ణించుటలో పూర్వ పండితారాధ్య నామమును చెప్పవలసిన ప్రమేయమున్నది. గనుక

* (మక్కిలుండు స్థానమందలి విషయము మూలప్రతిలో శిథిలమైయున్నందున ముద్రణలో........వేసి చూపబడినది.)

శ్రీనాథకవి శివరాత్రి మాహాత్మ్యము నుండియూ శ్రీశైల భిక్షావర్తులు శ్రీశైల జగద్గురు పండితారాధ్యుల గురుపరంపరలోనివారు గారనుట శతస్సిద్ధమగుచున్నది.

వీటినుండీభిక్షావర్తులకు మల్లికార్జున దేవాలయమె తమ మఠమైయుండవలయునేగాని అన్య మఠము గానవచ్చుటలేదు. ఈ దేవాలయ వాసముగూడా యిప్పటికి ౬౦౦ యేండ్ల కీవలదై యుండును. యెందుకనగా క్రీ॥ శ॥ ౧౩ శతాబ్దిలోనివాడైన పాల్కురికి సోమనారాధ్యుడు రచించిన మల్లికార్జున పండితారాధ్య చరిత్రలో తన్ను ఈ చరిత్ర రచించుమని చప్పినప్పటిలో " మల్లికార్జున భక్తి | పట్టభద్రులును శ్రీ పర్వతక్షేత్ర | వాసులు........... మాహేశ్వరులు శి | వానులీలమై యందొక్కనాడు | అరుదగు శ్రీ మల్లికార్జునదేవు | నురు మంటపస్థలి నొండోలగమున" యుండి చరిత్ర రచింపుమని గోరినట్లు దెలిపినాడు అప్పటికి భిక్షావృత్తు లచ్చటుండిన దెలిపియుండును. గనుక భిక్షావృత్తుల ప్రసిద్ధి యిప్పటికి ౬౦౦ యేండ్ల కీవల యేర్పడినదే గాని తత్పూర్వముండినది గాజాలదు.

ఇక శ్రీశైలముపై యున్నట్టు దెలియబడిన మఠములలో మూల, నరలోక సూరియస్, చంద్రగుండమను పేర్లుయొక్క మఠమునకే గల్గినట్లు దెలిసినది. తదితరములైన విభూతి, రుద్రాక్ష, హత్తిబత్తి, ఘంట మొదలగు మఠములున్నవి.

ప్రాచీనముగా ముఖ్య క్షేత్రమై వచ్చుచున్న శ్రీశైలమునకు కల్యాణ బసవేశ్వరుని క్రాంతికాలమున మరియు ప్రాముఖ్యమొచ్చినది, "కలియుగదల్లి పర్వతవెంబ మూలస్థాన" కలియుగమున శ్రీశైలమే మూలస్థానమని బసవేశ్వరుడు తన వచనములలో

దెల్పినాడు. అనేక శివశరణులకు శ్రీశైలము యాత్రాస్థానమైనది. అనేక ప్రముఖ శివశరణులు శ్రీశైలముననే ఐక్యులై నట్లు శివశరణుల చరిత్రలు దెల్పుచున్నవి. ఇట్టి కాలమునుండి అనేక వృత్తులు గల జంగమములు శ్రీశైలము నివాసస్థాన మొనర్చుకొని తమ వృత్తులను జరుపుకొని జీవించిరి. అప్పుడు విభూతి జేయువారు, రుద్రాక్షలమ్మువారు, పత్తిబత్తి (పత్తివత్తి లేక పత్తిపావడ) నొసంగువారు, ఘంటవాయించు (గాయకము) వృత్తిచే జీవించువారు, భిక్షకవృత్తిచే జీవించువారు మొదలగు వృత్తులతో యుండిరి. జంగమముల నివాసస్థానములను మఠములని పిలుచుటగలదు. ఆ కారణముచే వీరి నివాసస్థానములె విభూతి మఠము, రుద్రాక్ష మఠము, పత్తిబత్తి మఠము, ఘంటా మఠము, భిక్షావృత్తి మఠములని పిల్వబడినవే గాని యివి ఆచార్య పీఠములైన మఠములు గావు. విభూతాది మఠములే గాక యింకను అనేక మఠములుండినవని యస్. ఆర్. కరిబసవ శాస్త్రులవారు దెల్పినారు. వీరశైవమతస్థాపనాచార్యుల మఠములై దైయుండ వారివే అనేక మఠములనుట పొసగదు. గనుక శ్రీశైలము గలఆచార్యపీఠమొక్కటే ప్రాచీనముగ యుండిన దానినే ఈ పండితారాధ్య చరిత్ర దెల్పినది.

పీఠాధిపతుల మూల—శాఖా మఠములు

ఈ చరిత్ర జగద్గురు పండితారాధ్య శివాచార్యుల మూల మఠము శ్రీశైలము పైయుండి అచటినుండి గుడులూరు, నిడు మామిడి మొదలగు స్థలములలో యుండూవచ్చినవని దెలియబడినది. ఈ పీఠాధిపతులను పృథ్వీపతులు సన్మానించి వారివారి రా ధానులలో మఠములను గట్టించి ఈ పీఠాధిపతులకు సమర్పించుచూ

వచ్చినారు. ఆ విధముగ, కంచి, మధుర, విజయనగరము (హంపి), చిదంబరము, రామేశ్వరము, గూళూరు, నిడుమామిడి మొదలగు స్థళములలో మఠములు నెలకొనినవి. వీటిలో నిడు మామిడినందు గల మఠమునకు ప్రాముఖ్యమేర్పడినది. నాటి నుండీ శ్రీశైల అథవా పర్వత స్వాములను పేరు వ్యవహారము నుండీ తొలగిపోయి నిడుమామిడి స్వాములను పేరు వాడబడుచూ వచ్చినది. ఇట్లు పిలువబడుట ఇప్పటికి ౭౧౮ యేండ్లకు పూర్వ మునుండే గల్గినదని హొళవర కంచు శాసనమునుండీ దెలియు చున్నది. ఈ నిడుమామిడి శ్రీశైల జగద్గురువులు దక్షిణభారత దేశమంతయు సంచరించిరి. ఈ దక్షిణ భారతమున నిడుమామిడి శ్రీశైల జగద్గురువులకు అనేక రాజులు ప్రజలు శిష్యులై శివదీక్ష బొందిరి. అనేక ప్రాంతములలో పెక్కు మఠములు స్థాపించిరి, ముఖ్య క్షేత్రములలో గల మఠములను గొన్నిటినే కని ఈ చరిత్రలో చెప్పినాడు. ఈ చరిత్రనుండియు, సంస్థానమున గల ఇతర ఆధారములనుండియు సన్నిధివారి సంచారములో ఇప్పటికి దెలియవచ్చినదానినుండియు తెలుసుకొనబడిన శ్రీమన్నిడుమామిడి శ్రీశైల జగద్గురువులకు చేరిన మఠములను ఈ పీఠిక అనుబంధ ములో చూపబడినవి.

పీఠాధిపతులు

ఈ చరిత్ర నిడుమామిడి శ్రీశైల జగద్గురు పరంపరలో ప్రసిద్ధి వహించినట్టి వారినే జెప్పుచున్నది. వారేగాక మరికొంద రుండినట్టు సంస్థాన రికార్డులనుండియు ఇతర గ్రంథములనుండియు దెలియుచున్నది. అట్లు దెలియవచ్చినవారిని ఈ చరిత్రలో జెప్పిన వారిని కాలమానమును ఆధారముగా గైకొని వరుసక్రమముగ ఈ గ్రంథాంత్యమున గల అనుబంధమున పట్టవల్లరి జేర్చబడినది.

భిక్షావృత్తి మఠము

భిక్షావృత్తులనువారికి శ్రీమన్నిడుమామిడి శ్రీశైల పీఠాధిపతులు శివదీక్ష ఇచ్చినటుల ఈ చరిత్ర చెప్పుచున్నది. గాని ఇప్పటివారు దానిని విశ్వసించుటలేదు. తాము శ్రీశైల పండితారాధ్య గురుపరంపరలోనివారమని చెప్పుచున్నారు. కొన్ని మఠములకు అధిపతులుగా గూడా యున్నారు. శ్రీశైల పీఠమునకు మేమే మూలగురు పరంపరలోని వారమనుచున్నారు. జగద్గురు నామమును వ్యవహరించుచున్నారు. భిక్షావృత్తినామమిప్పటిలో అదృశ్యమైయున్నది. ఈ శాఖవారు ఆత్మకూరు, గుంతకల్లు, కూనబేవు, కంచోజనహాళ్ళి, హుబ్బళ్ళి మఠములందున్నారు. ఇప్పుడు మఠాధిపతులందరు గృహస్థాశ్రమమును వదలుకొనియున్నారు.

ఈ భిక్షావృత్తి శాఖవారిలో శ్రీశైల మల్లికార్జునస్వామి దేవాలయ అర్చకత్వమునకు సంబంధించిన మాన్యములు—ఆత్మకూరు, గుంతకల్లు మఠమాన్యములు, కొణిదెల మొదలైనవాటిని గురించి కోర్టు వ్యవహారములు క్రీ॥ శ॥ ౧౮౭౮ లో కృష్ణనగరపు మాహక్మా మాకోర్టునందును, ౧౮౪౬ లో నందియాల అదాలత్ కోర్టులోను ౧౮౪౮ లో మద్రాస్ గవర్నరు ఫీస్ యేజంటు కోర్టులోను ౧౮౮౪ తాటిపత్రి సబార్డినేట్ కోర్టులోను ౧౮౮౫లో మద్రాస్ హైకోర్టులోను ౧౯౨౬ లో చిత్రదుర్గం మునిసిప్ కోర్టులోను ౧౯౪౦ లో మద్రాస్ హైకోర్టునందును వ్యాజ్యరూపముగా జరిగియున్నవి.

ఈ వ్యాజ్యములలో మద్రాస్ 1885 సం॥రం 50 నెం. అపీలు జడ్జిమెంటులోని అంశములు :—

(౧) శ్రీశైల కొండపై గల మల్లికార్జునస్వామి దేవస్థానమునకు ముఖ్య అర్చకులై యున్నారు.

(౨) వీరు భిక్షావర్తి అని పిల్వబడు కుటుంబవర్గమునకు చేరిన వారు. సిద్ధభిక్షావర్తి మొట్టమొదటి పీఠాధికారియొక్క అనంతరము ౧౨-వ వారు వారికి ముందున్నవారి సంగతి తెలియదు.

(౩) ఉద్దాన భిక్షావర్తి క్రీ.శ. ౧౬౯౦-లో శివాధీనమైరి, వారి భార్య రాచమ్మ సిద్ధ భిక్షావర్తిని దత్తు చేసుకొనియెను. ఈ సిద్ధ భిక్షావర్తి ౧౬౯౬ నుండీ ౧౭౨౨ వరకు పీఠాధిపతిగా యుండెను.

(౪) దీనివలన ముఖ్య పీఠాధికారి సంన్యాసియై యుండరేదనియు, గృహస్థులై యుండిరనియు, మరియు దత్తుకుమారుడు ఆదరిత విచారములో తన దత్తుతండ్రి స్థానమును ఆక్రమించె ననియు, సిద్ధ భిక్షావర్తి కైలాసవాసియైన పిదప అతని భార్య హంపమ్మ వారి స్థానమునకు ఒక కుమారుని దత్తు తీసుకొనవలెనని అపేక్షించినదనియు, అయితే అందుకు నాగలూటయ్య కుమారుడు ఉద్దానయ్య అనువాడు విరోధించె ననియు తెలియుచున్నది. (ఈ మొదలైన సంగతులు గలవు)

ఇందులోని భిక్షావర్తులు శ్రీశైల మల్లికార్జునస్వామి పూజారులని ౧-వ అంశమునుండీ దెలియుచున్నది. ఈ మల్లికార్జున దేవస్థాన అర్చకత్వమును తాటిపర్తి రామేశ్వర దేవాలయము నందలి శిలాశాసనము (సౌత్ ఇండియన్ ఇన్స్క్రిప్షన్స [టెక్స్ట్] వాల్యం ౪-వ పేజి ౨౬౧) గూడా దెల్పుచున్నది. వీరశైవ ధర్మమున

"లింగార్చనైక శరణో దేవమన్యం న పూజయేత్"
"అన్య దేవాలయం వర్జయేత్..........." (వీరశైవాచార ప్రదీపిక)
"శైవేపి స్థావరే పూజాం నమస్కారం పరిత్యజేత్" (శీలప్రకరణం)
"యే స్థావరార్చనాసక్తాః వీరశైవాస్తు తే కథం" (వీరాగమము)

ఇట్టి ప్రమాణములనేకముండుటవలన వీరశైవులైనవారు ఇతర స్థావర శివలింగముల పూజించుట ధర్మవిరుద్ధమగుచున్నది. మరియు దేవాలయ అర్చకత్వమును జేయు జంగమములు క్రియా కట్టడి (పాదపూజ) కే అనర్హులని వారిని వదలుట సర్వసామాన్యాచరణగా యున్నది. దేవాలయముల అర్చకత్వమే వృత్తిగా గలిగిన 'తంబళ' అను యొకతెగ వీరశైవులలో గలదు. అట్టి వారితో ఇతర వీరశైవులు బళికె భోజనములుగూడా యొనర్ప కున్నారు. ఈ విధముగ వీరశైవమున స్థావర లింగపూజ నిషిద్ధమగుచున్నది. అట్టి వృత్తియే గల్గిన భిక్షావృత్తులకు పీఠాధిపత్యము, జగద్గురుత్వము గలవట!

౨, ౩. ౪ అంశములనుండీ శ్రీశైల భిక్షావృత్తులకు, భార్యాపుత్రులు గలిగియుండుట (గృహస్థాశ్రమమనుట) సంన్యాసము (అథవా బ్రహ్మచర్యము) లేకపోవుట కుటుంబవర్గమునకు (గురువర్గమునను) జేరినవారనుట. భిక్షావృత్తి అను బిరుదు ముండుట, మొదలగు సంగతులు తెలియుచున్నవి.

గృహస్థాశ్రమము పొందినవారు పీఠాధిపతులు గారని అనేకులు నిర్ణయించినారు. విమర్శకాగ్రేసర బండారి తమ్మయ్యగారు "మల్లికార్జున పండితుడు జీవితాంతము వరకు గృహస్థాశ్రమస్థుడై భార్యాపుత్రాదులతో గాపుర మొనర్చినవాడని పాల్కురికి

సోమనాథుడు రచించిన చరిత్రమువలన దెల్లమగును.........ఈ వీరశైవ పంచాచార్యుల పీఠాధికములుగూడా పారంపర్యముగ సంన్యాసాశ్రమము (కేవల సంన్యాసముగాదు) స్వీకారమొనర్చు వారిచేతనే యల్లప్పుడు నధిష్ఠింపబడుచున్నవి. బుద్ధిమంతులకు మల్లికార్జున పండితుడు ఆచార్య పండితుడు గాదనుట కీయొక్క విషయమే చాలున"ని దెల్పినారు(విభూతి పత్రిక ౧-౯ పు ౫౨-౫౮.) ఇట్టి విమర్శలుండియుగూడా భిక్షావృత్తులకు పీఠాధిపత్యము, జగద్గురుత్వము గలదట. ఈ నింద సరిపుచ్చుకొనుట కొరకేనేమో. శ్రీశైల ఆచార్య పండితారాధ్యులుగారని అనేకులచే నిర్ణయింపబడిన గృహస్థాశ్రమస్థులగు అమరగుండ మల్లికార్జున పండితారాధ్యుని, అతని పుత్రుడగు కేదారయ్యను, శిష్యుడగు గృహస్థుండైన దోసమయ్యను, మరియొక వెరయపద్మరసు తాతయు కల్లకురికి ప్రభువుగాయుండి విరాగియై శ్రీశైలము చేరిన కుమారసంభవ కృతిపతి జంగమ మల్లికార్జునుని, భిక్షావర్తుల శ్రీశైల గురుపరంపరలో జేర్చి ౧౯౫౨ లో ప్రకటింపబడిన భిక్షావర్తులలో నొకర (నాగలూట భిక్షావృత్తియనుగ్రహీతుల)గు గుంతకల్లు మఠమునయుండు శ్రీ వాగీశ శివాచార్యులవారి జీవసచరిత్రలో చూపబడినదా? యని సందేహింపవలసియున్నది. గాని వీరెవరుగాని శ్రీశైల జగద్గురు పీఠమని శివాగమములలో జెప్పిన మూలపీఠ గురుపరంపరలో జేరినవారుగారు. శిష్యపరంపరలో జేరిన ఆరాధ్య బ్రాహ్మణులై యున్నారు. వీరు స్వతంత్రులైన పిమ్మట వీరిచె నెలకొల్పబడిన పీఠములు, మఠములు, గుహవులు నేటికిని ఉత్తర దక్షిణ దేశములందున్నవి.

వీరశైవమున స్థావరలింగార్చనొక్కటే గురుపీఠాధిపత్యమునకు అనర్హమగుచుండ మరియొక అనర్హతను గణించు గృహ

స్థాశ్రమముతో గూడా గల్గియుండు భిక్షావృత్తులకు శ్రీశైల జగద్గురు పీఠాధిపతిత్వము గలదట!

ఈ విధమైన చరిత్రగల భిక్షావృత్తి పీఠాధీశ్వరులు తమ జగద్గురుత్వము ప్రచారమొనర్చుట కొరకు ౧౯౫౫లో 'విజయ' అను గ్రంథమును ప్రకటించిరి. తమ పారంపర్యముగ అనూచానముగా వచ్చుచున్న 'భిక్షావృత్తి' అను పేరును మరుగుపరచ దలంచి గాబోలు తమ పేరు "శ్రీశైల జగద్గురు వాగీశ పండితారాధ్య" (విజయ) అని చెప్పినారు. గాని, అదే విజయలో తమ పూర్వగురువు పేరు చూపుటలో 'నాగలూటి భిక్షావృత్తి శివాచార్య' అనియే చెప్పబడినది (౧, ౨. ౩, ౧౯ పు.) మరియొక స్థలమునందు ఆ పేరుకు 'రాజ దేశికేంద్ర' అని పెంచబడియున్నది. ఆ పరంపరకు యేనాడులేని 'దేశికేంద్ర' ప్రశస్తి ఈనాడందుకొన్నది. ఆ గురు పరంపరకు యుండిన భిక్షావృత్తి ప్రశస్తిని తాము తొలగించుకొనడము, యేనాడులేని 'దేశికేంద్ర' ప్రశస్తి తమ గురువులకు తగిలించడములో గల అంతరార్థమును వ్యాఖ్యానించడములో ఆ మఠము శాఖా మఠమనియు, ఆ ఆచార్యత్వము ఉపాచార్యత్వమనియు యేర్పడునను శంకవలననే అట్లొనర్చియుందురని గొందరూహించిరి. ఇది ఇట్లుండ అదే విజయలో సూరాపు మఠమును శాఖా మఠముగా జూపిరి (౧౮ పు.) మరియు నిడుమామిడి మఠపు బగ్గె 'స్పష్టీకరణ' యను తారీఖులేని దీర్ఘప్రకటనగావించి అందులో నిడుమామిడి మఠము శాఖా మఠముగా జూపిరి. ఈ విధముగ ప్రకటించుట సరిగాదనియూ. నిడుమామిడి తమ శాఖామఠమై యుండినదానిని నిర్ధారణ చేయునట్టి ఆధారములను బహిరంగ పరచుమనియూ, హావేరి, శివమొగ్గ, గిరియాపుర మొదలగు వీరశైవ మండలివారును నిడుమామిడి సంస్థాన

ప్యవస్థాపక సమితియున్ను బహిరంగముగా ప్రకటనలు గావించి నను, 'శ్రీశైల పండితారాధ్య మూలపీఠము' అను గ్రంథమును ప్రకటించినను (౧౯౫౧ శ్రీ పత్రికా కార్యాలయము) సరియగు సమాధానములను, ఆధారములను బహిరంగపరచక గుంతకల్లు మఠమున 24–6–1952 జరుపబడిన ద్వాదశ వార్షికోత్సవమునందు యొక జీవన చరిత్రను ఉద్ఘాటన మొనర్చి అందులో పాతపాటే పాడి సరిపుచ్చుకొన్నారు. అస్తు.

పీఠపు దుస్థితి

ఈ చరిత్రనుండీ దెలియుచుండునట్టి శ్రీమన్నిడుమామిడి శ్రీశైల మణిఖచిత కనక సూర్యసింహాసన మధిష్ఠించిన గురు వర్యులు ఇంచుమించు ౨౦౦ యేండ్లప్పటికివరకూ త్రిలింగ, కర్ణా టక తమిళ, మహారాష్ట్ర దేశములలో గూడిన శ్రీశైలాధిపత్యము గల దక్షిణభారత దేశమునందు దేశసంచారము లొనర్చుచు ఈ పీఠమునకు జేరిన వేనవేలు శాఖామఠములను వాటికి సంబంధించిన మాన్యమిరాసులను తమ ఆధిపత్యమున యుంచుకొని శిష్యకోటిని ఆదుపాజ్ఞలలో ప్రవర్తింపజేసి దండనఖండన ప్రాయశ్చిత్తాధికార ములను జరుపుచూ గురుసార్వభౌములై పరిపాలింపుచూ వచ్చి నారు. గూళూరు సంస్థానమున అపారమైన ద్రవ్యము, మహా రాజులొసంగిన స్వర్ణభూషణములు, సువర్ణపత్ర శాసనములు భూ స్థాపితములై యుండినవి. *

---

* శ్రీ నిడుమామిడి గూళూరు సంస్థానమున పూర్వపు స్వాములవారు భూస్థాపితమొనర్చిన ద్రవ్యము, బంగారుయొక్క వివరము :—

బురుజులో దేవమూలలో రాగి అండాలోయుంచిన ధనము	15,000
సదరు కణజములో దేవమూలలో భద్రించినది	7,100

క్రీ॥ శ॥ ౧౮౩౫ ప్రాంతమున ఈ పీఠమునకు పట్టాధికారులైన శ్రీ. శ్రీ. శ్రీ. ఇమ్మడి కరిబసవరాజ దేశికేంద్రులవారి యనంతరము స్వాముల పరిపాలనలో వారు కేవల నిష్ఠాగరిష్ఠులై దేశసంచార మొనర్పక స్వస్థానమందేయుండిపోవుటచే శాఖామఠముల మాన్యముల విషయములో అనాయకత్వ మేర్పడుచూ వచ్చినది.

శాఖామఠములలో దీపారాధన కైంకర్యములకై నేమించిన వారు మఠములు శిథిలమగుచుండినను వాటిని మరమ్మత్తు చేయుటలో శ్రద్ధవహించక పోవుటచే గొన్ని మఠములు పూర్తి శిథిలమొంది గుర్తింప అసాధ్యమగు స్థితిబొందియున్నవి. మరికొన్ని

బయటి కణజములో యుంచినది	4.500
సదరు రెండు కణజాలు కలసిన మూలలో వేసియుండేది	11.182
బురుజువాకిలి ఉత్తరపార్శ్వాన భూమిలోయుంచినది	10.500
భవంతిలో పరమటవాకిలి బచ్చలింటిలో పూడ్చినది	2,000
బురుజువాకిటిలో 3-వ అంకణం పారిగోడలో వుంచినది	5.000
దిడ్డివాకిలి తూర్పు పాపటి బండక్రింద వుంచినది	2.500
భవంతి దక్షిణమూల గాడిక్రింద వుంచినది	22,000
	79,782

— బంగారు నగల వివరము —

తు. 123¼	బంగారు మొలతాళ్లు	7
114½	చంద్రహారాలు	6
72 1/8	కంఠీసరాలు	5
60	కరిడిగ సరిపెణలు	7
369 14/16		

విరక్తస్వాముల కైవశమైనవి. ఇంక గొన్నితాకట్టు, విక్రయాదులతో ఫరాధీనమైనవి. మరియూ గొన్ని ఆయా మఠములలో యున్నవారి స్వంతసొత్తైపోయినవి. శాఖా మఠముల గుర్తింపజూనగా ఈ దుస్థితులు దెలియబడుచున్నవి.

పీఠపు దుస్థితిని చూచి శిష్యాదులేర్పరచుకొన్న సంఘమువారు ప్రకటించిన (౭-౮-౧౯౨౨ నుండీ, ౨౬-౮-౧౯౨౩ వరకు) వార్షిక నివేదికలోని

జమా—ఖర్చులిట్లున్నవి.

— జమా —

బంగారు అమ్మినబాబతు కర్చుపడినది పోగా మిగిలినది కమిటీవారి వశం శ్రీవారిచ్చినది	12,675- 0- 0
పాత కథావణి రీత్యా రావలసిన బాకీలు	8,431- 0- 0
క్రొత్త కథావణి రీత్యా డిటో	16,000- 0- 0
వీరభద్రప్పగారి వద్ద అప్పు పుచ్చుకొన్నది	550- 0- 0
పాత బాకీలు వసూలు	150- 0- 0

దిగవ వ్రాసినవి మొదలు పై వ్రాసిన పట్టిలోయున్న నగలు వగైరా వేసియుండేది. ఈ రహస్యము కుటాగోళ్ల నంజప్పకు తెలుసును. విజయ సం|| రం ఆషాఢ బ|| ౧౦ రల్లు తాగీఖనకేశినది. (క్రీ|| శ|| 1773.)

ఈ పట్టీపైన 13-11-1922 తేదిన కోలారు డి|| సబ్ డివిజనల్ ఆఫీసరుగా యుండిన, అబ్దూల్ వాజీద్‌గారి చేవ్రాలుగా బడియున్నది.

(పై సొత్తులను బహిరంగ వేలము వేసిన ప్రశంశలో సర్కారుకు దెలపగా వారు తనికీజేసినప్పుడు పై చేవ్రాలు చేయబడినది.)

పాదకాణికెలు	256-12-10
భూమి గుత్తలు	210- 0- 0
తస్తీకు	63- 5- 4
ఫలసాయం అమ్మకం	180- 7- 9
దీపారాధన కాణికె	8- 3- 8
అపరాధములు	5- 0- 0
	38,512-14- 4

— ఖర్చు —

మైసూరు బ్యాంకులో డిపాజిట్లు			10,000- 0- 0
స్టేటులోను బాండు			1,000- 0- 0
రావలసిన బాకీలు			17,709-12-11
కరుడు బాకీలు			3,964- 0- 0
మఠం సిరస్థాదారు బాకీ			1,500- 0- 0
శాశ్వత కార్యములకు ఖర్చు			1,024- 0- 0
ఇతర ఖర్చులు			853-13- 6
దాసోహమును ౫ం పల్లాల వడ్లు ౨ంపల్ల రాసులుగాక			965-13- 0
కందాయము (శిస్తు)			481-11- 9
మిరాసులకు			27- 0- 0
దర్బారు ఖర్చులు			112- 9- 0
సాదిలవారి ఖర్చు			39- 4- 0
కూలీలు	29-12-11	బాకీలు దీర్చినది	116- 2- 0
నౌకర్ల జీతం	350- 0- 0	చిల్లర ఖర్చులు	31- 7- 2
ధర్మం	211- 8- 0	నగదు శిల్కు	45- 7- 6
			38,512-14- 4

యజమాన్ ఎ. బి. అక్కలయ్య దీక్షితులు గట్లు
ఆడిటర్ ౨౬-౮-౧౯౨౩

లక్షాంతర రూపాయల సుస్థితులలో మణుల రూపముగల బంగారములో విలసిల్లిన సంస్థానము వేల రూపాయలలో కరుడు బాకీలతో గానబడినది. సంస్థాన వరుంబడులు తగ్గి, బాకీలు రాక ఖర్చులధికమై యున్నధనము వ్యయమైనది. వ్యవస్థాపక సమితి నామమాత్రావశిష్టమై సంస్థాన పరిపాలన స్తంభించిపోయినది.

సంస్థాన మారుపత్తేదార్ (ఏజంటు) గా యుండిన యస్. హంపయ్యగారు ప్రకటించిన "శ్రీశైల సింహాసనాధీశ్వర శ్రీ సిద్ధ మాయిడి స్వామిగళవర సంక్షిప్త చరిత్ర" అను గ్రంథము పీఠికలో "యిప్పటికి సుమారు అరువది సంవత్సరముల మొదట ఈ మఠ మునకు (గూర్చు మఠమునకు) దీపావళీంగలు ప్రవేశించి యాత్ర చేసినప్పటిలో ఈ మఠములో యుండిన బహు ప్రాచీనకాలపు నస్మయము, శాసనములు, కాగదపత్రములు నాశన మొందినట్లు తెలియవచ్చిన"దని చెప్పుచున్నారు (VI పు.) మరియు ఈ చరిత్రలో "జగద్గురు ౫-వ ఇమ్మడి కరిబసవరాజ దేశికేంద్ర స్వాములవారు.......శ్రీ స్వాములవారు సుమారు ౩౦ సం॥ముల వయస్సునందే ఈ పీఠాధిపతులై యుండిరి. ధనకనకాది లక్షలకొలది బుడజ సొకదానిని గడ్డించి..........శ్రీ మఠమునందే వైరాగ్య చక్రవర్తియైయుండిరి..........వీరు రాజులయు అనతి క్షేత్రమున ప్రకాశమునను రాకపోవుటచే మైసూరు సర్కారువారిచే అన్యాక్రాంతమై శ్రీ మఠముయొక్క రక్షణలో యుండిన ఇనాంగ్రామములు, భూములు,

ఒంపెడు గొప్ప విషయములు మఠమును వదలిపోయినవి.......జగద్గురు శ్రీ పట్టద మరికరిబసవరాజ దేశికేంద్ర స్వాములవారి కాలములో శ్రీ మఠముయొక్క ఆశ్రితాధికారులైనవారి అశ్రద్ధచేత ఈ పీఠముయొక్క ప్రభావము ప్రకాశమునకు రాక మేఘచ్ఛాదనమై వుండుట బహు సంతాపకరమైయున్నది........... అనేక దూరప్రాంత్యముల శిష్యమండలికి సుమారు నూరారు సం॥ ములనుండీ శ్రీ జగద్గురువుల దర్శనమే లేకయున్నది..........." అని వ్రాసినారు. పై విషయములను చదివినవారికి ఈ సంస్థానపు పూర్వవైభవమును, ౧౯౨౩ సం॥ రము నాటి దుస్థితియు బోధపడగలదు. ఇట్లుండగా వీరశైవ సమాజమున ఆచార్యవర్గ, విరక్త వర్గములేర్పడి హోరాహోరి వాగ్యుద్ధములగుచుండు సమయమున ౧౯౧౮ మార్చి నెలలో శ్రీ కాశీక్షేత్రమున జరుగుగొప్ప పంచాచార్య సమ్మేళనమునకు శ్రీశైల జగద్గురు పీఠాధిపతులుగా వచ్చి తమ స్థానమలంకరించి పంచాచార్య సమ్మేళన కార్యక్రమములో పాల్గొనవలసినదిగా గోరబడిన ఆహ్వానము ఈ పీఠాధిపతులకు రాగా మైసూరు స్టారు పత్రికనుండియు, భక్తులనుండియు ఆచార్య—విరక్తులలో గల్గిన ఉద్రిక్త పరిస్థితుల నెఱింగినవారగుటచే ఆ సమ్మేళనలో పాల్గొన యిష్టగించక ఉత్తరప్రత్యుత్తరముల గూడా జరుపక ఈ పీఠము వారు మౌనము వహించిరి. సమ్మేళనములో పంచాచార్య స్థానములను భర్తీ చేయుట అప్పటిలో తప్పని సరియగుటచే శ్రీశైల మల్లికార్జున దేవాలయ సంబంధమునే సరిపుచ్చుకొని శ్రీశైల ఆచార్య స్థానమును భిక్షావృత్తులకొసంగిరి. ఈ దుస్సం

ఘటన నిడుమామిడి శ్రీశైల పీఠాధిపతులకు చిరకాల కళంకముగా మార్పుబొందినది. ఈ అవకాశమే భిక్షావస్తులకు శ్రీశైల జగద్గురుత్వ ప్రచారమున కాధారమైనది. శ్రీశైల జగద్గురు సార్వభౌములై దక్షిణ భారత దేశమంతటను పాలించిన ఈ పీఠాధిపతులు నిడుమామిడి స్వాములై నిలచియుండినారు. గోరుచుట్టుపై రోకటి పోటన్నట్టు పీఠాధిపత్యమునకు మరియొకరిని నియమింపకనే గురువర్యుల లింగైక్యము సంభవించినది. అంతుపై మైసూరు సర్కారువారు నియమించిన అడ్వయిజరి కమిటీవారి ఆధిపత్యము క్రింద మఠమాన్యములుండుట తటస్థించి నిడుమామిడి శ్రీశైల జగద్గురు పీఠము కాంతిహీనమై కడకు శిష్యకోటి విస్మరించు విపత్కర పరిస్థితిలో నిలచి జీర్ణోద్ధారణ దీక్షాపరుడగు పటువునకై నిరీక్షింపుచుండినది.

శ్రీ ధర్మగురువుల అనుగ్రహముచె ధైర్య సాహసములతో పాటు విద్యా సాహిత్యములు గల్గిన మూర్తి లభ్యమై శా|| శ|| ౧౮౬౧ ప్రమాదినామ సం|| ర జ్యేష్ఠ బ|| ౧౦ ఇందువారము (౧౨-౬-౧౯౩౯) న నిడుమామిడి శ్రీశైల మణిఖచిత కనక సూర్య సింహాసనము నధిష్ఠించి జగద్గురు పట్టమును బొంది ప్రమాదముల నరికట్టి పునరుద్ధరణ కుపక్రమించుటచే గల్గిన శిష్యకోటి భాగ్యమే అముద్రితమై అంతరింపనున్న తాళపత్ర గ్రంథ శిథిలావశేషముల సంగ్రహించి చక్కని ముద్రణలో మనకు ప్రసాదించిన శ్రీశైల పండితారాధ్య చరిత్ర.

పీఠపు క్రాంతి

శ్రీశైల మార్గ సింహాసనమున సూర్యోదయమగు మఠ మందిరమాసన్నమై [illegible] జిల్లా అంబరగెడ్డ అను గ్రామమున శివమాహేశ్వర పూజ్య దంపతుల గర్భమునను విరోధికృన్నామ సం॥ర ఆశ్వీజ శు॥ ౬ రో సుముహూర్తము (౧౮౯౧-౯-౧౯౧౧) న శుభోదయకాలమున జననమై చంద్రశేఖర నామమును పొంది అంబరగెడ్డయందే వచ్చి ఉన్నారు (గవిని తాలూకా) గ్రామ పాఠశాలలో మాతృభాషయును సంస్కృతమును అభ్యసించి తన పదు నాల్గవయేట (౧౯౦౫). [illegible] రాజధానికి చేరిన [illegible] జిల్లా [illegible] గ్రామ సమీపమున గల 'శివయోగ మందిరము' ను గురుకులము (పాఠశాల) నందు న్యాయశ వర్షములుండి గురుశు శ్రూష గలిగించు అష్టాంగ శివయోగములతో పాటు సంస్కృతభాష నభ్యసించి కలకత్తా విశ్వవిద్యాలయపు సాహిత్య: వేదాంత. వ్యాకరణ. సాంఖ్యయోగముల పరీక్షలలో యుత్తీర్ణులై ఇంకను యున్నత శాస్త్రాభ్యాసార్జన కొరకు బెంగళూరు నగరమును చేరి (౧౯౧౨) యుండిన చంద్రశేఖర దేవరులవారి నియమ నిష్ఠ విద్యా సాహిత్య ములను తెలుసుకొని నియమానుసారము అస్ఖలిత [illegible] ఈ మూర్తి పీఠాధిపత్యమునకు తగినవారని ప్రధమముగా నొసంగిన సలహా ననుసరించి మైసూరు మహారాజా ప్రముఖులైన కోలారు కలెక్టర్ అధికారిగారి సహాయ్యమున ౧౯౧౬-౯-౧౯ [illegible] శ్రీమన్మహామహిడి శ్రీశైల మఠాధిపతి రామ సూర్యసింహాసనమునకు జగద్గురు పట్టాభిషిక్తులై శ్రీ. శ్రీ. శ్రీ. చన్నబసవరాజ దేశికేంద్ర మహాస్వాములను పేర ప్రఖ్యాతి.

ಶ್ರೀಶೈಲ ಜಗದ್ಗುರು ನಿಡುಮಾಮಿಡಿ ಶ್ರೀ ಚನ್ನಬಸವರಾಜ ದೇಶಿಕೇಂದ್ರ ಶಿವಾಚಾರ್ಯರ
ಕಾಂಚಿವರ ಕ್ಷೇತ್ರದಲ್ಲಿ ಅಡ್ಡಪಲ್ಲಕ್ಕಿ ಮಹೋತ್ಸವ

శ్రీ సన్నిధివారి సంస్థాన జీర్ణోద్ధరణ వెనువెంటనే ప్రారంభింపబడినది. మరుగుపడిన మణిఖచిత కనక సూర్య సింహాసనము మణిఖచిత రజత సూర్య సింహాసనమై దర్శనమిచ్చినది. రజతాందోళిక ధ్వజపతాకాదులు నెలకొనినవి ఆధునిక చలన శకటము (మోటారుకారు) సంచారమునకు సంసిద్ధమైనవి. ఉష్ట్రాశ్వరథ రౌప్యాలంబులు ఆయత్తమైనవి. ౧౯౪౦ యందే సంచారము ప్రారంభమైనది. మైసూరు రాష్ట్రమున కోలారు, చిత్రదుర్గ ప్రాంతములను, చన్నరాష్ట్రమున అనంతపుర మండలము. చిత్తూరు మండలము, వేలూరు మండలము, సేలం మండలము, చంగల్పట్టు మండలములలో గొంతగొంత ప్రాంతమును, కాంచి, బొంబాయి ప్రాంతమున ధార్వాడ, బీజాపురం, బెళగాం మండలములలోను, హైదరాబాద్ రాష్ట్రమున కొప్పళ ప్రాంతమునను సంచారము నడచినది. ఈ సంచారమునకు ఆయా ప్రదేశములందు సర్కారువారి రహదారి సహకారము లభించినది. జగద్గురు బిరుదు బిరుదావళులతో అడ్డపల్లకీ మహోత్సవము లనేకము జరిగినవి. మరుగుపడిన శాఖా మఠమాన్యములనేకము బయల్పడినవి పూర్వ గురువరేణ్యుల అద్భుత లీలలు సన్నిధివారిని మరికొంత సాహసింప జేసినవి.

శ్రీ సన్నిధివారి సంచారమున యూహార మహా సభలు సమావేశమగుచుండినవి. సన్నిధివారు సమాహితులైన సభ్యులకు యుపన్యాసముల నొసంగియు, శిష్యకోటికి సదుపదేశము లొసఁగియు, లోకకల్యాణమునకు సందేశములొసంగియు, నిడు

మాడిడి శ్రీశైల జగద్గురు పీఠపు శిష్యమండలిలో నూతనో నోత్సాహమును గలిగించిరి.

శివాచార్య, శివశరణ సాహిత్యమును సామాన్య మానవులు తెలుంగు సరళశైలిని రచింప సంకల్పించి గ్రంథరచన నుపక్రమింప ఉదాత్తులైన దాతలు ముందువచ్చి ముద్రణలొనర్చి ధన్యులైరి.

శ్రీ సన్నిధివారు జగద్గురు పీఠమధిష్ఠించిన పంద్రెండేండ్లలో భక్తులకు ప్రసాదించిన జ్ఞాన భాండారమునందు,

౧ అక్కన లావణి
౨ అక్కన బాళు
౩ యోగాంగ త్రివిధి
౪ ఆద్యక్కి మారయ్య
౫ మహాదేవమ్మన వచనగళు
౬ శీళ్నడి
౭ అల్లయ్యన బెళకు
౮ సమ్యజ్ఞాని చన్నబసవణ్ణ
౯ అణ్ణన బతుకు
౧౦ ముప్పినార్యర భావపాత్రగళు
౧౧ గురువిన గెలువు
౧౨ షష్ముఖి కరిబసవేంద్రర ఒసగె
౧౩ యోగక్షేమము
౧౪ హణ్ణు-కాయి
౧౫ నాను-నీను
౧౬ హొన్నుహక్కి (కావ్యం)
౧౭ మణిముకురం („)
౧౮ కారణిక కుమారయోగి
౧౯ మణికాంతి
౨౦ రన్నచుక్కి
౨౧ యోగిరాజ ప్రభుకుమార పట్టాధ్యక్షరు
౨౨ దేవదాసిమయ్య ప్రోక్తి
౨౩ శ్రీశైల పండితారాధ్య చరిత్ర

ఈ గ్రంథముల రచించి శివశరణుల సాహిత్యమును సమీక్షించి గూఢభావముల విశదీకరించి, గురు-విరక్త మఠాధిపతులెవరును దలపెట్టని శివయోగానుభవ ప్రచారమును తాము గావించి, గురు–విరక్త సహకారమునకై విశేష కృషియొనరించిరి.

శిష్యమండలిచే ౧౯౫౧-వ సం॥ రం జూన్ మాసమున బెంగుళూర నగరమునందు జరుపబడిన శ్రీ సన్నిధివారి పట్టాభిషేక ద్వాదశ వార్షికోత్సవమున—శ్రీ సన్నిధివారి సాహసము, సాహిత్యము, గురు–విరక్తభావభేదరహితము, నిజ సంస్థాన పునరుద్ధరణము పలువురచే ప్రశంసింపబడినది. శిష్యమండలిచె సమర్పింపబడిన 'శ్రీ నిడుమామిడి సన్నిధియవరు' (అ. న. కృష్ణరాయ రచితము) నుండీ శ్రీ సన్నిధివారి ఆదర్శ జీవితము వ్యక్తమైనది. మరియొక 'శ్రీశైల పండితారాధ్య మూలపీఠము' (గు. తి. అక్కులయ్య దీక్షిత విరచిత విమర్శక గ్రంథము) నుండీ ఈ పీఠపు ప్రాచీనత, శ్రీశైల మూలత్వము ప్రకటమై దుర్వాదముల ఛేదించినది. శ్రీమన్నిడుమామిడి శ్రీశైల మణిఖచిత కనక సూర్యసింహాసనము మధ్యందిన సూర్యుడై వెలగొందినది.

శ్రీ నిడుమామిడి శ్రీశైల సంస్థానమున ముప్పదేండ్ల (౧౯౨౨) నాడే వ్యవస్థాపక సమితిలో యొక సభ్యుడునై ఆ యేడు ఆడిటర్ (లెఖలను పరిశీలించువాడు) గా యుండు భాగ్యమబ్బి సంస్థాన విషయములు గొంత తెలిసియుండినది. అప్పటిలో ఈ చరిత్ర ముద్రణై యుండిన నశింపుగాక యుండిన

స్మృతిసూత్ర శాసనములలోని సంగతులు, పదముల వ్యాప్తిని నమ్మినము (మహారాజులచే నొసగబడినవి). శాసనపత్రములలోని విషయములు మరికొన్ని లభ్యమగుచుండెడివి. అట్టి అవకా మానాటితో అంతరించినది. పూర్వపరిచయము గొంతయుండుట వలన లభ్యములైనవాటినుండీ అనేక విషయములనేరింగి ఈ గ్రంథమునకు అసమగ్రమైన ఈ పీఠికను వ్రాసితిని. ఈ మహా కృతికి పీఠికను వ్రాయు అవకాశము గల్గుట నామహాభాగ్యమని సంతసింపుచున్నాడు.

ఈ గ్రంథమునకు పీఠిక వ్రాయు అవకాశము గల్పించిన శ్రీ జగద్గురు పరమసన్నిధికి నా సాష్టాంగ ప్రణామములర్పించి, ఈ పవిత్ర ప్రయత్నమునకు మూలకారణభూతులై, సుమారు ముప్ప దేండ్లనుండియు పీఠపు దివ్య చరిత్రము [illegible]. [illegible] పత్రికలలో ప్రకటించి పీఠపు మాహాత్మ్యమును ప్రకాశింపు [illegible] శ్రీ పండితారాధ్య [illegible] ఆస్థాన విద్వాన్. అద్వైత విద్యాభూషణ బ్ర|| శ్రీ. ఎం. కె. [illegible] (సంపాదక మండలి అధ్యక్షులు) [illegible]. ఈ పీఠికకు ఆధారముగా నైకొన్న గ్రంథకర్తలకు [illegible] లొనర్చుచున్నాడ.

విద్వజ్జన [illegible].

గట్టు గ్రామం, [illegible] గు. లి. [illegible] దీక్షితులు.

——: o :——



ಶ್ರೀಶೈಲ ಜಗದ್ಗುರು ನಿಡುವಮಾಮಿಡಿ ಶ್ರೀ ಚನ್ನಬಸವರಾಜ ದೇಶಿಕೇಂದ್ರ ಶಿವಾಚಾರ್ಯರ
ಹಿಂದೂಪುರ ರಜತಾಂದೋಳಿಕೋತ್ಸವ

ಪೀಠಿಕೆ

ಕವಿ ಕಾಲವಿಚಾರ

೧. ಪುಲ್ಲಕವಿ:—ಶ್ರೀಶೈಲಪಂಡಿತಾರಾಧ್ಯ ಚರಿತ್ರೆಯನ್ನು ಬರೆದ ಕವಿ ಪುಲ್ಲಯ್ಯ. ಈತನು 'ಮತಸ್ಥಲ' ಎಂಬ ಪುರಾತನ ಗ್ರಂಥದ ಆಧಾರದಮೇಲೆ ತನ್ನ ಕಾವ್ಯ ಬರೆದಿರುವುದಾಗಿ ಪ್ರಥಮಾಶ್ವಾಸದಲ್ಲಿ (ಪ.೭೬) ನಿರ್ದೇಶಿಸಿದ್ದಾನೆ. ಈತನು ಹಿಂದಿನ ಪಟ್ಟದಲ್ಲಿರುವ ೨೪ನೇ ಪಟ್ಟಭದ್ರರಾದ ೪ನೇ ಇಮ್ಮಡಿ ಹರಿ ಬಸವರಾಜದೇಶಿಕೇಂದ್ರ ಶಿವಾಚಾರ್ಯ (ಕ್ರಿ. ೧೬೭೫-೧೬೯೫)ರ ಅನುಜ್ಞೆಯಂತೆ ಈ ಕಾವ್ಯ ಬರೆದು ಆ ಮೂರ್ತಿಗಳ ಚರಿತ್ರೆಯ ಮಧ್ಯಭಾಗದವರೆಗೆ ಏಳು ಆಶ್ವಾಸಗಳ ಕೃತಿ ರಚಿಸಿರುತ್ತಾನೆ. ಏಳನೇ ಆಶ್ವಾಸದ ಕಡೆಯಲ್ಲಿ ಈ ಜಗದ್ಗುರುಗಳವರಿಗೆ ಆರ್ಯಗುರುಗಳವರು ಸ್ವಪ್ನದಲ್ಲಿ ಬಂದು ಪ್ರೇರಿಸಿದ ಪ್ರಕಾರ ತನ್ನನ್ನು (ಪುಲ್ಲಕವಿಯನ್ನು) ಬರಮಾಡಿಕೊಂಡು ಪಂಡಿತಾರಾಧ್ಯ ಚರಿತ್ರೆ ಬರೆಯಲು ಹೇಳಿದಂತೆಯೂ, ಆ ವರ್ಷ ಗುರುಗಳವರು ಪದ್ಧತಿಯ ಪ್ರಕಾರ ಪ್ರತಿವರ್ಷ ನಡೆಯುವ ರಥಸಪ್ತಮಿ ಉತ್ಸವದ ಅಂಗವಾಗಿ ಏರ್ಪಡಿಸಿದ್ದ ಭದ್ರಕಾಳೀ-ಕುಮಾರ ವೀರಭದ್ರರ ಉತ್ಸವ ವಿಗ್ರಹಗಳ ಪ್ರತಿಷ್ಠೆ ಮತ್ತು ರಥೋತ್ಸವಗಳ ಸಂದರ್ಭದಲ್ಲಿ ಕವಿಗೆ ಸನ್ಮಾನಿಸಿದಂತೆಯೂ ಹೇಳಿ ಕಾವ್ಯ ಮುಗಿಸಿರುತ್ತಾನೆ. ಆದರೆ ಅಲ್ಲಿಗೆ ಸದರಿ ಜಗದ್ಗುರುಗಳವರ ಚರಿತ್ರೆ ಅಂದಿಗೆ ಮುಗಿದಿರಲಿಲ್ಲವೆಂಬುದು ಇತರ ದಾಖಲೆಗಳಿಂದಲೂ ಸ್ಪಷ್ಟವಾಗಿದೆ. ಆದುದರಿಂದ ಈ ಗ್ರಂಥವು ಕ್ರಿ. ಶ. ೧೬೮೦ರ ಸುಮಾರಿನಲ್ಲಿ ರಚಿತವಾಗಿರಬೇಕೆಂದು ಹೇಳಬಹುದಾಗಿದೆ. ಈ ಪೂಜ್ಯಪಾದರು ಕ್ರಿ. ಶ. ೧೬೯೫ರಲ್ಲಿ ಲಿಂಗೈಕ್ಯರಾಗಿ ತರುವಾಯ ಪಟ್ಟಾಭಿಷಿಕ್ತರಾದ ೬ನೇ ಮರಿಕರಿಬಸವರಾಜ ದೇಶಿಕೇಂದ್ರ ಶಿವಾಚಾರ್ಯರ (೧೬೯೫-೧೭೩೫) ಮತ್ತು ೫ನೇ ಇಮ್ಮಡಿ ಹರಿ ಬಸವೇಂದ್ರರ (೧೭೩೫-೧೭೫೫) ಚರಿತ್ರವನ್ನು ಒಳಗೊಂಡ ತಾಳ್ಮಕು ಕೊತ್ತುರುವ ಗ್ರಂಥ ಅನ್ಯಕವಿಯಿಂದ ಮುಗಿಸಿದಂತೆ ತಿಳಿದುಬರುತ್ತದೆ. ಆದುದರಿಂದ ಪುಲ್ಲಕವಿಯು ಕ್ರಿ. ಶ. ಸು. ೧೭ನೇ ಶತಮಾನದ ಕಡೆಯಭಾಗದಲ್ಲಿ

ಈ ಚರಿತ್ರೆಯನ್ನು ರಚಿಸಿದನೆಂದು ಧಾರಾಳವಾಗಿ ಹೇಳಬಹುದು. ಅಂದಿನಿಂದ ಸುಮಾರು ೫೦ ವರ್ಷಗಳ ವೇಳೆಗೆ 'ಬ' ಪ್ರತಿಯು ಸಿದ್ಧವಾಗಿರಬಹುದು ಎಂದು ಸದರಿ 'ಬ' ಪ್ರತಿಯ ಆಶ್ವಾಸಾಂತ್ಯಗಳಲ್ಲಿ ಕೊಟ್ಟಿರುವ ವಿಕಾರಿ, ಶಾರ್ವರಿ, ಮತ್ತು ಪ್ಲವ (೧೭೭೯--೮೧) ವರ್ಷಗಳ ಮಿತಿಯಿಂದ ತಿಳಿದುಬರುತ್ತದೆ.

ಪ್ರಕೃತಕವಿಯು 'ನನ್ನವಿಜಯವು' ಎಂಬ ಮತ್ತೊಂದು ಕಾವ್ಯವನ್ನು ಬರೆದಿರುವುದಾಗಿ ಶ್ರೀ ಟಿ. ಎಸ್. ಎಂ. ಸದಾಶಿವಯ್ಯ, ಬಿ.ಎ.ಬಿ.ಎಲ್., ಅವರು ಒಮ್ಮೆ ಹೇಳಿದರು. ಮತ್ತು ಅವರಲ್ಲಿ ಆ ಗ್ರಂಥದ ಒಂದು ಪ್ರತಿ ಇರುವುದಾಗಿ ಸಹ ತಿಳಿಸಿದ್ದಾರೆ. ಪ್ರಾಯಶಃ ಈ ಕಾವ್ಯವು ಆಂಧ್ರ ಮಹಾಭಾರತ ಕರ್ತೃವಾದ ನನ್ನಯ ಭಟ್ಟಾರಕನನ್ನು ಕುರಿತುದಾಗಿರಬೇಕೆಂದು ತಿಳಿದು ಬರುತ್ತದೆ.

ಈತನು ತನ್ನ ಗ್ರಂಥದ ಪ್ರಾರಂಭದಲ್ಲಿ ಹೊಸೂರು ಗ್ರಾಮಣಿ (ಆ. ೧. ಪ. ೧೫) ಎಂದು ಹೇಳಿರುವುದಲ್ಲದೆ 'ಘ' ಪ್ರತಿಯ ಕಡೆಯಲ್ಲಿನ 'ಕವಿರಾಜವಿರಾಜಿತ' ಎಂಬ ಛಂದಸ್ಸಿನ (ಪು. ೬೫೫) ಪದ್ಯದಲ್ಲಿ:—

> ಶ್ರೀತನಯರ್ಕ್ಷಾ [illegible]
> [illegible] ಸತಂಗ [illegible] |
> [illegible]
> [illegible] "ನನ್ನಪ್ಪನಿಂ" [illegible] ॥
>
> (ಆ. ೭. ಪ. ೯೧)

ಎಂದು ಹೇಳಿಕೊಂಡಿದ್ದಾನೆ. ಇದರಿಂದ 'ಹೊಸೂರು' 'ನನ್ನಪ್ಪ' ಎಂಬ ಹೆಸರುಗಳು ಗೋಚರವಾಗುವುದು. [illegible] 'ಹೊಸೂರು' ಗ್ರಾಮಕ್ಕೆ [illegible] ವ್ಯಕ್ತವಾಗುತ್ತದೆ. ಈ [illegible] (ಆ. ೧. ಪ. ೩೦) ಎಂದು [illegible] ದ್ದಾನೆ. ಇಂಥ ಪ್ರಭಾವಶಾಲಿಯಾದ [illegible] ಸದರಿ ಗ್ರಾಮದ [illegible] ದ್ದಾನೆ. ಸುಮಾರು [illegible] ವರ್ಷಗಳ [illegible] ಈ [illegible]

ಯೆಂದು ಹೇಳಲ್ಪಡುತ್ತದೆ. ಇಂದಿಗೂ ಈ ದೇವಾಲಯವು ಶ್ರೀ ನಿಡುಮಾಮಿಡಿ ಪೀಠಕ್ಕೆ ಸೇರಿದ ಮಠಸ್ಥರಾದ ಪಂಡಿತಾರಾಧ್ಯ ವಂಶೀಯರ ಆಡಳಿತದಲ್ಲಿರುತ್ತದೆ. ಈ ದೇವರಿಗೆ ಆ ಗ್ರಾಮದಲ್ಲಿನ ಸುಮಾರು ೨೦-೩೦ ಮನೆಗಳ ಬ್ರಾಹ್ಮಣ ಕುಟುಂಬಗಳವರು ಸಹ ಭಕ್ತರೆನಿಸಿರುವುದಲ್ಲದೆ ನೂರಾರು ಮನೆಗಳು ಜೈನ ಜನಾಂಗದವರು ಈ ದೇವರ ಭಕ್ತರಾಗಿರುವುದು ಒಂದು ವಿಶೇಷ. ಮತ್ತು ಈತನು ಆರ್ವೇಲು ನಿಯೋಗಿ ಪಂಗಡಕ್ಕೆ ಸೇರಿದ ಭಾರದ್ವಾಜ ಗೋತ್ರಜನೆಂದು ಹೇಳಿಕೊಂಡಿದ್ದಾನೆ. ಆದರಂತೆ ಇಂದಿಗೂ ಆ ಊರಿನಲ್ಲಿ ಈ ಪಂಗಡದ ಒಂದು ಮನೆಯಿರುತ್ತದೆ. ಮೇಲಾಗಿ ಈ ಪೀಠದ ವಿಚಾರವನ್ನು ಸರಿಯಾಗಿ ತಿಳಿಯಲು ಆ ಸುತ್ತುಮುತ್ತು ಪಂಡಿತಾರಾಧ್ಯ ಜನಾಂಗದ ಮಾಹೇಶ್ವರರೇ ಹೇರಳವಾಗಿರುತ್ತಾರೆ. ಇದರಿಂದ ಈತನು ಇದೇ ಹೊಸೂರಿನವನೆಂದು ಹೇಳುವಲ್ಲಿ ಸಂದೇಹವಿಲ್ಲ.

ಕಾವ್ಯವು ಪ್ರೌಢವಾದ ಚಂಪೂ ಶೈಲಿಯಲ್ಲಿದೆ. ಈತನ ಅಚ್ಚ ತೆಲುಗು ಭಾಷೆ ಮೃದು ಮಧುರವಾದ ಶೈಲಿಯಿಂದಲೂ ಗಂಭೀರವಾದ ಅರ್ಥ ಸೌಂದರ್ಯದಿಂದಲೂ ಕಂಗೊಳಿಸುತ್ತದೆ.

೨. ಅಪ್ಪಪ್ಪ ಕವಿ :—ಅಪ್ಪಪ್ಪ ಕವಿಯು ಕ್ರಿ. ಶ. ೧೯೦೦ ಸುಮಾರಿನಲ್ಲಿದ್ದನೆಂದು ತಿಳಿದು ಬಂದಿದೆ. ಈತನು ಆಂಧ್ರದಲ್ಲಿ ಕೆಲವು ನಾಟಕಗಳನ್ನು ಬರೆದಿರುವುದಾಗಿ ಗೊತ್ತಾಗಿದೆ. ಈತನು ಪೆನುಗೊಂಡೆ ತಾಲ್ಲೂಕು ಕೊತ್ತ ಚೆರುವು ಗ್ರಾಮದವನು. ಬಟ್ಟರಾಜು ಎಂಬ ಸಂಪ್ರದಾಯ. ತನ್ನ ಗ್ರಂಥದ ಕಡೆಯ ಸೀಸ ಮಾಲಿಕೆಯಲ್ಲಿ ಈತನು—

"ಧಾಮಣೀಸ್ಥಲಿ ಪಂಡಿತಾರಾಧ್ಯ ಚರಿತಂಬು............"

(ಪು. ೩೫೪)

ಎಂದು ಹೇಳಿಕೊಂಡಿದ್ದಾನೆ.

ಅಂದರೆ ಕ್ರಿ.ಶ. ೧೯೦೦ರಲ್ಲಿ ಪಟ್ಟಾಭಿಷಿಕ್ತರಾಗಿದ್ದ ಶ್ರೀ ಮರಿಕರಿಬಸವೇಂದ್ರರು ಪುಲ್ಲಕವಿಯ ಕೃತಿಯನ್ನು ಸರಿಪಡಿಸಿಕೊಡುವಂತೆ ಈತನ ಕಡೆಗೆ ಕಳಿಸಿದಂತೆಯೂ ಆ ಪ್ರತಿಯಲ್ಲಿ ಬರವಣಿಗೆ ದೋಷಗಳು ಹೆಚ್ಚಾಗಿದ್ದುದರಿಂದ ಮೂಲ ಪ್ರತಿಯಲ್ಲಿನ ವಿಷಯವನ್ನೇ ಅನುಸರಿಸಿ ಪ್ರತ್ಯೇಕ ಕಾವ್ಯವನ್ನೇ ರಚಿಸಿ ಅದಕ್ಕೆ

'ಪುಲ್ಲಕವಿ ಪ್ರಣೀತ'ವೆಂದೇ ಕಾವ್ಯದ ಆದಿ ಮತ್ತು ಆಶ್ವಾಸಾಂತ್ಯ ಗದ್ಯದಲ್ಲಿ ಹೇಳಿರುವುದಾಗಿಯೂ ಹೇಳಿಕೊಂಡಿದ್ದಾನೆ. ಈ ಗ್ರಂಥವು ಪುಲ್ಲಕವಿಯ ಕೃತಿ ರಚನೆಯ ತರುವಾಯ ಮತ್ತೆ ಈರ್ವರು ಮೂರ್ತಿಗಳ ಚರಿತ್ರೆಯನ್ನೊಳಗೊಂಡಿದೆ. ಇದರಲ್ಲಿ (೭) ಶ್ರೀ ಮುರಿಕರಿಬಸವೇಂದ್ರರ ಚರಿತ್ರೆಯು ಸಪ್ತಮಾಶ್ವಾಸದಲ್ಲಿಯೂ (೮) ಇಮ್ಮಡಿ ಕರಿಬಸವೇಂದ್ರರ ಚರಿತ್ರೆಯು ಅಷ್ಟಮಾಶ್ವಾಸದಲ್ಲಿಯೂ ಉಕ್ತವಾಗಿದೆ. ಈ ಕಾವ್ಯದ ಮಟ್ಟವು ಪುಲ್ಲಕವಿಯ ಕೃತಿಯ ಶೈಲಿಯಷ್ಟು ಪ್ರೌಢವಲ್ಲ.

೩. ಇಡಗೂರು ರುದ್ರಕವಿ:— ಈತನು ೧೯ನೆಯ ಶತಮಾನದ ಉತ್ತರಾರ್ಧದಲ್ಲಿದ್ದಂತೆ ತಿಳಿದು ಬರುತ್ತದೆ.* ಈತನ ಸ್ಥಳ ಗೌರಿಬಿದನೂರು ತಾಲ್ಲೂಕು ಇಡಗೂರು.

ಈ ಗ್ರಾಮವು ಪುಲ್ಲಕವಿಯ ಹೊಸೂರಿಗೆ ಮೂರು ಮೈಲಿ ದೂರದಲ್ಲಿದೆ. ಈತನು ಕನ್ನಡದಲ್ಲಿ ಶಿವನಾಟಕ, ಮಾರ್ಕಂಡೇಯ ಚರಿತ್ರೆ, ಮೀನಾಕ್ಷೀ ಕಲ್ಯಾಣ, ಪಾಲ್ಕುರಿಕೆ ಸೋಮನಾಥನ ಅಕ್ಷರಾಂಕನ ಗದ್ಯಟೀಕೆ, ಎಂಬವುಗಳನ್ನೂ, ಆಂಧ್ರದಲ್ಲಿ ರುದ್ರಶತಕ ಮತ್ತು ವಿರೂಪಾಕ್ಷಮಾಹಾತ್ಮ್ಯ ಮೊದಲಾದ ಗ್ರಂಥಗಳನ್ನೂ ಬರೆದಂತೆ ತಿಳಿದು ಬರುತ್ತದೆ. 'ಆಂಧ್ರಕರ್ಣಾಟಕೋಭಯಕವಿತಾವಿಚಾರ'ನೆಂದು ಕವಿ ಹೇಳಿಕೊಂಡಿದ್ದಾನೆ. ಗ್ರಂಥಾದಿಯಲ್ಲಿ ಪಾಲ್ಕುರಿಕೆ, ಸೋಮನಾಥ, ಹರಿಹರ, ಷಡಕ್ಷರಿ, ನಿಜಗುಣಾರ್ಯರನ್ನು ಸ್ತುತಿಸಿರುತ್ತಾನೆ. ಗ್ರಂಥದ ಕಡೆಯಲ್ಲಿ ಈ ಪದ್ಯವಿದೆ

ಸೀ|| "ಶ್ರೀಮಿಂಚುಮುಘುಗಿರಿಶೀಮುಲೋ ಘನತರ
ಪ್ರಖ್ಯಾತಿ ಚೆನ್ನೊಂದಿ ಬರಗುಚುನ್ನ ।
ಮುಪಿತಮೌ ಯಿಮ್ಮಡಿಮುತ ನಿಮಾಸುಡು ಪಂಡಿ
ತಾರಾಧ್ಯ ವಂಶವರ್ಧನುಡು ವೀರ ।
ಮಾಹೇಶ್ವರುಡು ಸಿಮುಮಾಮಿಡಿ ಮಾಸುಲೌ
ಶ್ರೀಗುರುಮೂರ್ತಿಕಿ ಶಿಷ್ಯು" ಡಾಂಧ್ರ ।

---

* ಕನ್ನಡ ಕವಿಚರಿತೆ ಭಾಗ. III ಪು. ೨೨೬.

ಕರ್ಣಾಟಕೋಭಯಕವಿತಾವಿಚಾರುಡು
ವಿದ್ವಜ್ಜನಾನಂದ ವಿನಯಪರುಡು ।
ಚಾರುಸದಾಚಾರ ಸಾಮ್ರಾಜ್ಯಧುರ್ಯುಡು
ಯನಘುಡು ಪುಷ್ಪದಯ್ಯಾರ್ಯಸುತುಡು ।
ಘನಶೀಲರಾಚಾಂಬ ಗರ್ಭಾಬ್ಧಿಚಂದ್ರುಂಡು
ರುದ್ರಕವೀಂದ್ರುಡಾರೂಢಿಮೆರಯ ।
ಸರಸಶಾಲೀವಾಹಶಕ ವರ್ಷಂಬುಲು
ಕರದಿವಿಕರಿಸುಧಾಕರುಲ ಸಂಖ್ಯ ।
ವಿಕ್ರಮವತ್ಸರಾಶ್ವೀಜ ಪ್ರಥಮಪಕ್ಷ
ಸಪ್ತಮಿಾದ್ಯುಮಣಿವಾಸರಮುವರಕು ।
ವಿರಚಿಂಚೆ ವಿರೂಪಾಕ್ಷಗುರುಮಹಾತ್ಮ್ಯಂ
ಬಿದಿ ವಿನಿ ವ್ರಾಸಿ ಚದಿವಿನಘನುಲಕೆಲ್ಲ..........."

ಎಂದು ತನ್ನ ಕಾವ್ಯವನ್ನು ಕೇಳುವವರಿಗೆ ಸಾಯುಜ್ಯಾದಿಸಿದ್ಧಿಗಳು ಕೈಗೂಡುವುವೆಂದು ಹೇಳಿಕೊಂಡಿದ್ದಾನೆ. ಈ ಮಿತಿಯು ಶಕ ೧೮೦೨ ವಿಕ್ರಮ ಸಂವತ್ಸರ ಆಶ್ವೀಜ ಶುದ್ಧ ೭ ಭಾನುವಾರ ಆಗುತ್ತದೆ. ಅಂದರೆ ಕ್ರಿ. ಶ. ೧೮೮೧ರಲ್ಲಿ ಈ ಕಾವ್ಯವು ಮುಗಿದಿರುತ್ತದೆ. ಇದರಿಂದ ಈ ಕವಿಯು ಕ್ರಿ. ಶ. ೧೮೩೫ರಿಂದ ೧೮೯೯ರವರೆಗೆ ಪಟ್ಟಾಭಿಷಿಕ್ತರಾಗಿದ್ದ ೫ನೇ ಇಮ್ಮಡಿ ಕರಿಬಸವೇಂದ್ರ ಶಿವಾಚಾರ್ಯಸ್ವಾಮಿಗಳವರ ಉತ್ತರ ವಯಸ್ಸಿನಲ್ಲಿ ಕಾವ್ಯ ರಚಿಸಿದಂತೆ ತೋರುತ್ತದೆ.

ಶ್ರೀಶೈಲ ಪಂಡಿತಾರಾಧ್ಯಚರಿತ್ರೆಯ ಮಾತೃಕೆಗಳು

"ಕ" ಇದು ಈಗ ದೊರೆತಿರುವ ಪ್ರತಿಗಳಲ್ಲಿ ಪುರಾತನ ಓಲೆಗ್ರಂಥ. ಇಂದಿಗೆ ಸುಮಾರು ೧೩೦ ವರ್ಷಗಳಷ್ಟು ಹಿಂದಿನದು. ಇದರಲ್ಲಿ ಮೊದಲಿನ ನಾಲ್ಕು ಓಲೆಗಳು ಪೂರ್ತಿ ಜೀರ್ಣವಾಗಿ ಚೂರುಗಳು ಉಳಿದಿವೆ. ಒಟ್ಟು ೧೩೩ ಓಲೆಗಳಿವೆ. ಕಡೆಯಲ್ಲಿ ೧೨೮ನೇ ಓಲೆಯಿಂದ ೫ನೇ ಆಶ್ವಾಸದ ಆರು ಓಲೆಗಳು ಒಂದು ಅಂಚಿನಲ್ಲಿ ಹೆಚ್ಚಾಗಿ ಜೀರ್ಣವಾಗಿವೆ. ೧೬, ೫೨, ೧೧೦, ೧೧೧, ೧೧೨, ೧೧೩ನೇ

[illegible] ಇದು ಶ್ರೀ[illegible] ದೊರೆತದ್ದು. [illegible] ೧೪ ಅಂಗುಲ ಉದ್ದ ಒಂದೂವರೆ ಅಂಗುಲ ಅಗಲವಿದೆ. ಪ್ರತಿ ಪಾನಿಗೂ ಸುಮಾರು ೬ ಪಂಕ್ತಿಗಳು ಬರುತ್ತವೆ. ಪಾನು ೪೩ ರಲ್ಲಿ—

ಕರಕೃತಮುಪರಾಧಂ ಕ್ಷಂತುಮರ್ಹಂತಿ ಸಂತಃ
ವಾಲಾಶಭ್ರಲು ತಪ್ಪುಲು ಚಾಲಂಗಾ ಗಲವು ಯೇಸು ।
ಶಬ್ದಸಂಗತುಲೆರುಂಗನ್ ಗೇಲಿಂಜೆಟ್ಟಕ ತಿಟ್ಟಕ
[illegible]

ವ್ರಾತತಪ್ಪುಗಲಿಗೆಸೇನಿ ವಾಚಕುಲಗುವಾರು
ವಲಯುನಕ್ಷರಮುಲು ವೆಲಯುಂಗದಿದ್ದುಡೀ
[illegible] ।

[illegible] 'ಶ್ರೀರಾಮ' [illegible] ತಿಳಿದುಬರುತ್ತದೆ.

"ಖ" ಈ ಪ್ರತಿಯಲ್ಲಿ [illegible]

" ಶ್ರೀಶೈಲ ಪಂಡಿತಾರಾಧ್ಯ ಚರಿತ್ರಮು "



ಶ್ರೀಶೈಲ ಪಂಡಿತಾರಾಧ್ಯ ಚರಿತ್ರೆಯ 'ಕ' ಪ್ರತಿಯ ಅನುಕ್ರಮಣಿಕೆ

ಶ್ರೀಶೈಲ ಪಂಡಿತಾರಾಧ್ಯ ಚರಿತ್ರೆಯ 'ಕ' ಪ್ರತಿಯ ಓಲೆ



ಶ್ರೀಶೈಲ ಪಂಡಿತಾರಾಧ್ಯ ಚರಿತ್ರೆಯ 'ಗ' ಪ್ರತಿಯಲ್ಲಿರುವ ಶಾಸನ

ಓಲೆಗಳು ಲುಪ್ತವಾಗಿದ್ದು ಆ ಸ್ಥಳದಲ್ಲಿ ಅದೇ ಪುಟ ಸಂಖ್ಯೆಯ ಬೇರೆ ಪಾನುಗಳಿವೆ. ೩೪, ೨೫, ೪೯, ಪಾನುಗಳು ಮುರಿದು ದಾರದಿಂದ ಹೊಲಿಯಲ್ಪಟ್ಟಿವೆ. ಕ್ರಮವಾಗಿ ವಿಕಾರಿ ಸಂವತ್ಸರ ಮಾಘ ಶುದ್ಧ ೩ ಬುಧವಾರ (ತಾ ೧೬-೬-೧೮೫೯)ದಲ್ಲಿ ಈ ಪ್ರತಿಯ ೧ನೇ ಆಶ್ವಾಸವೂ, ಶಾರ್ವರಿ ಸಂವತ್ಸರ ಜ್ಯೇಷ್ಠ ಶುದ್ಧ ೧೫ ಭಾನುವಾರ (ತಾ ೧೪-೬-೧೮೬೦)ದಲ್ಲಿ ೨ನೇ ಆಶ್ವಾಸವೂ, ಪ್ಲವ ಸಂವತ್ಸರದ ಅಧಿಕಾಶ್ವೀಜ ಬಹುಳ ೧ ಶುಕ್ರವಾರ (ತಾ ೧-೧೦-೧೮೬೧) ದಲ್ಲಿ ೩ನೇ ಆಶ್ವಾಸವೂ ಪ್ರತಿ ಮಾಡಲ್ಪಟ್ಟಿದೆ. ಇದನ್ನು ಪ್ರತಿ ಮಾಡಿದವನು "ತ್ರಿಪುರಲಿಂಗಂ ಬೆಡುದೂರಪ್ಪ ಕೊಮಾರುಡು ವೀರಪ್ಪಕು ಜ್ಯೇಷ್ಠಪುತ್ರುಡೈನ ವೀರಯ್ಯ ವ್ರಾಸಿನದಿ" ಎಂದಿದೆ. (ಪಾನು ೨೧) ಹಿಂದೂಪುರದ ತಾಲ್ಲೂಕು ಕೊಡಿಕೊಂಡೆಯಲ್ಲಿದ್ದ ಸಾಹುಕಾರ್ ಶ್ರೀ ಮುದ್ದು ರಾಜಪ್ಪನವರ ಮನೆಯಲ್ಲಿ ಈ ಪ್ರತಿ ದೊರೆತುದಾಗಿ ತಿಳಿದು ಬಂದಿದೆ.

"ಗ" ಇದರಲ್ಲಿ ೮೮ ಓಲೆಗಳಿವೆ ೧೨ ಅಂಗುಲ ಉದ್ದ ಒಂದೂವರೆ ಅಂಗುಲ ಅಗಲದಲ್ಲಿ ಪಾನಿಗೆ ಸುಮಾರು ೫ ಪಂಕ್ತಿಗಳಿವೆ. ಮೊದಲನೆಯ ೧, ೨, ೨೦ ಓಲೆಗಳು ಮುರಿದಿವೆ. ಪ್ರಾರಂಭದಲ್ಲಿ 'ಶ್ರೀ ಸಿದ್ದುಮಾಮಿಡಿ ಸ್ವಾಮುಲ್ಕು ಅಷ್ಟಾವರ್ಣಂ..........ಅಚ್ಯುತ ರಾಯಲು ಶಿಷ್ಯುಲಗುಟೆ ಸಾಕ್ಷಿ' ಎಂಬ ಶಾಸನವೊಂದಿದೆ. ಈ ಶಾಸನವು ಹಿಂದೆ ಶಿವಾನುಭವ ಸಂವತ್ಸರ ೧೨ ಸಂಚಿಕೆ ೨. (ನವಂಬರ್ ೧೯೩೭) ಸಿದ್ದುಮಾಮಿಡಿ ಸನ್ನಿಧಿ (ಪು.೧೩೧) ಯಲ್ಲಿ ಪ್ರಕಟಿತವಾಗಿದೆ. ಕಡೆಯಲ್ಲಿ (೩) ಇಮ್ಮಡಿ ಕರಿಬಸವದೇಶಿಕೇಂದ್ರ (೧೫೩೦-೧೫೭೫) ರು ಆನೆಗೊಂದಿಗೆ ಬರುವವರೆಗೆ ಕಥಾಭಾಗವಿದೆ. ಇದು ಹಿಂದೂಪುರದ ತಾಲ್ಲೂಕು ಮಾನೆಂಪಲ್ಲಿ ಮಠದ ನಂಜುಂಡಯ್ಯನವರ ಮನೆಯಲ್ಲಿ ದೊರೆತುದು.

"ಘ" ಇದು ಮೊದಲಿನಿಂದ ೧-೨೪ ಓಲೆಗಳೂ, ತರುವಾಯ ೧೦೩-೧೦೧

ಓಲೆಗಳುಳ್ಳದ್ದಾಗಿದೆ. ೧೮ ಅಂಗುಲ ಉದ್ದ ಒಂದೂಮುಕ್ಕಾಲು ಅಂಗುಲ ಅಗಲವೂ ಇದ್ದು ಪ್ರತಿ ಓಲೆಯಲ್ಲಿಯೂ ಸುಮಾರು ೮ ರಿಂದ ೧೨ ಪಂಕ್ತಿಗಳಿವೆ. ಇದು ಮೊದಲಿನಿಂದ ೨ನೇ ಆಶ್ವಾಸ ೧೬೮ ಪದ್ಯದವರೆಗೂ ದೊರೆತು ಮುಂದೆ ೭ನೇ ಆಶ್ವಾಸದಲ್ಲಿ (೪) ಇಮ್ಮಡಿ ಕರಿಬಸವೇಂದ್ರರು (೧೭೭೫-೧೮೧೫) ಕಂಚಿಗೆ ಆಗಮಿಸುವ ಕಡೆಯಿಂದ ಸಪ್ತಮಾಶ್ವಾಸ ಪೂರ್ತಿ ದೊರೆಯುತ್ತದೆ. ಗ್ರಂಥದ ಮೊದಲಿನ ೪ ಓಲೆಗಳು ಮುರಿದಿವೆ. ಕೆಲವು ಓಲೆಗಳು ಅಂಚಿನಲ್ಲಿ ಶಿಥಿಲವಾಗಿವೆ. ಪ್ರಾರಂಭದ ಏಳು ಪುಟಗಳಲ್ಲಿ ಪುಸ್ತಕವಿಡೀ ಸಮಗ್ರ ೭ ಆಶ್ವಾಸಗಳ ವಿಷಯಾನುಕ್ರಮಣಿಕೆಯು ದೊರೆಯುತ್ತದೆ. ಇದು ಚಿತ್ರದುರ್ಗ ತಾಲ್ಲೂಕು ತುಂಬಕುಪ್ಪದಲ್ಲಿ ತಮ್ಮ ಸಂಬಂಧಿಗಳೊಬ್ಬರಿಂದ ಸಂಪಾದಿಸಿದುದೆಂದು ಹೇಳುವ ಮಾದನಹಳ್ಳಿ ವಿಮರ್ಶವಿಶಾರದ ಶ್ರೀ ಜಿ. ಟಿ. ಅಕ್ಕಲಯ್ಯ ನಿವೃತ್ತ (ಸಂಪಾದಕರು) ರಲ್ಲಿ ದೊರೆತದ್ದು.

ಅಪ್ಪಪ್ಪ ಕೃತ ಪಂಡಿತಾರಾಧ್ಯ ಚರಿತ್ರೆ (ಕೈಬರಹ)

"ಜ" ಇದು ಒಟ್ಟು ೩೩ ಪುಟಗಳ ಗ್ರಂಥ. ಪುಲ್ಸ್‌ಕೇಪ್ ಸೈಜಿನಲ್ಲಿದೆ ಲೀಡರ್ ಪ್ರಿಂಟ್ ಶಿಥಿಲವಾಗಿದೆ. ಇದರಲ್ಲಿ ಎಂಟು ಆಶ್ವಾಸಗಳ ಕಥೆ ಪೂರ್ತಿಯಿದೆ. ಕಡೆಯಲ್ಲಿ ಇದನ್ನು ರುದ್ರಕವಿಗಳು ಮತ್ತು ಹಿಂದೂಪುರದ ತಾಲ್ಲೂಕು ಗೋರಂಟ್ಲ [illegible] ಹಿರೇಮಠದ ಪಾರುಪತ್ಯಗಾರರ ವಿಚಾರವೂ ಉಕ್ತವಾಗಿದೆ. ಇದು ನಿಡುಮಾಮಿಡಿ ಸಂಸ್ಥಾನದ ಪುಸ್ತಕಭಂಡಾರದಲ್ಲಿ ದೊರೆತದ್ದು.

"ಚ.ಛ" ಈ ಹಸ್ತಪ್ರತಿಗಳು [illegible] ಸೈಜಿನಲ್ಲಿ [illegible] ಹಾಳೆಗಳಿಂದ ಕೂಡಿವೆ. ಕಥೆ ಪ್ರಾರಂಭದಿಂದ [illegible] "[illegible]" (ಪು [illegible]) ಎಂಬ [illegible] (೩೩) [illegible] ಅರ್ಧದವರೆಗಿದೆ. [illegible]

ಶುದ್ಧ ೮ರಲ್ಲಿ ೧೯೧೦ ಅಕ್ಟೋಬರ್‌ನಲ್ಲಿ ಶ್ರೀ ಚೆನ್ನಬಸವಯ್ಯನು ಪ್ರತಿಮಾಡಿದಂತೆ ಕಂಡುಬರುತ್ತದೆ. ಇವೆರಡು ಪ್ರತಿಗಳು ಗೌರಿಬಿದನೂರು ತಾಲ್ಲೂಕು ಬೈಚಾಪುರದ ಮಠದ ಶ್ರೀ ಕೆ. ಎನ್ ವೀರಭದ್ರಯ್ಯನವರಲ್ಲಿ ದೊರೆತವು.

"ಜ" ಇದರಲ್ಲಿ ಮೇಲಿನ ಎರಡು ಗ್ರಂಥಗಳಷ್ಟೇ ವಿಷಯವಿದೆ. ಇದು ಗೌರಿಬಿದನೂರು ತಾಲ್ಲೂಕು ಗುತ್ತಿಹಳ್ಳಿ ಮಠದ ಶ್ರೀ ಜಿ. ನಂಜುಂಡಯ್ಯನವರು ಪ್ರತಿ ಮಾಡಿಕೊಂಡಿದ್ದು (೧೯೨೫)

ಇಡಗೂರು ರುದ್ರಕವಿ ಕೃತ ವಿರೂಪಾಕ್ಷ ಮಾಹಾತ್ಮ್ಯ

"ಝ" ಇದು ಪುಲ್‌ಸ್ಕೇಪ್ 'ಜ' ಪ್ರತಿಯ ಮೊದಲನೇ ಭಾಗದಲ್ಲಿ ಒಟ್ಟು ೩೬೦ ಸೀಸಮಾಲಿಕೆಗಳಿಂದ ಕೂಡಿದೆ. ಅವುಗಳನ್ನು ನಾಲ್ಕು ಪಾದಗಳ ಸೀಸಪದ್ಯಗಳಾಗಿ ವಿಂಗಡಿಸಿದರೆ ಒಟ್ಟು ೫೦೪ ಸೀಸಪದ್ಯಗಳಾಗುವೆಂದು ಕವಿಯೇ ಹೇಳಿಕೊಂಡಿದ್ದಾನೆ. ಕಡೆಯಲ್ಲಿ 'ಅಂತರ್ಲಾಪಿ' ಎಂಬ ಸೀಸಮಾಲಿಕೆಯಿದ್ದು ಅದರಲ್ಲಿ 'ಶ್ರೀಮನ್ನಿಡುಮಾಮಿಡಿ ಕನಕಸಿಂಹಾಸನಾಧೀಶ್ವರುಲಗು ಯಿಮ್ಮಡಿ ಕರಿಬಸವರಾಜಸ್ವಾಮುಲವಾರು ಬಂಗಾರು ಕಂಠಿ ದಯಚೇಯುವಲೆನು' ಎಂಬ ಅರ್ಥವನ್ನು ಅಡಗಿಸಿ ಕವಿಯು ಚಮತ್ಕಾರವಾಗಿ ಕಾವ್ಯ ಮುಗಿಸಿದ್ದಾನೆ. ಇದು ನಿಡುಮಾಮಿಡಿ ಸಂಸ್ಥಾನದ ಪುಸ್ತಕ ಭಂಡಾರದಲ್ಲಿ ದೊರೆತದ್ದು.

"ಟ, ಠ" ಇವು ನೋಟುಬುಕ್ಕು ಸೈಜಿನಲ್ಲಿವೆ. ವಿಷಯವು ಮೇಲಿನಂತೆಯೇ ಇದೆ. ಮೊದಲಿನದರಲ್ಲಿ ೩೬೧ ಪದ್ಯಗಳ ಕಾವ್ಯವೂ, ಎರಡನೆಯದರಲ್ಲಿ ಪೀಠದ ಕಡೆಯ ಇಬ್ಬರು ಮೂರ್ತಿಗಳ ಚರಿತ್ರೆಯ ೧೨೦ ಪದ್ಯಗಳು ಇವೆ. ಇವು ಗೌರಿಬಿದನೂರು ತಾಲ್ಲೂಕೂ ಇಡಗೂರು ರುದ್ರಕವಿಗಳ ಪೌತ್ರರಾದ ಮಠದ ಶ್ರೀ ಸಿ. ಗುರುಸಿದ್ಧಯ್ಯನವರಿಂದ ದೊರೆತವುಗಳು.

జననంబందిన యామహామహుఁడెయా శైలంబునందొప్పునా
ఘనలింగంబుననుద్భవించి నిజభక్తాళిన్ గృపావృష్టిఁబ్రో
చెను శైవాగమసారమున్ దెలిపి మున్ శ్రీపండితారాధ్యుఁడై

*తే. అతడు స్థాపనజేసిన మతమునిచటి
సింహపీఠాధిరోహణజేసి నీవు
సాధుసజ్జనవ్రాతముల్ సన్నుతింప
నుద్ధరింపుము భువిలోన నిద్ధచరిత "

---

* "ఝ" ప్రతి. ౧ మూర్తియున్నగనుంగొని (ఖ.గ.)

చం. అనియిటులానతిచ్చి ప్రణయంబున పౌమ్మనిపల్కినంతన
య్యనఘుఁడతిప్రమోద హృదయంబునయంబుజయంబుఁదోపబ
ర్వినమతిమల్లికార్జునుని వీడ్కొని భైరవమూర్తిదుర్గయుఁ
మునుకొని వీరభద్రుఁడును మువ్వురు వెంబడిరాగనంతటఁ

ఉ. అచ్చటి సానుభాగముల నచ్చటి భూరి గుహాంతరంబులం
దచ్చటి తాపసోత్తముల నచ్చటనున్నశివాలయంబులం
దచ్చటి౧పర్ణశాలలను నచ్చటి దివ్య సరోరుహాంబులం
దచ్చటి పుణ్యదేశముల నన్నియుఁగచ్చరజొచ్చి జూచుచుఁ

సీ. భూరిసానృత్యన్మయూరబర్హాచ్ఛాయ
లాశ్రయించిన భుజంగౌఘములునుఁ
బడియున్న పులులపైఁబడిచాలఁగరచుచు
వదలనిజింకల కొదమగుంపు
హర్యక్షసటలపై హస్తముల్‌సాచుచు
గూాడు హస్తి కిశోరములును
సంకుబృందములపై సారెసారెకు పేరె
ములుఁబారగమకించు మూషకములు

తే. గలయనన్యోన్యవైర సంగతులులేక
దనరునిచ్చోట జయసంతతులు మిగుల,

---

౧ పర్ణవాటికెల (ఖ గ ఘ.)

నీ మహాశైలమహిమంబు నెన్నఁదరమె
యనుచు నందంద జూచుచు జనుచునుండ ౧౨౦

కం. మునులందరు సద్భక్తిన్
గనుఁగొని తద్ఘనతపఃప్రకాశోన్నతులన్
వినతులు గావించి మహా
మునియీతఁడటంచుఁజేరి మోదభరితులై ౧౨౧

సీ. స్వామియస్మత్పర్ణశాలకు రమ్మని
పిల్చువారును జేరిగొల్చువారు
ననతిదూరంబునఁగనుగొని భక్తితో
లేచువారును భ్రాంతిజూచువారు
మహనీయసౌరభ్య మాధుర్యఫలములఁ
నిచ్చువారును వెంటవచ్చువారు
నురుతరశ్రద్ధచే నుపచారములను గా
వించువారును సన్నుతించువారు
తే. నిటులనందందనమ్మహాజటిలవర్యుఁ
గాంచి శంభుడు సాక్షాత్కరించెమనకు
ప్రాప్తమయ్యెను మనతపఃఫలము నేఁడ
టంచును నద్భుతమందుచు నతిరయమున ౧౨౨

కం. మునులంచరతనిఁ౧ దోడ్కొని
జని తమ యాశ్రమములఁ బ్రశస్తస్థలియం

౧ ఘనులందరతని (ఖ.గ.ఘ.)

దునిచి బృశీపీఠంబున
మునుకొని తత్పాదపద్మములుఁగడిగి వెసఁ ౧౨౩

సీ. పొలుపొందుగను దివ్య పుష్పబిల్వంబులు
పత్రసంపుటముల బదిలబరచి
సాంకవమృగమదసమ్మిశ్రముగను శ్రీ
చందనపాత్రముల్ సరసనునిచి
పనస రసాల జాంబవకపిత్థాదిక మ
ధుర ఫలంబులేమరక దెచ్చి
ఘనసారసామ్రాణికాప్రశస్తాగరు
వస్తువులెంతయు వరుసఁగూర్చి[1]

తే. మీదుగను దెచ్చిదివ్య శుద్ధోదకములు
మధురసంబులు దుగ్ధముల్ విధుశిలామ
యంబులై మించు నవ్యకుంభంబులందు
పోసఁగనునిచిరి తగశివపూజకపుడు ౧౨౪

వ. ఇట్లుదెచ్చి[2]యునిచిన పూజాద్రవ్యంబులన్నియుఁ
బరిగ్రహించి యమ్మహానుభావుండు. ౧౨౫

శా. ధ్యానావాహనపూర్వకంబుగను పాద్యంబర్ఘ్యముఁసౌరభా
నూ[3]నాంభస్సృతిచేత మజ్జనమునెంతోభక్తి[4]గావించి మేళ

---

౧ వరుసదెచ్చి (క) ౨ యిచ్చిన (ఖ.గ.ఘ.) ౩ అంభస్తుతిచేత (క)
౪ గావించుమేళా (ఖ.గ.ఘ.)

లౌ నానావిధ గంధమాల్యముల ధూపానఘ్యాదీపంబుల
మ్మౌనిశ్రేష్ఠుడు దేవదేవునకు వేమారుఁ సమర్పించుచుఁ

కం. అతిమధురఫలాదికములు
హితమతి నైవేద్యమిచ్చి యెనయసురభిళా౧
యతనీరాజనము సము
న్నతిగానొనరించి ప్రార్థనముగావించెఁ ౧౨౩

వ ఇట్లు నిశ్చలభక్తితో శివపూజలొనర్చుచున్నతనిం గనుంగొని యచ్చటిమునులెల్లనత్యంత శ్రద్ధాయుక్తులై యర్ఘ్య పాద్యాచమనంబుల పరితుష్టహృదయుంగావించి శివార్పితంబు సేయించిన నమ్మహాత్ముఁడధిక సమ్మోద౨భరితాంతఃకరణుండై వారలొనర్చు సపర్యాదికంబులకు నానందించి యచ్చట మునీం ద్రులనెల్లనాశీర్వదించి, వారిని వీడ్కొని మరియునప్పర్వతంబు లఁగల యాశ్రమంబులందు ఋషివర్యులచే పూజితపాదార విందుండై విహరింపుచుండునంతనక్కడనొక్క దుర్మార్గ బుద్ధిగలిగిన వీరభిక్షావంతుండనువాడు వీని మహామహిమ తెలియ నేరక నిరాతంక మహదహంకారయుక్తుండై యమ్మహాతపో ధనుని ప్రభావంబులువిని యసూయాబద్ధమానసుండగుచునపుడు.

—: వీరభిక్షావంతు విగ్రహము :—

సీ. ఎక్కడివాడొ యీతక్కుల మునియని
కుందుచు మునులతో గొణగికొనుచు

౧ యెనయ నభీష్టా ఖ.గ.పు.) ౨ సంతోష ఖ.గ.పు)

భ్రమియించి యీతని భజియించిరీమును
లంచు కొందరితోన నాడుకొనుచు
యీ మాయతపసిని యేలబిల్చెదరని
మించిమౌనుల గదరించికొనుచు
సీతని మాహాత్మ్యమెంతలేదని చాల
కసటులకొందర గదిమికొనుచు

తే. జూచి నిలుపోపజాలకజుణిగికొనుచు
బలిమి యీతని సమయింపవలయుననుచు
యొచ్చమింతయు లేకను విచ్చలవిడి
నిచ్చనిచ్చలు మదిలోన మచ్చరమున ౧౨౯

మ. కుమతివ్రాతము తన్ను జేరిగొలువన్ క్రోధంబుతో నమ్మహా
విమలజ్ఞానధురీణ దివ్యమహిమావిర్భావు నిర్మత్సరున్
సమయన్ జూడదలంచి తత్సమయమున్ సంధించు పెట్లంచుయ
త్నములెన్నో బచరించి చూచియునసాధ్యంబంచు వాడంతటన్

వ. మరియు నవ్వీరభిక్షావంతుండక్షీణక్షుద్రకార్యోన్ని
ద్రుండై కైతవంబునంగాని యీతడు సమయుండని తలంచి
సపరివారుండై యమ్మహనీయతేజోనిధిసన్నిధికి వచ్చి యప్ర
కటిత కపటోపాయుండై యిట్లనియె. ౧౩౦

కం. మాయింటికి రావలయును
నీయున్నతయోగనిష్ఠ నేవింటి భలా

నీయంతవారలెవ్వరు
బాయక నాయందుఁబ్రీతి భావించవలెన్ ౧౩౧

వ. అని నమస్కరించి బహువిధంబులఁ బ్రార్థించిన నతండట్లగాకయని వచ్చి తత్పర్ణశాలకనతిదూరంబుననొక్క పర్ణశాలయందుండునవసరంబున, ౧౩౨

కం. సంగతిగమీరలిపుడ[౧]
భ్యంగము సేయంగవలయునని ప్రార్థింపన్
పొంగుచునాతడు ప్రీతి పొ
సంగగ నెలవొసగెనట్లు సలుపుడటంచున్ ౧౩౩

కం. అంతటను వీరభిక్షా
వంతుడు మునినాథుమాయవలకుదవిలె న[౨]
న్నెంతయుమంతనమున తన
చెంతకు పరిచారకులను జీరి రయమునన్ ౧౩౪

గీ. మీరలాతని చెంతకు జేరబోయి
యొంటిపాటునఁగని శిరసంటునపుడు
నతని కుత్తుకవిరచి రమ్మనుచు బలుక
వారలతి పాపకర్మ దుర్వారలగుచు ౧౩౫

---

౧ మీరయిపుడు (ఖ గ.) ౨ నంచెంతయు (క)

చం. యతివరుచేరఁబోవుసమయంబున కన్నులఁగానరాక నా
పతితులు త్రోవదప్పుచు నభంగురభీతిని తొట్రుపాటుచే
కొౌతుకఁచు నెట్లకోయనుచు కుంఠితమానసులై కడింది య
ద్భుతమిది యంచు నేమియును తోచక నిట్టటు దూలుచుండఁగన్

కం. అపుడా సంయమిచంద్రుడు
జపమును చాలించి యంత సరభసమునన
క్కపటపు చారులఁగని ని
ష్కపలమతిన్ కన్నువిచ్చి చయ్యనఁజూచెన్ ౧౩౭

ఉ. చూచి యిదేమి వీరలిటు చుట్టుబడన్ మునియేమి మార్గమున్
దోచక యున్నవారసిన దుష్టులమయ్య మహానుభావ మా
నీచపుబుద్ధికేమనఁగ నేర్తుము నేరము వచ్చెనయ్య యో
యోచనయేమటంచు భయమందుచు నమ్ముని జేరియంతటన్

కం. శరణంబు జొచ్చినారము
కరుణామయ మమ్ము బ్రోవఁగావలయుఁ జుమీ
వెరవుగ మాయపరాధము
లరయఁగ రక్షింపవలయు ననఘగుణాబ్ధీ ౧౩౯

వ. అనియిట్లు వాపోవుచున్నవారలన్ గటాక్షించి కన్ను లుకానంబడునట్లుగా వరంబిచ్చి సమీపంబునకు రమ్మని బిలిచి యమ్మహానుభావుండు వారలతో నిట్లనియె ౧౪౦

ఉ. మీ యధికారి యెట్లు నియమించెనొ తద్విధమాచరింపుడా
సేయక యున్న మీకు మదిచేకురు దోషము వచ్చుఁగాన నే

డీయడ సంశయంబువలదింకనటంచును బల్కి యామని
ధ్యేయుడు నిష్కళంకమతిధీరతనుండగ వారలంతటన్

కం. ఏరీతినైన మనవిభు
డారయనెలవిచ్చినట్టులదినేయవలెన్
ధీరతననిడగ్గరియా
చారులు శిరసంటుచుండి సత్వరులగుచున్ ౧౪౨

ఉ. తక్కకబట్టి తచ్ఛిరముదట్టుచు కుత్తుకబల్మిద్రిప్పగా
యెక్కడద్రిప్పినందిరుగునెంతయు వింతగచూడచూడ సొం
పెక్కుచు మాటిమాటికొకయించుకయైననుడయ్యదాయె పెం
పెక్కగ సర్వతోముఖుడె యీతడటుంచు మహాద్భుతాత్ములై

వ. ఇట్లు వారు భయభ్రాంతులై కంపంబునొందు చున్నంత తత్కార్యంబుదెలిసి యమ్మహాతపోధనుండు కోపంబున నేతత్కృత్రిమకార్యంబెవ్వడుగావించె నప్పాపాత్ముని వంశంబు విచ్ఛేదంబునొందుగావుతయని శాపంబిచ్చిన విని యాభృత్యులు భీతిల్లి యచ్చటనుండక నతిరయంబున పర్వులెత్తుచు చని యప్పిర భిక్షవంతునితో తద్వృత్తాంతంబంతయును వినిపించిన నతండు బహుభయాతురుండై యప్పుడు. ౧౪౪

తే. కడగిభార్యాసమేతుడై కడురయమున
బంధువర్గంబుతోగూడ బారివచ్చి
యధికభక్తినియతని పాదాంబుజముల
వ్రాలి వేమారునంజలి బద్ధుడగుచు ౧౪౫

కం. అపరాధినియపరాధిని
యపరాధిని నన్నుఁబ్రోవు మనఘచరిత నా
యపరాధము క్షమియింపుము
విపులకృపాంబోధి ఘనవివేకగుణనిధీ౧ ౧౪౬

వ. అపుడు తద్భార్యయిట్లని ప్రార్థించె. ౧౪౭

కం. శరణంబుజొచ్చితిని స
త్కరుణామయ పురుషభిక్ష దయసేయవలెఁ
వరదాయక బిరుదాంచిత
యరుదా మాయెడనొకింత యాధృతివలదా ౧౪౮

౨" వ. అంతట నవ్వీరభిక్షావంతుండు వెండియు నిట్లు
బ్రార్థింపదొడంగె." ౧౪౯

సీ. చండభానునితోడ సరివచ్చునే పోత
ఖద్యోతజాతమే కరణినైన
ఫణినాథుతోడ నేర్పడచూడగసరి
వెస తుట్టిపురువులేవిధమునైన
౩రాజహంసముతోడ రాజిల్లునేసాటి
యలమికొంగలగుంపు నెన్నియైన
హనుమంతుతోసాటియగునె గంతులువైచు
భేకకాండములేధీకనైన

౧ గుణాఢ్యా (గ) ౨ "...." ఝప్రతి ౩ మృగరాజుతోసరి పొగడంగ వచ్చునే గ్రామసింహంబునే ఘనమునైన। ఖగనాథుతోసరి గృదనవచ్చునే జిట్టపిట్టన దెంత గట్టిదైవ (ఖ.గ.ఘ.)

తే. గీ. నతుల మహిమానుభావుఁడై నట్టి నీకు
సాటివత్తురె యీ తుచ్ఛజనులు ధాత్రి
మందచిత్తుడనైతి పామరుడనైతి
తెలివి భవదీయమహిమంబు తెలియనైతి ౧౫౦

కం. అజ్ఞానుడ నపరాధుడ
ప్రజ్ఞాహీనుండ నన్ను పాలింపఁదగున్
సుజ్ఞానమొసగుమిక నీ
యాజ్ఞన్ వర్తింతుమయ్య యనఘచరిత్రా ౧౫౧

వ. అని యివ్విధంబున స్తుతియించిన యప్పుడవ్విరూపాక్షదేశికేంద్రుండు శరణాగతరక్షదీక్షాబిరుదాంకకరుణాంభోరాశి గావున నతనిన్ గటాక్షించి[౧] ప్రసన్నహృదయుండై కోపంబు చాలించి వానిం జూచి యిట్లనియె. ౧౫౨

కం. వెరవకుమభయంబిచ్చితి
మురువుగ మీవంశమందు పుట్టుజనులలో
స్థిరనొకఁడొకఁడే వెలయును
బరువడి యాత్మీయవంశ పావనుఁడగుచున్ ౧౫౩

వ. అని యిట్లు వరంబిచ్చి యాశీర్వదించి పొండనియానతిచ్చిన వారు సమ్మదభరితులై యమ్మహాత్ముని చరిత్రంబు స్తోత్రంబు సేయుచు నిజస్థానంబునకున్ జని రాసమయంబున దుగ్ధావీరభద్రభైరవులాదిగాగల శిష్యులు గురునిన్ గనుంగొని యిట్లనిరి.

---

౧ వారలన్ గటాక్షించి (గ)

—: విరూపాక్ష దేశికేంద్రుల కాశికాక్షేత్రప్రయాణము :—

కం. స్వామీ కాశికిపోవలె
వేమరు శ్రీయన్నపూర్ణవిశ్వేశ్వరుఁడా
భూమింగలరయ్యనఘుల
చేమేమీభక్తియోగ సిరిగనవలయుఁ ౧ ౧౫४

కం. అనియిటుల మనవిసేయగ
విని యగ్గురుచంద్రుఁడపుడు వేడుకతోడఁ
జనవలయునచటికనుచును
ఘనకాశీ పుణ్యమార్గ గమనోన్ముఖుడై ౧౫౫

వ. ఇట్లు శిష్యభృత్యవర్గంబులువెంబడిఁజనుదేర కాశి కానగరమార్గంబునకతిపయప్రయాణంబుః నడచి యందంద పట్టణంబులును నదీనదపర్వతంబుల పుణ్యస్థలంబులను గనుం గొనుచు సాధుజనకృతపూజనులై బోవుచు.

చం. అలరగనిట్లు మంజులమహానదులుఁ పురముల్ గిరుల్ వనం
బులు తిలకింపుచుఁజనగ మోదముతో౨ శివభక్తులైనవా
రలు తమయాలయంబులకు రమ్మనిఁ బిల్చుకఁపోయి భక్తిన
య్యలఘుచరిత్రులఁగని మహాత్ములటంచు సపర్యలిచ్చుచుఁ

ఉ. వీరి శుచిత్వసంపదలు వీరి మహోన్నతసత్ప్రభావముల్
వీరి శివార్చనావిధులు వీరి మహత్వములద్భుతంబుగా

---

౧ సేవగనవలెఁ (క) ౨ మోదితులౌ (ఖ.గ.)

సారెకుఁ జూచి శిష్యులయి సాధుజనావళి యచ్చటచ్చటన్
జేరి భజింప వారికి విశిష్టత దీవెనలిచ్చి మెచ్చుచున్ ౧౫౯

వ. ఇట్లనేక పుణ్యస్థలంబుల శివభక్తులచే సేవితులగుచు చని మహారణ్యమార్గంబునన్ బోవుచు ౧౬౦

మ. అటమార్గంబున బోవగా గనిరి యన్యాలోకభీమంబును
త్కటశార్దూలలులాయసింహకరి భూదారాచ్ఛభల్లాదిక
స్ఫుటమార్గార్భటికోచ్చలత్పతగవిక్షుబ్ధద్రుసార్య౧ప్రజః
పటలీసూనగుళుచ్ఛదుర్గమపథవ్రాతోగ్రకాంతారమున్ ౧౬౧

సీ. గర్తోద్గమస్తోత్ర కర్షహర్షక్షౌఘ
ఘటఘటారావ విస్ఫుటితనగము
మృగయుప్రఘానైక మేదుర౨నాభ్రస
నవపరీమళమిళత్పవనచయము
భద్రేభహస్త విపాటితభద్రద్రు
చాలనోదీర్ణ భుజంగ గణము
నిద్రాళు శార్దూల నిచయజృంభారంభ
ముహురుత్పతద్దంశ పిహితకుంజ

తే. మవనిరుహ పుంజదీర్ఘశాఖాంతరాళ
విగళితాంభోజమిత్రాంశునిచయవిశిఖ

౧ శిర్య (ఆ.గ.) ౨ నావ్యగ్ర నవలతామేఘమిః

తాధ్వసంచారి లోకభయానకంబు
గాథపతగంబు వెలయునగ్గహనమచట ౧౬౨

వ. అట్టి ప్రచండమృగమండలోద్దండంబగు కొండ యును మహారణ్యమార్గంబున బోవుచున్నయెడ వెంబడి నడుచుచున్న శిష్యగణంబులలోగొందరు శిష్యులు సూర్యోదయాది మధ్యాహ్నపర్యంతంబెడతెగని నడుపున నొడలబడలికలుబొడమ తడబడుచు నడవలేక నెండతాకున క్షుత్తృష్ణాపరవశులై మెల్లన బోవుచున్నయెడ ౧౬౩

—: చంద్రపుష్కరణిని గాంచుట :—

చం. అటచని త్రోవలోన గనిరంచితనిర్మలవారిపూరవి
స్ఫుటజలజాతజాతమధుపూరవిహారమిళిందబృందను
త్పుటల సమంతతఃప్రసృతి భానుసుధాభ్రమదాయియైతగ
న్పటుగతి చంద్రపుష్కరణినా చెలువొందు తరంగిణీమణిన్

వ. మరియునన్నదీతిలకంబనిమిషప్రకాశంబై స్వర్గంబువడుపున, హంసనినాదయోగ్యంబై యోగీంద్రమానసంబు రీతి, సారంగశస్తంబై శంభుహస్తంబుచాడ్పున, కమలాధివాసంబై వాసుదేవుని వక్షోభాగంబుపగిది, శంఖ మకర కచ్ఛప నిధానంబై కుబేరుని కోశనిలయంబుభాతి, సాధుజీవనంబై సజ్జన స్వభావంబుపోలిక, సురభిసంతానంబై క్షీరాంభోనిధిచందంబున, నర్జునోర్మిగకంకణాంకితంబై భాగ్యవంతురాలికరంబువలె ప్రవ

౧ కంకణాలంకృతంబై (ఖ.గ.)

తిరంచి;కమలకల్హారకైరవకేసరీవిసరరజఃపుంజసమంజమంజుళ ఘుమఘుమత్పరిమళలహరీబంధురగంధవాహ పరికంపిత దరీనికట పరివర్ధిత౧ కదంబజంబీర జంబూదాడింబతమాల తక్కోలరసాలాది సాలచ్ఛటాశీతలచ్ఛాయాచ్ఛాదిత ప్రాంత భూతలంబై యొప్పునప్పుణ్యతరంగిణిని గనుంగొని యయ్యతిచం ద్రుండు తత్ప్రదేశంబునకుం జని సౌరభోదారంబగు తీరంబున తద్విలాసంబులఁ గనుఁగొనునపుడు. ౧౬౫

సీ. ఆక్రాంతతీర దూర్వాంకుర చ్ఛాయలు
నిజపాదుకలకు వన్నియఘటింప
శ్రమపయఃకణ నివారణ యోగతనుమించి
కమ్మనిగాడ్పులు గ్రమ్మకొనగ
లోలత్తరంగ లించోళి శీకరముల
తంపునెమ్మేనికి సొంపులొసగ
కైరవేందీవర సారఘుమఘుమ
త్పరిమళంబులకాత్మ పల్లవింప

తే. గీ. చూచియానందమున తలయూచి యూచి
యౌర వాఃపూరనైర్మల్యమౌరయూర్మ
లౌర సైకతవేదికలౌర యనుచు
సంతసంబున నమ్మౌనిచంద్రుడలర ౧౬౬

౧ పరివర్తిత (ఖ.గ.)

వ. ఇట్లమ్మహానదిం జూని సంతసించుచున్న నగ్గురు
నింగని శిష్యులెల్లడగ్గరి ౧౬౭

కం. స్వామియిదిచంద్రపుష్కరి
ణీమహితాఖ్యనుచెలంగు నిఖిల సురజన
క్షేమంకర మహిమోన్నతి
ధీమంతులు గొల్తురిన్నదీరత్నంబుౕ ౧౬౮

వ. అదియునుంగాక ౧౬౯

గీ. ఈ నదీప్రాంతమున గాంచు మౌనిచంద్ర
పుండరీకాక్షపురమిందు నుండుకతన
నిచటనిలుచుటలెస్సయౌ హితముతోన
వేడ్క శివపూజలిందు గావింపవచ్చు ౧౭౦

కం. అలసితిమి నడువలేకను[1]
సొలసితిమికనింతవట్టు క్షుత్తృష్ణలచే
గలసితిమియింతదూరము
వలదా మాయందుఁ గరుణ వరసుగుణఖనీ[2] ౧౭౧

శా. మధ్యాహ్నంబిపుడయ్యె నేయతగు నేమంబొప్పుగై వార్చనల్
చోద్యంబై తగుస్వామిచిత్తమునకుౕ భూరిక్షుధాతృష్ణలుౕ
సాధ్యంబుల్ మరిగావుమాకునికనేచందంబకో శంభు పా
ద ధ్యానామృతమాను మీమదికి క్షుద్బాధల్ ప్రవర్తించునే

౧ నిదురలేకను (గ.ఖ.) ౨ సుగుణాకరణా (ఖ గ.)

కం. మాయాకలి మహిమయె యిది
మాయాకలిదీర్చఁవలయు మక్కువమీరఁ
మాయానతులికగైకొను
మాయానతియొసగుమింక మహితచరిత్రా ౧౭౩

వ. అని యిట్లు భృత్యులందరు క్షుత్తృష్ణాపరవశులై విన్నపంబొనర్చినవిని కరుణార్ద్ర హృదయుండై సంయమీంద్రుండు వారలతోనిట్లనియె. ౧౭౪

కం. యేవిధమిట శివభక్తులు
శైవాచారములులేని స్థలములనుండఁ
గావచ్చునె శివశివ పూ
జావిధులేవిధమునింక సలుపగవచ్చుఁ ౧౭౫

వ. అనినవిని వారలు మహానుభావా! యిచ్చోటనే విధంబుననైనను శైవులుండెదరు. పాకయోగ్యంబైన పదార్థంబులు సమకూర్చెదము మీరలు సావధానచిత్తులై శివపూజ గావింపవలయునని విన్నవించిన యట్లేకానిమ్మనియానతిచ్చి యప్పుడు.

గీ. పరమనిష్ఠతో చంద్రపుష్కరణియందు
జలకమొనరించి దివ్యవస్త్రములుగట్టి
సాధు శుచివృత్తి సైకతస్థలములందు
స్థిరమనోయుక్తిచే సుఖా సీనుడగుచు ౧౭౬

సీ. చెలగి సుస్థిరముగా చిత్తంబు పరికించి
భద్రాత్ముఁడగుచు చిన్ముద్రదాల్చి
ప్రజ్ఞచే సూక్ష్మమార్గమునంటి
లక్ష్యంబు భ్రూమధ్యమస్థలిబొందుపరచి
హంసస్వరూపమై యలరారు ప్రణవంబు
భావించిధ్యానమేర్పడగజేశి
సాక్షాత్కరించిన దక్షిణామూర్తిస్వ
రూపుడుదానై రూఢిమెరసి

గీ. నిరుపమానంద నిర్నిద్రనిర్వికల్ప
నిత్య నిర్మల నిరుపాధి నిర్గుణైక
నియతి సంవేద్య నిర్ద్వంద్వ నిశ్చయాత్మ
యోగనిష్ఠాగరిష్ఠుడైయుండునపుడు ౧౭౮

కం. చేరి కని భృత్యులంతట
నారయపాకంబునకు పదార్థములెల్లన్
గూరిచిరి పాకభాండా
ధారగ్రావములనొకటి తక్కువగాగన్ ౧౭౯

వ. ఇట్లు ప్రోయియమర్చుటకు రెండు పాషాణంబులు దొరకె, దైవయోగంబుననయ్యరణ్యభూమి నదీతటాకాదులందు వెతకి జూచినంగాని కొదువమైన పాషాణంబు దొరకదయ్యె. వారు బహుదూరంబు సంచరించినంగాని గానబడక

మరలవచ్చి క్షుత్తృష్ణాపరవశులగుటంజేశి యేమియుందోచక యుండు సమయంబున. ౧౮౦

—: చంద్రోదయవర్ణనము :—

చ. చలువముదక్కచక్రములుసృక్కపయోరుహపంక్తియంతయు
సలలితవృత్తిదక్క వరుస౯ కుముదావళి వన్నెయెక్క మ
బ్బులగమియంతనంత మెలవు౯గని నిక్కసరోజబాంధవుం
డలరగనస్తశైలశిఖరాగ్రమునందు వెలుంగెనంతట౯ ౧౮౧

సీ. సప్తాశ్వ పటుశస్త్ర సంఛిన్న దనుజాంగ
జనితోరుశోణితచ్ఛటలసంగ
చరమభూధర మహోత్కరకూట మునివర్య
కృతహోమ శిఖిశిఖాతతియనంగ
యాదసాంపతి పురాబ్జాక్షసమూహంబు
చల్లాడు నవ్య వసంతమనగ
పశ్చిమదిగ్భామ పతిరాకగనిమేన
రహిబూయుకుంకుమ రాగమనగ

గీ. కలితబంధూక పద్మరాగ ప్రవాళ
పాటలాత్రమక పల్లవ ప్రతతికాంతి
దెగడి జగికెంపు నిగనిగల్ తగనుమింట
సాంధ్యరాగంబు బొలిచె తత్సమయమందు ౧౮౨

కం. గబ్బిగల మబ్బుగుంపుల
గెబ్బుచు నీలాలదిబ్బ గేరుచుతగిపె
ల్లుబ్బుచు బలునిబ్బరముగ
మబ్బులు దివినంతనంత మలయుచురాగఁ ౧౭౩

గీ. తాండవారంభ సంభ్రమత్ఖండపరశు
ఘనజటాతటినానటద్గాంగతుంగ
భంగతతిజెందు తుంపెరల్ బర్వెననగ
మినుకుమినకని చుక్కలు మింటబొడిచె ౧౭౪

చ. కలువలు మించ పద్మముల కాంతులుడించ చకోరబృందముల్
పొలుపుగబంతిపాకముల పొందికెలెంచ రథాంగబృందముల్
కలయకపిచ్ఛలించ సితకాంతులుదిక్కులనావరించ చు
క్కలగమిరేడుతూర్పునఁనుగానగనయ్యెజగద్ధితంబుగాఁ

మ అనవద్యోన్నతి మించగానుదయవేళానూన భానుచ్ఛటల్
దనరఁగెంజడలాత్మపాండురుచియద్యద్భూతిపూతల్మనో౧
జ్ఞనితాంతస్ఫుటలింగధారియగుచుఁశైవాభిమానంబుతో
మునివర్యంగనివచ్చినాడనగనొప్పెఁచంద్రుడత్యున్నతిఁ

కం. వనజభవాండంబెల్లను
ఘనసారచ్ఛటలనంగ ఘనసారరుచిఁ
దనరి చెలువొందె వెన్నెల
యనువొంద చకోరపంక్తియలరుచునుండఁ ౧౭౦

---

౧ మనోజనితాంత (ఖ.గ.)

వ. ఇట్లు సకలలోకానందంబుగ వెన్నెలమిన్నంది చెన్నుమిగులుటయునపుడు. ౧౮౮

కం యమివరుడు జపానుష్ఠా
నముతా చాలించివేడ్క నయనయుగళి ని
స్తిమితగతిందెరువగ త
త్సమయంబున శిష్యులెల్ల సత్వరమతులై ౧౮౯

వ. దేవా! మేమతి క్షుత్తృష్ణాబాధితులమై మీయనుజ్ఞ వడసి పాకపదార్థంబులన్నియును సమకూచుఁకొన్నారము. ప్రోయిబెట్టుటకై ప్రస్తరంబులు వెదుకగా రెండు దొరకినవి. మరియొకటి నీయరణ్యభూములన్నియు వెతకినంగాని దొరక దయ్యె. యిది యేమిమాయెయోగాని మాకు దెలియదయ్యె. యుష్మదీయ మానసంబునకు వేద్యంబుగాబోలు నంతియేకాని వేరెయుండనోపుదు. మహాత్మా! యింక మాకేమి బుద్ధియని మనవిజేసిన వారలంజూచి నయ్యతివరుండిట్లనిమె. ౧౯౦

—! భైరవమూర్తిఁ చంద్రుని దెచ్చుట :—

మ. అదిగో తూపుఁనజూడుడీ మిగులనుద్యల్లీలగాన్పించుచు
న్నదిగాదా బటువైనగుండు చెలువొందఁ దెచ్చియారెంటితో
కుదురై యుండగ జేచిఁ పాకమునకై కుంభంబుపొందించినే
ర్పుదలిర్పం బచనంబు సేయుమన వారుఁ విస్మయస్వాంతులై

ఉ. ఎక్కడితూర్పుదిక్కు మరియెక్కడిప్రోయికిమైనగుండు మా
కెక్కడిదట్టిసాహసము లేవిధమామహితోపలంబు మే
మిక్కడదెచ్చుటంభళిరె యెంతటవింతనియాత్మనెంచుచున్
దిక్కులుదోచకున్ననతిధీరుడు భైరవమూర్తి గ్రక్కునన్

మ. ఉరుసత్వోన్నతిమించగా గురునియాజ్ఞోల్లంఘనంబాచరిం
తురెయంచున్ మదినెంచిగాంచి దృఢజేతోభక్తిసంయుక్తి స
త్పరుడై భైరవుడద్భుతప్రకటమేధాశక్తితో పోయి చం
దిరబింబంబవలీల కంతుకమురీతిందెచ్చెయచ్చోటికిన్

వ. ఇట్లు దెచ్చి గురునిసన్నిధానంబుననుచిననగ్గురు ననుమతిబడసి శిష్యులందరు గుమిగూడుకొని యాచంద్ర బింబంబు గుండుగాపొయ్యమర్చి దానిపైపాకభాండంబునునిచి, పదార్థంబుల పచనంబులుగావించినయంత నయ్యతివరుండు శివార్పితంబుగావించి ఆకోన్న శిష్యులకెల్ల భోజనంబుల తృప్తుల నేయించిన తచ్ఛిష్యగణంబతిసంతుష్ట హృదయోల్లాసంబుననున్న సమయంబున. ౧౯౪

ఉ. అంత సుధాకరుండు వినయంబు భయంబు మదింజనింప తా
నెంతయునాత్మభక్తి వహియించితగన్ నిజరూప మేర్పడన్
చెంతకు వచ్చి యయ్యతిమణిన్గని పాదములందు వ్రాలియ
త్యంత విశుద్ధరీతి వెలయన్ మదియంజలి బద్ధ హస్తుడై

గీ. ఓ మహానుభావ నీమహత్వములెన్న
నలవియగునె యెవరికైన ధాత్రి
గురుతపోధనాంక వరయోగనిశ్శంక
సతత మౌనిగణ్య యతివరేణ్య ౧౯౬

వ. అనుచు చంద్రుండనేకవిధంబుల స్తోత్రంబులొనర్చిన నగ్గురుశిఖామణియతని భక్తిగౌరవంబులకు సంతసించి మృగాంకా! నీ భావనంబులకు[౧] సంతసించితిని. మనంబున నెద్దికోరిక యడుగుమిచ్చెదనవిననతండు హర్షంబున పునః పునః ప్రణామంబులజేసి నిలచియిట్లనియె.

విరూపాక్ష దేశికేంద్రులు చంద్రునినను గ్రహించుట

ఉ. ఓ సుగుణాంబురాశి వరమొక్కటివేడెదనెన్నిగల్గినన్
భాసురలీల మీ కృపకు పాత్రుడనైతిని యుష్మదీయసిం
హాసనయోగ్య విశ్రుత సమాఖ్యకు ముందుమదీయనామమున్
వాసిగనుంచుమయ్య సుజనస్తుత ధన్యుడనౌదునంతటన్

కం. అనిమనవి జేసికొన్నను
వినియయ్యతివర్యుడపుడు వేడుకతోన
ట్లనె కానిమ్మని వరమి
చ్చిన గైకొని చంద్రుడపుడు చలగుచుజనియెన్ ౧౯౯

---

౧ భావంబుల (ఖ గ.)

వ. అంతనారాత్రి తత్ప్రదేశంబున శిష్యగణ సమేతుండై ప్రొద్దుగడపుచు పల్లవాస్తరణంబుపై౧ నిద్రించు సమయంబున

అరుణోదయ వర్ణనము.

మ. నవరేఖాప్తి శనైశ్శనైర్విధుత బుజ్నక్షత్ర సందోహ౨యు
ద్దివిజాధీశ హరిన్ముఖంబపుడు నుద్దీపించగా కుంకుమ
చ్ఛవిదోచెహితచక్రవాకయుగళీసందోహ సంతోషరా
గ విలాసంబున౩మోసెతత్సమయజాగ్రత్కుక్కుటవ్రాతముల్

సీ. వేళావనీనాథ విపులకిరీటాగ్ర
రంజిత ఘనపద్మరాగమనగ
పౌరందరీహరిద్యామినీ ముఖమందు
పొలుపొందు కెంజాయబొట్టనంగ
నుదయాద్రిఖిల్లిశిఖాదగ్ర ఖేలనా
కలితగుంజా కౌతుకంబనంగ
నైరావణోన్నత హస్తసముత్క్షిప్త
గురుతర కల్హార కుట్మలనగ

గీ. బరగి నిరుపమ నిజకరస్పందనప్ర
బోధితాంభోజనిగత పుష్పపిట్చ

---

౧ నిద్రించియుండిన సమయంబున (ఖ.గ.) ౨ యుద్దివిజా (క
౩ మోసగ (ఖ.గ.)

మూహ శుభగీతికాధ్వనుల్ మెలయ సూర్య
బింబముదయించె తూర్పున డంబుమీర ౨౦౨

వ. ఇట్లు సూర్యోదయంబగుటయు నయ్యతిచం
ద్రుండు కృతస్నానుండగుచు శివపూజావిధులొనర్చునప్పుడు.

—: కాశీనగరంబునకేతెంచుట :—

ఉ. అక్కడనుండి శిష్యనిచయంబులుగొల్వగ వారణాసికిన్
తక్కకపోయి గాంచిరియుదారగభీరతరంగిణీకర
స్రుక్కులనాభిపూజిత విశాలదరీ శివలింగనంబురు
దృక్కమనీయ భృంగను వివృత్తపతంగను గంగనత్తరిన్

కం. కనుగొని తజ్జలములమ
జ్జనములు గావించియవల జనిచనుచుండన్
విని విశ్వనాథుడప్పుడు
ఘనముగ వారలకు యెదురుగావచ్చె వెసన్ ౨౦౪

—: విశ్వనాథుండు గురునినెదుర్కొనుట :—

గీ. అన్నపూర్ణాసమేతుడై యలరివచ్చి
గాంచియమ్మహనీయ ప్రకాశునపుడు
నవ్యసంప్రీతియాలింగనంబొనర్చి
గురుతపోధనుడతని సరసనెంచి ౨౦౬

వ. ఇట్లు బహూకరించి యవ్విరూపాక్షదేశికేంద్రస్వాము
లను నిజమందిరంబునకున్ దోడ్కొని చనియందు ౨౦౭

కం. శివపూజాదిక సత్క్రియ
లవిరళమతి శేయగా శివార్పితము వెసన్
సవినయముగ నేయించగ
భువనస్తుతుడపుడు తృప్తిపొంది చలంగన్ ౨౦౮

వ మరియునక్కాశీపట్టణంబుననునేక వేద శాస్త్ర స్మృతి౧పురాణార్థపారంగతులును, సాయంసమారంభనానటాదభ్రపరిభ్రమణ సంభ్రమజ్జటాహాసంరంభ విజృంభమాణాభంగ త్రిదశతరంగిణీతుంగతరంగాన్యోన్య సంఘట్టన సముద్భూత ఘుమఘుమార్భటికాధాటీసమాటీనప్రౌఢపుర వ్యాహారవిలాసులును, మహనీయ ప్రభావవిడంబితవ్యాసులును, ఔచిత్య నిర్జిత త్రిజగత ధనంజయులును, ప్రతివాదిదుర్జయులును, సదాచారసంపన్నులైన బ్రాహ్మణోత్తములు సకల కర్మ నిష్ఠాగరిష్ఠులై యుండగనందు ౨౦౯

సీ కణగిసత్క్రియలను గావించువారును
సంతతా౨ధ్యయనముల్ సల్పువారు
సరవివేదాంత ప్రసంగులై తగువారు
సద్వ్రితంబులప్రొద్దు౩సల్పువారు
వేమారుస్మృతులను వివరించువారును
శాస్త్రపాఠంబుల నలుపువారు

౧ పురాణాదిపారంగత (గ) ౨ ధ్యానముల్ (ఖ.గ.) ౩ జరుపువారు (ఖ.గ.)

సరసాన్నదానముల్ సలిపెడువారును
మించియోగములభ్యసించువారు

గీ. నిత్యవేదాంతభాష్యముల్ నేర్చువారు
ధీరతనుసాధుకర్మముల్ దీర్చువారు
యోర్చిమది దేవపూజలొనర్చువారు
ప్రబలియుందురు బ్రాహ్మలప్పట్టణమున ౨౧౦

—: శ్రీపతి పండితాగమనము :—

చం. క్షితిసురులివ్విధంబునఁగవసించుచునుండగ వారిలోన శ్రీ
పతియను పండితోత్తముడభంగుర వేదపురాణశాస్త్రసం
గతులప్రవీణుడబ్జభవ కల్పుడనల్పకళావిచక్షణుం
డతులితవిశ్వనాథచరణాంబుజ భక్తిదనర్చియుండగన్

చం. అతడు సబంధుశిష్యనివహంబులతో మహనీయభక్తిసం
గతి ప్రతివాసరంబును త్రికాలమునందును విశ్వనాథునా
శ్రిత కరుణాసనాథు నభిషేకములాదిగ దివ్యపూజల
ప్రతిమ సుశీలయోగ నిజభావమొలర్పగ జేయునెంతయున్

వ. ఇట్లమ్మహీసురుండు నిత్యంబును పరమేశ్వరార్చనాదివిధానంబులొనర్చుచుండియొక్కనాడు విశ్వనాథునియాలయంబునకు ననేకబ్రాహ్మణ బంధుసమూహంబులతో వచ్చి, మహాన్యాసపూర్వకంబుగ నభిషేకాది విధులనప్పరమేశ్వరుని పూజలు

౧ వసించుకయుండగ (క.ఖ.గ.)

ಶ್ರೀ ಜಗದ್ಗುರು ವಿರೂಪಾಕ್ಷ ದೇಶಿಕೇಂದ್ರ ಶಿವಾಚಾರ್ಯರು ಕಾಶೀವಿಶ್ವನಾಥ ದೇವಾಲಯದಲ್ಲಿ ನೆರೆದ

గావింపుచున్న సమయంబున వీరభద్రుండు వారలకు నెదుటం బొడచూపిన వారలత్యద్భుతచిత్తులై యతనికి నమస్కరించి యిట్లనిరి.

ఉ. స్వామిమహాత్మ మాకు శివసన్నిధి దర్శనమీయ కారణం
బేమకొ యాసతీవలయు నీయెడలావక దర్శనంబునన్
వేమరు మాకు నిత్యజనవిశ్రుత పుణ్యఫలంబులబ్బెడిన్
మామది పేర్కలయ్యె మహిమాప్రతిభాన్విత దెల్పవేయనన్

ఉ. మీరిపుడీధరాస్థలని మిక్కలిపూజ్యతగల్గి ప్రాభవో
ద్ధారత విశ్వనాథసమతంజెలువొందు మహాత్ముడబ్ధిగం
భీరుడు సద్గురుండిచట పేర్మిగనుండగ నేడు భక్తితో
చేరి తదీయదర్శనము సేయక యుండుట మీకు జల్లునే ౨౦౪

వ. కావున నమ్మహాత్ముని దర్శనంబవశ్యకర్తవ్యంబు గాన దెలుపవచ్చినాడ రావలయుననిన విని యప్పండితగ[1] కూటజనంబులు సబాంధవంబుగా వచ్చి వారెట్టివారో చూతమని తత్సమీపంబునకు వచ్చి ౨౧౫

సీ. తనువుననిండగా తగుభూతిపూతయు
లాలితరుద్రాక్ష మాలికెలును
భాసిల్లు శిరమున బలసిన కెంజడల్
దంబుగానరుత లింగంబు మరియు

---

౧ పండితారాధ్య

అనఘవాఃపూరిత ఘనకమండలమును
డావైనదీర్ఘదండంబు మిగుల
నాయతంబైన కాషాయవస్త్రంబును
పరిథవిల్లిన మేలు పాదుకలును

గీ. దనరి పంచాక్షరీజపధ్యాననియతి
చిరతరానందరసకళాదర నిమీలి
తాక్షుడై చాలజంగమత్వముననుండు
నతనిపొడగని కడువిస్మితాత్ములగుచు ౨౧౬

కం. వందనములెటుల వీరికి
పొందుగ సేయంగవలయు మనుకొనియని వా
రందరు తొందరబడుచును
ముందెరుగక దొడరుచిత్తములనుండంగన్ ౨౧౭

వ. ఇట్లు దోధూయమానమానసులై వందనాదికంబు లొనర్చక యూరకుండువారలంజూచి వీరభద్రుండిట్లనియె

కం. వందనములు సేయక మీ
రిందరు నిటులూరకుండుటేమీ మదిలో
సందేహంబులు దెల్పుడు
పొందుగనని యడుగగాను భూసురులంతన్ ౨౧౮

కం. ఈపరమమౌనిజంగమ
రూపంబునను్నవాడు రూఢిగదెలియన్

దీపింపఁ బ్రాహ్మలము మే
మేపగిదిం గ్రొమ్మొక్కువారమిచట నితనికిన్ ౨౨౦

వ. అని శంకింపుచున్నవారలనీక్షించి దక్షయాగధ్వంసి యిట్లనియె ౨౨౧

ఉ. నిష్ఠమెయిన్ మదిన్దలప నిక్కము జంగమమిద్ధరిత్రిలో
శ్రేష్ఠముగా నియన్యమతశీలవిచారములన్నియున్ వృథా
గోష్ఠులటుండనిండు దృఢకోవిదలయ్యును మీరుమౌఢ్యబం
హిష్ఠత మూర్ఖులైతిరిక యేమనవచ్చును మీప్రచారముల్

వ. "శతాంధాఃకూపంప్రవిశంతి"యను చందంబున మీబుద్ధి వాచాడంబరంబులకేమనవచ్చునని వీరభద్రుండుబల్కినవిని వారలందరు జంగమమేవిధంబు జగంబులశ్రేష్ఠంబయ్యెనని యనవద్య విద్యాబలంబున నానాప్రకారంబులుగా తర్కించు పల్కులాలించి యగ్గురుండు వారలతోనిట్లనియె ౨౨౩

మ. జననాదిక్రియలందు కారణమునై సాక్షిత్వరబ్రహ్మమే
తనువై యుండియుతత్స్వరూపతబృహద్వ్యాప్తిన్విరాడ్రూపమే
ఘనమౌ జంగమమింతెకానితరలింగవ్రాతముల్౧ధాత్రిలో
దనరంస్థాపరముల్ మదిందలప సత్యంబెందులన్ జూడగన్

చం. అనవిని బ్రాహ్మణప్రతతియందుకు జూడప్రమాణమేమోచె
ప్పినవినువారమన్న కడుపేర్మివహించు శ్రుతిస్మృతుల్ పురా

౧ జూడగా దనగావచ్చునె మామదిన్దలవ (ఖ.గ.)

ణనివహ శాస్త్రమర్మములనంతవిధంబులనే(ప్రమాణముల్
మునుకొనియున్నవంచు ౧ మునిముఖ్యుడు దెల్పినయంతవింతగ౯

—: గురువరేణ్యుండు విశ్వేశ్వరుని ప్రత్యక్షంబుగావించుట :—

వ. మరియు ననేకప్రకారంబులజెప్పిన సమ్మతించక నిట్లనిరి. యతీంద్రా! మీ తపోమహత్వంబులు సూచినంగాని సమ్మతించము మీరు మహత్వంబు నిరూపించినపుడు మేము మీ శిష్యులమై మిమ్ము గొలిచెదము. గావున నీ సమయంబున విశ్వనాథుండుమీవద్ద సాక్షాత్కారంబుగావచ్చినిలచి భాషించుటయొక్కటి. యదియునుంగాక నేడమావాస్య యీ రాత్రి చంద్రదర్శనంబగు నటుల నీరెండును మాకు ప్రత్యక్షంబులుగా గనుపింపజేసిన మీ శిష్యులమయ్యెదమని నిశ్చయంబుగాబల్కిన విని యమ్మహానుభావుండు సంతసించి యాత్మయందు నిజగురుధ్యానంబొనర్చు చున్నసమయంబున ౨౨౬

సీ. గంగాతరంగిణీరంగజ్జటామౌళి
తోగలరాయనిరేకజెగిదొలంగ
కలితాక్షమాలికా గాఢవక్షంబున
చెలువరాయడు మేటి చలువు మించ
పటుకటీతటవిశంకటమునై దనరారు
బెబ్బులితోలుడాలుబ్బుమెరయ
దివ్యభూతివిలిప్త భవ్యాంగరుక్ఛటల్
కలయంగ పండువెన్నెలలుచింద

౧ యతిముఖ్యుడు (ఱ.గ.)

గీ. రమ్య డమరుత్రిశూల సారంగహస్తు
డగుచు నందరుజూడనత్యద్భుతముగ
విశ్వనాథుడు భువనైక విమలమహిమ
నలరనయ్యతిచెంత ప్రత్యక్షమయ్యె ౨౨౮

కం. ఆరీతివచ్చి యతివరు
జేరి మహావీరశైవ సిద్ధాంత రహ
స్యారూఢవాక్యములు శ్రుతి
సారంబులునుగ్గడించె సంయమితోడన్ ౨౨౯

గురువరుండు దర్శయందు చంద్రోదయంబుగావించుట.

వ. ఇట్లు విశ్వేశ్వరుండు ప్రత్యక్షంబైయందరున్ జూచుచుండయతనితో సంభాషించియంతర్హితుండయ్యె. తద నంతరంబ సూర్యాస్తమయంబెరింగి సుధాకరునిన్దలంచుటయు, నతండు నిజరూపంబునవచ్చి యతనికి సాష్టాంగదండప్రణామంబు లాచరించి హస్తంబులుమొగిచి దేవా! నన్నాకర్షించిన కార ణంబేమి యాజ్ఞాపింపుమన నపుడు నయ్యతివరుండిట్లనియె

గీ. విను శశాంకనీవు వినువీధినీరాత్రి
తూర్పునందును నీదు నేర్పుమీర
పూర్ణకళలతోన పొడసూపి మాయాజ్ఞ
నొక్క కొంతప్రొద్దు నుండవలయు ౨౩౦

కం. అనియిట్టులానతిచ్చిన
విని చంద్రుఁడు గురునియాజ్ఞమెయ్యికొనియంతన్
వినువీధితోచె తూర్పున
జనులందరు జూచిభ్రాంతిచకితాత్మకులై ౨౩౧

వ. ఇవ్విధంబున పరమేశ్వరప్రత్యక్షసంభాషణంబును దర్శయందు సుధాంశు దర్శనంబునున్సూచియప్పండితేంద్ర౧ సహితులైనవారందరు భయభ్రాంతులై యుండు సమయంబున.

కం. హర్షంబునదేవతలు
త్కర్షింపుచు నతని మహిమ కనుగొనియంతన్
స్వర్షిగణయుక్తులై సుమ
వర్షంబులు గురిసిరపుడు వరసంయమిపై ౨౩౩

కం. అంతటనద్విజతతి య
త్యంతభయభ్రాంతులగుచు నతులిత౨తేజో
వంతుండగు యతివర్యుని
జెంతను జనుదెంచి భక్తిజేసిరయమునన్ ౨౩౪

శా. ఓహోయెంతట చోద్యమయ్య భువినీయుద్యత్ప్రభావంబునీ
మాహాత్మ్యంబును నీతపశ్చరణసామర్థ్యంబు వీక్షింపగా
నూహింపన్నుతియింపమాతరమె సద్యోజాతుడీవాట సం
దేహింపన్బనిలేదు మాకికజగద్విఖ్యాత తేజోనిధీ ౨౩౫

౧ పండితారాధ్య ౨ మహిమా (ఖ.గ.)

కం. అపరాధులమైతిమి మా
యపరాధంబులు క్షమింపు మయ్యమహాత్మా
కృపసేయవలయునిక మా
చపలత్వముమాన్పి౧జ్ఞాన సరణిదెలుపవే ౨౩౬

శా. అంతేవాసులమౌదుమింక భవదీయాంఘ్రిద్వయీభక్తి న
త్యంతప్రీతియొసంగుమెంతయును మాయజ్ఞానతామిశ్రవి
భ్రాంతిఙ౨బారగదోలి బంధురకృపాపారీణ సమ్మోదయు
గ్దాంతిత్రైకనిధాన మమ్ముల కృతార్థత్వంబునొందింపవే

వ. ఇవ్విధంబున ననేకవిధంబులం గొనియాడి మహాత్మా! మేము భవదీయ మహామహిమ దెలియనేరక పామరులమై నిన్ను పరీక్షించితిమి. మా నేరంబుల క్షమింపవలయు. నీవు సాక్షాత్పర శివుండవుగాన ప్రకృతిపురుషుండవుగావు గావున మమ్ము పేక్షింపక రక్షింపవలయునని యత్యంతభక్తిసహితులై మనివిజేసుకొనిన పరమపావనుండును శరణాగతసంరక్షణ కరుణాభరణుండును నైన యమ్మహాత్ముండు వారలంగటాక్షించి తద్విప్రసముదయ కృతోపచారుండై యటకొన్నిదినంబులుండి యొక్కపుణ్యదివసంబున నుదయవేళయందు నిజశివపూజాది కృత్యంబులు దీర్చుకొని, వారికి లింగధారణంబుసేయుటకై తత్కాలోచితదూర్వా పుష్ప పల్లవ శోభనాక్షతాది పూజాద్రవ్యంబులును ఫలకలశ

౧ మాన్చి (ఖ.గ.) ౨ బోవగ (ఖ.గ.)

వస్త్రాదికంబులును సమకూర్చుకొని వారలం బిలపించి విశ్వనాథుని సాన్నిధ్యంబున తాను గద్దెపై గూర్చుండియుపుడు ౨౩౭

—: పండితగణంబునకు లింగధారణం బొనర్చుట :—

సీ. వేదోక్త రీతిగా వెలయంగనప్పుడు
వీరశైవాచార మేరుపరచి
ప్రౌఢినిష్టప్రాణ భావంబుననియెడి
లింగంబు వేడ్క బొసంగనిలిపి
తగు పంచకలశసంస్థాపనం బొనరించి
వారలకును లింగధారణమొనర్చి
లక్షించిప్రణవ పంచాక్షరీమంత్రోప
దేశంబుగావించి కౌశలముగ

గీ. యలమివారలనిటుల ధన్యులను జేసి
విశ్వనాథునిచెంగట విమలమతిని
యద్భుతంబుగశ్రీవిరూపాక్ష దేశి
కేంద్ర సంయమిచంద్రుండు సాంద్రలీల ౨౩౮

వ. ఇవ్విధంబున నవ్విప్రజనంబులకు లింగధారణంబులుగావించి వీరశైవాచారమర్మంబులుపదేశించి (నప్పండితసముదయంబునకు నిజగురుపండితారాధ్య యశోవిశేష విభూషితులగుటంజేసి పండితారాధ్యులని యన్వర్థకంబగు నామధేయంబొనరించి) సంతోషింపజేసి వారలచే ననేకవిధంబులుగా పూజలనై

కాని వీరశైవాచారసిద్ధాంత విచక్షణు డీతడని కాశికాపురంబున గల జనులెల్ల తిన్ను బొగడ నిత్యానందుండై యుండు కొన్నిదినం బులుండి యంతనప్పురంబువెడలియనేక శిష్యజనసమేతుండై సౌరాష్ట్రి మహారాష్ట్రి బర్బరాంగ కుకుర కాశ కరూశ విదర్భాంగ కళింగ కాశ్మీర కోసల కొంకణ చోళ కర్ణాటాంధ్రాది నానావిధదేశంబుల సంచరించుచు నక్కడక్కడ శివ దూషకులైనవారిని నిగ్రహింపుచు. వారికి నిష్టలింగధారణ పంచాక్షరీమంత్ర వీరశైవాచారికములనుపదేశించి వచ్చువారలవెంబడి దోడ్కొని మరల శ్రీశైలంబునకు వచ్చియుండు ౨౪౦

గీ. అచ్చటను వేడ్కసూర్యసింహాసనంబు
నంగ నిర్మించిమౌనులెంచంగనచట
తగసుఖాసీనుడై తను జగము బొగడ
శిష్యవర్గము భజియింప చలగుచుండె ౨౪౧

—: చంద్రగుండ దేశికేంద్రస్వాముల పట్టాభిషేకము :—

మ. అమితప్రాభవ యోగచిహ్నములచేనప్పండితారాధ్య వం
శములోనొక్కనిబాలునిన్సుజనులెంచన్దెచ్చియాత్మీయమం
త్రమహాతత్త్వరహస్య సత్క్రియలు మేధాశక్తి సారోపదే
శముగావించి నిజప్రభాతియలరన్సాంతత్యయోగాశ్రయ
క్రమముల్దెల్పి జెలంగెశిష్యజనవర్గంబుల్ప్రమోదించగన్

గీ. నిజకళావిశేష నియతిచేమూర్తిఁ గ౧భ
వింపజేసి ౨వ్యక్తిని వెలయనెరపి
ముదముతో త్రికాలముల దీనిపూజింపు
మనుచు సత్యబుద్ధి నానతిచ్చి ౨౪౩

వ. ఇట్లు నిజకళాపరిపూర్ణసంపుటంబు పరమగోప్యంబుగానిచ్చి దీని త్రికాలములయందు నెడబాయకపూజింపుచు సేతద్గురు పరంపర శిష్యపరంపర మోక్షసాధనాది కారణంబని ధ్యానంబులోనచుఁచు నీ సింహాసనంబు ప్రబలింపసేయుమని తత్సింహాసనంబునకు నబ్బాలుని వీరశైవాధ్యక్షుఁభియోగ్య భాగ్య ప్రావీణ్యుగాతిలకించియపుడు ౨౪౪

కం. సకలజనపూజ్యముగ శి
ష్టకలితమతి మాఘశుద్ధ సప్తమియందుఁ
ప్రకటముగ సూర్యసావ
ర్ణక మన్వాదిని సుధీఫణితలగ్నమునఁ ౨౪౫

మ. అభిషేకంబొనరింపజేసి యతనిఁ హర్షంబుతోఁగాంచి త
చ్ఛుభవేళఁ మునులెల్లజూడగను శిష్యుల్ జేరి సేవించిత
ద్విభావంబుల్ వినుతించగానువిధివత్సూక్తిస్సదామోదముఁ
ప్రభవిల్లఁ మహాసీయలీలవెలయఁ పట్టంబుగావించగఁ

---

౧ భవించ (క.ఖ గ) ౨ వ్యక్తి వెలయు

" ಪಂಡಿತಾರಾಧ್ಯಚರಿತ್ರಮು "

ಶ್ರೀ ೧೦೮ ಶ್ರೀಶೈಲ ಜಗದ್ಗುರು ಪಂಡಿತಾರಾಧ್ಯರು
ಅನುಗ್ರಹಿಸಿದ ನಿಜಕಳಾಪರಿಪೂರ್ಣ ಸಂಪುಟ (ಕರ್ತರು)

గీ. అతడు గురుడైన శ్రీవిరూపాక్ష దేశి
కేంద్రుడెంతయు తనుకటాక్షించినంత
వరుస తత్కారకమలోద్భవత్వమొంది
కడుప్రకాశించె బాలభాస్కరుని పగిది ౨౪౭

శా. బాలుండయ్యును గౌరవప్రతిభచే భాసిల్లియాత్మీయతే
జోలావణ్య కళావిశేషముల చక్షుశ్రేణికాశ్చర్యముఀ
బాళిఀబుట్టగజేయ నైజగురుదివ్యశ్రీకటాక్షోదయో
ద్వేలప్రాభవ మూర్తియై వెలగె వర్ధిష్ణుత్వరోచిష్ణుడై

వ ఇట్లతండు వెలుగొందుచునన్య తేజోనిధింగనుంగొని.

పం.చా. స్థిరంబుగాగ చంద్రగుండ దేశికేంద్రుడంచుశ్రీ
కరంబుగాగ పేరుబెట్టి గౌరవంబు చల్లగా ।
నిరంతరైక భద్రలీల నిత్యనైజ ముద్రలఀ
కరంబొసంగి గారవించి గాఢహర్షచిత్తుడై ౨౪౮

—: విరూపాక్షదేశికేంద్రుల లింగైక్యము :—

వ. ఇట్లు నిజ సింహాసనంబునకు సతనినధిష్ఠించి వర్ధి
ష్ణుడౌగమ్మని యాశీర్వదించి దుర్గావీరభద్రభైరవులఀగనుం
గొని మీరీసింహాసనంబునకు సహాయులై తలంచినపుడు పొడ
సూపి అవినాభావసంబంధబంధురప్రభావులై శిష్యత్వంబునెరపి
ఏతత్సింహాసనంబు ప్రబలింపనేయువారలై యెడతెగక నీ కలి

యుగంబెంతకాలంబుండునంతవట్టు మీరునిరపాయులరై యుండు డని యాజ్ఞాపించియతండు మల్లికార్జునలింగంబునందైక్యంబు నొందె. తదనంతరంబ తత్కరకమలోద్భవుండైన చంద్రగుండ దేశికేంద్రుండు కలియుగంబున శిష్యులకు వీరశైవమంత్రోప దేశంబులు సేయుచు బ్రబలించె. నీ వృత్తాంతంబంతయు భక్తవత్స లుండగు కైలాసాధిపతినాపదికి దెలియునట్లు ప్రసాదించె గావున నీకెరుగించవచ్చితిననిన విని శిలాదమునీంద్రుండు నందికేశ్వ రునిఁజూచి యత్యంతానందభరితుడై వత్సా! నీవు జెప్పిన కథా వృత్తాంతంబంతయు సకలలోకాభినంద్యంబును మోక్షదాయకం బని దీవించిన నందికేశ్వరుండు తండ్రికి వందనంబులాచరించి వీడ్కొని కైలాసాధీశ్వరుని సన్నిధికింజనియె. నిట్లు జగద్ధితం బైన యీకథావృత్తాంతంబంతయు "వీరశైవ సిద్ధాంతం"బను "మఠస్థలంబున" పురాణంబు జెప్పంబడునని మరియును ౨౩౦

కం. అభినవ ఘననిభమూర్తిఁ
బుధువిభు సంస్తుత్య పదసరోరుహ దనుజేం
ద్రిభకంఠీరవ విలస
ద్విభవా! వీరావతార ధీరవిచారా ౨౩౧

ఉ. మందరధీరధీర సుశిమంజుల సద్గుణసారసార స
ద్బృంద మనోంబుజాత సువిశేషవినోద విహారహారస

త్కుందమరాళగహారహరి కుంజర చంద్రతుషారసద్యశో
నందితసారసౌరభఘనామరభూజ౨సుమస్రగంచితా

మల్లికా॥ దక్షయాగవిలక్షితాహితపక్షమండల శిక్షణా
యక్షకిన్నర సిద్ధసాధ్యసురౌఘ సన్నుత లక్షణా
అక్షయామిత సత్కృపాంబుధి హారి శౌర్యవిచక్షణా
వీక్షణప్రతిఘూహ్యతాసుర బృందసేవక రక్షణా ౨౫౩

గద్య. ఇది శ్రీవీరభద్రకారుణ్యామృత సంవర్ధిత కవితాలతాసముత్ఫుల్ల వచోవల్లరీమతల్లజ సముల్లసత్ఫుల్లకవిప్రణీతంబైన పండితారాధ్యచరిత్రంబను మహాప్రబంధంబునందు శ్రీకైలాసంబున పరమేశ్వరుండు కొలువుండుటయు, నారదాగమనంబును, మహాపురుషోత్పత్తియు, నతఁడు శ్రీశైలభీమేశ్వరునియందుద్భవించుటయు, దుర్గావీరభద్ర భైరవ సమాగమంబును వీరభిక్షావంతునిగ్రహానుగ్రహంబును, చంద్రవరప్రసాదంబును, కాశికాప్రవేశంబును, శ్రీపతిపండిత౩గణలింగధారణంబును, శ్రీశైలంబునకు మరలివచ్చుటయు, సూర్యసింహాసననిర్మాణంబును, చంద్రగుండదేశికేంద్రపట్టాభిషేకంబును, విరూపాక్షదేశికేంద్రలింగైక్యంబును, యనంతర గురుప్రకాశంబును నను కథలంగల ప్రథమాశ్వాసము ౨౫౪

---

౧ హీర ౨ సమగ్ర్య (శు) ౩ పండితారాధ్య

ద్వితీయాశ్వాసము

--: పండితారాధ్యపీఠపరంపర :--

కం. శ్రీరమ్య భద్రకాళీ
స్మేర ముఖాంభోజభృంగ మిహిరగతరకళో
దార౨మకుటాగ్ర శోభిత
శూరా శ్రీ వీరభద్ర సుగుణసముద్రా ౧

గీ. అంతటనుధాత్రి శ్రీవిరూపాక్ష దేశి
కేంద్ర కరకమలోద్భవ చంద్రగుండ
దేశికేంద్రుఁడు మిగులనుద్దీపిత ప్ర
భావుఁడగుచును శైవంబు ప్రబలజేసె ౨

కం. క్షితిరేణువులైన నభ
స్థిత తారలనైన లెక్క సేయగవచ్చుఁ
చతురాస్యునకైనను దా
యతి యతిమహిమంబులెన్న నలవియె జూడఁ ౩

వ. అట్టి మహానుభావుండు నిజగురూపదిష్ట మంత్ర రహస్యబీజంబునకాలవాలంబై ౩ యాత్మీయతపోనిష్ఠామృత ధారలనంకురింపజేసి మహత్వ శాఖోపశాఖలు ప్రవర్ధమానంబులుఁగావించి శిష్యులను పక్షిచయంబులకానందంబునొందించుచు

---

౧ మిహిరకర (క) ౨ కోటీర (ఖ గ.) ౩ ఆవాసంబైన (ఖ.గ.)

ತವನಿಧಿಯು ದಾಸಮಯ್ಯನವರಿಗೆ ತೆಂಗಿನಮರ ಬಾಗಿ ಫಲವಿತ್ತ
ಜಗದ್ಗುರು ಚಂದ್ರಗುಂಡ ಶಿವಾಚಾರ್ಯರ ದೀಕ್ಷೋಪದೇಶ

శ్రీ శైలశిఖరాగ్రపుణ్యస్థలంబున సింహాసనాసీనుండై యుండి మఱియును ౪

సీ. మేధానుబోధచే మెలగియాత్మజ్ఞాన
యోగంబులెంతయు నొనరజెప్పి
ధీరత్వమును శైవదీక్షాదికంబుల
పెంపుమీరంగ గావింపదెల్పి
స్థిరజపంబొనరింప శివమంత్రతంత్రముల్
తెల్విబుట్టగనుపదేశమొసగి
యంచిత వీరశైవాచార ధర్మముల్
కడుభక్తితోడను నడువజేసి

గీ. ఇటుల శిష్యులనెంతయు పటుతరమతి
ధరణి ధన్యులగావించి పరమనిష్ఠ
[1]ధీనిధానుండనగు నమ్మహానుభావు
డెలమి బహు వత్సరంబులు వెలయుచుండ ౫

—: దేవాంగదాసిమయ్యననుగ్రహించుట :—

వ. మున్ను ప్రమథగణంబులలో నొక్కరుండు మోక్షాపేక్షియై పరమేశ్వరునింజేరి నమస్కరించి మహాత్మా భవదీయ సేవాకార్యంబులయందు దాస్యంబుదయజేసి రక్షింపవలయునని వరంబు కోరినప్పరమేశ్వరుండిట్లనియె ౬

---

[1] అవనిధానుండు (ఖ.గ.)

కం. వినుమో భక్తశిఖామణీ
జనసుత శ్రీశైలమందు జనియింపుమిఁకఁ
ఘనముగను మల్లికార్జును
డనగా నే వెలయుచుండు నచ్చటవినుమా ౮

వ. నీవు వస్త్రకారకుండవై జన్మించుమచ్చట నస్మదంశంబుననొక్క మహాపురుషుండు భూలోకంబున వీరశైవమతోద్ధారణార్థంబుననుదయించు నతని౧ యాశ్రయించి నమ్మహనీయుని యనుగ్రహంబువలన మోక్షమార్గరహస్యంబులు తెలియునట్లుగా నేర్పుమని యాజ్ఞాపించిన వాఁడు మహాప్రసాదంబని తదుక్తప్రకారంబున శ్రీశైలంబునందుద్భవంబొందె నంత.

గీ. అచట బహుకాలముననుండి యచలమతిని
ధీ సమంచిత గుణశాలి దాసమయ్య
యనెడి పేరఁ బొందినపుడు ఘనతమీర
మునులతోఁగూడి నిష్ఠచే ననుదినంబు ౯

శా. ప్రాతఃకాలమునందు లేచి శివ భర్గా శంభు మృత్యుంజయ
భూతేశా యని భక్తితో నుడువుచుం బోల్పొందఁ శైలాశ్రయుం౨
డై తీర్థంబుల స్నానముం సలిపి నిత్యశ్రద్ధచే శైలసం
జాతాక్షీశుని మల్లికార్జునుని నిచ్చల్ జేరి సేవించుచుం ౧౦

౧ నమ్మహాపురుషుని (గ) ౨ శిలాశ్రయుండై (ఖ.గ.)

“ ಪಂಡಿತಾರಾಧ್ಯಚರಿತಮು ”

[illegible]

[illegible]

వ. ఇవ్విధంబున సేవింపుచుండనొక్కనాడమ్మల్లికార్జునుండు ప్రత్యక్షంబై నీవు చంద్రగుండదేశికేంద్రులకు దివ్యాంబరంబులొసంగి భజియింపుమతండు శైవరహస్యంబులన్నియునుపదేశించు తదీయ తత్వోపదేశంబునంజేసి బ్రహ్మానందంబునొందెదవని యానతిచ్చిన విని యపుడు తదాశ్రయంబుననున్న చంద్రగుండదేశికేంద్రుల కడకు వచ్చి నమస్కరించి నిజనిర్మిత దివ్యవస్త్రంబులొసంగిన వానికి సంతోషించి లింగధారణాదికంబు జేసి శైవాచారంబులుపదేశించి నీవు సబంధు పుత్రపౌత్రంబుగా వంశపరంపరానుగుణ్యంబుగా వీరశైవాచారంబు వడసి యీ సింహాసనంబునకు శిష్యులై దేవాంగమువారని ప్రసిద్ధినొంది వర్ధిల్లుడని యానతిచ్చిన వాడు పరమసంతోషభరితుండై యొప్పుచునుండెనంత ౧౧

—: కార్తవీర్యార్జునవంశజులననుగ్రహించుట :—

ఉ. త్రేతను బాహుశౌర్యధృతి ధిక్కృత జన్యపటిష్ఠ శాత్రవ
వ్రాతఁడు కార్తవీర్యుఁడను రాజు నిరంకుశకీర్తిప్రతాప వి
ఖ్యాతివహించి క్రోధమొలయన్ జమదగ్నిని పోరిపోరి సం
జాతవిషాదుడై కడిమిసంతతవైర నిరుద్ధచిత్తుఁడై ౧౨

వ. ఇట్లు పోరుచుండియనంతరంబ పరశురామ కఠోరకుఠారధారావిచ్ఛిన్న బాహార్గళుండై పొలిసెనంత భార్గవున్ బాధించుటన్ జేసి మహాపాతకంబు తదీయ వంశపరంపరానుసారంబుగ దవిలి యెన్నివిధంబులన్ ప్రతికృతిసేయనేరక తద్వంశ

సంభవులందరు పెక్కువేలేండ్లు త్రేతాద్వాపరయుగంబులయందు బహుజన్మంబులెత్తియునైన తత్పాతకంబు బోవదయ్యె. గావున వారు తత్పాపనోదనార్థంబుగా పుణ్యతీర్థంబులును బహు దేవాలయంబులును గల మహాపుణ్యక్షేత్రంబులను¹ సంచారంబుల జేసి స్నానపూజాదాన సత్కృత్యంబులన్నియొనర్చినంగాని నిష్ఫలంబులగుటయు వేసరక మరియు నందందు దిరుగుచుండి యచట కొన్నిదినంబులకు పతితపవిత్రీకరణ సమర్థతీర్థోద్వేలంబైన శ్రీశైలంబుచారఁవచ్చియందు ౧౩

కం. పాతాళగంగలోపల
నాతతమతిగ్రుంకి మల్లికార్జునదేవుఁ
ఖ్యాతిని యష్టవిధార్చా²
రీతిగ పూజలనొనర్చి రేపూ మాపుఁ ౧౪

సీ. మోనసి ప్రాణాచారములు బది కొన్నాళ్లు
గుడిప్రదక్షిణముల కొన్నినాళ్లు
తొలగకయొక్కప్రొద్దులచేత కొన్నాళ్ళు
కూరగాయలుదిని కొన్నినాళ్ళు
నిత్యోపవాసులై నియతిచే కొన్నాళ్ళు
మిన్నకనిలుచుండి కొన్నినాళ్ళు
క్రమమొప్పపొర్లుదండములచే కొన్నాళ్ళు
గుడికొని కూర్చుండి కొన్నినాళ్ళు

---

౧ ప్రదేశంబుల (క.ఖ.గ) ౨ విధానా (గ)

గీ. పన్ని యభిషేకములచేత కొన్నినాళ్ళు
కుసుమముల పూజగావించి కొన్నినాళ్ళు
భజనజేసిరి సద్భక్తి భావనముల
మల్లికార్జును కరుణ సంధిల్లుదనక ౧౩

వ. ఇట్లనేకదివసంబులు మల్లికార్జునదేవుని యారాధింపుచుండి యొక్కనాడు వారందరు పాతాళగంగయందు స్నానంబులొనర్చి యొక్కబిల్వవనంబున ౧శుచిస్థలంబునగూర్చుండి మనకు నింకనేవిధంబున మల్లికార్జునుని కటాక్షంబెన్నడు గల్గునో యని యాలోచనాయత్తచిత్తులై యుండు నవసరంబున ౧౪

గీ. ఉక్షవాహన౨మెక్కి దిదృక్షులోక
చక్షురానందముగ గణాధ్యక్షుడగుచు
రక్షకుండైన యా నిటిలేక్షణుండు
నాక్షణమె వారి మ్రోల ప్రత్యక్షమయ్యె ౧౫

వ. ఇట్లు సాక్షాత్కరించి వారలన్ కరుణార్ద్రకటాక్షంబుల వీక్షించి యిట్లనియె ౧౬

ఉ. మీరొనరించు పూజలకు మీమహనీయదృఢైక భక్తికిన్
సారెకు నామనంబు కడు సంతసమొందెను మెచ్చితింక నా
చేరికనెంతయుం వ్రతము సేయుచు డస్సినవారు నేడు మీ
కోరికలేమి వేడుడిక గొబ్బున సత్కృపతోన నిచ్చెదన్ ౧౭

---

౧ శుద్ధస్థల (ఖ.గ.) ౨ ఉక్షవాహంబు (క)

చ. అనవిని వారు దేవ౧ త్రిపురాంతక మాకుననేకకాలముల్
జననములెన్నియైన విడజాలనిపాతకమంటియున్నదె
యనువున బాయునిఁక కరుణాంబుధి తద్వ్యపనోదనంబుగా
ఘనమతిఁగాంచి పావనులుగాగ కృతార్థుల జేయవే యనన్

కం. గిరిధన్వియపుడు వారిని
వెరవకుడని యభయమొసగి వేడుకతోడన్
శరణాగత రక్షణచణ౨
కరుణామృతదృష్టిచెల్ల గానిట్లనియెన్ ౨౦

వ. మీ మహాపాతకంబు బోవుటకు నొక్కయుపాయంబు దెల్పెద వినుండు. మీరు శూద్రత్వంబుననున్నవారు గావున మీకు లింగధారణంబునంగాని శాపమోక్షంబుగానేరదని మరియు నిట్లనియె

గీ. పరవినీపర్వతమునందు చంద్రగుండ
దేశికేంద్రుడనంగను దేజరిల్లు
నమ్మహాత్మునిసేవింపుడతడు మిమ్ము
పావనులఁజేయు పాతకప్రణతినణచి ౨౧

కం. అనియానతిచ్చినంతనె
విని ధన్యులమౌదుమనుచు వేగమెవార
ఘ్నగిరితట నికటంబుల
వనములవెతకుచునుఁబోయి వరుసన్ జూడన్ ౨౨

౧ అనవిని శివదేవ (గ) ౨ రక్షణుపతి (గ) రక్షణనీ (ఖ)

సీ. ౧వితతాంధకారసంతతి గుహాంతరములు
  సొలవకవేవేగ జొచ్చిజొచ్చి
గుడిగొన్నబహులతా కుంజపుంజంబుల
  వదలకజొరబడి వెదకి వెదకి
చటుల భూరుహలసత్సాను ప్రదేశాంత
  సుస్థిరస్థలముల సూచి సూచి.
యురుతరాశ్రమములయుండి తపశ్చర్యఁ
  నలరుసంయమికోటినడిగి నడిగి

గీ. గాంచిరొకచోట మూఁఖఁప్రపంచశతము
గురుమహోదారమంత్రాదిధర కమఠము.
ననఘపంచాక్షరీ జపన్మనిజరఠము
మానిత ఛాత్రశైవ కమఁరము మఠము ౨౪

కం. మఠము గనియందు పరమత
కఠినశిలాటంకనైజ ఘనపదయుగళీ
లుఠదఖిల మౌనిచంద్రుఁ
పఠిత మహామంత్ర సాంద్ర పరమమునీంద్రుఁ ౨౫

వ ఇట్లనతిదూరంబుననుండి నమ్మహాత్మునింగాంచి దివ్య ఫలపుష్పాదికంబులు కరంబులంధరియించి యతివినయభక్తి సమేతులై యల్లనల్లన జేరఁవచ్చి ఫలాదికంబులాయతీంద్రుని

---

౧ సతతాంధకార (ఖ.గ.)

ప్రేమాలసమర్పించి దీర్ఘదండనమస్కారంబులు జేసి యిట్లని స్తుతించిరి ౨౬

కం, వందనము గురుశిఖామణి
వందనము మహానుభావ వర సుగుణనిధీ
వందనముం భక్తపోషణ
వందనములు వీరశైవ వర్ధన హృదయా ౨౭

ఉ. కంటిమి నీపదాబ్జములు గంటిమి నీమహనీయ సన్నిధిం
గంటిమి నీదు మూర్తిమనగంటిమి గంటిమి భాగ్యరేఖ ము
క్కంటివి నీవెయంచు పొడగంటిమి మాకిక చింతలేటికిం
పంటలుపండె కోర్కెలిక పావనసద్గురురాయ ధీనిధీ ౨౮

వ. అనియిట్లు బహువిధంబుల స్తుతియింపుచున్నవారలం జూచి యమ్మహాతపోనిధి యిట్లనియె. నేను మీ పూర్వజన్మ సంపాదితపాతకప్రకారంబంతయు౨ నెరింగినవాడ వినుండు

కం. మీరు మహాపాపాత్ములు
కారణమేమిటకు రాగ కడువడి జెపుడా
ధీరత ననవారతి విన
యారత మతులగుచుననిరి యతిచంద్రునితోం ౩౦

వ. దేవా ! నీవు సర్వజ్ఞుండవయ్యును విన్నవించెదము. మేము కార్తవీర్యార్జున వంశసంభవులము మహాపాతక

* యోమహాత్మక (ఱ.గ.) ౨ కపిలమహామునివల్లనెఱింగినవాడ (క)

యుక్తులగుట మీరు దివ్యదృష్టిం దెలిసినవారుగావున తద్వృత్తాంతంబంతయు నెరుంగింపఁబనిలేదు. నీవు పరమతపోనిష్ఠాగరిష్ఠుండవు, దివ్యతేజోనిధివి, నిరుపమజ్ఞానసంపన్నుండవు. గావున మా పాతకంబు పరిహరింపుము. మేమింతవట్టు మహానంది మొదలైన పుణ్యస్థలంబులుఁ దిరిగినంగాని యమ్మహాపాతకంబు మూర్తీభవించినట్లు వెంబడించి బాధింపుచున్నయది దైవయోగంబున నిమ్మహాద్రికి వచ్చి మల్లికార్జునుని యారాధించిన మా తపంబునకు మెచ్చి యతుండు మమ్ము కరుణించి యీ పర్వతంబునచంద్రగుండ దేశికేంద్రుండను మహాయోగిగలండతని పాలికిం బోయి ప్రార్థించిన మీ పాతకంబు పరిహరించుననిన విని, మేము సంతోషహృదయులమై తదాజ్ఞాప్రకారంబున వచ్చినారము. మీకు శరణంబు జొచ్చినారము. మమ్ము రక్షింపవలయునని పునఃపునః ప్రణామంబులాచరించినఁగాంచి, యమ్మహానుభావుండు కరుణానందకలితహృదయుండై వారలొనర్చు శుశ్రూషలకు సంతసించి యొక్కనాడు

సీ. అంతట వారికి సంతసంబున నిష్ట
లింగధారణము౧ పొసంగజేసి
ప్రాచుర్యవీర శైవాచారములనేర్పి
ధీరతతో శివదీక్షయిచ్చి
పరమ పావనమునై బరగు పంచాక్షరీ
మంత్రోపదేశమేమరక దెల్పి

---

౧ ధారణములుపొ్పంగ (గ)

కఠువేడ్కతో నిత్య కాలముత్తీర్ణ ప్ర
సాదముల్ దయజేసి మోదమలర

గీ. శుద్ధతత్త్వవిచార ప్రసిద్ధబోధ
మొనర గావించి తత్క్రియంబులను దెల్పి
పరమశీలత్వ సేవాతిభక్తి గలుగ
జేసి ధన్యులుగా మహోల్లాసియగుచు ౩౨

వ. ఇట్లు వారికి సకల శైవరహస్యంబులుపదేశించినంత వారి పాతకంబు సూర్యప్రభాపటలంబునందొరయు మహాంధకారంబు వడువునంజనియె నప్పుడు వారలందరు నిర్మల హృదయులగుచు నత్యంత సంతోషంబున నయ్యతీంద్రుని యనుదినంబును పూజింపుచు సేవాపరతంత్రులై యుండి యొక్కనాడయ్యతని సన్నిధిజేరి ప్రణమిల్లి స్వామి మేము మీవలన ధన్యులమైతిమింక నేయుద్యోగంబున జీవింతుము ? కులాచార ధర్మంబులెట్టివి ? యాజ్ఞాపింపవలయునని విన్నవించిన వారితో నమ్మహానుభావుం డిట్లనియె ౩౩

—: సజ్జనకుల నిర్మాణమొనర్చుట :—

కం. మీకులము సజ్జనంబని
లోకములోనెల్లవారలు బలుకంగా
శ్రీకరముగ వర్ధిల్లుడు
చేకొని సద్గురునిసేవ జేయుచు ప్రీతిన్ ౩౪

వ. మరియును.

గీ వసుధజీవించుతగు బెజవాడయందు
యాథినెలకొన్న మల్లేశ్వరుండు మరియు
కనక దుర్గాంబ మీకిల గలిగియుండు
నెలమి మీకులదైవంబులిలతలంప[1] ౩౫

సీ. కాంచనశైలంబు గానిగె రోలుగా
కల్పవృక్షముమేటి కదురుగాగ
స్థిరముగ భూమియే దిగువపల్కయుగాగ[2]
మరియాకసము కొంకిమానుగాగ
నెనిమిదిదిక్కులె యినుప చీలలుగాగ
తగశేషుదేబిగి త్రాడుగాగ
విమలాది వృషభంబె పెంపైన యెద్దుగాగ
పటుగర్జితంబు శబ్దంబుగాగ

గీ. యివ్విధంబున భావించి యిందుతిలలు
మొదలుగాగల ధాన్యముల్ కుదురపరచి
కొమరుమీరంగ నవ్య తైలములుజేసి
జగతి సద్వృత్తి[3] వెలయుడీ సంతతంబు ౩౬

వ. ఇట్లు తైలంబులుఁజేసి శైవమఠంబులయందు దేవాలయంబులయందు దీపారాధనంబులుజేయుచు గురూపదిష్ట

[1] లివితలంప (క) [2] దిగ్గవల్లగాగ (ఖ గ.) [3] సద్భక్తి (ఖ గ.)

మాగఁబుఁదప్పక యీ మతఁబునకు శిష్యులై సుఖఁబున జీవిం చుఁడని యానతిచ్చిన వారలు మహాప్రసాదంబని విని యగ్గురునక నేక ప్రకారంబులుగా దండప్రణామంబులుఁజేసి మహాత్మా! మేము నీవలన కృతార్థులమైతిమి. మీ యాజ్ఞా ప్రకారంబున నడుచు చుండెదమని సంతోషస్వాంతులై యుండిరంత చంద్రగుండ దేశి కేంద్రుండు ౩౭

కం. అంతట కొన్ని దినఁబులు
స్వాంతంబలరంగ శిష్య సమితిగొలువ ని
శ్చింతుడయి తపమొనర్చె న
నంతమహామహిమ వెలయ నార్యులుమెచ్చన్ ౩౮

వ. అంత

మ. ౧ప్రణుతిన్ప్రాభవుడమ్మహాముని మదిన్భావించి పొల్పొందదక్షిణదిగ్దేశములందు చెన్నగు నదీశ్రేష్ఠంబులున్ దివ్యప
ట్టణముల్ పుణ్యవనఁబులున్ మిగులచూడన్వేడ్కతో శిష్యస
ద్గణముల్ గొల్వగ తద్గిరీంద్రమును వేగన్డిగ్గి సన్మోదియై

వ. ఇట్లాపర్వతంబు విడిచి నిజశిష్యసహితుండై తుఁగ భద్రా కృష్ణాది తటినీ సప్తసంగమ ప్రవాహఁబున కృతస్నా నుండై శివపూజాది కృత్యంబులు దీర్చి శివార్పితఁబొనరించి శిష్టజనంబులు సంవేష్టించి గొల్వ సంతుష్టుండై యావలనడిచి బోవన్బోవమార్గంబున ౪౦

౧ ప్రణుతప్రాభవుడున్ (క)

—: గుయలూరు నగరవర్ణనము :—

మ. కనియెన్ కాంచనదివ్యసౌధనిచయాగ్రప్రాంచదక్షుణ్ణకే
తనచంచత్పటజాత గంధవహ విధ్వస్తాంమృతాంధోఘనా
వనిజాత ప్రసవానురింఖదళిఝుంభజ్ఝాంభవభ్రాంతిఖా
దనలోలచ్చుక బాలరావ వనబృందంబౌ పురోత్తంసమున్

సీ. రసిక భావిత వారబిసజేక్షణా నాట్య
రంగంబులు కనచ్చుతాంగములును
రథ్యారచితభూరి హరిన్మణీమణి
తోరణంబులు మత్త వారణములు
తపనీయ౧ కోటిభాంతరిత సప్తాశ్వాశ్వ
గాటకంబులు నటద్ఘోటకములు
ప్రత్యర్థి రాజన్య భయదప్రధన ఘర్జి
తారభటులు గాఢ వీరభటులు

గీ. బరగచెలువొందుభాసురప్రతిమశౌర్య
ధుర్యనృపవర్యబహుసంపదార్యవితత
ధాన్య చరణజవాస౨ సౌజన్యమైనయట్టి
గుయలూరు నామక పట్టణంబు ౪౨

వ. మరియు తత్పురవరంబు సరోజంబునుంబోలి లక్ష్మీ విహారస్థలంబై, సకల భువన జేగీయమానవైభవ సౌభాగ్య

౧ కూటభాంతలిత (క) ౨ చరణసివాస (గ) చరణావాస (ఖ)

రేఖా వినిర్జితామరావత్యలకాపురంబునవై యొప్పు తత్పట్టణ ప్రాంతంబునకు వచ్చియందు ౪౩

కం * లాలిత నతజనమఘచయ
మాలిన్యవిదారి చంద్రమౌళీశ్వర ది
వ్యాలయ రత్నమునచ్చట
మేలిమితోఁగాంచి హర్షమేదురమతియై ౪౪

వ. ఇది విశుద్ధస్థలంబిచ్చట శివపూజాదికంబులు దీర్చన్ వలయునని మదిందలంచి తత్సమీపంబుననొక్క జలాశయంబు పొడగని ౪౫

కం. యతిచంద్రుండతి సంభ్రమ
మతియైఁగ నిజశిష్యకోటి హెచ్చరికెయసన్
ధృతితజ్జలాశయంబున
కుతుకంబున గ్రుంకులిడియకుంఠితలీలన్ ౪౬

— మహా వృషభోద్భవము —

గీ. ఇటుల స్నానంబుగావింప దిటముతోన
తజ్జలాశయముననుండి ధవళరుచుల
క్షీరవారాశిలోఁబుట్టు వారణంబు
రీతినుదయించెనొక మహావృషభమపుడు ౪౭

* ఈ ౪౩, ౪౪ గద్య పద్యంబులు ఖ.గ.పు. ప్రతులయందు గానంబడవు.
౧ హితశిష్య (క.గ.)

సీ. గురుసితాంభోజాత కుట్మలంబుల భాతి
మురువైన కుదుచుకొమ్ములు దనరఁ
కమనీయధవళశంఖద్వయంబుల రీ
జిగినందములు బుల్చంగ చెవులుదనర
కైలాసతట కనద్ఘనగండ శిలరీతి
నున్నతస్కంధంబు చెన్నుమిగుల
౨చెల్వాలరాయని చెలువంబు దుళకించు
డంబైనయట్టి వాలంబుమించ

గీ. కంఠలంబిత కాంచన ఘంటికౌఘ
ఘణఘణారావములు చాలగడలుకొనగ
యుదకముననుండి వెసపైకినుద్గమించి
బారియగ్గురు పాదముల్ బట్టుకొనియె ౪౮

వ. ఇట్లమ్మహాత్ముని పాదారవిందంబులుబట్టి వందనంబులొనర్చి యిట్లనియె

కం. స్వామీ యీస్థలమున న
న్నేమికనుపదేశమొసగి యుంచగవలయుఁ
నీమహిమనుంచి వెలసెద
నీమహిపావనమునౌట నిద్ధచరిత్రా ౫౦

---

౧ నైన (క) ౨ చిల్వారాయని (ఖ.గ.క.)

కం. గురుపాదమాశ్రయించిన
నిరుపాధిక మోక్షమార్గ నియతిఘటించుఁ
(౧)కరబదరరీతినతులకు
గురుడవునీవె గదవయ్య గుణరత్ననిధీ ౫౭

మ. జనితజ్ఞానమతిం దలంపగ గురుస్సాక్షాత్పర బ్రహ్మయం
చని (౨)వేదస్మృతి శాస్త్రముల్ బలుక సత్యంబెందునుంజూడ ధా
త్రిని శిష్యావళిఁబ్రోచు సద్గురుడవర్థింగాంచి సద్భక్తితో
నిను బ్రార్థించెద నన్నుబ్రోవుమికనో నిర్నిద్రతేజోనిధీ

వ, అని బహువిధంబుల బ్రార్థించిన నద్దేశికుండు తన మనంబున విచారించికరుణానందితహృదయుండగుచు నచ్చట బసవేశ్వరునకు మంత్రతంత్రాది పరమ వీరశైవ రహస్యంబు లన్నియునుపదేశించి యీ స్థలంబున సర్వలోకపూజ్యుండవై యుండుమని ప్రతిష్ఠించి మరియును వీరభద్ర భైరవులను తత్సోప దేశార్థులై వేడుకొన్నంత వారలకు సకల వీరశైవ రహస్యంబు లుపదేశించి సద్గోష్ఠినుండునవసరంబున ౫౮

—: మధ్యాహ్న వర్ణనము :—

సీ. సారకదర్మ జలాశయ పంక్తి పరిలుఠ
త్సమదవరాహ కాసర చయంబు

౧ కరిమలరిశైవమొసగెడి ౨ వేదస్మృతులందుఁ (బ.గ.)

ఘనమృగ తృష్ణికాయాం శరగ్రభాంతి
పఏతశ్చర (శాంత హరిణకోటి
భూరుహచ్ఛాయా(ప్రభూత(ప్రదేశ
ని(ద్రాళుఘోరవ్యాఘ్ర జాలకంబు
పటు౨తిగ్మవి(శాంత పాథలోకా(శయ
కలిత౩(ప్రపాజాల కలకలంబు

గీ. దనరనతిథిజనజ్ఞాని దారణోరు
మహిత సీతోపచారకృద్విహితతాల
వృంత కరగృహిసముదయా(క్రాంతవాస
మపుడుచెన్నొందె మధ్యందినాతపంబు ౫౪

వ. తత్సమయంబున సంయమీంద్రుండు శిష్యులఁ
గనుంగొని

కం. వీక్షింప గగనమధ్య వి
లక్షితమయ్యెనుగనుండు రవిబింబమదే
భిక్షా సమయంబయ్యెను
భిక్షయొసఁగు వారలెవరొ వేగమె జెపుడా ౫౫

వ. అనిన విని శిష్యులందరు గుమిగూడి యగ్గురునితో
విట్లనిరి

---

౧ తృష్ణానికాయాంశ్శరభ్రాంతి (గ) ....నికాయాంశ్మరభ్రాంతి (ఖ) ....
పికాయాంశరభ్రాంతి (ఘ) ౨ తీక్ష్ణవిక్లాంత (గ.ఖ.) ౩ (ప్రభా (గ)

మ. అనఘా విశ్వధరాధిరాడ్వినుతశౌర్యభ్రాజియౌ చోళరా
యనిదేశంబిది యానృపాలుని విలాసానూన శృంగారమౌ
వనమిచ్చోఁగనుపట్టునచ్చటికి బోవన్వచ్చు నిచ్చన్దదీ
యనవోదార ఫలాభివృద్ధి నుతి శేయంశక్యమే ధాత్రిలో

కం. ఆవన భూరుహతతులను
భావింపగ మంచిమధురఫలములు గలవ
చ్చోవెలయ శివార్పితము
గావింపగవలయునిపుడు కడువేడుకతోన్ ౫౭

శా. అరిలన్గని విన్నవించగను శిష్యానీకవాక్యంబులెం
తోలాలించి మదిందలంచి కడుసంతోషంబుతో నాతవ
శ్యోద్యానావనిచూడగోరి దరియఁజేరంగ ముస్నేవనీ
పాలక్లిష్ట కవాటముల్ దెరవులై వర్ణింపగానెంతయున్

కం. నిగళిత బంధములగుచు న
నగళములుగావె తలపులన్నియపుడె యా
భగణాత్ముడైన మౌనికి
దుగణమమార్గములు గలవె దోడ్తోజూడన్ ౫౯

వ. అని యిట్లు శిష్యులాశ్చర్యంబునొందుచు వెంబ
డింజనుదేర తదుద్యానవనంబు జొచ్చిరంత ౬౦

---

౧ లన్నియపుడెయా (క.గ.)

కం. అతులిత మహిమాన్వితుడగుం
యతివర్యుని జూడగలిగెనని ముదమున ష
డృతువులు నొక్కట మొగిఁ బ్రా
సిత ఫలసుమ కిసలయముల చెలిగెఁదరులఁ ౬౧

వ. అది మరియును మహోత్తాలంబులగు నారికేళంబులును, కీరసముదయచంచూపుట నిర్దళనవిస్ఫుటబీజవిరాజిత ఫలకందంబులగు దాడింబంబులును, హరిద్రావర్ణ వనదేవతాకంతుకాయమాన ఫలవారంబులగు జంబీరంబులును, నిర్ఘాత్సీతసురసాలంబగు రసాలంబులును, ఆవృత్తాంతరిక్షంబులగు పనసవృక్షంబులును, కనకశిఖరిశిఖరాగ్రజంబూసహజంబులగు జంబూభూజంబులును, కుదురుకొనినబదరులును, సౌరభ్యాభినందంబులగు చందనంబులును, మహోన్నతంబులగు కపిత్థంబులును, నిబిడ ఫలోద్వేలంబులగు ధాత్రీసాలంబులును, కిసలయప్రకటంబులగు బిల్వకుట్మలంబులును, విశాలదళసంరంభులగు రంభలును, కుసుమగుచ్ఛ పరిమళ మిళిత దిగ్భాగంబులగు పూగంబులును, రుచిరాంగంబులగు నారంగంబులును గలిగి పనస ఖర్జూరలికుచకురంటక కేతకీ చంపకాదిభూరుహంబుల చెలువొంది సేవంతికా వకుళ వాసంతికామరువక మల్లికా కుంద మాలతికుంజపుంజంబులు రంజిల్లు జలాశయరచిత జలయంత్రనిర్గత శీతలపయఃపూర సిక్తాలవాలంబులవలసను, పరిపక్వఫలగుచ్ఛకచ్ఛటాసిక్తల

౧ దయ్యతి

7

గొస్తనీ నికాయమానంబులవలనను, సముత఼్ుల్లహల్లకకైరవ రాజీవ మధురఝురీగ్రహణ నిపుణ స్వైర విహరమాణ బంభర డింభ సంగీత సంగత తాళానుకరణ శబ్దచక్రాంగ చక్రకారండ బలాహకాదిపతంగ సంయోగరంగత్తరంగ శీకరప్రసరణ శిశిరస మీరణ కుమారపరినర్తిత దరీనికట ప్రకటవల్లీ మల్లికా ప్రసూనస్తబక జనితపరాగదంతురిత చంద్రకాంతశిలాసోపాన ౧విరాజితకాసారంబులవలనను, శుకపికశారికా మయూరాది పతత్రి నివహ కోలాహలంబులనొప్పుచున్న యప్పువ్వదోటలో జనిచనియందందు శీతలచందనతరుచ్ఛాయల నిలుచుచు నిస్సర ద్వారి పూరకుల్యంబులఁదాటుచు పల్లవితకోరకితకుసుమితఫలిత విటపీ౨పటలంబులందిలకించి సంతసంబునొందుచు నమ్మహాను భావుండు నొక బిల్వవృక్షంబుపొంతనుండు సమయంబున ౬౨

గీ. అచటనుండిన వృక్షంబులన్నిగూడి
స్థావరములయ్యు జంగమత్వములుదాల్చె
నయ్యతీంద్రుని పొడగన్నయపుడె మిగుల
వనము దానంత౩ పరమపావనముగాదె ౬౩

వ. ఇవ్విధంబున

—: వృక్షంబులు జంగమత్వముగొని శ్రీపతిని సేవించుట :—

కం. వృక్షంబులన్నిగూడుక
సాక్షాన్నిటిలాక్షుడైన సంయమి౪సత్తుఁ

౧ మోగాఁ[illegible]బులవలనను (ఖ.గ.,ఘ.) ౨ [illegible] (ఖ.[illegible])
౩ నపుడు (ఖ గ.) ౪ వరునిఁ

[౧]వీక్షింపవచ్చెనన్నియు
పక్షిగణారావవినుత ఫణుతులెసంగన్ ౬౪

శా. [౨]చేరన్ వచ్చి మహోన్నతైకవిటపిశ్రేణుల్ మదిన్ భక్తిమే
ధారాధిన్ నిజశాఖికానిచయ బాహాదండముల్ సాచి ప్రే
మారంభంబులనయ్యతీంద్రుగని హృద్యస్ఫూర్తిఁ జేమ్రొక్కుచున్
ధీరోదారత వేరువేరతగనర్థిం నిల్చె దామంతటన్ ౬౫

సీ. చెలువొంద మకరందములు [౩]చిందనమ్మౌని
ఘనపాదముల భక్తిఁ గడగి గడగి
బలుసౌరభములూర పటుసారసుమరజః
[౪]కలనచే యతిమేన కలయనలరి
యసమాచ్ఛ సుమగుచ్ఛ కిసలయచ్ఛటమహా
తేజోనిధిని చాల పూజజేసి
నతలోలదళజాల నవతాల వృంతముల్
యోగివర్యుని చిత్త[౫]మలర విసరి

గీ. పనస సహకార జంబీర బదర కదళి
కాకపిత్థక గోస్తనీకాదిఫలము
లెన్నిగలవన్ని నైవేద్యమిచ్చియతని
తగసపర్యఁ లొనచెఁ తత్తరుచయములు ౬౬

వ. మరియును

౧ వీక్షించ (గ) ౨ చేరఁ (ఖ గ.) ౩ విందు (ఖ.గ.) ౪ కల
నైవేద్యము (ఖ గ.) ౫ మోదము (ఖ.గ.)

—: నారికేళవృక్షంబులు ఫలంబులందిచ్చుట :—

మ. వివరింపఁ గరులేపఁడఁ జడలుఁ తీవ్రిఁ మించు వాధారణం
బవలంబించి¹ త్రిలోచనాంకఫలభాగ్యశ్రీలు మాకబ్బెఁగా
భవదాలోకనలీల జంగమతయుఁ బ్రాపించె మీసత్కృపన్
శివసాయుజ్యముగల్గఁజేయుమన వచ్చెఁ నారికేళంబులుఁ ౬౭

వ. ఇట్లు తద్వనంబునగల నారికేళభూజంబులన్నియు నగ్గురుచంద్రుని డగ్గరవచ్చి భక్తిపూర్వకంబుగా దండప్రణామంబులాచరించి తమయందుగల యళనీరుగాయలును పరిపక్వఫలంబులును నమ్మహాత్ముని సాన్నిధ్యంబునందు రాసులుగాఁబోసిన నయ్యతివతంసంబు తద్భక్తిభావనంబులకు సంతోషించి యివి యొసంగు ఫలంబులు యోగ్యంబులనియంగీకరించి తద్వివిధఫలంబులు శివార్పణంబులుగాఁజేసి తృప్తుండై నిజశిష్యపరివారజనంబులఁ బిలచి యవశిష్టఫలంబులఁ భుజియింపుండని యొసంగిన వారలు మహాప్రసాదంబని గైకొని తత్ఫలంబులన్నియు భక్షించి పరితుష్టులగుచు నగ్గురునకు మృదులపల్లవాస్తరణంబుగల్పించి యుశీర² పరివేష్టించి శివకథాలాపగోష్ఠినుండునవసరంబున ౬౮

—: వనపాలకులు చోద్యంబునొందుట :—

కం. వనపాలకులందందును
గొనకొని నిద్రించి లేచి గుమిగూడిపడిఁ

¹ త్రిలోచనాంకలిత (ఖ.గ.) ² పరివేష్టింపజేసి (గ.)

పనమంతయు పొడగని ధా
వనమందుచు భ్రాంతిజెంది వలితహృదయులై ౬౯

కం. ఇదియెంత వింతయనుచును
బదిలంబుగ౧వెదుకబూని బరువులిడుచువా
రదెయిదె చూడుండనుచును
వదలకపొడగనిరి విగతఫలతరుతతులన్ ౭౦

ఉ. ఎవ్వరొయిమ్మహావనికినేపునవచ్చిరి యెవ్వరిచ్చటన్
పువ్వులుగోసినారిచట భూజములందును తీయపండ్లువా
మెవ్వరొ ద్రుంచినారు భళిరే యికవారలు చిక్కినంతనే
క్రొవ్వణగింతమెంతయునకుంఠిత శౌర్యమునించనెంతయున్

వ. అని వితర్కింపుచు

కం. ఇండ్లకెటుబోవవచ్చును
గుండ్లవలెనెయుండి వనము గొల్లోయితిమి
ప్పండ్లూడినట్లనే మన
పండ్లూడన్వేయజూచు పార్థివుడింకన్ ౭౧

ఉ. అద్దిర చోళరాయని మహావనమంచును భీతిలేక యే
కొద్దినజొచ్చినారొ యిదెకొమ్మలపూవులుగోసినారు వా
రెద్దెసనున్నవారొ మరియిప్పుడు చిక్కినమాత్రవారలన్
గ్రుద్దుచు మొత్తుచున్ వదిగనీడ్చుక పోదుము రాజుచెంతకున్

౧ గుదెలు (క)

వ. అని యివ్విధంబున [1]గవీరాలాపంబులాడుచు గంతు లిడుచు బరువులుబెట్టుచు నురువణించి పొదరిండ్లమారి వెదుకుచుఁ జనిచనియొక్కయెడ శిష్యపరివారసహితుండై సుఖాసీనుండై యుండునయ్యతివర్యునవలోకించి డాయంజని చుట్టు ముట్టయిట్లనిరి ౨౪

ఉ. చోరులు మీరలీవనము జొచ్చినకారణమేమి యిందులో
భూరుహదివ్యపుష్పఫలపుంజములన్నియుగోసి యింతగా
చూరులుజేసి నారిదిగో జూడగ నెంతటవేషధారులై
నారిక మిమ్ముఁబట్టుకొని నాథుని చెంతకు బోవగాదగుఁ ౨౫

కం. పట్టితిమి మీరె దొంగలు
గట్టెదమిదె త్రాళ్ళమిమ్ము కడువేగముచే
పట్టుబడితిరెటుబోగల
[2]రిట్టిబనుండెమలనీయమికనిచోటఁ ౨౬

వ. ఇవ్విధంబున భర్జించి యమ్మహాత్ముని మహత్వంబు తెలియలేక దుర్బుద్ధిగలవారలునై దొంగలనిదెంచి కదియం దలంచిన వారలఁజూచి యత్తాపసోత్తముండు మృదుమధుర భాషణంబులనిట్లనియె ౨౭

కం. వనపాలులార వినుడీ
కినుకవొదమనేల మీరకిల్బిషమతులై

౧ గవాక్షాలాపం (గ) ౨ యిట్టిబసుండెమల (క)

మనములయోచన జేసుక
వినియజ్ఞతగాంచి మమ్మువివరింపతగున్ ౭౮

కం యతులము బుధహితులము గుణ
యుతులము మాకేలనిట్టి యుద్యోగంబున్
మతిలోననెంచిచూడుడి
చతురత దొంగలముగాము సాధులము సుమీ ౭౯

చం. యతులముగానవనవనమునందిటురాగనె మమ్ముజూచి యీ
క్షితిరుహపంక్తియంతయును సేవలుసేయగడంగిభక్తిసం
గతినిజపుష్పదివ్యఫలకాండము మాకు సమర్పణంబుగా
హితవుగనిచ్చెగావున గ్రహించితిమివ్వన వాటికాస్థలిన్

కం. భిక్షులనుచు సద్భక్తిన్
వృక్షంబులు పూజసలిపి౧ వితతరసాల
ద్రాక్షాది ఫలములీయగ
భిక్షన్ గైకొన్నమమ్ము బేర్కొనదగునే ౮౧

వ. అనివారలు శాంతహృదయులుగాక నితాంతధౌర్త్య
దంకురితమనీషాక్రాంతులగుచు నయ్యతీంద్రునితో మరియు నిట్ల
నిరి ౮౨

ఉ. ఎక్కడిసంయమీంద్రుడిటనెక్కడి పాదపకోటిచూడగా
నెక్కడిపూజలెక్కడిసమాహిత౨ దివ్యఫలార్పణంబహో
నిక్కముదోచలేదు బలునీతిగదెల్పుచునున్నవారు మీ
తక్కులమాటలింతె యికదాగునె మీ కపటప్రచారముల్

---

౧ పూజలొసగె (క) ౨ సమీహిత (క)

వ. అనిపలుకుచున్నవారలంజూచి వీరికిని దర్శనం బు జేసినంగాని తెలియనేరదని దలంచియందరు జూచుచుండునవస రంబున ౭౪

గీ. సరసనొక నారికేళ వృక్షంబుపొంత
నిలచియంతయు వేడుకల్ నివ్వటిలగ
నతడు "గురుధర్మభిక్ష" యటన్నయపుడె
నారికేళము దలవంచి నతియొనచెఁ ౭౫

కం. ఆనమ్రమగుచునటువలె
పూనికె తనయందుగలుగు భూరిఫలములఁ
మౌనిపదంబులకు ముదం౧
బానగనర్పించె మనుజులద్భుతమొందఁ ౭౬

వ. ఇట్లు దివ్యర్షిలోకాద్భుతకరంబుగా నారికేళవృక్షం బ య్యతీంద్రుని పూజించినంగాంచి యపుడు ౭౭

మ. అహహా యేమనవచ్చునౌర భళియత్యాశ్చర్యమీ వింత ని
మ్మహిలోనెందునుజూడలేదు యతిసామర్థ్యంబుచే సియ్యనో
కహముఁ నేలకువ్రాలి దివ్యఫలముల్ గన్పింపగానిచ్చె నీ
మహిమప్రాభవుడెంతవాడొ నుతియింపఁ శక్యమే ధాత్రిలోఁ

కం. పొందుగనీతని మహిమలు
డెందంబులదెలియకను కడింది గనపరా

౧ పదంబులకుఁ ముదమానగ (ఖ గ.)

౧స్కందియనికిన్కనకటా
ముందెరుగకనంటిమెంత మోసము వచ్చెన్ ౮౯

వ. అనుచునిట్లు భయభ్రాంతులై వనపాలకులందరు గుదెఁజనేలబడవైచి జాగిలంబడి ప్రణామంబులు జేసి కరంబులు మొగిచి యమ్మహాత్మునితోనిట్లనిరి ౯౦

కం. శరణంబుజొచ్చితిమి మీ
చరణంబులకిపుడు మమ్ము సముచితమహిమా
కర మాయపరాధంబుల
కరుణన్ క్షమియింపవలయు కంధిగభీరా ౯౧

—: వనపాలకులు రాజునకు యతిమహిమలు విన్నవించుట :—

వ. ఇట్లనేక విధంబులన్ గొనియాడి యచ్చటనిలువక నతిరయంబున పరువులిడుచు తద్దేశాధీశ్వరుండగు చోళరాయుని పురంబుజొచ్చి యంతఃపురప్రవేశంబున సముంచితంబుగావించి యతని స్సాన్నిధ్యంబు పొడగని నమస్కరించి బద్ధాంజలులై యిట్లనిరి ౯౨

కం. యతియట తపఃప్రరూఢా
యతియట పరికింపనొకమహాపురుషుండ
ప్రతిమానలీల సేవక
యుతుడై వెసజొచ్చి మన మహోద్యానంబున్

౧ స్పందియనికాన్క (గ)

ఉ. యచ్చటనుండి వచ్చెనిపుడియ్యెడనమ్మునివర్యుడప్పని౯
జొచ్చినయంతనేయచటి జొంపపువృక్షములన్ని భక్తితో
నొచ్చమొకింతలేకను నిజోజ్జ్వలపుష్ప ఫలప్రకాండముల్
హెచ్చుగనమ్మునీంద్రునకు నిచ్చి సమర్పణమాచరించగా౯

కం. అవిగైకొనియయ్యతివరు
డవిరళ సద్భక్తితో శివార్పణమునుగా
ప్రవిమలమతి గావించెను
సవినయముగ శిష్యకోటి సహితుండగుచు౯ ౧౫

వ. భూవరేంద్రా! యతండు రాకమున్నమేమొకచోయా మరియుండితిమి. తత్సమయంబున వారలింతవింతపనులుజేసిన వారల తత్కాలకలంబు మేము విని యత్యంతవేగంబున౯బోయి జుట్టుముట్టి పట్టుండు కట్టుండు కొట్టుండని గద్దింపుచునుద్దీపితకోపంబు మెరయ సరకుగొనక కరకునెరపుచు "మీరు దొంగలు మిమ్ము దండించెద"మనిబాధించిన యప్పుడాయతివర్యుండు మేము తస్కరులముగాము మమ్ముజూచి యీ వనంబునంగల వృక్షంబులన్నియును స్థావరంబులయ్యును పురాకృతపుణ్యపాకంబు వలన జంగమత్వంబు వహించి గురుపాదార్చనంబు సలిపినదింతయేకాని యితరంబుగాదు భక్తియుక్తులైనవారల సమర్పించు ఫలపుష్పగంధమాల్యాదికంబులు సవినయంబుగానొసంగుటంజేసి యంగీకరించితిమని పలికిన మేము నమ్మజాలక నిదర్శనంబు చూచినంగాని విడువమనిన నమ్మహానుభావుండు ౧౬

కం అంతనొక నారికేళము
పొంతనె ౧నిలుచుండివేగ భూరిమహిమచే
వింతగ భిక్షయనగా
సంతసముననమ్మనోజ్ఞ శాఖిరయమునన్ ౯౭

కం. కడునచ్చెరువగుచునపుడా
జడముడి పాదములవ్రాలి సముచిత భక్తిన్
దడయక నిశ్చలమోదం
బడరగ నిజఫలములెల్లనర్పించె నృపా ౯౮

కం అదిగాంచి మేము భయమున
మదినద్భుతమంది యతని మహిమలుగనుచున్
బెదరుచు నదురుచు యతివరు
పదములకును మ్రొక్కి నంత భావంబలరన్ ౯౯

—: చోళరాజు గురుదర్శనంబునకై వెడలుట :—

వ. ఇవ్విధంబున మేమతనికి ననేకప్రకారంబులుగా దండ ప్రణామంబులు సమర్పించి ప్రార్థించిన నమ్మహానుభావుండు శాంతహృదయుండుగావున మమ్ము కోపించక మేము గావించిన యపరాధంబుల క్షమియించెన్‌గావున నీవృత్తాంతంబంతయు జూచి నారము గావున దేవరసాన్నిధ్యంబునకు వచ్చి విన్నవించితిమనిన విని యాభూపాలుండత్యంతాశ్చర్యమానసుండై పరమహర్షంబున

౧ విలుచుకొని (బ.గ.)

నయ్యతీంద్రుని జూడవేడుకపొడమి నిజభార్యాసమేతుడై సపరివారుండగుచు దివ్యరథంబెక్కి చతురంగబలంబులు గొల్వ నయ్యతిచంద్రుండున్నయుద్యానవనోన్ముఖుండై నడచుసమయంబున

సీ. కంచుకీసముదయంబంచితవాగ్ధాటి
పటిమగూడగ బరాబరులుసాయ
కటికవారందరు కడువేగముంగల
సాహోపరాకు హెచ్చరికెయనగ
ప్రౌఢవాచారూఢి పాఠకులందంద
బిరుదుపద్యావళుల్ బేర్కొనంగ
గాయకుల్ తాళసంగతిగుల్క మహనీయ
నవ్యగీతికల గానములుసేయ

గీ. ధిమిధిమింధిమియని మృదంగములుమ్రోయ
భేరి భాంకృతులొలయ గంభీరముగను
పార్శ్వముల చామరములు పరిఢవిల్ల
విభుడు చెలువొందె పురవీధి వెడలునపుడు ౧౦౧

కం. వదలక శ్వేతచ్ఛత్రము
మొదలగు బిరుదులుసెలంగ ముందరవేశ్యా
సుదతులు నాట్యము సల్పగ
కదిసి పురీజనులు జూచి కడుముదమొందన్ ౧౦౨

సీ. రాజకుమార విరాజిత రథచక్ర
ఘర్ఘరధ్వనికి దిక్పటలియదుర
బృంహితోదార గంభీరవేది కరీంద్ర
ఘంటికాయత ఘణంఘణలు మెరయ
బంధుర జవనటత్సైంధవ దేహికా౧
డంబరంబులు నజాండంబు నిండ
శంకారహితభటాహంకార హుంకార
ధాటికదృలు ప్రతిధ్వనులనీన

గీ. జన్యజయకేతనాగ్ర విశాలపంచ
వర్ణ పటజాత పటపటధ్వనిత చకిత
రంగదుత్తుంగ ఘనుతురంగమంబు
నగుచు చతురంగబలము తిన్నగను నడువ ౧౦౩

వ. మరియు పటహతూర్య నినాదంబులు మిన్ను ముట్ట మహోత్సాహంబున మంత్రిపురోహిత సామంతసహితంబుగా పురంబువెలుపడి వాహినీగమనవేగసంజనిత ధరణీపరాగంబులు నభోంతరంబులునిండ వేడుకనమ్మండలేశ్వరుండు జనిచని వికసితకుసుమవిసరపరిమళలహరీవిహరమాణ గంధవహాయమానవకధామంబగు నయ్యారామంబుదరియంబోయి స్యందనంబు మెల్లనడిగ్గి సపరివారుండై వనపాలకనిదర్శిత మార్గంబునంబోయి నిజోద్యానంబు జొచ్చియందు ౧౦౪

౧ హేహితా (క) రోహితా (ఖ గ.)

సీ. కనకంబులివెచూడు కనకాద్రి సమధీర
యర్జునమిదెజూడుమర్జునాఖ్య
సురసాలమిదె జూడు సురసాల సమదాన
సరలంబులివె జూడు సరలచరిత
ఘనసారమిదెచూడు ఘనసారశౌర్యాంక
సరసుబునివెచూడు సరసహృదయ
పున్నాగమిదెజూడు పున్నాగసమబల
భద్రంబు లివెజూడు భద్రరూప

గీ. యనుచు వనపాలసముదయంబచటనచట
వనవిలాసంబులన్నియు కనగజేయ
భార్యతోగూడి సూచి సంభ్రమముమీర
భూమినాథుడు తన్మార్గమునను బోవ ౧౦౫

—: చోళరాజు యతిపత్యుని సందర్శించుట :—

మ. కనియెన్ సుస్థిరచర్యునేవకమనఃకంజోజ్వలత్సూర్యు హా
పసరాకాశశి చంద్రికారుచిసితప్రద్యోతభూతిస్ఫుర
త్తను కాషాయసమంచితాంశుక మహోద్దండోల్లసద్దండ[illegible]
యుజ్జనగేంద్రాయుత ధైర్యు నాస్యయతిపర్యున్ [illegible]
తౌదార్యునిన్

వ. గనుంగొని [illegible]
పరమభక్తియుక్తుండగుచు సాష్టాంగదండప్రణా[illegible]
నిలిచి సాంజలియై యిట్లనియె ౧౦౬

ఉ. స్వామి మహానుభావ బుధసన్నుత యెచ్చటనుండి వేట్కనీ
భూమికి వచ్చినారొ యొకపోలికమీమహిమంబుజూడగా
మామదిగోరుచున్నయది మక్కువ సత్కృప శాయగాదగుఁ
వేమరు నిన్నుగాంచగనె వేడుక౧ యయ్యెను సంయమీశ్వరా

వ. అని బహుప్రకారంబులఁ బ్రార్థించిన యగ్గురుండు దిగ్గనలేచి యగ్గలికమెరయ డగ్గరనున్న నారికేళవృక్షంబుపొంత కుం బోయి "గురుధర్మభిక్ష"యని నిలచియున్నంత

కం. తత్తరువట మునుపటివలె
తత్తరమొకయింతలేక తగనమ్రంబై
హత్తుకయాతమువలె య
త్యుత్తముపాదములపొంత నొయ్యనవ్రాలెన్ ౧౧౦

వ. ఇట్లు నయ్యతిశేఖరుని పాదారవిందంబులపై నల్లన వ్రాలి నమస్కరించి నిజఫలంబులు మునుపటియట్లనొసంగెనంత; తద్వనంబునంగల నారికేళవృక్షాదికంబులన్నియు క్రమక్రమంబున వచ్చి నిజపుష్పఫలంబులన్నియు సమర్పించినంగాంచి యా భూవల్లభుండు తనమనంబున ౧౧౧

ఉ. ఎక్కడజూడలేదుగద యిట్టిమహామహిమంబులద్దిరా
యక్కజమయ్యెనీయనఘుడాపరమేశ్వరుడే ధరాస్థలిన్
నిక్కముగాగ జంగమవినీతి శుభాకృతిబూని వచ్చినా
డిక్కడ దివ్యలాసమున నెంతయు మేము కృతార్థులౌటకున్

---

౧ లయ్యెను (క.ఖ.గ.ఘ.)

కం. లేకున్న కలియుగంబున
చేకూరునె నిట్టిమహిమ సిద్ధముగాగన్
ప్రాకృత పురుషులకెందును
వాక్రువ్వగనగునె యెంతవారికినైనన్ ౧౧౩

కం. అనితలపోయుచు మది ప్రజ
లును దానును విస్మయాబ్ధితో మున్గికడున్
కనువిచ్చిసూచి యాతని
ఘనభక్తిన్ చెంతజేరి గాఢరయమునన్ ౧౧౪

కం. ఈక్షితి నీమహిమలును ప
రీక్షింపఁగనెంతవార మిద్ధచరిత్రా
సాక్షాత్పరశివుడవు నిను
వీక్షింపగయస్మదఘములెల్ల దొలఁగెన్ ౧౧౫

కం. వనమున్ పావనమయ్యెను
మునుకొని నీదర్శనమున మునివరనా జీ
వనమును పావనమయ్యెను
కనుగొంటిని నీమహాత్మ్యఁ గనుపండువగాన్ ౧౧౬

వ. అని బహుప్రకారంబులఁ గొనియాడి యుప్పొంగి మఱియు
పునఃపునఃప్రణామంబులు జేసి లేచినిల్చి స్వామీ! మాయపరా
ధంబులు ౧క్షమియించి మమ్ము రక్షింపవలయుననిన విని యప్పాశు
శిఖామణియప్పాత్రీశున్ గనుంగొని కరుణాయత్తచిత్తుండై పలు
గుచు నిట్లనియె. ౧౧౭

---

౧ క్షమియింపవలయు (క)

కం. జననాథనీవు ధాత్రిని
యనఘుడవై విజయసంపదాయుష్యములన్
గనివర్ధిల్లుము వేడుక
నని యాశీర్వాదమొసగినంత రయమునన్ ౧౧౮

వ. నరేంద్రా నీయందు ౧పురాకృతబ్రహ్మహత్యాపాత కంబొక్కటి గూఢంబుగానున్నయది సద్గురుదర్శనమునంజేసి తొలంగిపోవునిఁక పుత్రలాభంబువడసి సుఖంబుననుండెదవనిన విని యారాజు పరమహర్షోత్కర్షంబుననుండునవసరంబున

ఉ. పట్టిన బ్రహ్మహత్య నరపాలుని బాసితొలంగిపారె న
ప్పట్టున నైజమూర్తిగనుపట్టగ గూయుచు మళ్ళిచూడకన్
పట్టుగ రాహువప్పుడెడబాయగ నొప్పెడి చంద్రుకైవడిన్
కట్టెదుటన్ వెలుంగెనతిగాఢదృతిం ధరణీశుడెంతయున్

వ. ఇట్లు పాతకముక్తుండై చోళరాజు నిర్మలహృద యుండై యమ్మహాసీయతపోగరిష్ఠుని బంహిష్ఠ మహిమంబులకు వెరుగుపడుచునత్యంతభక్తిభావంబున ౧౨౧

కం. ఘనముగ గుయలూరను పుర
మనువుగ తద్వనమునొసగి యతిమణికపుడా
జనపతి నమస్కరించెను
కనుగొని నిజపారమార్థికత్వము వెలయన్ ౧౨౨

---

౧ పూర్వకృత (ఖ)

—: చోళరాజు స్వామివారికి చతుష్షష్ఠి బిరుదులర్పించుట :—

కం. పాత్రమని శివప్రీతిగ
మైత్రిని గురుభక్తి వెలయ మహితశ్వేత
చ్ఛత్రము వింజామరములు
ధాత్రీవల్లభుడొసంగె తత్పరమతియై ౧౨౩

వ. మరియు విచిత్రనిర్మాణ౧ చాతుర్య దేదీప్యమాన ముక్తాఫలవినిర్మిత మరాళికంబగు నాందోళికంబును, ధణంధణా రవ నిర్దళిత నగంబులగు నానావిధ వాద్యమిళిత దుందుభి యుగంబును, మహోన్నత ప్రభావసహజంబగు పంచవర్ణ ధ్వజంబును, నిజదర్శనమాత్రవిశీర్ణ ఖలహృదయకవాటంబగు సింహలలాటంబును, పరమసంపన్మహిమ కారణంబగు మకర తోరణంబును జనితప్రతాపంబగు మాయామతాపంబును మొదలుగాగల చతుష్షష్ఠి బిరుదులును పరమభక్తి మేధాశాలియగుచు నయ్యతి శిరోమణికి సమర్పణంబుగానిచ్చి నమస్కరించి ౧౨౪

—: రాజు మఠము నిర్మించి శ్రీవారికి సమర్పించుట :—

కం. సకలచ్ఛాత్రనివాస
ప్రకటంబుగ నతివిశాల విభవోన్నతిగా
సుకరమ్ముగనొక్క మఠం
బకలంకస్థితినొనర్చె నయ్యతిపేరన్ ౧౨౫

---

౧ విచిత్రనిర్మాణదేదీప్యమాన (ఖ.గ.ఘ.)

ಜಗದ್ಗುರು ನಿಡುಮಾಮಿಡಿ ಶ್ರೀಶೈಲ ಪೀಠ, ಗೂಳೂರು

గీ. ఖండపరశు మహితోద్దండ తిమిర
చండమార్తాండ శ్రీచంద్రగుండ
దేశికేంద్ర రాజమహాస్వామిసాంద్ర
కీర్తియనుచు పొగడె నప్పుడయ్యవనివిభుడు ౧౨౬

వ. ఇవ్విధంబుననయ్యతీంద్రుని సంతుష్టహృదయునిం గావించి యిట్లనియె

కం. యోపరమతత్వ యతివర
మాపురముఁ జూడవలదె మక్కువతోడఁ
నీపద రజమునుసోకగ
ప్రాపుగ మాయిల్లు పరమ పావనముగదా ౧౨౭

మ. దయచేయందగు మాగృహంబునకు మోదంబొప్ప నీపాదప
ద్మయుగంబెంతయు సోకినంతనె పవిత్రంబౌగదాయస్మద
న్వయముఁధన్యతనొందునేనునుయశోవర్ధిష్ణుడౌదుఁకృపా
మయవీక్షామృతవర్షధారలొలయఁ మమ్ముంగటాక్షింపవే

కం. అనియివ్విధమున బ్రార్థిం
చినవినియయ్యతివరుండు చెలువుగవినుమో
జననాథ నీమనోరథ
మనువుగనేరీతియలరు నట్లనెవత్తుఁ ౧౨౮

వ. అనినవిని పరమసంతోషంబున చోళమండలేంద్రుం డమ్మహాసుభావుని నిజాపితాందోళికారోహణంబుగావింపజేసి

శిష్యగణంబులు పరివేష్టించివచ్చునటులనొనర్చి తానును చతు
రంగబలంబుల సముచితప్రకారంబుగానడుచుటకు సేనాధిపతుల
నిర్దేశించి కంచుకిజనంబులు బరాబరులుశాయ భార్యాసమే
తుండై దివ్యరథారోహణంబుజేసి సపరివారుండగుచు యతనిం
దోడ్కొని నిజపురోపకంఠ హస్తినఖప్రశస్తప్రదేశంబునకుం
బోవుసమయంబున ౧౨౯

కం. ఇనుడస్తాద్రి తటస్థలి
జనగా వినుసంధ్యరాగ సహితంబయ్యెన్
కనుబడె చీకటులున్నభ
మున చుక్కలుమినుకురనుచు బొడమె రయమునన్

కం. ఆసమయంబున నృపతి వి
లాసంబున దీవటీలు లక్షలు వేలున్
వాసిగఁబట్టించెవెసన్
భాసురముగనపుడు పట్టపగులై వెలుగున్ ౧౩౧

వ. ఇట్లు పురద్వారంబున ప్రవేశించి

సీ. రాజిత ముక్తామణిజాల కల్పిత
శ్వేతాతపత్రంబు చెలుగుచుండ
నుభయపార్శ్వంబుల విభవంబెలర్పగ
మహనీయలలితచామరములొలయ

ముంగలమణిమయోత్తుంగ సమంచిత
మకరతోరణము సమ్మదములొసగ
మంజుళంబుగచాలు మహతాపులెంతయు
గ్రమ్మిక వెన్నెలు గ్రాయుచుండ

గీ. నతుల మహనీయ బిరుదుపద్యావళులును
భటులు కైవారములు సేయపటుఫణితిని
రాజవీధిని సంయమిరాజమౌళి
వేట్కతోరాగనందండు విశదలీల ౧౩౨

కం. కలయంగ పునుగు కస్తురి
కలపంబులు చలగుచున్న ఘనమార్గములన్
చెలువుగ విద్రుమముక్తా
ఫలనిర్మిత రంగవల్లి ౧పంక్తులు నలరన్ ౧౩౩

సీ. ఎచ్చోటజూచిన పచ్చలతోరణం
బులుపంక్తి నిగనిగల్ పలుపుమిగుల
నెందువీక్షించిన హొంబైన ముత్యాల
మేల్కట్లు ధళధళల్ మెరయుచుండ
యేదారిపొడగన్న మేమర సాంబ్రాణి
కలితధూపమ్ములు ఘుమ్మరనగ
నేమోరసూచిన నెలమిగ సంగీత
మర్దళ ధిమిధిమి ధ్వనులునెలగ

---

౧ రంజిలనలరన్ (ఖ.గ.ఘ.)

గీ. యేగృహద్వారములుగన్న నింపుసొంపు
లొలయ రంభాతరుస్తంభములు దలిర్ప
లలితరీతిగ శృంగార లక్ష్మిదనరె
వేట్క జెన్నొందు తద్రాజవీధియందు ౧౩౪

ఉ. పౌరజనంబులెల్ల కడుభక్తిని మోదములుల్లసిల్ల శృం
గారముగాగ వీధులనుగాంచుచు నుండిరి సంభ్రమంబులన్
భూరమణుండు తీవిమెయిపొందుగ దోట్కొని వచ్చుచున్నగం
భీర మహామహోన్నతుల బెంపగునయ్యతిచంద్రునెంతయున్

మ. కలయన్ దత్పురకాంతలెల్ల గుమిమై కర్పూరనీరాజనం
బులువేవేగనొసంగిమ్రొక్కులిడిరామోదంబుతోనెంతయున్
విలసత్ప్రౌఢిమనయ్యతిప్రభులు యుర్వీనాథ చంద్రార్పితా
గ్రలసత్కాంచన తోరణాది బిరుదాంకవ్రాతముల్ జూచుచున్

ఉ. ఇమ్మహనీయమూర్తివని యేపున భిక్షయటన్నమాత్ర శ్రీ
ఘుమ్ముగ నారికేళము తిరమ్మగు భక్తిదలిర్పనమ్రమై
గ్రమ్మినలీలనాత్మ ఫలరాజియొసంగగ గొన్నయట్టి వా
డమ్మకజెల్లనీతని మహత్వములెన్నగ శక్యమే భువిన్ ౧౩౭

వ. అని యివ్విధంబున పౌరజనబృందంబులంచుందు సందడిగూడి యయ్యతీంద్రుని మహిమావిశేషంబులననేకప్రకారంబులుగా గొనియాడుచున్న వారినిలాలింపుచు కరుణాసుధా సముద్రంబున దేలింపుచు నొక్కొక్కచోట భక్తియుక్తజనం

బులు సమర్పించు పుష్పఫలాదికంబులు గైకొనంజేయుచు; మరియు విచిత్రరత్నఖచితకనకమయగోపురాట్టాలక చంద్రశాలా జాల సౌధవీధికలం గనుంగొనుచు దురుసులగు బిరుసులాకాశ బాణంబులభంగసరణి తగుపెట్లంగోవుల ధమింధమీయనునినదం బులు మిన్నుముట్ట భేరీమృదంగ తూర్యాది ధ్వనులు దిక్కులు పిక్కటిల్లతద్రాజవీధీ శృంగారంబులు పరికింపుచుఁ జనిచని రాజ గృహద్వారంబుప్రవేశించి రాజకన్యాసమూహంబులు పొందళ్కు తట్టల పొందుపరచిన దీపకళికానికాయంబుల నివాళింప, చంద్ర గుండదేశికేంద్ర రాజస్వామీ పరాకని వందిజన కంచుకీసముద యంబులు హెచ్చరికెలుదెల్ప, నచ్చటనాందోళికంబుడిగ్గి మణి ఖచిత పాదుకంబులు చరణయుగళింగిలించి, వచ్చునెడనతనికి కైలాగొసంగి మెల్లన నిజాంతఃపురంబునకుదోట్కొనిపోయి, యందొక దివ్యసౌధంబున నయ్యతీంద్రుని ప్రవేశింపజేసి భూవల్ల భుండు ౧వారికి శివపూజాదికృత్యంబులకుపయోగద్రవ్యంబులు పుష్పఫలాదికంబులాయతంబులగావింపజేయ తదుపచారపరిచారి కాజనంబుల కట్టడజేసి భార్యాసమేతుండై యయ్యతిచంద్రునకు నమస్కరించి యాజ్ఞగైకొని నిజాంతఃపురంబునకుంజని యా రాత్రి పరమసమ్మోదంబున ప్రొద్దుగడుపుచుండెనంత ౧౩౦

కం. సూర్యోదయమగుటయు యతి
వర్యుకడకునతులభక్తి వచ్చి ముదముతో

౧ మణిఖచితకనకసింహాసనమున గూర్చుండబెట్టి (గ)

భార్యాసహితుండగుచు స
పర్యలుఁగావించెయవని పాలుండలరన్ ౧౩౯

వ. ఇవ్విధంబున చోళమహారాజు సపర్యలుగావింప నతని భక్తికిసంతోషింపుచు నందునసేకకాలంబుండియంత కొన్ని దినంబులకు నిబిపదావళితోనసేకదేశసంచారంబు సేయవలయునని మదిందలంచియగ్గురుండు ప్రయాణోన్ముఖుండై యుండునవస రంబున ౧౪౧

ఆ. వె. అపుడు చోళరాజు విపుల సద్భక్తిచే
పరగి నిత్యకాలభవ్యనిష్ఠ
దీచిన్ గురునిచేరి చెలువొంద సంప్రీతి
నొగినమస్కరించి యుండునంత ౧౪౧

ఉ. వచ్చిననాటినుండి యనవద్యచరిత్ర తదీయ భార్యదా
హెచ్చుగనయ్యతీంద్రుని పయిన్ గురుభక్తి చలింపకెంతయున్
నిచ్చలుతత్పదద్వయము నెమ్మదిపూజలు సేయుచున్ జనుల్
మెచ్చగ సత్కృపారసము మేలుగనమ్మిన సాధ్వి గావునన్

కం. స్థిరబుద్ధి గొలిచియుండగ
సరవిగ సద్గురుడు దేశసంచారార్థం
బరిగెడినని తనతోత
త్తరుణీమణులపుడు దెల్ప తత్తరపడుచున్ ౧౪౩

కం. ఆవృత్తాంతముఁ దెలిసిన
దై వేగమెయతనిభార్య యపుడుచలగ స
ద్భావంబున గురుభక్తి
శ్రీవిలసిత కనకవల్లి ప్రేమమొలవఁగ౯ ౧౪౪

సీ. జిగిమీర పన్నీట తగమజ్జన మొనర్చి౯
జిగుగు బంగరుపూల చీరగట్టి
రంగైన కొంగుల రవికె వేట్కఁధరించి
గోప్పైనకప్పుపెంగొప్పుబెట్టి
పొంకమౌనుదట విభూతిరేఖలుదీర్చి౯
చెలువొందు మేలుసొమ్ములు ధరించి
నెరిమించు తనతీవి నిలువుటద్దముగాంచి
చిత్తంబులోశుచి వృత్తినెంచి

గీ. తళుకు మించిన బంగరు తట్టలందు
నమితసౌరభపుష్ప ఫలాదికములను
బూన్చి వేవేగనుదిగంపు బొట్టులపుడు
వెంటజనుదేర నమ్మచ్చకంతివచ్చె ౧౪౫

కం. ఆరీతిని సంభ్రమమున
వారిజదళనేత్రి కనకవల్లి రయముతో
జేరంజని సద్గురునకు
నారయ ఘనపుష్పఫలము లర్పించివేసఁ౯ ౧౪౬

—: కనకవల్లీదేవి గురువరేణ్యుని స్తుతించుట :—

గీ. భక్తి మీరంగ గురుపాద పద్మములకు
ఫాలమొక్కింత సోకంగ ప్రణతిజేసి
భర్తృసహితంబుగానిల్చి పరమసాధ్వి
వినయవృత్తిని యిట్లని విన్నవించె ౧౪౭

శా. స్వామీ మీరలు దేశసంచరణ దీక్షాచిత్తులైనారు నే
నేమంబొప్ప భవత్పదాబ్జయుగళిన్ నిత్యంబు సేవించకన్
ధీమద్వృత్తి భుజింప తోయములనర్థిం ద్రావ లాలించగా
ప్రామాణ్యంబిది నీమదిన్ దెలసి నా భక్తిన్ విచారింపవే

సీ. శ్రీకరంబై కాంతి చెలువొందు నీమూర్తి
కనుగొననేరని కన్నులేల
సతతంబు మీపదాబ్జంబులు సోకంగ
మ్రొక్కగా సోకని మూర్ధ్నమేల
పొలుపొందగను మిమ్ము పూవుల పూజలు
గావింపనేరని కరములేల
ధీరత మీయుపదిష్ట మంత్రంబును
చెలగి పల్కగలేని జిహ్వయేల

గీ. స్వామి మీదౌత్యకృత్య సంచారములకు
నలరి వర్తింపగాలేని యంఘ్రులేల
నమిత తేజోమయాత్ములై యలరుమిమ్ము
సాధుభక్తిని భజింపని జన్మమేల ౧౪౮

కం. గురుడవు భక్తజనావన
పరుడవు నీదివ్యపాద పద్మయుగళినే
నెరనమ్మితి కరుణామతి
శరణార్తిఁ నన్నుబ్రోవు సంయమిచంద్రా ౧౫౦

కం. నీవిచటఁబాసి చన నిం
కేవిధముననుండుదాన హితభక్తి మదిఁ
భావించి భవద్దర్శన
మేవేళఁ లేకయున్న నేభుజియింపఁ ౧౫౧

వ. అనియిట్లు విన్నవించిన సాధ్వీజనమతల్లియగు కనకవల్లి భక్తిభావంబులకు నానందరసభరితాంతఃకరుణుండై చంద్రగుండదేశికేంద్రరాజస్వామి యాభక్తురాలిఁజూచి యిట్లనియె ౧౫౨

కనకవల్లిదేవికి గురువరేణ్యుని అనుగ్రహము

ఉ. మెచ్చితి నీదుభక్తికిని మేలగు నేనొకదర్పణంబు నీ
కిచ్చెద నిత్యముఁవదలకెప్పుడు నిష్ఠలుదీర్చినప్పుడుఁ
మచ్చికదీనియందు గనుమా యనుమానములేక వేడ్కతో
నొచ్చములేని రూపమటుయుంచెదఁడంబుగబింబరీతిగాఁ

కం. మాదర్శనంబు సంతత
మాదర్శమునందొనర్చి యంచితభక్తిఁ
మోదంబుననుండుము గురు
పాదార్పిత చిత్తవగుచు పావనచరితా ౧౫౪

వ. అని యిట్లాశీర్వదించి యొక్క ముకురంబు సుకరంబుగా నిజకరంబునుంచి కుసుమఫలసమేతంబుగా నొసంగిన యక్కనకవల్లి సల్లలితోల్లాసవల్లికలునుల్లంబున పల్లవింప యల్లనల్లన కరపల్లవాంజలిసాచి మహాప్రసాదంబని గైకొని ప్రియసహితయై హితభక్తి మెరయ గురునకు పునఃపునః ప్రణామంబులుగావించి సఖీజన సహితయగుచు నిజాంతఃపురంబునకు జనియె నంత; నగసుతరాజశేఖరుండు ప్రయాణోన్ముఖుండై శిష్యజనంబులుగొల్వ భేరీముఖ వాద్యంబులు మ్రోయ పొందుగానందోళి కారోహణంబుగావించె విస్మయంబున చోళమహీవల్లభుండు నిజవాహినీ సహితంబుగావచ్చి నిజాసితఛత్రచామరంబులు వెలయజేసి జయవస్త్రాల నిశానియెత్తించి మహోత్సవంబుగా రాజవీధివెడలి పురోపకంఠ భూమికి నదీయుమత్ప్రవేశంబున కొంతతడవు పనియంపజేసి నమస్కరించి యయ్యతిచంద్రుని చేతననుజ్ఞాతుండై నిజపురంబునకుంజనియె; నంతనమ్మహానుభావుండు సకలభువనాభిరామవిభవుండగుచు కతిపయప్రయాణంబులు చనిచని తత్పురంబుచేరంబోవుచు

—: గురువరేణ్యుండు రాచవీటికేతెంచుట :—

కం. కని యె యతి సాధకోటీ
జనిత ప్రత్యూహహారి సైంధవసంఘాటిన్
ఘనసంపత్పరిపాటిన్
వినయసుధీకోటి రాచవీటిన్ మేటిన్ ౧౫౪

౧ వాటిన్ (గ)

సీ. విబుధరాజశ్రేణి విలసిల్లగా నమ
రావతి సైదోడు రాచవీడు
భీమభటాళిచే పెంపొంది మత్తారి
రాజులగమిసూడు రాచవీడు
మహిమసంపద్రూఢిమధురాలకాది పు
రంబులు విడనాడు రాచవీడు
తపనీయగోపురతతరత్నకాంతిచే
రహివతంసములాడు రాచవీడు

గీ. భళిరె యీపట్టణపుసాటి యిలనుగలదె
దీనిబొగడంగ తరమె యెవ్వారికైన
ననుచు జనులెల్లతత్పురి నెనయజేరె
గురుశిఖామణి విభవైకసరస సరణి ౧౫౬

వ. ఇవ్విధంబున తత్పురంబు సింగారంబుజూచుచు నిజబిరుదావళిసమేతుండై రాజవీధింజనియందొక్క దివ్యమఠంబున నివసించియున్నయంత ౧౫౭

ఉ. అంచితలీల తత్పురమునందు జనౌఘములెల్ల వచ్చిసే
వించగ మిక్కుటంబుగ నవీన కవాట విచిత్ర వేదికా
కాంచనగోపురప్రకట గాఢతరావరణంబు వేగ ని
ర్మించగజేసి మందిరముమేటిగ శిల్పవిలాసవైఖరిన్

కం. భాసుర మంటప మధ్యని
వాసంబున వెలయ వీరభద్రుని జగతిన్
వాసిగను ప్రతిష్ఠించె వి
లాసకళా మహిమమీర లలితప్రౌఢిన్ ౧౫౯

వ. అట్లు జగత్ప్రసిద్ధిగా వీరశైవాగమప్రోక్త ప్రకారంబున ప్రతిష్ఠించి యాశీర్వదించి నిత్యపూజామహోత్సవంబులు ప్రబలు నట్లుగా భక్తజనంబులనియమించి యచటకొన్నిదినంబులుండి పిమ్మట ప్రయాణోన్ముఖుండై గుయలూరుమార్గంబుబట్టి పోవుచు మహారణ్యంబున గుల్మవల్లీకంటకలతాపాషాణ భీషణ మృగంబులకు పట్టగు నొకగట్టున గొట్టగుత్రోవనెక్కి బహు ప్రయాసంబున నడుచుచుండునవసరంబుననాందోళికా వాహకులతి తృష్ణాబాధితులై బడలి పల్లకిని మెల్లనయొంచి డించి యయ్య తీంద్రునితోనిట్లనిరి ౧౬౦

కం. కడుతృష్ణబొడమె మాకిక
బడలితిమి మహానుభావ పానీయములే
పడదవిచటనెటుల మార్గము
గడచెదమనివిన్నవించగా కరుణమెయిన్ ౧౬౧

—: గురువరేణ్యుని పాదాంగుష్ఠముచే గంగోద్భవము :—

కం. ఆయతియప్పుడె చెంతనె
యాయత శిలయందు నిజపదాంగుష్ఠమునన్
బాయక చక్రాకృతిగా
వ్రాయగ తన్మధ్యమందు రభసముతోడన్ ౧౬౨

గీ. భృత్యులెల్లను కనుగొని బేర్కొనంగ
గురుడు చలగంగ గుభగుభ గుభయనంగ
గట్టుగచదరంగ మృగములుకడుగలంగ
తరగలుపొంగ బొడమె పాతాళగంగ ౧౬౩

వ. ఇవ్విధంబుననుద్భవించి పాతాళగంగ నిజరూపం
బున నెదుటనిలిచి స్వామీ నన్నాకర్షించుటకు కారణంబు దెల్ప
వేయనినవిని నీవిచ్చటనేకప్రకారంబుగా ప్రవహించుచుండవల
యుననిననిని మహాప్రసాదంబని యాతని యాజ్ఞాప్రకారంబుగా
విర్మలోదకములప్రవహింపుచు "పాతాళగంగ"యను పేర
ప్రసిద్ధంబై యొప్పెనప్పుడు ౧౬౪

చం. కడువడి భృత్యులెల్ల తమకాంక్షలుదీరగ నీరుద్రావుచుఁ
బడలికలెల్ల దీరగనభంగతరంగతుషారముల్ పయిం
బడగ ముదంబునొందిరట పట్టగు చోటవసించివేడుకఁ
బొడమ యతీంద్రుడంతశివపూజయొనర్చిఁ నిరంతరాయుడై

—: గూళూరిలో కుమార వీరభద్రుని ప్రతిష్ఠించుట :—

కం. ఆరీతినచటనుండి జ
నారాధిత పాదుడైన యగ్గురుడటు గూ
ళూరను పేరందగు పురి
జేరంజని సకలజనులు సేవించంగన్ ౧౬౬

౧ చెదరంగ (బ.గ.పు.)

కం. అట్టియెడ తత్పురంబున
పట్టుగను కుమారవీరభద్రు నిలయముఁ
గట్టి ప్రతిష్ఠించి తగఁ
పట్టణమున గలుగుజనులు ప్రస్తుతిసేయఁ ౧౬౭

మ. స్థిరసంతోషముతోననంతట మహాసింహాసనాసీనుడై
ధరణిఁ వేడుకనాత్మదివ్యమహిమోద్యత్కీర్తుఁలెంచన్ దిశాం
తరముల్ నిండగ వీరశైవమతసిద్ధాంతోదితాచార బం
ధుర మోదాయత బోధనోన్నతకళాధుర్యుండనై యెప్పుడున్

వ. మరియునిట్లనేక మహిమాప్రభావంబులుజూపుచునిట్ల
నేక వత్సరంబులు సకలజనజేగీయమానుండై వెలయుచుండి
యనంతరంబ పూర్వానుసారంబుగానుత్తరోత్తరాభివృద్ధియగు
నట్లుగానారాధ్యకులసంభవుండైన యొక్కడింభకునిఁ దెచ్చి నిజ
శిష్యునిగా భావించి యప్పుడొక శుభవేళయందు

గీ. అతని రమ్మని బిలిచి౧సమ్మతముగాగ
హస్త మస్తక సంయోగమమరజేసి
మించి పట్టాభిషిక్తుగావించి యంత
సకలనిజముద్రలనొసంగె సంభ్రమమున ౧౭౦

కం. అటులాసింహాసనమున
దిటముగనభిషిక్తుజేసి భేరత భేరీ
పటహాదిక శుభవాద్య
స్ఫుట నాదముటెల్లదిశల ఘోషింకొనంగగన్ ౧౭౧

౧ పమ్ముదము (ఖ)

ಪೆನುಗೊಂಡೆ ತಾಲ್ಲೂಕು ಹೊಸಕೆರೆಯಲ್ಲಿರುವ ಶಾಖಾಮಠ

వ. ఇట్లు పట్టాభిషిక్తునింజేసి యతనికి ఇమ్మడి కరిబసవరాజస్వాములని నామధేయంబొసంగి చోళరాజసమర్పితాందోళికాది బిరుదావళులతని [౧]స్వాధీనంబులుగావించి యీ సింహాసనంబు ప్రబలునట్లుగా వర్ధిల్లుమని యాశీర్వదించి వారు శివైక్యంబునొందినయనంతరంబ ౧౬౨

కం. శ్రీస్వస్తి గురుమహా[౨]రూ
ఢిస్వాతంత్ర్యముననిమ్మడి కరిబసవరా
జస్వామియతడటంచును
సుస్వరముల బొగడిరపుడు సుజనులు భక్తిన్ ౧౬౩

వ. ఇట్లమ్మహాత్ముండు ప్రబలుచుండెనని మరియును.

కం. సర్వామ్నాయప్రణుతసు
పర్వ[౩]మకుటరత్నకాంతిభాసితపదశ్రీ
శర్వప్రియంకరావహ
దోర్విక్రమ ధైర్యశీల దుష్టవిఘాలా ౧౬౪

మ.కో. మండలాగ్రవిఖండితాసుర మండలీవిలసద్భుజా
చండభాసుర దర్పదారుణ సారయోగహృదంబుజా
కుండలీశ్వర చారుభూషణ కోవిదేడ్య గుణవ్రజా
పండితావన భవ్యఖేలన పార్వతీరమణాత్మజా ౧౬౫

---

౧ సన్నిధానంబుననుంచి (ఖ.) ౨ శ్రీస్వస్తిమహీమారూ (ఖ.) ౩ మహారత్న (ఖ.పు.)

గద్య. ఇది శ్రీవీరభద్ర కారుణ్యామృత సంవర్ధిత కవితాలతాసముత఼్ల్ల వచోవల్లరీమతల్లజ పుల్లకవిప్రణీతంబైన పండితారాధ్య చరిత్రంబనుమహాప్రబంధంబునందు చంద్రగుండ దేశికేంద్రస్వామి శ్రీ శైలంబుననేకకాలంబు వసియించుటయు, దేవాంగదాసిమయ్యకు దీక్షనొసంగుటయును, కార్తవీర్యార్జు నవంశసంభవపాతకనివారణంబును, వారికి లింగధారణాది శైవ మంత్రోపదేశంబును, తత్కులదేవతావ్యవహారనిర్ణయంబును, దక్షిణదేశసంచారంబును, "గుయలూపు"నామక పురప్రాంత జలాశయావగాహంబును, మహావృషభసంభవంబును, తత్ప్రతిష్ఠ యునుద్యానప్రవేశంబును, నారికేళాది వృక్షకృత సపర్యాస్వీకా రంబును, చోళభూపాలాగమనంబును, తన్మహిమావలోకనంబును, తత్పురప్రవేశంబును, చోళరాజుభార్య విజ్ఞాపనంబును, నిజరూప నిదర్శనదర్పణప్రదానంబును, రాచవీటిపురప్రవేశంబును, వీర భద్రప్రతిష్ఠయు, నచ్చటినుండి గూహారుమార్గంబున పాషాణ మధ్య గంగాప్రత్యక్షంబును, తత్పురావలోకనంబును, కుమార వీరభద్రప్రతిష్ఠయు, ఆరాధ్యకులసంభవడింభకపట్టాభిషేకంబును చంద్రగుండదేశికేంద్రస్వామి శివైక్యంబునొందుటయును, తదనం తరంబ యిమ్మడి కరిబసవరాజస్వామితత్సింహాసనాసీనుండై గురుమహిమప్రకాశోన్ముఖంబును, భక్తసంస్తుతియునను కథలు గలిగిన ద్వితీయాశ్వాసము ౧౭౬

సమాప్తము.

-: ఇమ్మడి కరిబసవరాజదేశికేంద్ర శివాచార్యుల మహిమ :-

కం. శ్రీవిభవయోగ శుభవి
ద్యావహ హృదయాబ్జ సేవకావన విజయా
శ్రీవిలసిత నతరక్షణ
కోవిదజయ వీరభద్ర కుశల సముద్రా ౧

వ. మరియు నవ్విధంబున యిమ్మడి కరిబసవరాజ స్వామి గుయలూరందు సింహాసనాసీనుండై యుండి సకలదేశాటనంబొనర్ప నుద్యోగించి శిష్యపరివార సహితంబుగా వెడలు నవసరంబున ౨

శా. ప్రాతఃకాలమునందు స్నానము శివార్చాకృత్యముల్ దీర్చి వి
ఖ్యాతప్రాభవ లీల చల్లగను భృత్యస్తోమముల్ చెంత సం
జాతామోదమెలర్ప మౌక్తికసితచ్ఛత్రంబు చెల్వొంద సం
ప్రీతిన్ పార్శ్వములందు చామరములర్థింవీవగా వేడుకన్ ౩

వ. ఇట్లు సకలబిరుదాభియోగ ప్రశస్త ౧ప్రభావంబుల లర వెడలియనేకపట్టణంబులన్ జూచుచున్ బోవ మార్గంబున

గీ. ఏపు రంజిల్ల ౨ సరియలకాపురంబు
గోపురంబునుదట్టు తద్గోపురంబు

౧ ప్రశస్తభావంబు (ఖ) ౨ ఏపురంబుల (ఖ. మ)

నూపురంబిది లక్ష్మికి దాపురంబు
కాపురంబులతగు సోమలాపురంబు ౫

చం. జెలగుచునుండు తత్పురము చేరువ దివ్యరసాల సాల వం
జుల వట నారికేళ తరు సుప్రియకామ్రకపిత్థదాడిమో
జ్వలకదళీముఖక్షితిజసంతతి శోభితమావసద్వయః
కుల బహుళారవోన్నత నికుంజమునైన వనంబు మించగన్

కం. ఆయుద్యానము గాంచి జ
లాయత సరసీనికుంజ సౌరభ కుసుమ
శ్రీయుత మిచ్చటస్నానము
సేయగవలెననుచునతడు శిష్యసహితుడై ౬

వ. ఇట్లు తద్వనంబుప్రవేశించి యందొక్క చెంగల్వ కొలనియందు కృతస్నానుండై తత్తీరంబున కూర్చుండి శిష్య గణంబులు వివిధపత్రపుష్పఫలాదికంబులు ౧గోసితెచ్చి తన యొద్దనునుపనత్తపోధనుండు చిత్తంబు రంజిల్ల శివార్చనంబు సేయునెడ౨ దివ్యోదకంబులభిషేకంబు సేయునవసరంబున

కం. ఆయభిషేకోదకముల
నాయతమతిదెచ్చి యప్పుడాతని శిష్యుల్
ధీయుతులు వేగనెచ్చట
పోయెదమని వనములోన బొదలుచునుండన్ ౭

౧ గొనితెచ్చి (ఖ) ౨ దివ్యోదకంబభిషేకం (ఖ)

ಶ್ರೀ ೧೦೮ ಜಗದ್ಗುರು ಕರಿಬಸವ ದೇಶಿಕೇಂದ್ರರು, ನಿಡುಮಾಮಿಡಿ

—: యెండుమామిడిమాను పండుపండుట :—

ఉ. ఏయెడజూచినంతటనె యేపఁడ బుప్పిదనర్చిఁ నిష్ఫలా
శాయత శాఖమై ఖిలఖగాశ్రయమై తగనీరసంబునై
యాయువుదీరి శుష్కమయినట్టి యొకానొక చూతమువ్వనిఁ
బాయకగాంచి దానిదరియంజని మూలమునందు బొందగఁ

వ. ఇట్లాశుష్కరసాలవృక్షంబుచేరి తన్మూలంబున య్యభిషేక జలంబులుబోసిన

కం. ౧గతజీవికినమృతంబును
చతురతబోయగనె మొదలు చాట్పుననపుడా
క్షితిజంబు మెల్లనే రస
యుతమగుచును బొదలె సౌరభోజ్వలమగుచుఁ ౧౧

కం. బోయుటయును తద్వృక్షం
బాయత నవపల్లవాంకురాభివ్యక్తం
బై యొప్పె సురభివేళఁ౨
శ్రీయుతమై మిగుల చేవురించినమాడ్కిఁ ౧౨

కం. పునరభిషేకజలంబులు
మునుపటివలె శిష్యులచట బోసినయంతఁ
మునుకొని సౌరభ సంగతి
ఘనముగ పుష్పించి నిండ కాయలు గాచెఁ ౧౩

౧ తగజీవికి ౨ లీలఁ (ఖ)

మ.మరియుఁ ముడవమూరుశిష్యగణమా మ్రానుఁ విలోకింపుచుఁ
మెరయఁ దామభిషేకతోయముల పేమిఁ మున్నుచందానపెం
పరయఁ బోసినయంతనే రుచిరసమ్యగ్రీతితో పండులఁ
దరుచై యెప్పెను దివ్య సౌరభమిశత్రైఁరంబు ౧చారన్వడిఁ

అచ్యుతరాయులు యుద్యానవనంబున కేతెంచుట—శ్రీవారియనుగ్రహము.

వ ఇట్లయ్యభిషేక పయస్సంబంధ పల్లవిత కుసుమిత ఫలిత రసాలంబునుఁ గాంచి యద్భుతంబొంది శిష్యులందరు గురుని సాన్నిధ్యంబునకు వచ్చి తద్విధంబంతయునతనితో విన్న వించిన విని యతండు తనమనంబుననిది సద్గురుని మహిమంబని సంతసించి శిష్యులఁజూచి యాఫలంబులు తెమ్మన్న వారా వృక్షంబారోహించి ఫలంబులు కోసిదెచ్చి పత్రపుటికెలయందుం చినఁగాంచి యతండు శివార్పణంబుగావించి నిజభృత్యజనంబు లకు తద్వనపాలురకును తత్ఫలంబులు భుజియింపుడని యను గ్రహించి యొసంగినవారలు భుజియించియాశ్చర్యసంతుష్ట హృదయులగుచునవ్వనపాలకులు విస్మితులై తద్దేశాధీశ్వరుండై న యచ్యుత నరపాలుని నగరంబునకు బోయి యతనిం జేరి యా వృత్తాంతంబంతయు విన్నవించిన విని యారాజు పరమాద్భు తంబునొంది యమ్మహాత్మునిఁ జూడఁదలంచి గజరథాశ్వభటని కాయంబులు గొలిచినడువ యాందోళికారోహణంబుగావించి వచ్చి తదుద్యానంబుఁజొచ్చి వనపాలకనిదర్శిత చూతవృక్షంబుపొం

౧ దేరఁవడిఁ (ఖ. ఘ)

గాంచి యందున్న తపోధనునిఁజేరి నమస్కరించి తదనుమతిఁచే నొక్క చోటఁగూర్చుండియున్నసమయంబున తదీయాశయం బెరంగి యగ్గురుచంద్రుండా శిష్యులంజూచి సంజ్ఞయొనర్చిన

కం. గ్రక్కునవారలు జేకొని
మక్కువగానిడివియైన మామిడిపండ్లన్
తక్కకనుదెచ్చి యాదొర
చక్కటినుంచగను గాంచి సంభ్రమలీలన్ ౧౬

కం. ఘుమ్మని సౌరభ్యంబులు
గ్రమ్మఁగ మహనీయకాంతి కలిత మధుర సా
రమ్ములగు తత్ఫలంబుల
సమ్మతిగొని భక్షణంబు సలిపినయంతన్ ౧౭

వ. సంతోషపూర్ణ మానసుండై యమ్మహీపతి నిజ సైన్యంబులకెల్ల తత్ఫలంబులఁ బంచనియమించిన వారలాఫలం బులఁగైకొని భక్షింప మరియు కోరినవారికినెల్ల నొసంగ ఫలంబులావృక్షంబునసక్షయంబులై యుండుటంగని యాశ్చర్యమం బునొంది యానృపాలుండమ్మహాత్మునిసాన్నిధ్యంబునకువచ్చి సాష్టాంగదండప్రణామంబులాచరించి యిట్లనియె ౧౮

కం. నీమహిమంబులు దెలియగ
నేమెంతటివారమయ్య నిద్ధరణిలో సు
స్థేమ శుభ సద్గుణాకర
వేమరుననను కరుణ జూడవే యతిచంద్రా ౧౯

—: నిడిమామిడి మఠనిర్మాణము :—

వ. అని యనేకవిధంబులఁ గొనియాడి తత్సమీపంబున నొక్కపురంబుగట్టించి దానికి "నిడిమామిడి"యను పేరుబెట్టి యమ్మహాస్వామికి "నిడిమామిడిస్వామి" యని పేరుబెట్టి పొగడించి మహోత్సవంబుగనతనిఁ బిలుచుకొని చతురంగబల సమేతుండై యప్పురంబు ప్రవేశించి ౨౦

కం. నిడిమామిడిమొదలగు పెం
పడరిన గ్రామంబులైదు నతనికి వేడ్కన్
తొడరి సమర్పణజేసెను
పుడమిప్రసిద్ధిగను జనులు మోదమునొందన్ ౨౧

కం. మించగ మఠమొక్కటి ని
ర్మించి మహత్వప్రసిద్ధి మెరయగనటన
ధ్యంచితముగ దుర్గప్రతి
ష్ఠించి మహితమంటపమున చెలువలరంగన్ ౨౨

కం. ఆవీరభద్రునటువలె
వేవేగప్రతిష్ఠజేసి వెలయగనటులన్
ఠీవిగను గురుని దోడ్కొని
యావలపెనుగొండ పట్టణాభిముఖుండై ౨౩

వ. ఇవ్విధంబుననచ్యుతభూనాథుండు పెనుగొండపురంబు జేరియందు (ఘనగిరి మఠంబుగట్టించి యందుకు కనక పురాయ సింహాసనంబని పేరుబెట్టి తదారోహణంబు గావించి)౧

౧. "ఝ" ప్రతి

నమ్మహాత్మునకు ననేకదివసంబులు సకలోపచారంబులు నడచు
నట్లుగా సకలశిష్యగణంబులుగొల్వ శిష్యత్వంబునెరపి మరియు
నందుండియగ్గురుశిఖామణిని౽దోడ్కొని విజయనగరంబునకుం౧
బోవుమార్గ౽ంబున మహారణ్యంబునందునడచునెడ ౨౪

కం. బకలికల భృత్యులప్పుడుఁ
దొడరిన క్షుదచేత మిగులదొట్రిలుచువెస౽
కడుడస్సి కృస్సి యండ౽
బడిఝుడియుచు గురుని జూచి బల్కిరివేగ౽ ౨౫

శా. స్వామీదగ్గరవూరులేదికను క్షుద్బాధ౽ కడు౽ డస్సియు
న్నామేరీతిగ బోవవచ్చు నడువ౽ మాచేతగాదింక నె
ట్లోమాయాకలి దీరునంతతడవాటు౽ బుట్టుమమ్మెంతయు౽
క్షేమంబొప్పగ మీకటాక్షమున రక్షింప౽దగు౽ ధీనిధీ ౨౬

కం. అనియిట్లు మనవిజేసిన
వినియగ్గురుడపుడువారి వేగమె కరుణ౽
గని పల్లకి తగ్గించుడి
యన వారలునట్లుసేయనతి వేగమున౽ ౨౭

—: ముష్టిపండ్లకు మాధుర్యంబు గలిగించుట :—

ఉ. అచ్చట ముష్టిచెట్టు తరుచైవెలయంగని డాయబోయిదా
గ్రచ్చర దానినొక్కపదకంజముసోకఁగ జేసి భృత్యుల౽

---

౧. పెనుగొండ పురంబు జేరియందు నమ్మహాత్ముండు బోవు మార్గ౽ంబు
వందు (ఖ)

మచ్చికెబిల్చి తత్ఫలసమాజములన్ ౧భుజియింపుడన్న వే
వచ్చి గురుప్రసాదమని వారవిగైకొని తిన్నయంతటన్

ఉ. మామిడిపండ్లకన్ననతి మాధురిచేరసనైక సౌరభ
శ్రీమహితంబులైదనరి జిహ్వలకున్ రుచిబుట్టజేయుచున్
వేమరునాశగొల్పుచును విస్మయమొందుచునంత సేనలున్
భూమివరుండు భృత్యులును పొల్పుతగన్ భుజియించిరందరున్

గీ. చేదునమృతంబురీతి భక్షించినట్టి
ఘనుడు యీస్వామిగాబోలు గాకయున్న
యిమ్మహాత్ముని దివ్య పాదమ్ముసోక
ముష్టిపండ్లకు చేదెందు బోయెనక్కొ ౩౦

వ. అనియిట్లు తన్మహామహిమంబులు పొగడుచు నాఫలంబులుయథేచ్ఛంబుగాభక్షించి సంతోషించిన యాభూకాంతుండప్పుడాసద్గురినిందొడ్కొనిమాగణంబునన్ జనిచని

కం. నిరుపమమహిమల తగియి
ద్ధర దక్షిణకాశియనగ తగినట్టి శుభో
త్కరమైన హేమకూట
స్థిరతర సత్పుణ్యభూమి చేరన్ జనుచున్ ౩౧

—: పంపాక్షేత్రవర్ణనము :—

సీ. శ్రీరామచంద్ర సుగ్రీవులకనిలజుం
డలరించగ సఖ్యమైన చోటు

౧ భుజయింపుచున్న (అ)

భూమిప్రసిద్ధిగా హేమకూటాదిమ
హాద్రులకెలమి పట్టైనచోట
రమణీయతుంగభద్రానదీ రత్నంబు
మించిచంతను ప్రవహించుచోట
బుఘనాథుసూను దుందుభులకు మిక్కిలి
నడరియక్కడ కయ్యమైనచోట
గీ. అమరికను వాలి భండారమలరుచోట
ఘనత పంపాసరోవరంబొనరు చోట
నఖిలరక్షకుడగు విరూపాక్షనాథు
డున్నత శ్రీలచే నెలకొన్నచోట ౩౩

వ. అట్టి మహాపుణ్యస్థలంబునకుఁ బోయియందు నత్యున్నత ప్రాకారగోపుర మంటపాభిరామంబైన తదాలయంబు ప్రవేశించి విరూపాక్షేశ్వరుఁ బొడగాంచి తత్కాలోచిత సన్మానంబునకు సంతసింపుచునందు శివపూజాది కృత్యంబులు గావించి నతనికినవ్విరూపాక్షుండు కొన్ని రహస్యంబులు దెల్పి సవినయంబుగా బంచిననతనిచే వీడ్కొనియందుండియానెగొందియను పట్టణంబుప్రవేశించియందు ౩౪

—: ఆనెగొందినగర వర్ణనము :—

సీ. కమనీయహార సంఘటిత గాంగేయ
సౌధములతో దంతియూథములతోడ

వితతగాయకలోక వీణాది నవ్యగా
నములతో మణితోరణములతోడ
సంతతపాండిత్య సరస విద్యాప్ర
సంగములతో పటుతరంగములతోడ
మహిత సంపత్కళా విహిత ధన్యాత్మ
యోగములతో దివ్య భోగములతోడ

గీ. సాలఖేయ౧ మహాద్వార సరణితోడ
నలరి సమానవైభవోజ్వలమునగుచు
నందమైనట్టి శ్రీయానెగొంది పురము
నందు వేడ్కలు చూచుచు పొందికలర 35

కం. అక్కడ కొన్ని దినంబులు
మక్కువతో రాయలెపుడు మదిపెంపొందన్
తక్కగ భక్తి నచణగ
నెక్కువ సంప్రీతినుండి హితమిరవొందన్ 36

కం. భిక్షుశిఖామణియటనుం
డక్షిణ కళావిశేష మలరగ భృత్యా
ధ్యక్షులు గొలువగను విరూ
పాక్షస్థలమునకు మరలియతిమోదమునన్ 37

వ. అనియిట్లమ్మహాపుణ్యస్థలంబునకు వచ్చియుండు

౧ సౌరభేయ (?)

—: ఉద్దాన వీరభద్రప్రతిష్ఠ :—

సీ. దివ్యవిచిత్ర ప్రదీప్తంబునై ధాత్రి
పెంపుగా మఠము నిర్మించివేడ్క
విఖ్యాతినుద్దాన వీరభద్రునియందు
స్థిరలీలతో ప్రతిష్ఠింపజేసి
పెంపెక్కురీతిగా బిల్వవనంబులు
సొంపుమీరగను గావింపజేసి
భక్తులకెల్లను పంచాక్షరీ మహా
మంత్రోపదేశ మేమరక జేసి

గీ. వీరశైవ సదాచార విధములచట
జనులకెల్లను బోధించి సాధుమతిని
ధీరత చెలంగ మరికొన్ని దినములందు
రాజవర పూజితాంఘ్రి సరోజుడగుచు

— శ్రీవారు మహానందికేతెంచుట :—

వ. ఇవ్విధంబుగా నిజప్రభావంబులు వెలయ నగ్గురుండుండు నవసరంబున తదీయ తపఃప్రభావంబులకు సంతసిల్లి యారాజు మరకతాందోళికాదిరాజచిహ్నాలొసంగి నమస్కరించి సెలవుగైకొని నిజపురంబునకుంజని యెనంత నగ్గురుండు నచ్చట నుండి మహానందిపర్వతంబు జేరంబోయిన నందీశ్వరుండతనికి నెదురుగావచ్చి తోడ్కొని జని నిజమందిరంబున శివార్చనాది

కృత్యంబులొనర్పంజేసిననతండు పరితుష్టుండై యుండు నవసరంబున

గీ. పూర్వముననొక్క కారణమునను వైశ్య
జనములకు మౌనిశాపంబు సంభవిలగ
భయమునొందుచు వారలా భవ్యచరితు
సన్నుతులొనర్చి కడువేడుకొన్న నతడు ౩౯

వ. మీరలనేకజన్మంబులెత్తినంగాని శాపనివారణంబు గానేరదు, కలియుగంబున మహానందిప్రాంతంబున మీరు జనియించెదరట్టియెడనచటికినొక్క మహాపురుషుండు వచ్చునతనివలన మీశాపమోక్షంబగునవి జెప్పినవిని వారు మహాత్మా మేమమ్మహాపురుషునేవిధంబునం దెలియుదుమని విన్నవించిన నతండిట్లనియె. మీరలొక శుష్కదారుస్తంభంబు సంపాదించి యెవ్వరేనియు మీ స్థలంబునకువచ్చిన వారిచెంగటనదినిలిపి నమస్కరింపవలయునిట్లుకొన్ని దినంబులొనర్పదద్దారులెన్నడుపల్లవించునట్టియెడనమ్మహాపురుషునివలన మీశాపమోక్షంబగునని చెప్పినాగురుతు మనంబులనిడికొని యమ్మహాముని ప్రభావంబున తత్ప్రదేశంబున జనియించి యతండు సెలవొసంగిన యట్లసేయుచు పూర్వజన్మ సంస్కారంబునంజేసి శాపావసానసమయనిరీక్షణంబు సేయునవసరంబున ౪౦

—: శుష్కదారువు చిగురించుట —వైశ్యులకు లింగధారణము :—

గీ. అమ్మహాత్ముడటకు సమ్మతిరాగాంచి
సంభ్రమించిన వైశ్యజనములెల్ల
బిల్వదారువచట నిల్పగానటనుంచి
మ్రొక్కులిడుచు నతని మ్రోల నిలువ ౪౧

గీ. యతివరుండు చెంతనవలోకనము సేయ
బిల్వదారువపుడు చెల్వమలర
యతని మహిమవలననది పల్లవించగా
జూచి వైశ్యులెల్ల చోద్యమొంది ౪౨

కం. మునిపల్కు నిదర్శనమిది
యని మోదముతోన వారలాయతిచంద్రు
గని వందనములు సేయుచు
మనవులు గావించిరంత మానితమతులై ౪౩

వ. మహాత్మా, మేము బహుకాలంబుననుండి శాపగ్రస్తులమైనవారలముగావున మీకటాక్షంబువలన శాపమోక్షంబు గావలయు మమ్ము కృతార్థులసేయుమని ప్రార్థించిననతండు వారలదయార్ద్రదృష్టిచే గారవించి యొక పుణ్యదివసంబున

కం. వారలకు లింగధారణ
మారూఢిగసేయ శిష్యులై యందరు త
ద్గౌరవ చరిత్రమెంచుచు
ధారుణిలో ప్రబలిరపుడు ధర్మవిహితులై ౪౪

వ. తదనంతరంబుయమ్మహానుభావుండచ్చటనుండివెడలి ౧ఖురళియనెడి మహాపురంనకు వచ్చియచ్చట ౪౬

—: ఖురళిగ్రామప్రవేశము—మూగివానికి వాగ్విలాసంబనుగ్రహించుట : —

కం. మును దూర్వాసుల శాపం
బున పాతకమెన్ని జన్మములకు విడువకు
న్నను పాకనాటి కాపులు
కనుగొని కాలంబునందు కనుగొనుచుండఁ ౪౭

వ. మున్ను వారలు శాపంబువచ్చునవసరంబున శాప మోక్షంబగుటకు నెంతకాలంబవధియని యడిగిన నమ్మునీం ద్రుండు వారలఁజూచి మీరు పూర్వకృతకర్మయోగఫలం బున ఖురళియనెడిపురవరంబున జనియించెదరచ్చటికినొక్క సంన్యాసివచ్చునతండు మూకునకు సకల శాస్త్రప్రసంగ సంభాష ణంబు బుట్టునట్లుగా కటాక్షించునదిగురుతుదెలిసి మీరలామహా త్మునింబ్రార్థించిన నతనివలన శాపమోక్షంబగుననియాజ్ఞాపిం చిన విని వారలావిధంబున జనియించి మునీంద్రుడు జెప్పినప్రకా రంబొనర్చుచుండునవసరంబున నచ్చటికి మహానుభావుండై న యిమ్మడి కరిబసవరాజస్వామి దయచేసి యందొక్క వీరభద్ర దేవాలయంబున విడిసి ౨యచ్చట శివపూజాదికంబులఁదీర్చి సకల శిష్యపరివారంబులు గొల్వ సుఖాసీనుండై యుండునవస రంబున. ౪౮

౧ కురళి (బ) ౨ వసియించి (బ)

గీ. మునుపు తమవారిలోనొక మూగివాడు
బుట్టియుండగ వానితో పొసగగూడి
యతులువచ్చిసేవించు కతనజేసి
నయముతోడుత నప్పోకనాటిరెడ్లు ౪౯

వ. ఇట్లు తత్పురంబున ప్రముఖులైన పోకనాటిరెడ్లు సబంధుపరివారంబుగానప్పుడా యతిచంద్రుని సేవింపవచ్చి నమస్కారంబులుజేసి బద్ధాంజలులై నిలువంబడి తమవెంబడిన మూగివాడును నమస్కరించి ౧ యున్నంత ౫౦

ఉ. ఆ యతిచంద్ర దివ్య చరణాంబుజ దర్శనమాత్రనే ప్రమో
దాయత వాగ్విలాసమున నద్భుతరీతి వినంగదేవ గం
గాయత వీచికానిభములై చెలువొందెను మూగివానికిన్
బాయక పూర్వపుణ్య పరిపాకము జేకురె తక్షణంబునన్

వ. ఇట్లమ్మూగయసంత నిరంతర గంభీర వాగ్విజృంభణారంభణంబుగల నమ్మహనీయ తపోధనుని యిట్లని స్తుతియించె

మ. అతులజ్ఞాన తపఃక్షమాకలిత నిత్యానంద సందాయకా
యత భోగాతిశయప్రభావహృదయవ్యాలీఢ చిద్రూప సం
తత మేధాజితకాండజాతభవభక్తవ్రాత సంరక్షణో
ద్యత కారుణ్య కటాక్ష నిత్యశివపూజాధీనచిత్తాంబుజా ౫౨

౧. నమస్కారంబొనర్చి (బ)

కం. నీకరుణా మహిమంబున
మూకత్వముబొయె ధన్య మూర్ధన్యనతా
నోకహవసంత గుణర
త్నాకర నీవలన నేకృతార్థుఁడనైతిఁ ౫౩

వ. ఇట్లు బహువిధంబుల గురుని స్తుతియించి యమ్మహాత్ముని సందర్శన మాత్రంబున సకలశాస్త్రప్రసంగంబులచే చెన్నొంది యుండుటంజేసి యాశ్చర్యహృదయుండై ఇతని వలన తమశాపమోక్షంబగునని నిదర్శన పూర్వకంబుగా నెరింగి 'యతనికి పునఃపునః ప్రణామంబులాచరించి స్వామీ మమ్ము కృతార్థులఁ జేయవేయని ప్రార్థించిన నతండు వారి పూర్వ వృత్తాంతంబంతయు దివ్యజ్ఞానంబున నెరింగినవాడై' యిట్లనియె ౫౫

—: పోకనాటిరెడ్లకు లింగధారణంబు గావించుట :—

శా. శూద్రత్వంబుననున్న మీదురిత మెచ్చోబోవు సద్భక్తిచే
భద్రత్వంబున లింగధారణ మొనర్పన్ నిత్యశైవార్చనా
ముద్రాముద్రితులైనగాని జనదాబోధత్వముం గాంచి ని
ర్నిద్రజ్ఞాననిరూఢి జెందుదని పూన్కిన్ బల్కె మోదంబునన్

సీ. పరిశుద్ధులగురీతి భావించి లింగధా
రణములు గావించి ప్రచురలీల

"క" ప్రతి

నిర్మలజ్ఞానంబునెగడు పంచాక్షరీ
మంత్రోపదేశంబు మదినొనర్చి
సారెకు తీర్థప్రసాదైక నియమంబు
లన్నియు తేటగా ననువుపరచి
వాణిజ్యకృత్య జీవనముగా వారికి
నిశ్చలవృత్తితో నేరుపరచి

గీ. యచట కురళిమహాగ్రామ మందు మఠము
పరగగావించి యటవీరభద్రునిల్పి
వారికులదైవమునుగాగ వరుసతోన
ఘనతచెలువొంద సద్భక్తి గలుగజేసి ౫౭

వ. ఇట్లు వారికులవృత్తి దేవతాభక్తి వివరంబులన్ని యుఁ దేటపరచి, యీగురు సింహాసనంబునకు శిష్యులై "కురళీ శివభక్తు"లనుపేరం బ్రసిద్ధులై సుఖంబుననుండుపొండని యాన తిచ్చియంతనగ్గురుండు నచ్చోటకదలి మార్గంబున బోవు నవ సరంబున స్వర్ణముఖీయను మహానదీతీరంబునందు ౫౮

—: స్వర్ణముఖీతీరమందు విడియుట :—

గీ. అపుడు సూర్యాస్తమయమునందు మిగుల
ప్రచుర కల్హార కుంకుమ పాటలీప్ర
వాళ కిసలయ పద్మరాగాళిదెగడి
డంబు మీరంగ సాంధ్యరాగంబు మించె ౫౯

మ. జలజంబుల్ ముకుళింప కైరవములెంచ౯ మించిమోదింపను
త్కలితధ్వాంతములంకురింపనుడుచక్రంబెంతయు౯ పుష్కర
స్థలి చెన్నొందుచునావరింప ఖగబృందంబాత్మనీడాప్తికై
కలితారావమునింపు సొంపెసగె తత్కాలంబు సంసీలమై ౬౦

కం. ఆరీతి ప్రొద్దుగ్రుంకగ
వారక నయ్యతివరుండు స్వర్ణముఖీ వి
స్తారతటనికట కింశుక
భూరివనమునందునొక్క భూజముక్రింద౯ ౬౧

గీ. నిలచి శిష్యగణంబుల బిలచియపుడు
ప్రొద్దుచీకటి యయ్యెను బోవదగదు
నుందు మీరేయినిచ్చట నుచితరీతి
ననిన శిష్యులు నిలచిరవ్వనమునందు ౬౨

సీ. రంగద్విలోల తరంగ సంగత మహా
ఘుమఘుమారవము దిక్కులనునింద
బకసితచ్ఛదకదంబక పక్షవిక్షేప
పటపటారవములు పరిఢవిల్ల
వికచకైరవచయ ప్రకటవిలాసముల్
గమగమ తావులుగ్రమ్మజేయ
సంచరద్రోలంబ సముదయంబులుచాల
వదలక ఝుమ్మని రొదలు నెరప

గీ. హిత ౧ నిజశీకరాప్తి సంజాతకుంజ
పుంజనవమంజరీ మధుపూర్త మిళిత
సుమరజచ్ఛన్న తటమునే' సొంపునింపు
స్వర్ణముఖిగాంచి యతిమౌళి సంభ్రమించి ౬౩

కం. ఆనది విమలాంబువులన్
స్నానముగావించి ధౌతకాషాయరుచి
శ్రీనెరయు దివ్యవస్త్రము
మేనన్ధరియించి భూతి మెరయచలగుచున్ ౬౪

కం, యనయగమోదుగచేరువ
ననువుదనరకంబళాసనాసీనుండై
ఘననిష్ఠా పరతంత్రత
మునుకొని శివమంత్రపఠన మోదాన్వితుడై ౬౫

చం, పొలుపుదలిర్పగాను శివపూజనమున్ తగనాచరించి ని
శ్చలిత శివార్పణంబు కడుసంభ్రమమందుచుచేసి శిష్యులన్
తెలివిగ సాంధ్యకృత్యములు దీర్చి రయంబునభోజనాదికం
బులునొనరించి యందరటు పొందుగ నిద్దురబోవుచుండగన్

వ, ఇవ్విధంబున నందరు నిద్రాసక్తులై యుండునెడ నర్ధరాత్రంబున నగ్గురుండు శివధ్యానానంద పరవశుండై యుండు నవరంబున ౬౭

౧. సిత (ఖ) ౨ తటములై (ఖ)

—: శివాజ్ఞచే నంది భృంగీశ్వరులేతెంచుట :—

శా. కైలాసాచలమందునుండు కడువేగన్ నంది భృంగీశులా
వేళన్ శ్రీపరమేశ్వరుండనుపనుద్వేలంబుగా మోదసం
సీలంబేర్పడ భూమికిందిగిన తక్షేమంకరోదార మో
దాలీలాత్ముని సంయమీంద్రుగనిచంతన్ జేరివేమ్రొక్కుచున్

చం. స్తుతులొనరించి యిట్లనిరి సువ్రత మామనవిన్ననిదగున్
హితముగ మీకుదెల్పగ మహేశుడు దెల్పగవచ్చినాము సం
గతివినగా తగున్ కలియుగంబున మీమహిమంబులన్ ౧సమ
ర్థితములు నేయగాను విపరీతములై గనుపించుగావునన్

కం, మీమహిమలు విబుధులకై
నా మిగులగదెలియవశమె నతజన శరణా
వేమరునటుగావున కలి
భూమిన్ పామరలుదెలియ బోదురెయింకన్ ౭౦

కం, కలియుగము ప్రబలమౌనిక
చెలువుగనంతర్గతంబు నేయుము మహిమం
బులనింక తెలియనీకం
వెలయంగావలయు సర్వవేదివియగుటన్ ౭౧

వ. అనియిట్లు సవినయంబుగా తేటపరచిన విని యనా
గత వర్తమానవేదిగావున యమ్మహానుభావుండట్లకానిమ్మని
సమ్మతించి యూరకున్నంత నంది భృంగులతనికి నమస్కరించి
వీడ్కొని కైలాసంబునకుర్జనిరంత వేకువ సమయంబున ౭౨

౧ మహిమంబులెల్ల వర్ణితములు (ఖ)

కం. కలకలమని పక్షిగణం
బులుమ్రోశెను తూర్పుదిక్కు భూరిగరిమచే
తెలిచాయదనరె నయ్యెడ
మెలమెల తచ్ఛిష్యగణము మెలుకువగనగన్ ౭౩

ఉ. వెంటనె సూర్యబింబము నవీనతరారుణ౧ కాంతిపుంజముల్
గెంటకనాత్మభానుచయ కృత్తతమంబయి చక్రముల్ వడిన్
జంటెడబాయకన్ మెలఁగ సారసముల్ వికసింపతూరుపున్
గుంటిపయిన్ చలంగ మునికోటిసమాదృత కాల్యకృత్యమై

వ. ఇట్లు సూర్యోదయంబగుటయు నగ్గురుండు కాల్య కృత్యంబులు దీర్చియందుండి శిష్యపరివార సహితంబుగా వెడలి పూర్వనిజపీఠస్థలంబునకువచ్చి యానిడిమామిడియను గ్రామంబున మఠంబునందు నిలిచి నిత్యంబత్యంతభక్తిచే గురుపూజ యొనర్చుచు తదేకధ్యాన పరతంత్రుఁడై సింహాసనాసీనుండై శిష్యులకు ననేక వేదశాస్త్రి తత్త్వోపనిషదర్థంబులు సేయుచు ననేకకాలంబుండియనంతరంబ ౭౪

—: నిడుమామిడియందు కరిబసవస్వామికి పట్టాభిషేకము గావించుట. :—

కం. ఆరాధ్య జనంబులలో
నారూఢిగ బ్రహ్మచారియగునొకబాలున్
కూరిమిగ తెచ్చియతనిన్
గారవముగ గాంచియొక్క ఘనలగ్నమునన్ ౭౫

౧ నవీనతరారుణ (క) ౨ సమావృత (ఖ)

గీ, హస్తమస్తక సంయోగ మమరజేసి
వరుస పట్టాభిషేక పూర్వకముగాగ
భవ్య వాగ్రూఫితగ కరిబసవదేశికేంద్ర
రాజ మహాస్వామి యితడెయనుచు ౭౭

కం. అనిపేరుబెట్టి మోదము
పెనుగొననాందోళికాది బిరుదావళి పెం
పెనయగనొసంగి సింహా
సనమునకధ్యక్షుజేసి సద్గురుడంతన్ ౭౮

వ, ఇట్లమ్మహానుభావుండైన యిమ్మడి కరిబసవరాజ స్వామి నిజసింహాసనంబు ప్రబలునట్లుగా ముందర సకలజనులు ధన్యులగుటకు పూర్ణగురుకటాక్ష వీక్షణానుగ్రహంబున వీర శైవ మతోద్ధారణంబొనర్చుటకై కరిబసవరాజదేశికేంద్ర రాజ స్వామిని యాజ్ఞాపించి యాస్థలంబున లింగైక్యంబునొందె. తద నంతరంబ కరిబసవరాజదేశికేంద్రస్వామి గురూపదిష్టమార్గంబు దప్పక శిష్యులైనవారికి తత్త్వోపదేశంబులు సేయుచు నిజప్రభా వంబు ప్రశస్తంబగునట్లుగా ప్రబలంబునొందు చుండియంత

శ్రీ కరిబసవరాజదేశికేంద్ర శివాచార్యుల మ హి మ

గీ. మరియు నవ్విధమతుల సంపత్ప్రిరూఢి
బరగచెలువొందుచును కరిబసవదేశి
కేంద్రరాజ మహాస్వామి సాంద్రమహిమ
లెలమి బొగడంగనెవ్వరి కలవియగును ౮౦

కం. అనువుగ నిడిమామిడిపుర
మునవటువలె ప్రతిభవెలయ మోదముతోనా
దనరుచును నఖిలలోకం
బనుదినమును బొగడుచుండ నచ్చటనుండె౯ ౮౧

ఉ. అక్కడనుండి శిష్యనిచయంబులుగొల్వనిజప్రతతిపెం
పెక్క సమస్తదేశములకెక్కుడు ద్రావిడదేశమంచుదా
గ్రక్కునబోయి తద్విభవ గాథవిచిత్రములెల్లచూచుచు౯
తక్కక పుణ్యభూములనుదాత్తమతి౯ తిలకించిబోవుచు౯

—: కాంచీనగరంబునకేతెంచుట :—

శా. కాంచె౯ కాంచనసౌధభాగ విహరత్కాంతా కరాంభోజనీ
తాంచన్నిర్ఝరశాలి దివ్యకుసుమౌఘాలోల భృంగావళీ
సంచారాభ్రమృషాభ్రదర్శనసలాస్యవ్యాళభృంగ్మండలి౯
కాంచీపట్టణరత్నము౯ సకలభాగ్యశ్రీకళా ప్రత్నము౯ ౮౩

౧ నిర్ఝరశాఖి (క) ౨. మృగాభ్రదర్శన ౩ సవాస్యవ్యాళ. (ఖ)

సీ. అలకాపురీవరంబైన మహోన్నతి
కాంచికాపురముతోగనునెసాటి
మిథిలాపురంబైన మిక్కిలిచెలువొంద
కాంచికాపురముతోగనునెసాటి
నిషధయైననుచాల నిత్యవైభవముల
కాంచికాపురముతోగనునెసాటి
అమరావతీపురంబైన చెన్నలరంగ
కాంచికాపురముతో గనునెసాటి

గీ. యచటి మహిమంబులచటి తీర్థాతిశయము
లచటి దేవాలయస్తోమ మచటివీధు
లచటి భోగంబులచటి భాగ్యాతిశయము
లెందుగలవప్పురీ మణియందెగాని ౭౪

సీ. వేదశాస్త్రపురాణ వితతాఢ్యమనరూఢి
విప్రాగ్రహారముల్ వెలయునచట
చతురంగబలసముద్ధత విహారోదగ్ర
ఘనరాజవీధులు దనరునచట
రత్న సువర్ణాంబరాదివిక్రయకార్య
పణ్యవీధులుచాల బరగునచట
నిరవద్య బహుధాన్య విధికృత్కృషిసమ
ర్థాశ్రితసంభవ వీథులలరునచట

గీ. కలితసౌందర్య సుమలానికా వితాన
చటుల విభ్రమ నేత్రాంతజాలమగ్న
హృదయరాజీవమన బహిష్ఠరుచుల ౧
నచటిలీలలు వర్ణింప నలవియగునె ౭౫

వ. ఇవ్విధంబున నిఖిలలోక ప్రశస్త పట్టణస్తోమంబుల ప్రసిద్ధిగాంచిన కాంచీపురంబు ప్రవేశించియప్పుడు ౭౬

గీ. సర్వదేశాగతానేక జననితాంత
పూర్వకృత పాపహరణైక భువనరాశి
పార్వతీశంభు జలకేళి భాగ్యసరణి
సర్వతీర్థంబు పొడగాంచి సంభ్రమించి ౭౭

ఉ. ముజ్జగముల్ నుతింప తగి ముక్తివిధాయకమై నిమజ్జదా
పజ్జలదానిలంబగుచు ప్రాజ్ఞులచే పొగడొందు తీర్థమం
దబ్జపశీలుడైన గురుడప్పుడు శిష్యులుగూడ వేడుకన్
మజ్జనమాచరించి నిజమానసమెంతయు సంతసిల్లగన్ ౭౮

వ. ఇట్లమ్మహాగురుండు సర్వతీర్థంబున స్నానం బొనరించి తత్కాల్యకృత్యంబులు నిర్వర్తించి పృథివీలింగ రూపప్రసిద్ధంబైన ఏకాంబ్రనాథుని గనుంగొన నుద్యోగించి ౭౯

గీ. నవసుధాలేపనముమీర ధవళభూతి
యలర నౌన్నత్యమాకసమావరింప
శివవిరాడ్రూపమిదియన చెలువుమిగిలి
బరగునేకాంబ్రనాథు గోపురముగాంచి ౮౦

---

౧. బహిష్ఠమచట

వ. ఇట్లు గోపురద్వారంబుజొచ్చి బహుతర విచిత్ర ప్రశస్త స్తంభ సముత్తుంగజృంభిత మంటపంబులు సమున్నతావరణంబులుఁ జూచుచు చనిచని తత్ప్రాకార గోపుర ప్రదేశైక స్థలంబున తామ్రపల్లవ కుసుమ ఫలక్రమంబైన యామ్రవృక్షంబునుఁ దర్శించి తదీయప్రభావంబులకు సంతసంబొందుచు నడచి మహేశ్వరుని గర్భగృహంబుజొచ్చి మరియును ౯౧

శా. ఆలీలఁబొడగాంచినంతటనె యేకామ్రేశుడూర్జత్కళా
శీలుండైన మహాత్మగాంచి కుశలశ్రీమించ సన్మానము
ద్వేలప్రౌఢిమతోన చేయగ మహోత్కృష్టప్రభావాత్ముడై
మేలంచుఁ సురులెంచగానతడుకూర్మిఁగౌరవంబొందుచుఁ

వ. మరియునచ్చటి శివపూజాది కృత్యంబులు దీర్చి యా యేకామ్రేశ్వరునివలన సత్కారంబులొంది యందుండి కామాక్షీమందిరంబునకు వచ్చి యమ్మహాదేవిని దర్శనంబొనర్చి యచ్చోటుబాసి యవ్వల వరదరాజదేవాలయంబు ప్రవేశించి తదీయాభ్యంతర ద్వారంబున నిలచియతని దర్శనంబుగోరు నవసరంబున

కం. వెంబడి ద్వారమున కవా
టంబులు తనుదానెవీడుటయుగాంచి ప్రమో
దంబునను వరదరాజు ర
యంబున నెదురుగను వచ్చి యధికప్రీతిఁ ౯౪

వ. ఇట్లమ్మహాత్ముని తేజోమయుండైన సదాశివమూర్తిగానెరింగి సవినయంబుగానిట్లని స్తుతియించె. ౯౫

వరదరాజస్వామి గురువర్యుని స్తుతియించి ఆభరణంబులు సమర్పించుట

సీ. యెలమి కిరీటంబు లెన్నియునేల సుధాంశు
కలిత కపర్దమొక్కటియెచాలు
చక్రాదికములెన్ని సాధనంబులవేల ౧
చటులోగ్రశూలమొక్కటియె చాలు
డంబుగా రత్నహారంబు లెన్నియునేల
ఘనశేషహార మొక్కటియెచాలు
రమణీయ కనకాంబరంబులెన్నియునేల
కరిచర్మ వసన మొక్కటియెచాలు

గీ. కనుగొనగవింత ౨ నీయలంకార మహిమ
బొగడనెవ్వరి తరమయ్య భువనవంద్య
చిదచిదానందమయమూర్తి శిష్టకీర్తి
నిత్యవైభవ సోత్కంఠ నీలకంఠ ౯౬

వ. అని బహుప్రకారంబుల స్తుతియించి, దేవా నీపిచ్చుటికి వచ్చుటఁ జేసి నామనంబత్యంత హర్షోత్కర్షంబునొందె, నీకు మదీయదివ్యాభరణంబులు పూజార్థంబునిచ్చెద మచ్చికమీర గైకొనుమని నిజదివ్య మణిగణ ఖచిత భూషణంబులతని మేన నలంకరించిన యమ్మహానుభావుండు పరమసంభ్రమంబునఁ గైకొని మఱియు నతఁడొనర్చునభివాదంబులంగీకరించి సంతోషదంతురితస్వాంతుండై తదాలయంబు వెలువడి యనంత సరో

౧. సాధనంబులదేల (ఖ) ౨ కనుగొనగనింత (క)

వరతీర్థ సమీపంబున గ్రుమ్మరుచుండునంత నావరదరాజార్చ
కులువచ్చి తదాలయంబుఁజొచ్చి వరదరాజస్వామి యంగంబు
లంగల భూషణంబులు లేమికి విస్మయంబొంది తమలోన ౯౭

మ. ఎవరో దొంగలు వచ్చినారిటకహో యేరీతినోయిమ్మహా
భవనంబేపగిదఁజొచ్చినారు భళిరే పాటింపగానేడునా
జగవమింతేనియులేక మావరదరాజస్వామి పైనున్న౧ మేల్
నవరత్నోజ్వల భూషణావళులనెల్లఁదోచుకొన్నారిటఁ

కం. ఇందందు చూడుడనుచును
సందులగొందులను వెదకి చనిపొమ్ములచే
పొందగు యతిగాంచిపరా
స్కందియిదిగోచిక్కెననుచు సత్వరమతులై ౯౯

గీ. దొంగ చిక్కెననుచు తోడిబడ బారుచు
కొనుడుకొనుడటంచు కూతలిడుచు
చేరియతనిచుట్టు చెల్లునెయీరీతి
చోరులెంత వేషధారులనుచు ౧౦౦

వ. అని గద్దించిపలుకుచు బాధింపనుద్యోగింపుచున్న
నయ్యర్చకులఁజూచి యమ్మహానుభావుండిట్లనియె ౧౦౧

కం. తస్కరులముగామెంతయు
మస్కరులము మమ్ముదూర మర్యాదలె శ్రే

౧ మేనున్న (౪)

యస్కర మతిజన సుకృత న
మస్కరణీయులము ధాత్రి మహిమలు వెలయన్ ౧౦౨

శా. సద్భక్తిన్ మముగాంచి మీవరదరాజస్వామి తానేసము
ద్యద్భూషావళివేట్కనర్పణము సేయన్ ప్రేమతోమెచ్చిది
వ్యద్భవ్యోన్నతి దాల్చినారము వృథాదర్పంబులిటే లయు
ష్మద్భావంబులదొంగలించుమమునెంచన్పాటిగాదెంతయున్

వ. అనిన విని యయ్యర్చకులయ్యర్చిష్మద్వచస్స్వమహ
త్వంబు లెరుగనేరక దుష్టహృదయులగుచు నిర్దయులై గద్దింపు
చునిట్లనిరి ౧౦౪

కం. ఎక్కడి మాటలు భళిరే
తక్కులు బల్కెదరుగాని తస్కరులకు మీ
కొక్క నిజమైనగలదా
దక్కవు మాసొమ్ములీయదగవే వేగన్ ౧౦౫

కం. అన విని నవ్వుచు మానిజ
మును దబ్బరయును దలంచి మునుకొనిమీరే
కనియెదరని యాసొమ్ములు
కొనుడనియటవైవ వారు కొని వేవేగన్ ౧౦౬

కం. ఆసొమ్ములు వరదునకును
వాసిగ ధరియింపజేయ వరదుడు భళిరే

దోసమిది గురుద్రోహము
జేసితిరని తగదటంచు చిత్తములోనన్ ౧౦౭

కం. తలయూచుచు నిజపీఠము
వలనన్ డిగి నురికివచ్చి వరమణిభూషా
వళులన్నియతని మేనన్
తొలుపటివలెనునిచివేట్కతోనవ్వేళన్ ౧౦౮

వ. ఇట్లలంకరించి యతనికనేక సాష్టాంగ దండప్రణామంబులాచరించి యందరు సూచుచు నాశ్చర్యంబునొందుచుండ నిజస్థానంబునకున్ జనియె నదిగాంచి యయ్యర్చకులు భయభ్రాంతులగుచు బరచి తద్వృత్తాంతంబంతయు తత్పట్టణాధిపతితో నెరింగించినవిని యతండద్భుతమానసుండగుచు వారలంతోడ్కొని యమ్మహాత్ముని సన్నిధికి వచ్చి నమస్కరించి

కం. మాయపరాధములన్నియు
బాయక క్షమియింపవలయు భవ్యచరిత్రా
నీయున్నత మహిమంబులు
ధీయుతనెవ్వారికైన దెలియన్ వశమె ౧౧౦

శా. మాపట్లన్ కృపయుంచి యిచ్చటను నేమంబొప్ప మీసత్కథా
లాపంబుల్ శివపూజనాదికములెల్లన్ మేము సద్భక్తి ను
ద్దీపింపన్ వినచూడగోరితిమి ప్రీతిన్ సూర్యుడస్త్రాద్రిపై
చూపట్టెన్ గద సాంధ్యరాగములు నిచ్చోనిల్వ వేవేడుకన్

మ. అపుడాసద్గురుమూర్తి వారలనునెయ్యంబొప్పగానెంతయుఁ
గృపగావించిమరేమియిచ్చుటనెయీరేయుందమంచుఁ మహా
విపులంబౌ నొక మంటపంబునను తీర్చి నిల్వగా తత్పురీ
విపులార్థిసంభ్రమాతిరయుఁడై వేవేగ తానంతటన్

కం, సకలపదార్థంబులు ను
త్సుకుడై భూమీశుడనుప సుస్థిరమతియా
యకలంక శీలుడప్పుడు
ప్రకటించి శివార్చనంబు బరగనొనర్చెన్ ౧౧౩

కం ఆపగదినుండుతరి ను
ద్దీపితమతి వైష్ణవులు విధేయులవలెనె
రూపింప శుద్ధ జలములు
దీపారాధనము సేయ దెచ్చియొసగినన్ ౧౧౪

—। నీరుచే దీపంబు వెలిగించుట । —

వ. ఇవ్విధంబున వైష్ణవులు కౌటిల్యంబుమెరయ నతని మహాత్వంబు దెలియనేరక పరీక్షింతుమని యుదకంబుదెచ్చి తైలంబిది దీపారాధనంబు సేయుండని తీవరించునంత ౧౧౫

కం. తైలంబని నిజశిష్యులు
మేలిమితో దీపములకు మెరయగనొప్పన్
చాలుగను దీపకళికలు
వాలాయము వెలిగె తెల్లవారుందాకన్ ౧౧౬

శా. ఆ వింతన్గని వైష్ణవప్రతతియత్యాశ్చర్యముం బొందుచున్
వేవేగన్ జని రాజుతో దెలుప తద్వృత్తాంతమాలించి యో
హోవారెంత మహానుభావులకొ మీరాహా విచారించకన్
ప్రోవై వారి పరీక్ష సేయనగునే భూరిప్రభావాఢ్యులన్ ౧౧౬

వ. ఇవ్విధంబున బల్కుచు వారలం దోడ్కొని

గీ. అప్పుడారాజుతావచ్చి యలరుచున్న
యుదకవర్ధితదీపంబు నొసరగాంచి
యద్భుతంబని వేవేగ యతనిగాంచి[౧]
మ్రొక్కిబిడిబల్కెనెంతయు మోదమలర ౧౧౭

కం. మీమహిమము పొగడగఫణి
స్వామికి నైనను దరంబె సంయమివర్యా
మేమెంతటివారలమిక
సోమకళాధరుడవీవె చూడగధాత్రిన్ ౧౧౮

సీ. తలపదేవాలయ ద్వారకవాటముల్
మొదట తనంతట వదలుటయును
వరదుండు భక్తితో వచ్చి మీకెదురుగా
మంచిభాషణములాడించుటయును
కుటిలురాసొమ్ములు గొనిపోవ మరలంగ
తెచ్చిచూపెదరదే యప్పుటయును

౧ యతినిగాంచి

దీపార్ణముగనీళ్ల దెచ్చిబోయగసము
జ్వలదీపకళికెలు వెలుగుటయును

గీ. స్వామి భవదీయ మహిమంబువలనగాదె
యింతయద్భుత కృత్యంబులెందుగాన
మయ్య మిమ్మింక బొగడంగనలవియగునె
రమ్యగుణపాల¹ సద్గురురాయమౌళి ౧౨౦

వ. అనియిట్లు స్తోత్రంబులుజేసి యారాజు నిజభక్తివె లయునట్లుగా నయ్యతీంద్రుని పేర నొక్క మఠంబుగట్టించి మరియును ౧౨౧

— కంచిరాజు గురువరునకు బిరుదావళులనిచ్చి ఊరేగింపుజేయుట. —

కం. ఎంచగ నగ్గురునకు న
త్యంచితమతి ఛత్ర చామరాందోళికలున్
పంచగ్రామములు సమ
పించెన్ భూవల్లభుండు ప్రేమదలిర్పన్ ౧౨౨

వ. మరియున్ దగిన బిరుదావళులొసంగి నమస్క రించి యతని యాందోళికారోహణంబుగావించి, సకలరాజ చిహ్నంబులు చెలంగ రాజవీథులయందు "కంచి కరిబసవరాజస్వా ముల" ని పొగడింపుచు వెంచేయునట్లుగాజేసి బంపుటయు, నగ్గు రుండు పరమాహ్లాదరస సంభరిత మానసుండై యారాజునాశీ ర్వదించి యందుండి ముందర దేశ సంచారంబుసేయనున్ము ఖుండై ౧౨౩

---

౧ రమ్యగుణపాళి (క)

శా. నానాదేశములందు గాంచగను నానాజాతులందుఁ శివ
జ్ఞానంబుఁ శివభక్తియుఁ శివమతాచార ప్రమాణైకసం
ధానై పుణ్యము లింగధారణములొందఁ వచ్చువారందరిఁ
సానందాతిశయాత్ములై బిలచి నిచ్చల్ ప్రేమతోఁ గాంచుచుఁ

కం, కలయిష్ట లింగధారణ
ములు శివమంత్రోపదేశములు సేయుచు స
త్పులలిత నిజ ప్రభావం
బులు దేశములందు నెగడఁబూని ముదమునఁ ౧౨౫

వ, ఇట్లు నానాదేశంబులయందు నానాజాతులందు కోరి
వచ్చిన వారికెల్ల లింగధారణాదికంబులు సేయుచుఁ జని చని

కం, జ్యోతిస్స్వరూపమై లగి
యాతతమతి సింధుకటక మనగానుఫరి
త్రీతలమున మిగులగ వి
ఖ్యాతిఁ జెలువొందునట్టి యరుణాచలముఁ ౧౨౬

వ, గాంచియచ్చట

—: గురువద్రుండు అరుణాచలమునకేతెంచుట। సింధుబల్లాళరాయునికి
లింగధారణంబు గావించుట :—

కం. బలభిస్మరుత్సఖాంతక
పలభుగ్యాదఃపతిప్రభంజన యక్షే
౧శలికాక్ష సంజ్ఞలఁ భువి
చెలగిన తీర్థాష్టకంబు చేరిరయమునఁ ౧౨౭

౧ దలకాక్ష

వ. మరియునపార తీర్థపరివృతంబైన యరుణాచ
లంబుగాంచి తదాలయంబు ప్రవేశించిననతండగ్గురునిదోడ్కొని
జని వనియప్పుడతని శివపూజాది కృత్యంబులు దీర్చునట్లుగా ప్రి
యంబొనర్చి బహూకరించిన నతండు నిత్యానందంబు నొంది
యుండుసమయంబున తద్దేశాధీశ్వరుండైన సింధుబల్లాళరాయ
డగ్గురునిసాన్నిధ్యంబునకు వచ్చియపుడు ౧౨౯

కం. నయ మలర వల్లికాదే
వియు వల్లమదేవియనెడు వెలదులు వెంటన్
భయభక్తి గొలిచిరాగా
రయమున తత్సింధుకటక రాజుముదమునన్ ౧౩౦

వ. ఇట్లు భార్యాసమేతుండై వచ్చి యగ్గురుంబొడగని
సాష్టాంగ నమస్కారంబులొనర్చి స్వామి మమ్ము శైవాచార
వంతులుగా నుపదేశింపవలయునని మరియును ౧౩౧

కం. శరణంబు జొచ్చితిమి యో
కరుణానిధి నను కృతార్థున్ గాజేయదగున్
గురువర్య లింగధారణ
మిరవుగ గావింపు మాకునిద్ధచరిత్రా ౧౩౨

వ. మహాత్మా సకలమతంబులయందు వీరశైవమతంబు
పరమంబనియును మోక్షకారణంబనియును "నిత్య రహస్యంబని
యును" వెలయుచున్నయది గావున నుపదేశంబొనర్చి మమ్ము
ధన్యులుగా జేయవేయని విన్నవించిన సంతసించి యొక్క సుము
హూర్తసమయంబున ౧౩౩

" " క ప్రతి

కం. దీపింప పంచ కలశ
స్థాపన పూర్వకముగాగ తగవేదోక్తిన్
రూపింప లింగధారణ
మాపృథ్వీంద్రునకొనరెచెన్ యతివరుడంతన్ ౧౩౪

సీ. అక్షీణశైవ పంచాక్షరీ మంత్రంబు
జపము గావించు సరణిదెల్పి
నిశ్చలభక్తిచే నిత్యనియమాలరీతి
శివపూజగావింపు శరణ౧దెల్పి
మిగులసంప్రీతిచే తగుజంగమార్చనా
సక్తిసంప్రీతి సంయుక్తిదెలిపి
ధీరత గురుపాద తీర్థప్రసాదముల్
సేవించు నేమ౨సంసిద్ధిదెల్పి

గీ. వీరశైవ మతాచార విశ్రుతినిటుల
నతని భార్యలతోగూడ ననువుపరచి
ధారుణీశుకు మదికృతార్థతవహింప
నలరి సంప్రీతిగావించి యతివరుండు ౧౩౫

కం. కూరిమి సర్వజ్ఞుండై
గౌరవ రుద్రాక్షమాలికాహారుండై
యారాజకిరీటంబపు
డా రాజకిరీటి నంతసలరు౩చునుండెన్ ౧౩౬

౧ వినుచు (పా) ౨ నియమ (పా) ౩ రాజకిరీటనేయు (పా)

కం. అక్కాంబికీకుసోదరి
యక్కాజమయనెడికాంత యతిభక్తితగన్
తక్కక గురు శుశ్రూషలు
మక్కువగావింపుచుండె మనుజులు పొగడన్ ౧౩౩

వ. ఇవ్విధంబున నయ్యక్కాజమ్మ యత్యంత భక్తి శ్రద్ధాబుద్ధి ప్రసిద్ధయై యరుణాచలేశ్వరుని సాన్నిధ్యంబుననగ్గురువర్యునకు భక్తురాలై యహర్నిశంబులతని సేవలోనచున్ చుండనగ్గురుండనేక వత్సరంబులందుండి దేశాటనంబొనర్పు టకై బోవసమకట్టినయప్పుడాయరుణాచలేశ్వరుండు "యతిచంద్రా నీవిచ్చటికి వచ్చుటవలన నత్యంత సంతోషంబయ్యె గావున భక్తురాలైన యక్కాజమ్మనిర్మించిన మఠంబున నాత్మబింబంబు౨ గానొక్కరునినేమించవలయు" ననిన విని యట్లగాకయని౨యం దొక్క శిష్యునికి చరంతి పట్టంబుగట్టి యచ్చటనుండునట్లుగా నాజ్ఞాపించెనంత ౧౩౪

గీ సింధుబల్లాళరాయడూర్జిత మనీష
వరుస భూస్వాస్థ్యములు వస్తువాహనాది
కములసద్భక్తినొసగి మోదమున మ్రొక్కి
గురుని సంతుష్ట రీతిగై కొనగజేసె ౧౩౫

౧ సంబంధంబుగా (క) ౨ యట్లకాసమ్మని (ఖ)

—: సద్గురుండు జంబుకేశ్వరంబునకేతెంచుట :—

వ. ఇట్లొసంగి నమస్కరించి సంతోషించి యామ ఠంబునందు శిష్యునికి "నిడుమామిడయ్యగార"ని పేరుబెట్టి యచ్చటనున్న శైవులకెల్ల గురుమర్యాదగానుండంజేసి౧ యందుండి జంబుకేశ్వరమునకుఁ బోయిన నాజంబుకేశ్వరుండు పరమ సంతోషంబున ౧౪౦

మ. ముఖపంకేరుహమందు ముంగురులు గుంపుల్ గూడ హస్తాంగుళీ
నఖపాళీ ఘనదాడిమీ ఫలవిధానందంచు కాంచద్ద్వజ
స్ఫురితస్వాంతముతో నిజేశుకరముఁ బొంపొంచగాబట్టి య
య్యఖిలాండేశ్వరి వెంటరాగయతిడాయన్వచ్చి హర్షంబునఁ

—: గురువరుండు చిదంబరంబునకేతెంచుట :—

వ. ఇట్లమ్మహానుభావు నెదుర్కొని దోడ్కొని నిజ మందిరంబునకుం బోయి యతని సుఖాసీనుం జేసి శివార్చనాది కంబులొనరింప నుపచరించి, మఱియు కొన్ని రహస్యంబులు దెల్పి యక్కడ యుష్మదాఖ్య ప్రసిద్ధంబుగా నొక్క మఠంబుండవలయు ననిన విని యట్లగాకయని మఠంబు నిర్మించి యందొక్క చరం తిని నిల్పి యతనికి "మాచేశ్వరుండని" పేరుబెట్టి యచ్చటనుండు నట్లుగా నాజ్ఞాపించి యందుండి చిదంబరంబునకు ముదంబునఁ బోయి హృదంబుజంబు వికసింపవచ్చి తదాలయంబుఁ బొచ్చియుండు

౧ మర్యాదగాఁజేసి (క)

కం. పరతత్త్వ రహస్య మహో
త్కరమై చెలువొందునచట తగుశివకామే
శ్వరుని చిదంబరనాథుని
కరమరుదుగ నాత్మలోన గని మోదముతోఁ ౧౪౩

సీ. సత్యమై నిగమ సంస్తుత్యమై నిఖిలైక
నిత్యమై యోగి సాహిత్యమగుచు
హృద్యమై సుజ్ఞాని వేద్యమై ముక్తి సం
పాద్యమై పంచతత్త్వాద్యమగుచు
బోధ్యమై యాస్తికారాధ్యమై సద్భక్తి
సాధ్యమై జ్యోతి సాన్నిధ్యమగుచు
దాంతమై విహిత వేదాంతమై మునిహృదా
క్రాంతమై భావనానంతమగుచు

గీ. పరమహంస ప్రణాద సంభావ్యమగుచు
బరగు నిఖిలాత్మమగు చిదంబరము తానె
యైన పరమేశునాత్మతో పూనిగురుడు
దర్శనాదికములను మోదంబునొందె ౧౪౪

కం. అచ్చట కనక సభాపతి
యిచ్చగతనుగారవింప హితము తలంపఁ
మెచ్చుగనందొక మఠమును
మచ్చిక నిర్మింపజేసి మహిమము వెలయఁ ౧౪౫

కం. యెలమిగనటనొక శిష్యుని
పలపొంద చరంతి పట్టమును గట్టిధరా
స్థలమున శివలింగస్వా
ములనంగా పేరుపెట్టి మోదమునతగన్ ౧ ౧౪౬

—: మధురాపురికేతెంచుట :—

గీ. అచటనుండి కదలియమ్మధురాపురి
ప్రాచ్చియందు వెలుగుచొక్కనాథు
మందిరమున బోగ మదిమెచ్చియతడు
మీనాక్షిగూడనెదురు నాక్షణమున ౧౪౭

చం. ఎదురుగ వచ్చి గౌరవముతేర్పడ దోడ్కొనిపోయి పేర్మితన్
సదనమునందు నాతనికి సమ్మతిమీర శివార్చనంబులన్
మొదలగుసత్క్రియల్ సలుపబూనిశివాళితమాచరించగా
వదలక గారవించుచునవారిత మోదరసాబ్ధిమగ్నులై

వ. ఇవ్విధంబున చొక్కనాథుండొసఁగు సముచితంబు లకు సంతసిల్లి యయ్యతి చంద్రుండతని సముచితంబున శివమంత్ర జపసమాధినుండు సమయంబున,

కం. ఆపురమునేలుపాండ్యమ
హీపాలుడుఘనుడమోఘహితజన యుతుడై
దీపితమతివచ్చెను ముని
మాపునగన చొక్కనాథు మందిరమునకున్ ౧౪౯

---

౧ మోదములోనన్ (క)

మధురానగరంబున పాండ్యరాజునకు లింగధారణంబొనరించి మఠంబు స్థాపించుట.

వ. ఇట్లువచ్చి యాచొక్కనాథునికి మ్రొక్కి యక్కడ నున్న యతివర్యునిం బొడగాంచి యచ్చటనున్న పరిచారజనంబుల తోనిట్లనియె ౧౫౧

కం. వీరెవరు చొక్కనాథుని
చేరి భయంబేమిలేక చలగుచునున్నా
రౌరా యెంతటివారలొ
ధీరత తన్మహిమ మిపుడె తెలియగవలయున్ ౧౫౨

వ. అనిపలుకుచున్నంత నయ్యతివరుండూరక నిజ ధ్యానారూఢ మానసుండై యుండె తత్సమయంబున ౧౫౩

కం. ఆచొక్కనాథుడప్పుడు
దాచకనాకాశవాణి తానై పల్కెన్
వాచారూఢి చెలంగగ
భూచర ఖేచర గణంబు పొగడుచునుండన్ ౧౫౪

కం. వినుమీ పాండ్య ధరాధిప
ఘనముగ నొకమాటవేడుకను నీమదిలో
న నయంబు భక్తియుక్తిని
జనులందరు వినగ నీకు సమ్మతిగాగన్ ౧౫౫

వ. అదియెట్లంటేని

చం. సమధికలీల భూస్థలిని స్థాణులమైతగుమేము శైవసంగ
గములుదలంచి చూడగ జగంబున వీరలు వీరశైవలిం
గములటు జంగమాకృతిని గాంచినవారలుగాన వీరశై
వముగలవారె సర్వజనవంద్యులు పూజ్యులనంతసద్గుణో
త్తములు నుతింపగాదరమె తన్మహిమాతిశయంబులెంతయున్

వ. అదియెట్లంటేని

గీ. పెక్కుమంత్ర రహస్యంబు లక్కజముగ
దేవతలుగాంచ నేర్తురారు తేటగాగ
రహివిరాట్టున బుట్టిన ప్రణవ తత్త్వ
దార్థంబు నరయంగనల బ్రహ్మకైన దరమె ౧౫౬

కం. అక్కజముగ ప్రణవంబున
కెక్కువ మంత్రంబుఁగలదె యలమితదక్షం
బక్కొమరుడొకడుఁదక్కఁగ
నిక్కముగ మఱెవ్వరైన నేర్తురెఁదెలియన్ ౧౫౭

వ. కావున నవ్విరాట్టున నుద్భవంబొంది సకల వేద మంత్ర బీజంబైన ప్రణవంబు వెలుంగు నా ప్రణవార్థరహస్యంబు షణ్ముఖుడెఱుంగు నా షణ్ముఖస్వరూపంబును ప్రణవార్థానుభవంబును వీరశైవదీక్షాపక్షులగు వారలుగాని యితరులెఱుంగనేరరు గావున వీరశైవ మతోద్ధారకులైన మీరు పరమపావనులు జంగమాకృతిని వహించినవారు పరమేశ్వరుని కరాంశ సంభవులుగా దెలియుమని యంతరిక్షంబుననుండి పలికినవిని యప్పాండ్యరాజు

౧ శైవలింగములు (రె) ౨ దీక్షవేష (రె)

మహోద్భుతంబొంది యయ్యతీంద్రుని జేరి యనేక సాష్టాంగ దండ ప్రణామంబులాచరించి స్వామీ మాయపరాధంబులు క్షమియింపు మని వేడుకొని మమ్ము భవదీయ శిష్యులగా ననుగ్రహింప వల యుననిన నతండు కరుణామృత భరిత కటాక్షవీక్షణ ప్రసరణం బారాజుపై నెరపి లింగధారణంబొనరించి శైవమంత్ర తత్త్వ రహస్యంబులుపదేశించినఁ బరమ హర్షోత్కర్షంబునొంది యయ్యతివర్యునకు భక్తిపూర్వకంబుగా వనేక గ్రామంబులను వస్తువాహనాదికంబులొసంగి నమస్కరించినయగ్గురుండు సంతో షించి యతని యాశీర్వదించి యందొక్క మఠంబునిర్మించి యక్కడ నొక్క శిష్యునకు చరంతి పట్టంబుగట్టి మరియును

గీ. వారిపేరు శాంత వీరదేవుండన
గారవించి పరమ గౌరవమున
జేరియుండజేసి ధారుణీస్థలమున
వీరశైవమతము మీరనపుడు ౧౬౦

వ. ఇవ్విధంబున నాజ్ఞాపించి యారాజుచేత వీడ్కొని యక్కడనుండి కదలి శివస్థలంబులరయుచుఁ జనిచని ౧౬౧

—: రామేశ్వరంబున కేతెంచుట :—

గీ. విశ్వమయతఁబూని విశ్వంభరాస్థలి
విశ్వనాథభూతి విశదముగను
శాశ్వతముగ సురలు సన్నుతిగావించు రా
మేశ్వరంబుగని యతీశ్వరుండు ౧౬౨

గీ. వచ్చు యతిని జూచి వరుసతో నారామ
లింగమపుడు మదిచలంగ నెదురు
వచ్చుయతనిగాంచి మచ్చికెవోట్కాని
యరిగి నిజ ఘనాలయంబుజేరి ౧౬౩

కం. చతురత శివపూజాదిక
హితకృత్యములలరసేయ నెలమిగ యతిసం
ముదముగ౧ చంతను మోదా
న్వితుడై యుండగను జూచి వేడుకలొదవన్ ౧౬౪

కం. యో పరమ సాధుచరితా
నీపేరన్మఠమునొకటి నిర్మించతగున్
దీపితముగ నిచ్చోటను
రూపించగ వీరశైవరూఢివెలంగన్ ౧౬౫

వ. అనియిట్లు రామేశ్వరుండు బలికిన విని యట్లగాక యని తత్ప్రదేశంబున నొక్కమఠంబుగావించి యందునొక శిష్యునకు చరంతిపట్టంబుగట్టి యాత్మకథాంశంబుగా యాజ్ఞాపించి యప్పుడు ౧౬౬

కం. శ్రీమెరయ మల్లిలింగ
స్వామియనగ పేరుబెట్టి సముచిత విభవో
ద్దామ తపోధనుడపుడా
రామేశ్వరుడధిక మోద రసమునచెలగన్ ౧౬౭

౧ యతిసమ్మతమున (ఖ)

వ. ఇట్లు శ్రీరామచంద్రకృత పూజార్పిత దివ్యకుసుమ మాలికానుషంగంబగు రామలింగంబుచే బహూకృతులొంది యచ్చటినుండివచ్చి మరియును ౧౬౮

—: శ్రీరంగక్షేత్రాగమనము :—

సీ. కనదూర్మిజనిపయఃకణపాండు తటసహ్యా
జానూన వలయితంబైనదాని
కమనీయ తరశిఖరాగ్రస్ఫుర త్రిదివ
సప్తావరణాంచితంబైనదాని
గంభీరపటహ మంగళతూర్యసంరావ
పూరితాశంబునై బొలుచుదాని
సంపద్విలాస భాస్వజ్జనోదార
సద్వీధికాశ్రేణి వెలయుదాని

గీ. మంజులోద్యానములచేత మలయుదాని
రాజితోత్తుంగమైన శ్రీరంగమున
పతంగ శతకోటిరుచిర దీప్తాంగుడైన
శైవయతిపుంగవుడు చూచి సంభ్రమమున
చెలగు బిరుదాళి దనర వేంచేసెనచటా ౧౬౯

కం. శ్రీరంగ సదనమయ్యతి
చేరంగని మధ్యరంగసముచితచిత్రో
దారతర మంటపంబుల
దారతి [illegible]దమునసుండు తరివేవేగ ౧౭౦

వ. ఇట్లున్న వారలఁ జూచి రంగనాథార్చకులైన వైష్ణవ జనంబులు గుంపులుగూడి ౧౭౧

కం. జంగములట శైవములె ప్ర
సంగములట యిందుజేర జనునే విభవో
త్తుంగ నిరవద్య వైష్ణవ
రంగంబునకతులితాంతరంగంబునకుఁ ౧౭౨

గీ. మాయురే యంతవింత కాషాయవసన
భూతి రుద్రాక్షమాలికావ్రాత లింగ
ధారులైనట్టి వారలీ దారిచేరగ
నగునె తిరుమాళిగలనెల్ల నగవుసేయ ౧౭౩

కం. తిరుమంజము సేయగవలె
తిరువారాధనము దేవ దేవునికిచటఁ
దిరునామధారులిచ్చట
తిరుగంగావలయునుండ తీరునె మీకుఁ ౧౭౪

కం. మా రంగనాథు నిలయము
చేరఁ గారణమదేమి చెపుడా మీకుఁ
మీరంగమిచట చెల్లదు
దూరంగాఁ బోవుడిచట దూరంగలరే ౧౭౫

కం. అనియాక్షేపించగ న
య్యనఘాత్ముని శిష్యులెల్ల నా వైష్ణవులఁ
గనిపల్కిరపుడు నిశ్శం
కను వాచాయుక్తిమెరయ గౌరవమెసగఁ ౧౭౬

కం. మీదేవుడు మాదేవుని
పాదాంబుజ భక్తుడన ప్రపంచమెయెరుగున్
వేదస్మృతి శాస్త్రములా
పానించున్ శంకరప్రభావములెల్లన్౧ ౧౭౩

కావున విష్ణుండు సదాశివభక్తుండని వేదశాస్త్రంబులు మొరయుచున్నవి, అట్లగుటంజేసి యీ రంగనాథుని భక్తి చూడ వలయునని మా గురుండు వేంచేసినాడు. ఇతఁడు సదాశివాంశ సంభవుండును, మహనీయ తపోధనుండును, నిరవద్య ప్రభావుం డును, వీరల మహిమంబులనితర సాధారణంబులని వాక్రుచ్చిన విని వారలా శైవులఁజూచి యితడు సదాశివాంశసంభవుండై నందులకు నిదర్శనంబు సేయవలయుననిన వారలాగురుని బ్రార్థించిన

సీ. ఉజ్వలచంద్ర ఖద్యోతకృశాను
త్రిణేత్రముల్ మోమున నీటుదనర
లాలితడమరు త్రిశూలముల్ కురంగముల్
హస్తాబ్జములను ప్రశస్తమొంద
హాలాహలాహార కీలితనీలిమా
లితకంకధద్యుతుల్ గడలుకొనగ
ఘనభుజంగమరాజి గాఢభూషావలుల్
భాసితాంగమునఁజాల పరిఢవిల్ల

౧ వెలయన్ (భ)

గీ. వలనునొకచేత బ్రహ్మకపాలమలర
వితత భిక్షాటనోదగ్ర వేషమతిని
యందుగాన్పింప యద్భుతమందియచటి
జనులు భయమున సూచుచు జరిగిరపుడు ౧౭౯

వ. అట్లగుటయు అమ్మహా మహిమంబు చూడనశక్యంబై నేత్రంబులు మిరుమిట్లుగొన భయభ్రాంతులై బారిన తత్సమయంబునందు ౧౮౦

కం. ఆ రంగనాథుడచటికి
జేరంగావచ్చి భక్తిశీల హృదయుండై
సారంగధరుని గనుంగొని
దూరంగా వందనంబు లొనరించి తగన్ ౧౮౧

వ. ఇట్లు వందనంబులాచరించి దేవాయుపశాంతుండవు గమ్మని ప్రార్థించిన యపుడా వేషంబంతర్థానంబగుటయు నిజరూపంబున నయ్యతీంద్రుండు చలంగుటయు, నతని రంగనాథుండు నిజాలయంబునకున్ దోడ్కొని చని శివపూజాదికృత్యంబు లొనర్చంజేసి బహూకరించి పంచిన యగ్గురుండఖండ సమ్మద సంభరిత హృదయాంభోజుండై యతని వీడ్కొని నిజ బిరుదావళిమెరయ సశిష్యపరివారుండై సమస్త దేశంబులయందు నిజ మహిమాతిశయంబులు బొగడుచుండ రంగనగరంబు వెడలి కాళహస్తీశ్వరుని గానంబోవలయునని దలంచి అమ్మార్గంబు బట్టి పోవుచు

—: గురువరుండు కాళహస్తిపురంబునకేతెంచుట :—

గీ. పంచలింగ మహాస్థలమంచితముగ
గాంచి యచ్చట మహిమంబు లెంచి మెంచి
మించి శివపూజనంబుగావించి యోగ
సంచితాభ్యస్తమతిని హర్షించియుండి ౧౮౩

ఉ. అక్కడినుండి శిష్యనిచయంబులు గొల్వ నిజప్రభావముల్
దిక్కులయందు భక్తవితతిస్తవ నీయములై సెలంగ స
మ్యక్కళల ప్రదాయితటియైన సువర్ణముఖీతరించి యా
యెక్కువకాలహస్తిగని హృష్టమనోంబుజుడై పదంపడిన్

సీ. మహనీయ నిర్మాణ మహిత చాతుర్యయుక్
ప్రాకార గోపుర ప్రకరములును
పరితఃపరీవృత బహుతరశైవ లిం
గాతిశయాలయ వ్రాతములును
కమనీయవేదికా కలితచిత్ర స్తంభ
మంజుల విస్తార మంటపములు
వకుళసేవంతికా వరబిల్వ పనసాది
తరులతా సురభిళోద్యానములును

గీ. గాంచి స్వర్ణముఖి నిమ్నగాతరంగ
జనితశీలితశీకర సరసమార్గ
బంధురద్వార సోపాన పద్ధతిజని
ఘనతమీరంగ రంగభాగంబునందు

కం. పోవుచునుండగ వేడుక
నావేళనుతెలిసి కాళహస్తీశ్వరుడా
త్మావిభవానుమోద
శ్రీవైభవుడగుచు యతని చారఁ జనియెఁ ౧౮౬

మ. జలజాతాంబుజపత్రనేత్ర యగుశ్రీజ్ఞానప్రసూనాంబ దా
చెలువొందఁ దనవెంటరాగనపుడా శ్రీకాళహస్తీశ్వరుం
డలరఁవొచ్చి బిరానెదుర్కొని యతీంద్రా రమ్మురమ్మంచును
జ్వల తేజోనిధి వెంటబెట్టుకొని నైజస్థానముఁ జేరఁగఁ

వ. ఇట్లుతోట్కొని జని యత్యంతప్రీతియొనరిచి శివ
పూజాది కృత్యంబులొనపఁజేసి నయ్యతివర్యుండు పరమా
నందంబుననుండు నవసరంబున ౧౮౮

కం. అర్చకులు వచ్చిగని మది
యోర్చక దేవాలయమున నున్నయతని పెం
పేచిఁకదంకను కోపమో
సచుఁచు వెసజుట్టముట్టి హాహాయనుచుఁ ౧౮౯

ఉ. ఇక్కడికెట్లువచ్చితిరి యవ్వరుమీరు భలా మరేమి యీ
చక్కటి చేరనౌనె శివసన్నిధినొంటిగ నిట్టులుండగా
చక్కనగాదు లెంచనుచు సాగెకు రమ్మనియీడ్చుచుఁ మదిఁ
తక్కక ధూర్తులై కవిసి తప్పయు నిష్ఠురభాషలాడుచుఁ

కం. జంగమదేవరయట శివ
లింగము చెంగటనుజేరి లేశభయములే
కంగదలక యుండనితం
డంగజహరుతోడ సాటియనగా భళిరే ౯౧

వ. అనియిట్లు భజింపుచు నార్జవంబొక్కింతలేక దుర్జనత్వంబుపార్జింపుచు నయ్యతివరుని బహిరంకణంబు జేరందెచ్చిన నయ్యతివరుండు వారలఁజూచి యిట్లనియె ౯౨

చ. శివపదభక్తియుక్తి విలసిల్లగ తత్పరబుద్ధిచేతనీ
శివఘనలింగ సన్నిధిని జేరిన మమ్మిటు చూడలేక హో
శివశివ యింతగారుడము సేతురె యీడ్చుచు బైటవైతురే
శివపదదూర చిత్తులయి శిష్టుల దుష్టులుగాగనెంతురే ౯౩

కం. అని యిటుల చటులతరకో
పనితాంతారుణ మహోగ్ర భానుసదృశలో
చనుడై యయ్యతి ౧ యర్భక
జనముల వీక్షింపనపుడు సరభసవృత్తిన్ ౯౪

గురుదేవుని యాగ్రహంబున నొక్క సర్పంబుదయించిన యర్భకులు భీతిల్లు

సీ. పటురోష భీషణ ప్రకటభూత్కారంబు
౨వెలయ నిట్టూర్పులు వెలికిపర్వ
పరిత ప్రసారిత భయదవీక్షణయుగ్మ
మున వహ్నికీలలు మొనసివెలుగ

---

౧ యచ్చటి (ఖ) ౨ లొలయ (క)

ప్రత్యగ్రసునిశితా భంగురక్షురికాభ
దంష్ట్రికల్ విషబిందు తతులనీన
కౌటిల్యగమన జంఘాలత్వమునచాల
జనులకు తొట్రువుల్ సంఘటింప

గీ. చటుల మహనీయతర ఫణాస్ఫాలనమున
ధరణి కంపింపనద్భుతోద్ధతి జనింప
క్రూరమగునొక్క సర్పంబు కెరలియటకు
వచ్చియయ్యర్చకులగాంచి మత్సరించి ౧౯౫

కం. శ్రీకాళహస్తి నాథుడు
ప్రాకటముగ బనుపభోగి పతియవ్వేళన్
భీకరగతి నర్చకులను
దాకి ఫణావాలహతిని తాటించి వెసన్ ౧౯౬

వ. ఇట్లు చీకాకుపరచిన నయ్యర్చకులందరు నిలువ శక్యంబుగాక కూతలుబెట్టుచు దేవాలయంబు వెలువడి యతిర యంబునబోయి యీవృత్తాంతంబప్పట్టణాధిపతితో దెల్పిన నతంద ద్భుతంబొంది యమ్మహాత్మునిన్ జూడవచ్చునవసరంబున ౧౯౭

కం. ఆ పన్నగపతి భక్తిజ
నాపన్నగ వజ్రిమైన యగ్గురుమణిపా
దాపరిమితఫణమైమోఁ౧
దాపరిమిత సంభ్రమమున నలరుచునుండన్ ౧౯౮

౧ పాదాపరిణతమైమోదా (క)

కం. అదిచూచి విస్మయంబున
పొదలుచునప్పుడమిరేడు భూరిమహిమచే
వదలనియగ్గురు వర్యుని
పదములకుఁ ద్రొక్కియాత్మఫాలముసోకఁ ౧౯౯

గీ. అపుడు పన్నగంబునాకాలహస్తీశు
లింగమందు వేగ లీనమయ్యె
నటమహీశ్వరుండు నమ్మహాత్మునిని నిజ
నిలయమునకు వేగ బిలచితెచ్చె ౨౦౦

— కాళహస్తీశ్వరుఁడు గురువుల సత్కరించి మఠంబుగట్టించుట —

కం. సకలోపచారముల న
య్యకలంకుని పూజజేసి యుచితభక్తిఁ
బ్రకటముగనతని పేరఁ
సుకరంబుగ మఠముజేసి సుస్థిరలీలఁ ౨౦౧

వ. మరియు ననేక గ్రామంబులను సమర్పించి మఠంబునందు గురుపూజార్థమై కానుక లొసంగునట్లుగా వర్తనంబు గావించి తమ వంశంబున వారలందరు నేతత్సింహాసనంబునకు శిష్యులగునట్లుగా ననుగ్రహంబువడసియప్పుడు ౨౦౨

కం, ధరణీనాథుండెంతయు
గురుభక్తి మనంబులందు కోర్కెలు(బొదమ౯
నిరుపమ శీలత్వంబున
కరమర్థి౯ శైవదీక్ష గైకొనివెలసె౯ ౨౦౩

కం, అంతటనమ్మఠమున క
త్యంత ముదంబలరనొక్క యంతేవాసి౯
వింతగ చరంతిపట్టము
నెంతయుగావించి శైవ హితమతియలర౯ ౨౦౪

మ. చెలువొప్ప౯ జనులెంచగాను ఘటికా సిద్దేశ్వరస్వామియం
చలర౯ వేడుకపేరుబెట్టియతని౯ హర్షంబుతోనమ్మఠ
స్థలియందుండగజేసి మిక్కిలి నిజాజ్ఞాశక్తియుందుండియు౯
మరల౯ కంచికి వచ్చి భక్తులు నుతింప౯ సంతతానందియై

కం అచ్చట బహువత్సరములు
విచ్చలవిడినుండి భక్త వితతికినెపుడు౯
ముచ్చటలర నుపదేశము
లిచ్చుచు గురుభక్తియుక్తి హితముగ నెగడ౯ ౨౦౬

కం, అపుడారాధ్యులలోనొక
యుపనీతునిదెచ్చి మిగుల యుచితము మెరయ౯
కృపజేసి శివరహస్యము
విపులజ్ఞానంబుమెరయ విశ్రుతమతియై ౨౦౭

వ. ఇట్లతనికి హస్తమస్తక సంయోగంబొనర్చి నిజ సింహాసనంబునకు నతనిం పట్టంబు గట్టియంత ౨౦౮

కం. శ్రీమెరయ శాంతవీర
స్వామియనగ పేరుబెట్టి వరుసనతనికిన్
ప్రేమతొ నిజబిరుదావళి
నేమంబుననిచ్చి తత్వనిశ్చయ మతియై ౨౦౯

వ. తదనంతరంబ కొన్నిదినంబులకు నగ్గురుడా కాంచీపట్టణంబున శివైక్యంబునొందె యనంతరంబ తత్కరకమలోద్భవుండైన శాంతవీరస్వామి నిజగురూపదిష్ట ప్రకారంబున సింహాసనమునుండి నిజవీరశైవమత సిద్ధాంత శాస్త్రింబులు ప్రకాశంబులుగా సేయుచు నుండెనని మరియును ౨౧౦

కం. నందితమునిజన బృందా
బృందారకవైరి భయద బిరుదామందా
మందరగిరిధృతికందా
కందర్పహరాత్మయోగ కలితానందా ౨౧౧

స్రగ్విణి. వీరశైవోన్నతీ విశ్వనిత్యాకృతీ
సారభక్తాద్యృతీ సత్యదీక్షాకృతీ
భూరి మేధాకృతీ బోధితాత్మవ్రతీ
౧సారకాదోధతీ సాధురక్షావృతీ ౨౧౨

---

౧ సారకారోధతీ (ఖ)

గద్య. ఇది శ్రీవీరభద్ర కరుణ్యామృత సంవర్ధిత కవితా లతాసముత్ఫుల్ల వచోవల్లరీమతల్లజ పుల్లకవి ప్రణీతంబైన పండితారాధ్య చరిత్రంబను మహాప్రబంధంబునందు ఇమ్మడి కరిబసవరాజస్వామి దేశాటనంబు చేయుచు సోమలాపురోద్యాన ప్రవేశంబును, శుష్కరసాలంబు ఫలించుటయు, యచ్యుతరాయలు పెనుగొండకు దోడ్కొని పోవుటయు, మార్గంబున ముష్టిపండ్లకు మాధుర్యంబు గలుగజేయుటయు, విరూపాక్ష దర్శనంబును యానెగొంది పట్టణప్రవేశంబును, అచ్యుతరాయదత్త సకల బిరుద పరిగ్రహణంబును, వైశ్యులకు లింగధారణంబు చేయుటయు, బిల్వదారువు పల్లవించుటయు, కురళీపుర ప్రవేశంబును, సూతక సంభాషణంబును, స్వర్ణముఖీనదీతీరంబున విడియుటయు, నంది భృంగీశ్వరాగమనంబును, యందుండి మరలి నిడుమామిడిపురంబునకు వచ్చుటయు, కరిబసవదేశికేంద్రస్వామి పట్టాభిషేకంబును, అతండచ్చటినుండి దేశాటనంబొనర్చుటయు, కాంచీపుర ప్రవేశంబును, వరదరాజాభరణదానంబును, అరుణాచలదర్శనంబును, జంబుకేశ్వర ప్రవేశంబును, శ్రీరంగపురదర్శనంబును, చిదంబర దర్శనంబును, కాళహస్తిపుర ప్రవేశంబును, మరలి కంచికి వచ్చుటయు, శాంతవీరస్వామి పట్టాభిషేకంబును నన్నది

తృతీయాశ్వాసము

—శ్రీ శాంతవీర దేశికేంద్ర శివాచార్యుల మహిమలు—

కం. శ్రీశరభరూప నతహరి
దీశచిదాకాశభక్తహితభవ్యకృపా
వేశ మహనీయ సుగుణని
వేశా వీరావతార విజయవిహారా ౧

వ. మరియు నవ్విధంబున ప్రబల ప్రభావుండై

కం. ఆ శాంతవీర దేశికు
డాశాంతప్రకట నిజ మహో మహిమముచే
దేశాటనంబొనర్ప మ
హో శైవ మతప్రకాశమలరగ వెడలెఁ ౨

వ, ఇట్లు వెడలి మహారణ్యమార్గంబున బోవుచు

కం, కర్కాట ఝష మకర శుభో
దకఁంబై వెలసి సుజనతతిగని వేట్కఁ
బేకొనగ ధరణివెలసిన
యకాావతి యనెడి తటిని యటజేరి మదిఁ ౩

వ. తదీయ విలాసంబులకు సంతసింపుచున్నంత సూర్యాస్తమయంబగుటయు తత్తీరంబునందు ౪

సీ. గగనచుంబిత శాఖికా నికాయవిహారి
పతగకోలాహలోన్నతులు శలగ

నీరంధ్ర కలిత విస్తార ఛదావళి
నడుగునచీకటి నమవుపరప
ప్రకటితస్కంధ దీర్ఘప్రరోహంబులు
దిగజారి భూమిలో తగిలి సొరగ
వితతకోటీర వినిర్గత భుజంగమజాల
భూత్కృతులకు మృగంబులును బెదర

గీ. దిటమునై తగునొక మహావటముక్రింద
విడిసి యచ్చోట శిష్యుల వేట్కనిలిపి
మౌని తన్మూలమున సుఖాసీనుడగుచు
ప్రొద్దు వీక్షించి యయ్యగ్ర పుంగవుండు ౫౯

వ. అందు సాయంసముచిత శివపూజనంబులొనర్చి శివార్పితంబుగావించిన శిష్యజనంబులందందు నిద్రాసక్తులై యుండిరాసమయంబున నర్ధరాత్రంబగుటయు నగ్గురుండు నిజగురుధ్యాన జపానుషంగ౧ కవితాంతరంగుండై యుండుతరి.

—బ్రహ్మరాక్షసుడు తనవృత్తాంతంబు చెప్పుట—

ఉ. అంతకు మున్న యవ్వటమునందు వసించిన బ్రహ్మరాక్షసుం
డంతకు మున్నుబోల్చి ముదమందుచు నేటికి యబ్బె విందునే
డెంతయు వీరలన్ నమిలి యిప్పుడె మ్రింగెద కుక్షినిండ వీ
రంతట నిద్రబోయెదరికేమని వేమరు గంతులేయుచున్ ౬౦

౧. కలితాంతరంగ (?)

కం. దిటముగ నాలుక జాచుచు
కటిపిటియని పండ్లుగొరికి కడువేగమె యు
త్కటముగ దంష్ట్రిలు దీటుచు
నటునిటుగాంచుచును బెలుచనబ్బుర బడుచున్ ౮

వ. ఇట్లా రక్కసుండుక్కటంబున నుక్కు మిగిలి నిక్కినిక్కి యిక్కడ నిదురసొక్కులదక్కిన వీరినిందరిని యొక్కతరి మెక్కెదనని గ్రుక్కిళ్ళుమ్రింగు నవసరంబున న్

కం. గురుడపుడు నిజగురుని సం
స్మరణము తద్దివ్యభవ్య మంత్రపఠన మ
త్తరి నొనరించగ తద్రవ
మిరువుగ రక్కసుని జెవుల మిరవుగసోకన్ ౧౦

వ. ఇవ్విధంబున నమ్మహామంత్రంబులు వినినమాత్రంబున నవ్వటవృక్షంబుననున్న బ్రహ్మరాక్షసుండు వృక్షంబుడిగ్గి నురికి దివ్య జ్ఞానబోధగలిగి సంకల్పిత క్రూరకర్మంబు మరచి యగ్గురుని మ్రోల నిలిచి దీర్ఘదండ ప్రణామంబులొనరించి ముకుళితహస్తుండై యున్న నతనింజూచి యగ్గురుండిట్లనియె ౧౧

కం. నీవెవ్వడవిచ్చోటికి
వేవేగమె వచ్చుటేమి వివరించగ నీ
కేవెరుపు గలదు జెపుమా
భావంబున శంకలేక భాషించతగున్ ౧౨

కం. నిను జూడ రాక్షసాకృతి
గనుపించుచు నున్నయదియు ఘనమృదుభాషా
వినయంబెటువలె గలిగెను
మనుజుడవొ రాక్షసుడవొ మాకు దెలుపుమా ౧౩

కం. అనిన విని రక్కసుండపు
డనఘా నను గారవించి యభయమొసగితే
వినుపించెద మహిత తపో
ధన మద్వృత్తాంతమెల్ల దయతో వినుమా ౧౪

కం నేనొక తపస్వినెపుడీ
కాననమున నుండు పండ్లుగాయలు దినుచున్
మానుగ యీనద్యుదకము
పానంబొనరింపుచును తపంబొనరింతున్ ౧౫

వ. ఇట్లు బహుకాలంబుండి జటావల్కలధారినై శరీరంబు శోషింప మౌనినై తపంబు గావింపుచున్న సమయంబున

కం. యొక దేవాంగన యచటికి
నకుటిలమతి త్రోవదప్పి యరుగుచునుండన్
శుకవాణిని గనుగొంటిని
మకరాంక మదేభమనుచు మదిని దలచుచున్ ౧౬

ఉ. దానియు యూరువుల్ నడలు దాని చొకాటపుముద్దుచక్కులున్
దాని బెడఁగు గుబ్బలును దాని హొయల్ తెలిసోగకన్నులున్
దాని బిసాళి మేనిజిగి దాని విలాసము చూడచూడ నా
మానసమెల్ల జొరగొనె మారుడు తత్సమయంబునన్ వెసన్

సీ. తపమెందు బోయెనో తరళాక్షినెమ్మేని
 సొమ్ముల చకచకల్ సూచినపుడె
జపమెందు జరిగెనో చానమేల్ కీల్గొప్పు
 పూవులు గమగమల్ పొదవినపుడె
మౌనమెచ్చట డాగెనో నాతియందెల
 వెలిబర్వు ఝుణఝుణల్ విన్నయపుడె
ధ్యానమెందరిగెనో మానినీమణిముద్దు
 చెక్కుల మిసమిసల్ చిందినపుడె

గీ. యేమియును తోచదాయె నయ్యిందువదన
మదన మదనాగలీలలు పొదలుపొదల
మదిని తుదిమొదలెరుగక సుదతినొదను
బొదువకదసితి నెంతయు నదురులేక ౧౯

వ. ఇట్లు మోహభ్రాంత హృదయుండనై నయ్యోడ
జయ్యాన దండంజేరి మనోగతంబెరుంగించిన నన్నుం జూచి
యిట్లనియె ౨౦

మ. మము దేవాంగనలంచు గానకిపుడున్మాదంబుతోవచ్చి నే
 మములెచ్చూపొరి బోవనిచ్చియట కామప్రేరితస్వాంతుడై
 కమనోద్యోగము సేయనౌనె కులజా గానయ్య పోపొమ్ము సం
 యమివర్యుల్ నినుజూచినవ్వరె యఘవ్యాసంగముల్ చేసినన్

వ. అని పెక్కువిధంబుల జెప్పిన వినక బలాత్కారంబున కామాంధుండనై కౌంగలించఁబోయిన నద్దేవతాంగనారత్నంబు కుటిల భృకుటిత చటులారుణలోచనయగుచు కోపంబుప్పతిల్ల, గుపుగుపు నన్నుఁవీక్షించి "నీవు తపస్వినయ్యును పరాంగనా సంగమంబు కోరితివట్లగుట నీ తపఁబునకు భంగఁబు బొడమె గావున నీవు బ్రహ్మరాక్షసుఁడవుగమ్మని శాపఁబిచ్చెనంత నేను తచ్ఛాపంబునకు భయంబునొంది యున్మాదఁబుడిగియుపుడు

కం. యో పంకజలోచన యీ
శాపంబెన్నటికిబోవు సదయ హృదయవై
యీపట్లబ్రోవు మనవుకు
కోపంబుడియంతబల్కె కోమలియంతన్ ౨౩

వ. కొన్నిదినఁబుల కీయరణ్యంబునకు నొక్క మహాయతివర్యుఁడు వచ్చు నతనివల్ల నీశాపమోక్షంబగునని చెప్పి యద్దేవతాంగన త్రిదివఁబునకుఁజనియె నాటనుండి యీవృక్షంబునందు వసియించియుండు గావున నేను భవన్ముఖ పంచాక్షరనమేగాక శివమంత్రంబును నాచెవి సోకినంతనె జ్ఞానఁబుగలిగె. శాపవిముక్తుండనయ్యెద నన్నుఁ కృతార్థునిగా జేయవేయని పునః పునః ప్రణామఁబులు చేయుచు ఖిన్నమానసుండై యున్న సమయఁబున నగ్గురువరుండు ౨౪

గీ. జ్ఞానదృష్టి నిరీక్షించి సముచితముగ
బ్రహ్మరాక్షసుతోఁబల్కెఁ భవ్యఫణితి
(శాపమిది మూడునెలలు) జనినవెనుక
మోక్షమగునని దెల్పిన మోదమంది ౨౫

కం. నయమున తన బలగంబుల
రయమున రప్పించి బ్రహ్మరాక్షసపతి ని
శ్చ(యమును దెలుపుచు బలయుతు
డ)యి యాందోళికము మోయ నధ్యక్షుండై ౨౬

వ. ఇట్లా బ్రహ్మరాక్షసుండు నిజ పిశాచగ్రహ సమేతుండై నిజాదృశ్య విద్యాబలంబు(వలన సద్గురుని యాందో)ళికంబు మోయుటకు నధ్యక్షుండై యుండుటకు నాజ్ఞ గైకొని యున్నంత ప్రభాతంబగుటయు సద్గురుండు తత్కాల్య కరణి (జేయందగిన శివార్చనాదికం)బులు దీర్చి యచ్చట నుండి కదలి ౨౭

బ్రహ్మరాక్షసుండు పల్లకినెత్తుకొని బుక్కరాయసముద్రమునకు గురువులను
—దెచ్చుట—

కం. ఆందోళికమున మోదము
గ్రందుగ గూర్చుండి బ్రహ్మ రక్షోగ్రహముల్
పొందుగను మోచి నడువగ
(సందియమింతైన లేక) సంయమి యంతన్ ౨౮

మ :—

తనువాపల్లకి యంతరిక్షమున నుద్యల్లీలతో బోవ రీ
తిని వేగోద్ధతిజే యదృశ్యపటు శక్తిం జూడగా నీ భువిం
జనులాశ్చర్యమునొంద(గాను మదిలోనూహించి యా)రాజసం
దనఘప్రౌఢిని గొల్చుచో నడచె నిర్యత్నప్రభావంబునన్ ౨౯

వ. ఇట్లసమాన మహిమాతిశయంబున దేశాటనంబు సేయుచు (శిష్య జనంబులతోడ నయ్యె)తి బుక్కరాయసముద్రమనెడి గ్రామమునకు బోయి యచట నక్షత్రహ్రదము మలరగ నిర్నిద్రధృతిని యచట నొక్క (మహా వనము నుండగా గాంచి) ౩౦

ఉ :—

అప్పనమందు శిష్య నిచయంబులతో వసియించి భృత్యులా
పుష్పాలు దెచ్చియున్న మది పూనిక్ శివార్చన సేయ పేటికల్
సిప్పటల(ంగ సంతసము నొందుచు) నగ్గురు తీవి గాంచి వా
క్రువ్వుచు తత్పురిం వెలయు రెడ్లతనిం గగన వచ్చి రందఱిం ౩౧

గీ కలిమి వెలయునటుల నెల (మియందరును
చలగి యమ్మహా)త్మ జూడగలమటంచు
కులము చెల్లనితని యలమి సేవించిన
ఫలము నెవరికైన దరమె పొగడ ౩౨

వ. అని యితని చరిత్రంబులు (విని యానందించుచు) యమ్మ)హాత్మని దర్శించి దండప్రణామంబులొనరించి నిలచి యున్న వారింజూచి యయ్యతీంద్రుండు మీరెవ్వరని యడిగిన వారలిట్లనిరి. ౩౩

—యెలమరెడ్లు గురుని దర్శించుట—

కం. (మేమిచ్చటి వారల)మో
స్వామీ మిము జూడ మాకు సంతసమయ్యెన్
వేమరు మమ్మ కృతార్థుల
గామది కరుణింపవలయు కలితచరిత్రా ౩౪

శా :—

మీ పాదం)బులు జూడగంటిమి గదా మీరిందరా మాకికన్
ప్రాపై మేమిట భక్తియిచ్చిన పదార్థంబుల్ మదిన్ మోదమున్
(దీపింపంగను మా) హితంబిచట నెంతో ప్రీతిగావింపు మీ
మాపట్లన్ కరుణా కటాక్షములు నింపన్ బ్రోవుమో సంయమీ

వ. అనిన విని వారలతో (నగ్గురువరేణ్యుండు మీ)రు శూద్రులు మీరొసంగు పదార్థంబులేవిధంబునంగొని శివార్పితంబు సేయందగునని మ(రియునిట్లని బలికె) ౩౬

కం. యేరీతినైన మీరలు
దారంబుగ నిష్ఠలింగధారణ శైవా

చారము గల్గిన యప్పుడె
చేరికను శివార్పణంబు సేయగవచ్చున్ ౩౭

కం. అనిన విని వారలిట్లని
రనఘా మీయందు నొక్క యద్భుత మహిమం
బును జూపిన మీరలు దె
ల్పినరీతిగ సల్పెదము వివేకధురీణా ౩౮

వ. (ఇట్లు జెప్పగా విని) యగ్గురుండు దరహసితవదనారవిందుండై యపుడు వారలు తెప్పించిన శాకాది పదార్థంబులయందు కూష్మాం(డంబులుం)డుటన్ జేసి యందొక బృహత్కూష్మాండంబు దెప్పించి యపుడు ౩౯

ఉ:—
దండనెయందరున్ గన ముదంబొ(నరించగ దెచ్చినట్టి) కూ
ష్మాండముమీద హస్తమటుసాచి వెసన్ స్పృశియింపనందరున్
కొండొక ప్రొద్దుచూచి తను గొల్చిన శంఖిని నామధేయుడ(ం
దుండగమండిహాస వి)హితోక్తుల నిట్లని బల్కె వేడుకన్ ౪౦

గురు కటాక్షముచే కూష్మాండమునందు లింగములావిర్భవించుట.

—రెడ్లకు లింగధారణము—

కం ఈ కూష్మాండము రెంతుగ
చేకొని ఖం (డించి చూచి) చెలువుగ నిచటన్
లోకంబులు మెచ్చగ న
స్తోక మహా గురుకటాక్ష ధోరణి వెలయన్ ౪౧

మ :—

అటులా శిష్యునితోన జల్కొనను దాయం (జేరి భక్తిన్ మహో
ద్ధట) వేగంబున మ్రొక్కి యాఫలము దబ్బల్ సేయగా తద్వికం
కట కూష్మాండమునందు లింగములనేకంబుల్ మహా దీప్తి సం
ఘటితాశాంతములై (న జూచి మదిలో భావించి)వారందరున్ ४౨

కం, కడువిస్మితులై గురునకు
తడయక సాష్టాంగ దీర్ఘ దండములిడుచున్
పుడమిలొ మీ మహిమంబులు
బొ(డగంటిమి యనుచు వేట్క) పొగడుచు నంతన్ ४౩

వ. స్వామీ మీ మహత్వంబు తెలియనెంతటివారము.
మమ్ము కృతార్థులసేయుమని ప్రార్థించిన వార(లంగని
నగ్గురువరేణ్యుం)డపుడా కూష్మాండ సంభవంబులైన లిం
గంబులు వారికి ధారణంబులు సేయించి మంత్రోప
దేశంబులు జేసి అష్టావరణ పంచాచా (రట్స్థల పద్ధతు
లన్నియుం) దెల్పి నిత్యతీర్థ ప్రసాద నియమంబులు తేటపరచి
యనంతరంబు ४४

ఆ. వె. అపుడు గురుడు వారి విపులైక భక్తి
గైకొ(ని వారలభీష్టంబు దీ)ర్చి
మరి శివార్పితంబు మక్కువతో జేసి
తుష్టుడై సుఖోపవిష్టుడగుచు ४౫

వ. మరియును తద్భక్త కృతోపచారంబులకు సంతు(ష్టుండై యనుగృహీతులైన) శివభక్తులకు బుక్కరాయసము(ద్రమువారని కులనిర్ణయంబు జేసి సువాసిన్యలంకార మాంగల్య (ద్రవ్య విక్రయ వ్యాపారంబు(లు సేయుచు మా సిం)హాసనంబునకు ననవరత భక్తియుక్తులగుచు శిష్యులై వర్ధిల్లుడని యాశీ
వర్దించి యచట ౪౬

గీ. యచట శంఖిణి య(ను వాని బిలిచి యపుడు
నియమం)బున వారికి ననుదినంబు
నిత్య భక్తి శివాచార నియమములకు
నుండ నియమించి యచ్చటనుండి కదలి ౪౭

—పెనుగొండ నగరాగమనము; కృష్ణరాయకృత సన్మానము—

కం. పెనుగొం(డ పుర సమీపము
ననఘుడు బ)లు శీనితోన నడుగుచునుండన్
జనులు మరికొందరచ్చట
కనుగొనిరయ్యతివరేణ్యు ఘనతర పుణ్యున్ ౪౮

కం. వారక నిరుదెస మోసే
(వారెవరును లేనియట్లు పల్లి)కి లను దా
నూరకె యొప్పుచు నంమను
దారత గూచున్నవారు ధన్యులని మదిన్ ౪౯

ఉ. చూపరులెల్ల నిట్లు కడుచోద్య మ(యంబగు సద్గుణాఢ్యుఁడై)
యా పెనుగొండ పట్టణమునందు చలంగెడి కృష్ణరాయ భూ
ధ్వీపతి చేరి తద్విధము దెల్పిన యబ్బురమంచు నాతడు
ద్దీపిత తేజుడై వెడలె ధీ(రతనొందుచు చూడ వేడుకన్) ౫౦

వ. ఇట్లు చతురంగబలసమేతంబుగా పురంబు వెలుపడి వచ్చి యయ్యతిచంద్రుం (డత్యద్భుతంబుగా) వచ్చు మహా మహిమోన్నతిన్ జూచి (యాశ్చర్యంబు నొంది నగర వా)సులైన సకల విద్వత్కవి భట గాయకులన్ బిలుచుకొని వచ్చి యప్పుడు.

కం. యతిని నెదుర్కొని బిలుచుక
నతులిత కుసుమోపవన(మునందునె విడదిన్
చతు)రత విడిపించి శుభ
స్థిత చెలగగ వందనంబు జేసి నిలచినన్ ౫౧

కం. జంగమ దేవరయట నిత
డంగజహరునంతవాడటంచు(ను మదిలో ॥
జంగమ దేవ మహా)త్వ మ
భంగుర మతి యిట్టిదనుచు పౌరులు బల్కన్ ౫౨

వ. ఇట్లు పల్కుచున్న వారి పల్కులు విని యయ్యతివద్దనున్న (శిష్యజన పరివారంబు)లం జూచి మా

గురుండు మహానుభావుండు మీరలేమి పరీక్షించినసది యెల్ల నిదర్శనంబు సేయుదురనిన విని యా విద్వజ్జనంబులు (కౌతుకంబు నొంది) ౫౭

—బధిరవిప్ర సంభాషణము—

కం. వివరించగనడు మంత్రపు
జెవుడౌదవిన యొక్క విప్రు జేరబిలిచి యీ
యవని సురుతో ప్రసంగము
ప్రవిమలమతి మీ గురుండు భాషింప తగున్ ౫౪

వ. (మావద్దనుండు యీ విప్రవ)రునితో సకల శాస్త్రి ప్రసంగంబుల భాషించిన మీ గురుండు మహాత్ముండు సకల శాస్త్రి ప్రవీణుండని తెలియుదుము. ౫౯

కం. అనిన విని శి (ష్యులపుడా
యన)ఘమతిన్ జెవిటివాని నయ్యతిచంద్రున్
గనజేసిన యతియా వి
ప్రుని గని కరుణారసంబు పొంగుచునుండన్ ॥ ౫౦

వ. ఆత్మగతంబున.

చం:—
(బధిరుని దెచ్చి) నారిటకు బ్రాహ్మణులందరునైన నేమి నా
యధిక తపోమహత్వములు వ్యర్థముతెల్లను నిత్య ...

నిధి గురు తత్ప్రభావ (ములనెంచక యాత)ని చౌడు బోవగా
మధురవచో విలాసములు మాటికినుత్తరమీయ జేసెదః ౫౮

వ. అ(ని మహా మహిమాన్వితుండగు నమ్మ)హా
గురుండు తన దివ్య జ్ఞానంబునం దలంచి నిజగురుధ్యానంబు
సేయుచు నతని కరుణార్ద్రదృష్టిని జూచిన ౫౯

కం. చెవుడెందు బోయెనో కథా
(శ్రవణంబులు సకల శబ్దసంభాషణముల్
వివరింపనయ్యె నపుడా
యవనిసురుడు సంతసించి యతివరుతోడః ॥ ౬౦

కం. ఏమందు జేసితిరో మది
నేమందు భవన్మహత్వమిదె నా చెవులం ॥
దామందము బోనడిచె క
దా మందరధీర సుగుణధర్మవిచారా ౬౧

వ. అని పలుకుచున్న సమయంబున వారి యుత్తర
(ప్రత్యుత్తరంబులు విని యందరు నద్భుతంబొందుచుండ విద్వ
జ్జనంబులు శ్లాఘనంబులు సేయుచు నీ మహాపురుషుండెంతటి
మహిమాతిశయప్రభావుండవి యుల్లంబుల రంజిల్లంగ గల్లన
బొగడుచు మాయుచేయని మెచ్చుచుండ నంత నా రాజు గురు
వర్యుని (ప్రభావాతిశయంబులకు సంతసించి యతని బిరుదావళీ
సమేతంబుగా దోడ్కొని నిజపురంబు ప్రవేశించె నంత. ౬౨

శా. భేరీభాంకృతులుల్లసిల్లగను గంభీర ప్రభావైక మే
ధారూఢిన్ రహితోరువాహక సమేతాందోళికారూఢుఁడై
పౌర శ్రేణులు నాత్మలన్నిజ మహత్త్వంబెన్నుచుం జూడగా
చేరెన్ సంయమి రాజశేఖరుడు సుశ్రేయః కళానందుఁడై

వ. ఇట్లు సంచారము వచ్చిన గురుచంద్రునకు సక
లోపచారంబులొదవునట్లుగా సపర్యలు జేసి యపుడు. ౬౪

కం. వచ్చిన గురునకు గ్రామము
లచ్చుగ బహువస్తువాహనాదికముల్ బల్
మెచ్చుగ బహుమానంబుగ
నిచ్చె విహిత భక్తితో మహీపతివేడ్కన్ ౬౫

వ. మరియుననేక బిరుదావళులొసంగి యయ్యతీం
ద్రుని పేర నొక మఠంబు గట్టి యందున నగ్గురువర్యుని నుండు
నట్లుగా జేసి యపుడు. ౬౬

గీ. పాడిగలిగిన గోవులపారము గను
మఠముకొసఁగి భక్తి కమ్రతఁ బూని
జనవిభుండిట్లు సకలోపచారములను
యతివరేణ్యుని సంతోషయుతుని సేయ ౬౭

కం. గోష్ఠంబున నొదవిన బ
హ్వాజ్య క్షీరాదికములు హిత శిష్యగణా

ಪೆನುಗೊಂಡೆ ತಾಲ್ಲೂಕು ಹೊಸಕೆರೆಯಲ್ಲಿರುವ ಶ್ರೀಸಂಸ್ಥಾನದ ಜಗದ್ಗುರುಗಳ ಗದ್ದಿಗೆಗಳು

దీక్షితములుగాగ యతి
శ్రేష్ఠుడు శివపూజ దినము సేయుచునుండన్ ౭౮

కం. పాలును పెరుగును వెన్నయు
మేలగు సద్యోఘృతంబు మెలుకువతో శి
ష్యాళి యొదగింప నా వ్రత
శీలుండభిషేకములను సేయు శివునకున్ ౭౯

వ. ఇట్లాయతివర్యుండు క్షీరాదికంబుల శివాభిషేకంబు
లును శివార్పితంబులును గావింపుచుండి యపుడు, ౮౦

—కరువిన మరుళయ్యగారి గోపాలన క్రమము—

కం. గోవత్సంబుల సతతము
గావగ నొక శిష్యు బిలచి కట్టడిసేయన్
ప్రావీణ్యంబున నాతం
డేవేళన్ వత్స రక్షణోహామతియై ౮౧

సీ. పేడులబెట్టి గంభీరారవంబుల
వెంబడి బిలిచి నెయ్యంబుమీర
సొంపున దువ్వుచు సుఖలీల చొక్కగా
నఖముల గీరుచు నయముతోన
పచ్చని పచ్చికె మచ్చికల్ బచరించి
పసమించమెంతయు మెసవజేసి
దాటుట దాటంగ తనవెంట వెంటనె
గంతులు వేయ సంగతులు నేర్పి

గీ, తొడరి తల్లులు వచ్చిన దూటు కొనగ
పట్టి కట్టుచు విడుచుచు పటిమమెరయ
త్రాళ్ళు తలుగులు లేక నెంతయు గడంగి
వత్సముల బ్రోచు నబ్బాలుడుత్సుకమున ౬౨

గీ, పశుపతిత్వంబు తనయందు బరిఢవిల్ల
ధరణిలో సాధువత్సలత్వంబు నెరప
నవతరించిన యా శంభుడనగ నతడు
వత్సలుండై గాచె సద్వత్సములను ౬౦

గీ, తెరలునపుడు హొమ్మన్న మరలునపుడు
మరులు బుట్టింప దూడల మమత దెలిసి
వరుస కరువిన మరుళయ్యా వారటంచు నా
తనికి పేరుబెట్టె నయ్యతివరుండు ౬౧

వ. ఇవ్విధంబుగా నగ్గురుండు కరువిన మరుళయ్యా వారని పేరుబెట్టి శిష్యులయందు సంచరించుకొని సద్భృత్తిచే కాయకంబు చేసుకొని గురుస్మరణంబేమరక యుండుమని యానతిచ్చిన నాటినుండి యా శాంతవీరస్వామికి మరుళ రాజేంద్రస్వామియను (పేరు) గల్గె యనంతరంబ నమ్మహాను భావుండచ్చటినుండి నూతన తటాకపురంబునకువచ్చి యందొక్క మఠంబు గట్టించి యచ్చట ననేక కాలంబు ననేక శిష్యులను ధన్యులనుగావించుచుండి యనంతరంబ నిజగురూపదిష్టప్రకారంబున

నారాధ్యుల పంశమందొక్క బ్రహ్మచారిని దెచ్చి పూర్వో క్తప్రకారంబుగా నుపదేశించి పట్టంబుగట్టి సకలమైన బిరుదు లొసంగి సమస్త ముద్రలఁ దెలియఁజెప్పి, యతనికి కరిబసవరాజస్వాములని పేరుబెట్టి ఈ సింహాసనంబు ప్రబలింప సేయుమని యాశీర్వదించి యట గురుధ్యాన నిరూఢమానసుండై నిరస్తాంతఃకరణుండై లింగైక్యంబునొందె యనంతరంబ కరిబసవదేశికేంద్రుండు మహా ప్రభావ శక్తియుక్తుండై నిజగురు చోదితాజ్ఞాప్రకారంబున శిష్యులకుపదేశంబులు సేయుచు, మరియును యివ్విధంబున నిజమహిమంబులు జగద్విఖ్యాతంబులుగా సేయుచు నపుడు, ౯౫

—శ్రీ జగద్గురు కరిబసవరాజ దేశికేంద్ర శివాచార్యుల మహిమలు—

కం. మునుకొని యందుండి ముదం
బొనరగ వైభవమొలపఁ నుత్తర దేశా
టన మొనరించగ వెడలెను
తన మహిమము గాంచి సుజనతతి వినుతింపఁ ౯౬

సీ. దుష్ట నిగ్రహంబును శిష్టపైక పరిపాల
నంబొనచుఁచు విలాసంబు మెరయ
తగ వేడువారికెంతయు నిష్ట లింగ
ధారణములు సేయుచు క్రమముతోన
యెచ్చోట వైపైన నచ్చోట మఠములు
గట్టింపుచును చాల ఘనత వెలయ.

పరగంగ నందుండు భక్తులొసంగిన
పూజలు గైకొంచు పొందికలర

గీ. నివ్విధంబున దేశంబులెల్ల గనుచు
బోవుచుండగ నట బిజాపురమనంగ
వెలయ నొక పట్టణము గాంచి వేడ్క నందు
నాత్మబిరుదావళులతోడ నధిగమించె ౭౭

గీ. ఆ విజాపురమేలెడి నట్టి రాజు జగతి
నిజకీర్తిఁ జాల మించగ నిజాము
బాదుశాయి యనంగ శుంభత్ప్రతాప
శాలి చెలువొందు విక్రమోద్వేలుఁడగుచు ౭౮

శా చండ ప్రౌఢమనా మహీపతికి నిచ్చల్ మెచ్చుసేయన్ వజీ
రుండై సంపదులుల్లసిల్లగను దోర్భూయిష్ట శౌర్యాఢ్యుదే
హండేపంశకులాబ్ధిచంద్రుడన విఖ్యాతిన్ మహా వైభవో
ద్దండుండై హనుమక్షితీశుడలరన్ ధర్మప్రభావంబులన్ ౭౯

మ. శివపూజా పరతంత్రచిత్తుడయి సుశ్రేయః కళాశాలియై
శివభక్తిప్రియుడై శివాలయ ముఖ శ్రీ దివ్య సంతానుఁడై
శివయోగాశ్రయుడై చలంగి విజయస్తోమాఢ్యుడై యొప్పు భూ
ధవకోటుల్ వినుతింప నాతడు మహా భోగక్షమాశాలియై ౮౦

—బిజాపురమందు వజీరహండే హనుమక్షితీశుడు గురువులఁ గనుట—

మ అతడా సద్గురు చంద్రురాక విని హర్షారూఢ చిత్తుండై
హితులున్ పుత్రులు వెంట వేడుకలతో నేతేరవీథిన్ ప్రజా

తతిగోల్వ౯ జనుదెంచి భక్తి చెలువొందంగాంచి వేవేగ న
య్యతి పాదంబులుజేరి మ్రొక్కులిడి నెయ్యంబొప్పగానిట్లనె౯

కం. మీ పాదంబులు గంటిమి
మా పాపంబులు తొలంగె మహిత చరిత్రా
మా పూర్వపుణ్యఫల మీ
రూపంబున నబ్బెగా సరోజహితనిభా ౮౨

కం. మా యింటికి విచ్చేయుము
సేయగవలె నందు మీరు శివపూజనముల్
ధీయుత నా విజ్ఞాపన
త్రోయక గైకొమ్ము భక్తితోయజమిత్రా ౮౩

వ. అని యిట్లు బహుప్రకారంబులుగా ప్రార్థించిన హిందేవంశ ఖాండనిధి సుధాకరుండైన హనుమక్షితీంద్రుని కటాక్షించి యతనిభక్తి మేధానుషక్తికి మెచ్చి వచ్చెదనని యచ్చట నుండి కదలి, ౮౪

మ :—
అతిచిత్రంబుగ పంచవర్ణముల డంబౌటెక్కె మెత్తించియ
ప్రతిమానప్రభలీను మేలు బిరుదుల్ బట్టించి యాందోళికల్
హితలీలామతినెక్కి వీధిచెలగ౯ హిందూఫకీరంచునం
చితరీతి౯ బొగడించుకొంచు చనగా జెన్నొందనవ్వీధుల౯

వ. ఇవ్విధంబున సకల బిరుదావళీ సమేతుండై భట గాయక వందిమాగధులు ముంగల నడుచుచు హిందూ ఫకీర

శిఖామణియని పొగడు శబ్దంబులు మిన్నుముట్ట బహువైభవంబులతో బోవునెడ దత్కోలాహలంబప్పట్టణంబునంగల మ్లేచ్ఛనివహంబులతో ఫకీఱు వినినవారలై యా సమయంబున.౮౯

రగడ. ఆ పురమునగల యందగు వీధుల
ప్రాపుగగచ్చుల బరగుమసీదుల
తొలగకయుండిన తురకఫకీరులు
విని యారవళిని వేవేగంబున.
పనుపడి చూడగ పటుకోపంబున
పండ్లుకొరుకుచును బాధజవంబున
కండ్లెరచేయుచుకడగి రవంబున
కెంజీసైవో కే ఖబరనుచును
అంజామీయా ఆవురెయనుచును
ఇసుదునియామె హిందు ఫకీరీ
జసుతాతేహై జీయసిదూరీ.
యొకరినొకరి బిల్చుక నాజాడను
టిక మకమైడిండినమతి తోడను
లాటీకాహై లారేయనుచును
లోటాకారే చలోరె యనుచును
జంగిల్ జాంగి చెంగులు దాటుచు
బంగీతిత్తుల దారగవైచుచు
గుడిగుడి బుర్రలు తొడిబడవైచుచు

కడువడినడచుచు గంతులువేయుచు
యాహిలాహి మౌలారేయనుచును
వాహువారే వాహ్వావాయనుకొనుచును
హుక్కాదీయుచు హోయలుగ దూగుచు
భుక్కుభుక్కురన పొగలువిడుచుచును
యలమి పొడవుగల యినుపసరిపెణలు
ఘళఘళమనగా కాలనీడ్చుచును
కత్తులు థళథళ కాంతులు వెలయగ
మత్తిలియంతయు మార్కొనిచలగగ
తలలిరబోసుక తడబడదూలుచు
బలురక్కసులన బారుచు గ్రాలుచు
హూంకరింపుచును హోహోయనుచును
శంకలేక విచ్చల విడిగూయుచు
పేర్లనుడువుచు పకీర్లరీతిగ
వచ్చియాగురుడు వచ్చు హోయల్గని
మచ్చరంబునను మలసిఖదేరని
అడ్డగించిరిటు విడ్డూరంబున
అడ్డితెలియకనే యాసమయంబున ౮౩

వ. ఇవ్విధంబున తురకఫకీర్లు కరకుసూపుచున్నంత ఈ వృత్తాంతంబు విని యప్పట్టణంబేలు బాదుశాయి చతురంగ బలంబులు గొల్వవచ్చిదుర్ధరంబగు నయ్యార్భటంబుజూచి

యిరుగెలంకులవారికి నడ్డంబుగానిలచి యచ్చట బిడారంబులు గావింపజేసి యప్పుడు. ౮౮

కం. ఖాజీలను రమ్మని తగ
వాజబిగా వీరివారి వాదంబులు మా
వాజిగ దీపుఁడమటన్న వి
రాజిత మతులగుచునపుడు రయమునవారల్ ౮౯

వ. ఇట్లు తద్రాజప్రేరితులై యా శైవ శిఖామణి యగు నమ్మహాత్ముని సమీపంబునకు ఫకీర్లను కొందఱిఁ దోడ్కొనివచ్చి యవ్వీధియందు గద్దియపై గూర్చున్న నతనింగని యుచితప్రకారంబున గూర్చుండి యిట్లనిరి. ౯౦

బాదుషాయి సభయందు ఫకీరులతో వాదించుట

కం హిందూ ఫకీరి యీధర
సెందైనాగలదె మీరలెల్లపై తిరి మా
యందు ఫకీరులు నిజమది
నిందలపగ తురకలౌట ధీరతవెలయుఁ ౯౧

వ. అనిన విని యగ్గురుండు వారలతో నిట్లనియె. వినుండు రాగవిరక్తుండై గురూపదిష్టమార్గంబు విప్ప కాషాయవస్త్రాదిక చిహ్నంబులందనరి భిక్షాటనంబున వర్తించుచునుండు యతియనందగు మీయందు మ్లేచ్ఛ భాషణంబుల

తగు ఫకీరనంబరగునిది మీరెరుంగక మమ్మాక్షేపించితిరి. మరియు వినుండు— ౯౨

కం. ముల్లా శాస్త్రింబున నీ
సల్లలిత విచారములు ప్రశస్తంబైయుం
దెల్లెడ హిందు ఫకీరన
జల్లదె మాకెంతయును ప్రసిద్ధియుకాదా ౯౩

వ. అని యిట్లు వారి ముల్లాశాస్త్రింబులయందు నిదర్శనంబుజేసి తదర్థంబులు వివరించి జెప్పినంగాని వారు వినక మీరు బహు విద్యాబలంబున చెప్పెదరింతియ కాని మరి యితరంబుగాదు మీరు మేమడగిన రీతి పరీక్షాప్రమాణ నిరూపణంబుగా నొక్క మహిమంబు చూపిన వినియెదము. మిమ్ము మహాత్ములని తెలిసెదము. మీకు సకల బిరుదులు చల్లునని పొగడెదమనిన విని యగ్గురుండిట్లనియె. ౯౪

కం. ధరణిని యీ కలియుగమున
నరయ మహత్వంబు చూప నగునేయైనన్
గురుని కటాక్షముగల్గిన
నరుడుగ నటులౌను మీరలడగిన రీతిన్ ౯౫

వ. అనిన విని వారలాపల్కులాలించి బాదుశాయి చెంగటికిబోయి తద్విధంబంతయు నెరింగించిన నతండట్లకాక యని యుప్పుతప్పురపీఠికా మధ్యంబున విస్తారంబుగా నొక్క

గుండంబు ద్రవ్వించి యందు బంధురంబులుగా నింధనంబులు వేయించి జ్వాలాభీలంబుగా నగ్నిచెరవులుగొల్పించి యందు ౯౬

ఆ వె. గొప్ప యినుపగొలుసు కొమరొప్పవేయించి
కరుగునట్లుగాగ కాగజేసి
యిరుగెలంకువారి నెలమితో బిల్చి యా
గొలుసు సూపి వేగ బల్కెనపుడు ౯౭

కం. మీరెండు దెసల గల్గిన
వారలతో నెవరు దీని వరుసతొ దీయ౯
నేరుతురు వారె శ్రేష్ఠులు
ధారుణిలోననుచు బల్క దర్పోద్ధతులై ౯౮

వ. ఇవ్విధంబున నిర్ణయించి చెప్పిన మాటలకు నిరుదెసలవారు సమ్మతించిరా సమయంబున తురకఫకీరులు గుంపులుగూడి యా సరిపెణను దీయ గమకించి. ౯౯

సీ. దీ౯ దీనటంచును తెర గొప్పగావచ్చి
బాపురేయని వెన్క బారువారు
నెనయనొద్దికవచ్చి యేబడా ముష్కిల
టంచును మదిబెబ్బరించువారు
కహకహాయనిబోయి కదువడి చొరలేక
గొణగుచు నిందందు జుణుగువారు

లుంగీలు జేజుట్టి ముంగల రాలేక
హల్లారె యని సందులరగువారు ౯౯

గీ. నగుచు పటురోషమునను తద్భృగ భగాయ
తానల జ్వాలలకు నిల్వబూనలేక
వెరగుపడి దిక్కు తెలియక తురకలెల్ల
నిలచి మాచేతగాదని పల్కిరపుడు ౧౦౦

కం ఇటువలె భయవిహ్వాలులై
దిటములుడిగి యూరకున్న తెరగెరగి మహో
ద్ధట వృత్తి వారినందరి
నటుబొమ్మని బాదుశాయి యతివేగమునన్ ౧౦౧

కం. శైవగురువర్య గనుగొని
మీవారిలో నెవ్వరైన మెలుకువ తోడన్
వేవేగమె యా సరిపెణ
రావింపగజేయుడనిన రయమున గురుడున్ ౧౦౨

—గురువరేణ్యుని యనుగ్రహంబున శిష్యుండు అగ్నిగుండమందుండిన
ఇనుప సరిపెణ దెచ్చుట—

వ. దైవయోగంబిది గురుకారుణ్యంబెట్టిదో యట్లనే కానిమ్మని తనయొద్దనున్న నొక్క బ్రహ్మచారినిం బిలిచి నుదటపై విభూతిరేఖలనిడి • వత్సా ! యీయగ్నికుండంబున

నున్న యినుప సరిపెణ తెగచి తెమ్మని యానతిచ్చిన
యబ్బాలుండు ౧౦౩

చం :—

గురునిపదాంబుజంబులకు గొబ్బునమ్రొక్కుచు నాత్మయందు సు
స్థిరమతి శంకలేక కడుచెల్వుగనవ్వుచు ౧ డాయచేరి త
ద్గురుతర వహ్నిలోగొలుసు కోమలహస్తముతోన దెచ్చె స
ద్గరిమకొలంకులోని బిసకాండము హంసముదెచ్చుకైవడిన్

గీ. తెచ్చియపుడు బాలుండు తెలివిమీర
నిశ్చలుండై యగ్రగన్నేర్ల సరము
విధము నగ్గురుపాదారవిందయుగళి
నునిచె గురుపూజజేసిన యోపుగోప ౧౦౪

—బాదుశాయి భక్తిచే శ్రీవారికి ఓరుదులొసంగుట—

వ. ఇట్లు తెచ్చిన నయ్యద్భుతంబగు గురుమహత్వం బుగాంచి యందరు నాశ్చర్యంబునొంది సూచుచుండిరాసమయంబున బాదుశాయి విస్మితహృదయుండై హిందూ ఫకీరను పేరు చెల్లు నీమహాత్మునకు సమానంబులేదని మదినెంచి లేచి కుర్నీసులుజేసి తమ కులమందు గలిగిన కాటిపావడయు నినుప సరిపెణయు మొదలుగాగల బిరుములన్నియు నగ్గురు సాన్నిధ్యంబుననునిచి. "కాటి కరిబసవరాజేంద్ర స్వాము"లని

౧ చెల్వుగనవుగడాయ (క)

పొగడించి దండప్రణామంబులు చేసి యనేక విధంబులన్గొని యాడి మరియు ననేక బహుమానంబులొసంగి బనిచిన యనంతరంబ హనుమద్వరావల్లభుండవ్విధంబంతయుఁ గాంచి పరమసంతోషహృదయుండై యగ్గురువరేణ్యుని సకల బిరుదావళి వెలయఁ దోట్కొని మహోత్సాహంబున నిజ మందిరంబునకు బోయి యచ్చట ౧౦౬

కం చతురత శివపూజ శివా
పితమును గావింపజేసి ప్రియమలరారఁ
తతభక్తి యుక్తితగన
ప్రతిమ మతిని యతని కృపకు పాత్రంబయ్యెఁ ౧౦౭

వ. ఇవ్విధంబున సకలోపచారంబుల నయ్యతీంద్రుని సంతుష్టహృదయునింగావింపుచున్నంత. ౧౦౮

—గురువరుడు ఢిల్లి మక్కా క్షేత్రంబులకేతెంచుట—

కం. అచ్చట కొన్ని దినంబులు
ముచ్చటగా చలగనుండి ముందర జనుచుఁ
హెచ్చుగ ఢిల్లికి జని గురు
డచ్చుగ తత్ప్రాభవముల నరయుచు జనగాఁ ౧౦౯

వ. ఇట్లు చనిచని మక్కా సమీప భూములకుం బోయిన వీరలు వచ్చినట్టి మహా వైభవంబులు జూచి యందున్నవారలు మక్కా బాదుశాయియొద్దకుం జని వీరు మన

బిరుదులు ధరియించుకొని వచ్చుచున్నారని విన్నవించిన యా బాదుశాయి చతురంగబలసమన్వితంబుగా వచ్చి యతనింబావి యొక్క మహోద్యానంబున విడియించి తానును తత్ప్రదేశం బున విడిచి యయ్యతీంద్రుని సముచితప్రకారంబుగా సందర్శ నంబొనర్చి యొక్కచో సమీపంబున గూర్చుండి యిట్లనియె.

కం. అరయగ మీకెక్కడ నీ
  బిరుదుల నెవరొసగినారు పేర్కొని జెపుడా
  సరవిగనన నతడు విజా
  పురమున మాకొసగినారు పొల్పుగననినన్ ౧౧౧

  వ. ఇట్లా పూర్వోత్తరంబంతయు నానుపూర్వికం బుగా నిజ శిష్యులతో దేటపడం చెప్పించిన విని యతండు మంచిది వినవలయు కనవలయునని యపుడు— ౧౧౨

కం. వారికి శివపూజార్థము
  చేరిక సామగ్రి బంపి శిష్టత మెరయన్
  గౌరవమున శివపూజయు
  సారెకునాతడును నిష్ఠసలుపుచునుండన్ ౧౧౩

  వ. అంతకు మున్ను బాదుశాయి నిజశిబిరంబున నయ్యతీంద్రుని యేవిధంబు పరీక్షించెదనని, ౧౧౪

ఉ. అత్తరి బాదుశాయి కుటిలాత్మకుడైన పకీరుని దెల్పను
  న్మత్తుడునై యనేకవిధ మాంసములుంచిన పెట్టె వేగ నా

యత్నముజేసి దానిపయినంతట బీగము లక్క ముద్రలన్
హత్తిలగూర్చిన భృత్యనిచయంబుల రమ్మని బిల్చి యిట్లనెన్

కం. ఇదిగొంచుబోయి మీరలు
పదిలంబుగ నమ్మహాత్ముపాలికిజని సం
మదమున నాతనియొద్దను
కుదురుగనటులునిచి వినయ కోవిద బుద్ధిన్ ౧౧౬

కం. ఈపెట్టియ మీగురునకు
చేపట్టి సమర్పణంబు సేయించివెసన్
మాపాలికి తెమ్మనె మా
భూపాలుండనుచు బల్కి పొందికతోడన్ ౧౧౭

కం. మించియతడు గురునకు న
ర్పించిన యంతటను మీరు పెట్టియవేగన్
గ్రొంచునిటకు రావలయు న
టంచున్ తెలుపగనె వారలతి మోదముతోన్ ౧౧౮

వ. ఇట్లు కైతవంబుగా బంచినవారలా కరండంబు గొనివచ్చి యయ్యతివర్యునకసతి దూరంబుననుంచి నిజవిభుండు దెల్పిన విధంబెరుంగించిన విని యమ్మహాత్ముండిది కృత్రిమం బుగాబోలునని తలంచి నిజగురుధ్యానంబు జేసయిపుడు ౧౧౯

మ. వెసగర్భూతి శివాభిషేకజలముల్ ప్రోక్షించి యాపెట్టియన్
పసమీరన్ గనిపెట్టిపై నిజకరాబ్జంబందు చెల్వొందు మే

అసమానంబగు నాగబెత్తమున నొయ్యందట్టి నైవేద్యమిం
పెసఁగఁగైకొనె మాగురుండెలమితో నీపెట్టి గొన్పొండనన్

కం. వారదిదెచ్చి రయంబున
చేరి తగన్ బాదుశాయి చంతనునపగా
గౌరవమున నిజముద్రలు
సారెకు వీక్షించి దాని సరగున దిగిచెన్ ౧౨౧

వ. ఇట్లా పెట్టియందెరచి చూచిన

కం. గంధఫల జాజి నవ (మధు)
బంధూకాది ప్రసూన పటుమధురఝరీ
బంధురమై చలగెను త
ద్గంధవహములచట ఘుమ్ము ఘుమ్మని బొవవన్ ౧౨౨

—మక్కా బాదుశాయి గురువుల మహిమంబులకద్భుతంబొంది
బిదురులొసంగుట—

వ. ఇవ్విధంబున పెట్టె మధ్యంబునసున్న మాంసఖండంబులన్నియు దివ్యకుసుమంబులగుటయుంజూచి యబ్బాదుశాయి యద్భుతంబొంది వీరి మహాత్వంబు తెలియలేక పరీక్షించితిమి, వీరియందు సదాశివుండు నిశ్చయంబుగానున్నవాడు గావున వీరు సర్వోత్తములని తెల్సి యప్పుడు పకీలతోఁగూడన్ వచ్చి మెచ్చికొనియుండి మరియును ౧౨౩

గీ. పసురువన్నియ వస్త్రముల్ పసురుగొడుగు
నమిలికుంచయు భేరిపై యమరజేసి
మరియు తమమేలి బిరుదులగ్గురువునకును
బహుమతులొసఁగెనపుడు బాదుశాయి ౧౨౪

వ. ఇవ్విధంబున నొసంగిన బహుమతులుగైకొని సంతుష్టహృదయుండై మరలి బిజాపురంబునకు వచ్చి యచ్చట భక్తజన నిర్మితంబైన మఠంబుననుండి తద్దేశంబునగల శివదూషకుల శిక్షించి శివభక్తగణంబుల కరుణాకటాక్షంబున వీక్షించి వేడినవారికి లింగధారణంబులు సేయుచు కొన్ని దినంబులందుండి హనుమధరాధినాథునిఁ బిలుచుకొని వెడలి మార్గంబున ౧౨౫

—యాదగిరియందు సత్యశరణికి గురుబింబంబు గన్పించు సరపణి నొసంగుట—

కం. యాతగిరియనెడి గ్రామం
బాతతమతి చేరియందు నతులిత ధృతి సం
ప్రీతిగ నిలువగ నచ్చట
ఖ్యాతిగ వీరాంబయనెడి యంగనయలరన్ ౧౨౬

గీ. సత్య శరణియనుచు సకల జనంబులు
ప్రత్యహమును తన్ను ప్రస్తుతింప
నిత్య శైవభక్తి నిర్మల జ్ఞానంబు
సత్యుదార గరిమ నలరియుండి ౧౨౭

వ. వచ్చియున్న గురునించూడవచ్చి సాష్టాంగదండ
ప్రణామంబులుజేసి కరంబులు మోడ్చి యిట్లనియె. ౧౨౮

కం. యో సద్గురు చూడామణి
నాసుకృత విశేష మేమనంగలదానన్
నీసన్నిధి బొడగంటిని
భాసురముగ నీదుకృపకు పాత్రంబయితిన్ ౧౨౯

కం. రావలయును మాయింటికి
నీవేళ శివార్చనంబు నెలమిగ నిచటన్
గావించవలయు నీపద
సేవాసంపదలు కరుణశేయవె మాకున్ ౧౩౦

మ:—

అనిప్రార్థించి నిజాలయంబునకు సమ్యగ్భక్తి సంయుక్తి పెం
పొనరన్ దోడ్కొనిపోయి కంబళబృసీత్యోదారు పీఠంబుపై
వినయంబొప్పగ నుండగాను కడు వేవేగన్ శివార్చన్ విధుల్
ఘనయోగాప్తి శివార్పితంబును తగన్ గావించగా సేయగన్

కం. తుష్టుడయి ప్రీతితో నుప
విష్టుండై గురుడు దనరువేళను భక్తిన్
శిష్టతనవ్వీర మతా
సాష్టాంగ ప్రణతిజేసి సముచిత రీతిన్ ౧౩౨

చం.—

అనవరతంబు తావక పదాబ్జములందును మ్రొక్కు మస్తకం
బును భవదీయ సత్కథలు పూనివినంతగు కర్ణముల్ ముదం
బొనరగ మీసపర్యలకు నొందిన హస్తములున్ తదీయ మూ
ర్తినిలుపు చిత్తమున్ వెలయ ప్రేమనొసంగవె మాకునెప్పుడున్

వ. మహాత్మా మీదర్శనంబు మాకు నిరంతరంబు గలుగంజేసి కరుణింపవేయని విన్నవించిన సత్యశరణియగు వీరమాంబ సద్భక్తి వినయ ప్రణయ వాక్యంబులకు సంతోషించి యపుడు ౧౩౪

కం. మునుకొని నిజ పాదంబున
నెనచిన మేలైన యట్టి యినుప సరిపెణ్
చనవున చేకొని యప్పుడు
గొనకొని యాసత్యశరణి కొమ్మని ప్రేమన్ ౧౩౫

ఉ. కోరికెమీర దీనినొక కుంభములో కడుభక్తితోడుతన్
చేరిచి నీవు నిత్యమును నేమమెలర్పగ ప్రొద్దుప్రొద్దునన్
ధీరతయందుచేరి కడుతెల్విగ మూకుడుదీసి దీనిలో
కూరిమిజూడ కన్పడును గొబ్బున సద్గురుమూర్తి నిచ్చలున్

వ. అని యాసరిపెణయు విభూతియు నాశీర్వదించి యొసంగి నావిధంబు గురుసందర్శనంబుసేయుచు శివభక్తుల యందత్యంత శుశ్రూషలొనర్చుచు సుఖంబుండుమని యావ

తిచ్చిన యందుండి ముందర దేశాటనంబుసేయుచుం జనియె. నంతనా సత్యశరణి గురూపదిష్టప్రకారంబున నొనరించుచుండ నొక్కనాడు ప్రాతఃకాలంబున పువ్వులుగోయుటకై యుద్యాన వనంబునకు బోయిన సమయంబున తత్పుత్రియైన బాలికా రత్నంబు తన మనంబున ౧౩౭

గీ. తల్లి యనుదినంబు తగదీనిలోపుల
నేమిగాంచు నొక్కొయరుగవలయు
ననుచు మూతిదీసి యక్కుంభమున
జూచెనలరు దివ్యతేజమద్భుతముగ ౧౩౮

వ. తద్దివ్య తేజో దర్శనంబున కన్నులకు వెగ్గలం బగుటయు నబ్బాలికామణి మూర్ఛాదశనొంది పడియుండెనంత దాని తల్లియైన సత్యశరణి వచ్చి నిజనియమంబులు దీర్చి గురు దర్శనార్థంబు దొంతియొద్దవచ్చి పడియున్న కూతుర్ జూచి యాశ్చర్యంబునొంది కుంభంబునగల గురుని దర్శించి యిట్లనియె, ౧౩౯

గీ. యనఘ నాస్వామి యిదియేమి యద్భుతంబు
స్వామి నిఖిలవేద్య యేమి యీయద్భుత
మిపుడాడుచున్న యీమృగాక్షి నిచటకేలవచ్చె
నీవిధమౌటకు కారణంబుదెల్పు ఘన చరిత్ర ౧౪౦

కం. యేపట్ల భక్తి గురువర
శ్రీపాదంబులు భజించు శిష్టజనులకే
యాపదలు లేవటందురు
ప్రాపుగనిదియేమి వింత బల్కవె వేగన్ ౧౪౧

కం. అనియిటుల భక్తురాలా
యనఘాత్మునితోన బల్క నక్కుంభములో
వినబడియెను గంభీర
స్తనితోపమ భాషలపుడు సమ్యగ్రీతిన్ ౧౪౨

చం. కలయగ చూడనీ కలియుగంబున నిట్టి మహత్వరూపముల్
వెలయగ శాయబోలదిక వెంటనె చూడని దర్శనంబది
తొలగక నీదు పుత్రి మదిదోచక గోప్య పరీక్షణంబుకై
కలశమునందుజూడ గనుగామది మూర్చితనందె నంతయున్

ఉ. కావున నేటినుండియు నఖండిత భక్తిని కుంభమందు స
ద్భావముతోన చూడకనె తద్దయు దొంతియొనర్చి దానిలో
దావహవృత్తిగాంచి గురుడంచును భావములోదలంచి పూ
జావిధులాచరించుచును సారెకుమ్రొక్కుచునుండు మెంతయున్

వ. ఇట్లాజ్ఞాపించి తత్పుత్రిని మూర్ఛదెలియునట్లుగా యానతిచ్చి సుఖంబుగనుండుడని యాశీర్వదించిన మహాప్రసాదంబని యాసత్యశరణి గురుండు చెప్పిన విధంబాచరింపుచుసుండె నంత నయ్యతీంద్రుండు తదనంతరంబ బహుదేశంబులం

గల జనుల శివజ్ఞాన దీక్షా మంత్ర రహస్యోపదేశంబుల గృతా ర్థుఁలఁగా గావింపుచు సంచరించి యనంతరంబ ననంతపురంబు నకు వచ్చి యందు ౧౪౫

—గురువరేణ్యుండు అనంతపురంబునకు విచ్చేసి హండేహనుమక్షితీశునికి పట్టంబుగట్టుట—

శా. హండేవంశ కిరీటమై వెలయు హృద్యశ్రీ ప్రతాపాహ్యతో
దండారాతి ధరాధినాథుడయి సత్యప్రాభవౌదార్యదా ద
క్షుండై కీర్తిఁవహించినట్టి హనుమక్షోణీశు ధర్మాఢ్యుఁడై
యుండఁగా బట్టముగట్టె తత్పురిని నిత్యోల్లాసముల్మీరఁగఁ

వ. ఇవ్విధంబున హనుమధరేంద్రునకు ననంతపుర సామ్రాజ్యాధిపత్యంబొనగూర్చి పట్టంబుగట్టి యాశీర్వదించి యందుండి మరలి నూతన తటాకపురంబునకు వచ్చి యక్కడ నిజమఠంబున శిష్యులకుపదేశంబులుసేయుచు ననేకసంవత్సరంబు లుండి నిజగురువర్యాజ్ఞరీతి తెలిసి యారాధ్యకులంబున నొక్క బ్రహ్మచారిని దెచ్చి హస్తమస్తకసంయోగంబు గావించి నిజసింహాసనంబునందు పట్టంబు గట్టి సకల బిరు దావళి యొసంగి శ్రీ మరికరిబసవరాజస్వాములని పేరు బెట్టి మహా వైభవంబులు నడుచునట్లుగా జేసి యనంత రంబ గురుధ్యానంబుసేయుచు శివైక్యంబుసొందె తదనంత రంబ నగ్గురుండతి మేధాబోధాభిరామమానసుండై వెలయు చుండె నంత ౧౪౬



ಜಗದ್ಗುರು ಚಂದ್ರಗುಂಡ ಶಿವಾಚಾರ್ಯರ ಗದ್ದುಗೆಯ ಮುನ್ನೋಟ, ಗೂಳೂರು

కం. ఖడ్గనికృత్తాహిత పటు
రుగ్ధాథోదగ్ర సురవిరోధిగణ సుప
ర్వేడ్గణిత చరిత భృగుముని
రౌద్గౌరవహరణ నిపుణ రౌద్రావేశా ౧౪౩

దోధకవృత్తము. బంధుర శౌర్య విపాటిత వైరీ
కంధర మేచక కాయవిహారీ
కంధరసన్మణి గౌరవ హారీ
కంధిగభీర జగచ్ఛుభకారీ ౧౪౪

గద్య:—ఇది శ్రీవీరభద్ర కరుణామృత రససంవర్ధితా కవితాలతా సముత్ఫల్ల వచోవల్లరీతల్లజ పుల్లకవి ప్రణీతంబైన పండితారాధ్య చరిత్ర ప్రబంధంబున శాంతవీరస్వామి యకార్ణవతీ తీరంబున నిల్చుటయు, బ్రహ్మరాక్షస సంభాషణంబును, వాదదృశ్యవిద్యచే యాందోళికంబు మోయుటయు, బుక్కరాయ సముద్ర పురప్రవేశంబును, యలమరెడ్లకు లింగధారణంబుసేయుటయు, పెనుగొండపురప్రవేశంబును, బ్రాహ్మణ బధిరత్వనివారణంబును, కృష్ణరాయకృత సన్మానంబును, అచ్చట కరువిన మరుశయ్యవారిని నిల్పుటయు, యందుండి నూతన తటాకపురంబునకు వచ్చి కరిబసవరాజస్వాములకు పట్టంబుగట్టుటయు, యనంతరంబ నతండు విజాపురంబున మ్లేచ్ఛావరోధ నివారణంబును, మక్కాప్రాంత సంచారంబును, బాదుశాయి యొసంగిన బిరుదులు గొనుటయు. యాత (ద) గిరియందు సత్యశరణికి సరిపెణ యొసంగుటయు, అందుండి నూతన తటాకపురంబునకు మరలి వచ్చుటయు, శ్రీమరి కరిబసవరాజస్వామి పట్టాభిషేకంబును కథలంగల చతుర్థాశ్వాసము సంపూర్ణం ౧౪౫

—: పంచమాశ్వాసము :—

జగద్గురు మరికరిబసవరాజ దేశికేంద్ర శివాచార్యుల ప్రభావము.

కం. శ్రీకనకాచల ధీరా
లోకస్తుత దక్షకంఠ లుంఠనవీరా
భీకర రణఘన శూరా
శ్రీకరమగు శివకుమార సింధుగభీరా ౧

కం. మరికరిబసవ గురుండును
కరుణాలయుడగుచు శిష్యగణములకెల్లన్
పురహర మత సిద్ధాంతము
సురుచిరముగ బోధజేసి సుఖముగనుండెన్ ౨

గీ. కొన్నివరుషంబులీరీతి కొత్తచెర్వు
పురమతంబున సంతోషపూర్ణుడగుచు
యోగసామ్రాజ్యమూర్తియై యొక్కనాడు
దివ్యమైన సుబ్రహ్మణ్య దేశమునకు ౩

పంచమ షష్ఠాశ్వాసములు పూర్ణముగను సప్తమాశ్వాసమున * ఈ గురుతు వరకున్న అప్పప్ప కవికృతము.

—శ్రీవారు సుబ్రహ్మణ్యమునకు వేంచేయుట—

కం. గురురాయ పట్టభద్రుడు
పరివారముతోడ వెడలి భక్తులచేతన్
విరవిగ పూజలు గైకొని
(వరసుబ్రహ్మణ్యమునకు వెడలెన్ గురుడున్) ౪

గీ. అమ్మహాస్థల మహిమంబులరసి యరసి
యచట ప్రవహించుచున్న నదీనధార
యతులితానందకరమైన యమృతసార
మఖిలముని జీవనాధార కుమారధార ౫

గీ. అట్టి నదియందు నవగాహనంబుజేసి
శివతనూభవకోవెల చేరిగురుడు
నిష్టవెలయంగ నచ్చోట యిష్టలింగ
పూజచేయుచునుండెనా బుధనుతుండు ౬

వ. అట్టి సమయంబున

సీ. వలిగట్టురాచూలివరపట్టి రెల్లులో (?)
యభివృద్ధిచెందిన యర్భకుండు
ఆర్గురుతల్లులకనుకూలముగ స్తన్య
పానంబు ౨ జేసిన బాలకుండు

(౧) సురముని సేవార్హమైన సుబ్రహ్మణ్యం
(౨) జేసియబ్బాలకుండు.

చండరాక్షసకోటి ఖండనంబొనరించు
నాకసైన్యంబుల నాయకుండు
క్రౌంచాద్రి వ్రక్కలు గావించిమించిన
బాహువిక్రముడైన సాహసుండు ౭

గీ. భక్తరక్షణశీలుండు శక్తిధరుడు
కంధిగాంభీర్యుడలకేకి సైంధవుండు
బాహులేయాహ్వాయంబున బరగువాడు
వార్తకెక్కిన శరదభ్రకీర్తి ఘనుడు ౮

కం. అంచితముగ కౌపీనము
కాంచన యజ్ఞోపవీత కాంతులు వరుసన్
మించిన కాయము రూపం
బెంచగ వశమగునె కుండలీంద్రునికైనన్ ౯

కం. అలబ్రహ్మచారి వేషం
బెలమితో వీక్షించి గురుడు యిట్లని బలికెన్ (౧)
లలితంబుగ లింగార్చన
సలుపగ రాతగునె విప్ర జన్మద నీవున్ (౨) ౧౦

గీ. లింగమంగమున లేనివారలను చూడ
తగదటంచును పలుకు తపసి పలుకు

(౧) బలుకగ నిటులన్.
(౨) నీవున్.

లాలకించి బ్రహ్మచారితా నవ్వుచు
బలికె మధురమైన భాషణముల ౧౧

గీ. వీరశైవంబును మాకు విదితమనుచు
బలికి షణ్ముఖుడప్పుడు బ్రహ్మచారి
వేషమును మాని గురుడు వీక్షించుచుండ
మాయమాయెను సురమునిగేయ ఘనుడు ౧౨

సీ. యిటులవటురూపంబు మటుమాయమై కోటి
బాలభాను ప్రభాభీలుడగుచు
శరశరాసన శక్తి ధరబాహు విక్రమ
భీకర వార్ధి గంభీరుడగుచు
పరిణామమొప్పగా శరణాగతులకెల్ల
వరదుడై కరుణాలవాలుడగుచు
షణ్ముఖద్వాదశ చక్షువీక్షణలతో
రవిసంఖ్య కరముల రమ్యుడగుచు

గీ. దీనజనములపాలిటి దేవుడగుచు
వేదవేదాంత శాస్త్రార్థ వేద్యుడగుచు
వచ్చి వేడ్కతొ గురువర్యునొద్ద నిలిచి
వెలగుచుండెను దిశలెల్ల వెలుగగాను ౧౩

—ప్రణవస్వరూప ప్రభావంబుగ్గడించుట—

సీ. అట్టి సుబ్రహ్మణ్యు నాలోకనము జేసి
గురురాయుడానంద భరితుడగుచు

ప్రణవస్వరూప ప్రభా భాసురుండనుచును
కనుగొనుచుండగా క్రౌంచ భేది
మరికరిబసవాఖ్యు మౌనిపుంగవు చూచి
సన్మానమొనరించి సన్నుతించి
వీరశైవాచార విధి మహామహిమలు
శిష్యులకు బోధించి శివమతంబు

గీ. పుంజమగునట్లుగాజేసి భువనమందు
నతిశయంబైన సింహాసనంబటంచు
గొలుచు భక్తులకెల్లను కోర్కెలొసగి
సత్యపాలన సేయుము సన్మునీంద్రా ౧౪

వ. యీ విధంబున సుబ్రహ్మణ్యుండు వచించిన వాక్యంబులాలకించి మరికరిబసవదేశికేంద్రస్వాములవారు ప్రణవ మంత్రంబులు వాక్రుచ్చినం విని యిమ్మహాత్ముని నిశ్చలజ్ఞాన తపోమహిమంబులకు నానందంబువహించి మీ సింహాసన ప్రభావంబు ప్రకాశమానంబగునని బాహుతేయుండంతర్హితుండయ్యె నాసమయంబున ౧౫

—శ్రీగురుండు గరళపురికి బోవుట—

కం. అచ్చోట బాసి గురుడుఁ
పచ్చని పల్లకి్కి నెక్కి భటతతి గొలువఁ
జెచ్చెరజని జని జూచిరి
విచ్చలవిడి బారుచున్న విమలోదకముఁ ౧౬

మ. అమితోత్తుంగ తరంగ సంఘములతో నానంద భూజాళితో
సుమజాలోద్భవతీగె జొంపములతో శోభిల్లు పత్రాళితో
కమలామోదసుగంధ బంధురముతో గన్పట్టు భృంగాళితో
రమణీయోజ్వల నారికేళములతో రాణించు రంభాళితోఁ

కం. అపవిత్ర పవిత్రముగా
విపులంబుగజేసి (౧) సకల విబుధులకెల్లఁ
ఉపయోగమైనదనుచును
కపిలానదిచేరి వారు కడువేడుకతోఁ ౧౮

గీ. అమ్మహానది మజ్జన మాచరించి
వాశిమీరంగ శివపూజజేసి గురుడు
వేట్కఁ నంజుండమూర్తిఁ కోవెలకునేగి
పాపుకోళ్ళతొ లోపలబోవుచుండె ౧౯

సీ. ఆ సమయంబునందచర్ఁకులు వీక్షించి
యోర నంజుండేశునాలయమున
పావుకోళ్ళతొ నీవు భయమింతలేకను
పోవుచున్నావు బుద్ధిలేక
అటుపొమ్ము పొమ్మంచు నవమాన వాక్యంబు
లాడి బైటికిద్రొబ్బి రంతలోన
నంజుండదేవుని కుంజరంబభిషేక
తీర్థఁంబు గొనితెచ్చి దెబ్బరనుచు ౨౨

(౧) భువిని.

గీ. భూమిమీదను బడి చాల పొర్లి పొరలు
చర్చకులు చూచుచుండగా నగ్గజంబు
దీర్ఘనిద్రను జెందిన దిగులతోడ
దిక్కుతోచకనుండిరా దేవళమున ౨౦

కం. అంతట కొందరు యర్చకు
లంతటి మహనీయుడనుచు యెరుగము దేవా
పంతము మాపై శేయక
దంతిన్ బ్రదికించవయ్య తాపసవర్యా ౨౧

— గురువరుండు మృతిజెందిన కరిని బ్రదికించుట —

కం. అనియిట్లు వేడుచుండగ
యినుడపుడస్త్రాద్రికేగె యిభమటులుండన్
జనిగురుడాలోచనతో
కనుమూయకయున్న కొన్ని ఘడియల మీదన్ ౨౨

గీ. ఆర్యగురుడు వచ్చి అనుమానమెందుకు
శంకరాభిషేక జలము గొనుచు (వేగ)
గజము శిరమున ప్రోక్షించ నిజముగాను
ప్రాణములువచ్చు పొమ్మంచు బలికె గురుడు ౨౬

వ. యీవిధంబున బలికి గురుడు అంతర్థానంబు నొందె నా సమయంబున ౨౩

సీ. పూర్వార్కశఖానుండు పొడమిని వీక్షించి
గుమిగూడి యచ్చటకల్ గుహని జేరి
వినుతించి సాష్టాంగ మొనరించి వేడిన
స్నానంబు గావించి సత్యమూర్తి
అభవునర్చనజేసి యభిషేక యుదకంబు
శిరముపై జల్లిన శీఘ్రముగను
దిగ్గునలేవగానా గజేంద్రుని జూచి
జనులు మహాశ్చర్య జనితులగుచు

గీ. తప్పుజేసితి మెరుగక తాపసేంద్ర
పాదయుగములు దొడిగిన పావుకోళ్ళ
లోకమున చెల్లదెవరికి మీకె చెల్లు
యోగిసామ్రాజ్య వైభవ యోగిచంద్ర ౨౪

కం. యీలాగున వారందురు
చాలావినుతించి గురుని సంతోషముతో
మేలగు నంజుండేశుని (శ్వరు)
(నా) ఆలయముగ జేరి రప్పుడార్యులు మెచ్చగ ౨౫

కం. అచ్చట నంజుండేశ్వరు
డిచ్చిన కైదండగొనుచు యింపలరంగా
మచ్చికతౌ మాటలాడగ
మెచ్చి మహాశ్చర్యమనుచు మేదిని సురులగ ౨౬

—గురువరుండు శ్రీరంగపట్టణంబునకేతెంచుట—

కం. శ్రీరంగపట్నమేలెడు
ధారుణిపతికెరుకసేయ తక్షణమందుఙ
భూరిబలంబులు గొల్వగ
చేరెను గురుసముఖమునకు స్థిరమానసుడై ౨౭

కం. నవ్య ఫలాలపేక్షించుచు
నవ్యయ మహితాంతరంగ అంహోభంగా
దివ్య పదాబ్జంబులలో
సేవ్యంబగునంచు మ్రొక్కె చిత్తంబలరఙ ౨౮

ఉ. దేవర మీమహామహిమ దిక్కులయందు ప్రసిద్ధికెక్కె మీ
పావనపాదపద్మములు భాసురమొప్పగ సార్వకాలముఙ
భూవలయంబులోగలుగు భూసురులాదిగ మీకు శిష్యులై
సేవలు సేయుచుండుటొక చిత్రమె చూడగ తాపసోత్తమా

కం, అనియిట్లభినుతిసేయుచు
మనుజేంద్రుడు కేలుమోడ్చి మాపురమునకుఙ
జనవలెనని ప్రార్థించిన
ననఘాత్ముడు సమ్మతించె నాసమయమునఙ ౨౯

సీ. గురుని ప్రయాణంబు పరివారమునకెల్ల
ధరణీశుడెరిగింప తక్షణమున

భేరిఘాంకారాది పెక్కువాద్యంబులు
　　　　　　మ్రోయుచునుండగా మోదమలర
పగడంపు కళ్ళెముం జిగిదేరుచుండగా
　　　　　　పచ్చలముఖపట్ట పరిఢవిల్ల
ఆణిముత్తెంబుల నాణెమైన తురాయి
　　　　　　శిరమున కాంతులుఁ జెలుగుచుండ ౨౯

గీ. భానురుచిగేరు వజ్రాల జీనుమెరయ
యింద్రనీలాల హారముల్ యింపుగలుక
వెండితోడాలు కాళ్ళందు వెలయుచుండ
పట్టపు హయంబు గొనివచ్చి భటులు నిలుప ౩౦

గీ. అపుడు గురుమూర్తి నిత్యకృత్యములు దీర్చి
భటులు వేడ్కతొ బిరుదులు బట్టినడువ
భేరి ఘాంకార వాద్యముల్ భోరుకొనగ
మిక్కుటంబైన తురంగంబునెక్కి వెడలె ౩౧

సీ. శ్రీరంగపట్నంబు చేరి వీధులయందు
　　　　　　భూరి యుత్సవముతో బోవునపుడు
పరమసుందరమైన తురగంబు జనులకు
　　　　　　కన్నులకానంద కరముగాను
తిరుచుగా పక్కేర దాట్లురవాలును
　　　　　　(జౌ) బొడనల చూపుచు నాడనాడ

కంతునితురంగంబు గతి వినోదంబుగ
విధిమరాళమురీతి వింతగాను

గీ. నటనసేయుచునుండగా నగరమందు
సౌధములనున్న కాంతలు సంతసిల్లి
శాసలును లాజలందందు చెల్లి చెల్లి
పాకశాసను తురగమీపాటదగునె ౩౨

కం. అని యిట్లంగనలాదిగ
జనములు వినుతింప గురుడు జనపతి సదనం
బున కరిగిన రాజేంద్రుడు
ఘనముగ నొక విడది చేసి కడుముద మొదవ ౩౩

గీ. సకలమైన పదార్థముల్ స్వామికడకు
బంపి రాజేంద్రుడత్యంత భక్తిగలిగి
భార్యసహితంబుగా వచ్చి పరమ గురుని
దర్శనము సేయుచుండిరా దంపతులును ౩౪

—చార్వాకులచే మృతిజెందిన హయమును గురుడు బ్రతికించుట—

సీ. యివ్విధంబున తాపసేంద్రుని జనపతి
సేవించుచుండ దుశ్శీలులైన
చార్వాకులెల్లను చక్షమార్గంబుల
చాపరవిద్యలో భూపులగుచు

సంన్యాసియందేమి సామర్థ్యమున్నదో
కనుగొనవలెనంచు కఠిణులగుచు
అశ్వంబుపై ప్రయోగంబు గావించిన
నిమిషంబులో దీర్ఘ నిద్ర చెందె

గీ. పురజనంబులు జనుదెంచి పుడమిమీద
పడిన తురగంబు గనుగొని పార్థివునకు
విన్నవించిన యదియేమొ వింతయనుచు
స్వాములకు మనవిచేయగా స్వామివారు ౩౫

గీ. పాపమానసులెవ్వరీ పనియొనర్చి
రనుచు మంత్రోదకంబు నాయశ్వమునకు
వేశినంతలో మోమెత్తి లేచి గురుని
చూచి ధ్వనియిచ్చె ప్రజలెల్ల జూచుచుండ

సీ. తురగంబు బ్రదికించు తెరగెల్ల విని పాప
మానసుల్ దిగులొంది దీనులగుచు
గుమిగూడి యొకచోట గుసగుసల్ బోవుచు
మన విద్యలన్నియు మాయమాయె
ననుచు దురాలోచనలు సేయుచుండగా
గురుని సింహాసనం బరసియున్న
భైరవుండును వీరభద్రుండు దుర్గయు
కఠినాత్ములకు పెక్కు కష్టదశలు ౩౬

గీ. కలుగజేసినవారికి కడుపుశూల
లాదిగాగల్గు యాపదలందరికిని
సంభవించిన దుర్మార్గుల జనములెల్ల
దిక్కుతోచకయుండిరీ పెక్కువగల ౩౭

కం. తాపసులకెగ్గుజేసిన
పాపము యీరూపముగను బాధలుబెట్టున్
యేపగది బాపుకొందుము
చాపర విద్యంతజేసె జనములు తిట్టన్ ౩౮

కం. అని తమలో తామిటువలె
ననుకొనుచున్ తురగమునకు హానియొనర్చన్
గనిపెట్టి గురుశిఖామణి
కినుకమదిన్ బొడమి మనకు కీడొనరించెన్ ౩౯

వ. అని వారు చింతించుచున్న సమయంబున

—తొందరపడుచున్న చార్వాకుల భార్యలు గురువరుని వేడుట—

కం. ఆ సమయంబున భార్యలు
ఘోసిల్లుచు పతులజూచి కరుణాత్మకులై
జేసిన దురితము దప్పదు
దాసులమని గురునిపాద దర్శనములకున్ ౪౦

కం. పొమ్మనిజెప్పిన వారలు
సమ్మతిపడి గురునిజేరి సాష్టాంగముగా

కొమ్మలు తాముఁ మ్రొక్కుచు
నమ్మహనీయునితో బల్కి రందరువినగాఁ ౪౧

ఉ. మేమొకతప్పుజేసితిమి మీమహిమంబులెరుంగమైతిమో
స్వామి మహానుభావుడవు సద్గురుమూర్తివి మీమహత్వముఁ
భూమిధరాహికిఁ వశమె భూషణసేయగ భక్తపాలనా
మామకయాపదల్ గడపి మమ్ము కృతుర్థులజేసి బ్రోవవే

సీ. అనియిట్లు ప్రార్థించి అంజలిబద్ధులై
నిలచినవారితో నేటినుండి
సన్మార్గవర్తులై సంన్యాసులెవరైన
వచ్చినవారికి వందనములు
చేయుచు భక్తితో శిష్యులై సేవించి
యుండుడని విభూతిపండొసంగి
సర్వులుఁ భక్తితో స్నానంబుగావించి
ఫాలమందు ధరింప బాధలన్ని

గీ. పరిహరంబగును పొమ్మంచు బలుక గురుడు
పలుకులాలించి సంతోషభరితులగుచు
సెలవుగైకొనిపోయి చార్వాకులెల్ల
సౌఖ్యకరముగనుండిరి సతులు సుతులు ౪౩

వ. అట్టి సమయంబున

సీ. గురుమూర్తి మహిమలా ధరణీశ్వరుడుచూచి
ఆశ్చర్యమానసాంభోజుడగుచు
మఠమును గట్టించి మఠములోపలడించి
యున్న సమయంబునందొక్కనాడు
సంచారమొనరింప సకలభటయుతముగా
హేలమై శోభిల్లు మేలుకోట
యందున్నతంబుగా నందమైనటువంటి
కుందనప్రాకార గోపురములు
గీ. రమ్యముగనుండు చలువళరాయుడుండు
(నా) ఆలయముచేరునంతలోనవని సురులు
జంగమయ్యలు మాస్వామి సదనమునకు
వచ్చుటర్హులుగారు మీరిచ్చటికిని ౪౪

— గురువరుండు యదుగిరి (మేలుకోట) కేతెంచుట —

కం. జంగములట వైష్ణవులకు
భంగముగా వచ్చినారు భావించంగా
జంగములకు వైష్ణవులకు
సంగరమగు మైత్రియేల జరుగునటంచుఁ ౪౫
సీ. వైష్ణవోత్తములాడు వాక్యంబులాలించి
గురుడు మీవాక్యముల్ గూడదిచట
హరునకు భక్తుడై హరి సహస్రాబ్జముల్
నిత్యంబుగొనితెచ్చి నేమముగను

నర్పించుచుండగా నాపుష్ప మొక్కటి
తక్కువాయనటంచు దంతివరదు
డొక నేత్రమును దీసి యొప్పుగా పూజింప
శివుడు సంతోషించి శీఘ్రముగను
గీ. చండరక్కసులనుద్రుంచు చక్రమొసగె
ననుచు శాస్త్రింబులున్నవి వినుడటంచు
కొన్ని దృష్టాంతంబులా గురుడు చెప్పి
అట్టి శివునకు భక్తుడాయంబుజాక్షు
డతని చూచుట తగదె మాకనుచు బలికె ౪౬

వ. వైష్ణవులంజూచి గురుండు వెండియు నిట్లనియె.

గీ. ఆశివాంశను జన్మించి యవనియందు
సంచరింతుము మమ్మిట్లు సరకుగొనక
తూలనాడిన మీకును దోసమొదవు
ననిన గురుమూర్తి వాక్యంబులాలకించి ౪౭

గీ. శంకరాంశయనుచు సత్యంబు పలికితి
వంతెగాని మాకు నదినిజం౧ బెట్లగు
దొడ్డియేడులుగానుండు గొడ్డు గోవు
పాలుపిదికించితే చాలు మేలు మాకు ౪౮

—గురువరుండు గొడ్డావుచే పాలుపిదికించుట—

కం. ఈవిధమున బల్కగవిని
గోవునుదెప్పించుమనిన గొనివచ్చినచో

భావమున నార్యగురువుల
సేవించుచు గురువరుండు శిష్యులచేతన్ ౪౯

సీ. ఆ గోవుకు స్నానమప్పుడు చేయించి
పుష్పగంధంబుల పూజజేసి
నుదటపై విభూతి పదిలంబుగాపూసె
వైష్ణవోత్తములతో వరగురుండు
క్షీరముల్ పిదుకుడని చెప్పిన వైష్ణవుల్
అకలంకమగు కుంభమొకటిదెచ్చి
పిదుకగా క్షీరముల్ పొదలి కుంభముమీద
పొర్లినన్ వీక్షించి భూమిసురులు

గీ. యిట్టి మహిమంబునెన్నడు యెరగమనుచు
పరమసంతోష హృదయులై గురునిచూచి
పెక్కువిధముల ప్రార్థించి మ్రొక్కుచుండుచు
తప్పు మన్నించి మాయందు దయదలంచి ౫౦

గీ. బ్రోవుమని వేడుచుండిన భూమిసురుల
కభయదానంబు దయజేసి యార్యులార
పుత్రపౌత్రాభివృద్ధిగా భూమియందు
మనుడటంచును వరమిచ్చె మౌనివరుడు ౫౧

కం. ఆసమయంబున గురునకు
భాసురముగ భూమిసురులు బహుమానముల్
జేసి తగ సాగనంపిన
వాసిగ గుయలూరుజేరె వరగురువిభుడున్ ౫౨

శ్రీ జగద్గురు మాచేశ్వర శివాచార్యుల ప్రభావములు

సీ. కొన్నివత్సరములా గుయలూరు మఠములో
శివయోగభరితమై భవమునందు
ఆనందముగ పండితారాధ్య సంభవు౯
బాలుని రప్పించి భవ్యముగను
హస్తమస్తకమంటి నార్యసమ్మతముగ
పట్టాభిషేకంబు దిట్టముగను
జేసి మాచేశ్వర దేశిక స్వామని
యభిధానమొనరించి యమితమైన

గీ. వస్తువాహన బిరుదులు వారికొసగి
యూర్జితంబైన మంత్రముపదేశమిచ్చి
భక్తవరదుండు సంతోష భరితుడగుచు
మహిమ గురుడును లింగైక్యమయ్యె నచట ౫౩

సీ. మాచేశ్వరస్వామి మహనీయ మూర్తియై
యార్య గురుయుపదేశ మాత్మనిలిపి
శివతత్త్వ మహిమల౯ శిష్యులకు బోధించి
నియత తపంబుతో నేమముగను

నుండగా నొక్కనాడుద్యాన వనమందు
చోరులు జొరబడి నారికేళ
ఫలములఁ బీకగా పట్టి కావలివాడు
చోరులఁ గొనితెచ్చి స్వామియెదుట

గీ. నిలిపి వారలుజేసిన నేరమంత
విన్నపముశాయ విని స్వామి వేట్కతోడ
నన్నమునకు నభావమై నచట నచట
దొంగతనమును చేతురు ద్రోహమనక ౨౪

—శ్రీవారు చోరుల మన్నించి యన్నవస్త్రంబుల ననుగ్రహించి
ధర్మగురువులని జేర్కొనుట—

గీ. అనుచు భక్ష్యంబులాదిగా నన్నమపుడు
తృప్తికరముగ బెట్టించి దొంగలకును
కప్పుకొనుటకు దుప్పటుల్ కరుణనొసగి
పొమ్మటంచును శలవీయ పోయివారు ౨౫

కం. వారలు మరుసటి దినమున
చోరత్వముజేసి కండ్లచూపులు లేకఁ
ఆరామంబున సందుల
తిరున పుడకాడుకొనుచు దిగులఁ బడుచుఁ ౨౬

సీ. వనములోపల దొంగతనముజేసిన చోరు
లంధులుగా తడవులాడుచున్న

వనపాలకులు వారి గొనిపోయి ముందుగా
గురువులకెరగింప గురుడు చూచి
మరల మీరును బోయి మావనంబున దొంగ
తనమొనరింపగా ధర్మమగునె
అనిన చోరులు మ్రొక్కి యపరాధములు దేవ
విన్నవించెదము మావిధము కొంత
కౄరాత్ములము సదా కులవృత్తి పొమ్మంచు
మెలతులు జెప్పినా వోతిమయ్య
చేసిన పాపంబుచే చేతగుడిపించె
మీమహిమలెరుగమో స్వామి మేము
అంధులైతిమి యిప్పుడాలు బిడ్డలకేమి
గతియంచు వేడిన కరుణజేసి
అనఘాత్ముడా చోరులకు కన్నులిచ్చిన
మ్రొక్కుచు వేవేగ నింపుమిగుల
సెలవౌసంగుమటంచు పలికినవారికి
భోజనము బెట్టించి పొమ్మటంచు
నాజ్ఞజేసిన దొంగలానందమొందుచు
భూలోకముననను మీబోటి “ధర్మ
గురువులు ”లేరంచు కొనియాడి యిటువంటి
నిగ్రహానుగ్రహ నియతులెవరు

అని చోరులరిగిన యచ్చోట జనులెల్ల
యీలాటి ధర్మమీలోకమందు
కానమని యాశ్చర్య మానసాంభోజులై
మాచేశ్వరస్వామి మంచి ధర్మ
మూర్తియని తలచగా కీర్తి ప్రకాశుడై
సతతంబు తండులల్ సన్ననూక
చీమలాదిగ గల్గు జీవజంతువులకు
పోయుచు నానంద పూర్ణుఁడగుచు
మతమునకును పెక్కుమంది యేతెంచిన
నిత్య దాసోహంబు నిర్నయించి
చక్కగా పానీయశాలలుఁ బెట్టించి
యార్యగురు ధ్యానంబు నాత్మనిలిపి
గీ. "ఆత్మవత్సర్వభూతాని" యనెడు వేద
వచన పద్ధతి జరుపుచు వసుధయందు
నియతవ్రతములు సేయుచు నిగమవేద్యు
అవ్యయానంద మూర్తియై యచటనుండి ౫౭

—: గతప్రాణ భుజంగ సంరక్షణము :—

చం. వనమును చూడబోయి నొక వాసున వ్యాళము జీవహీనమై
కనులకు దోచినఁ గురుడు కారుణికోత్తముడౌట యెవ్వడో
కినుక మనంబులో బొదమి కీడని యెంచక కొట్టివేసినా
డని తన హస్తపంకజమునాహరి శీర్షము మీద చేర్చినఁ

వ. యివ్విధంబున గురుండు హస్తస్పర్శ గావించిన యాకాకోదరంబునకు ప్రాణంబులు వచ్చి యమ్మహనీయుని మఠంబు మొగసాల రాత్రిళ్ళు కావలిగానుండి దినంబున జనుల కగుపడకుండ నుండు సమయంబున ౫౯

—: మహారాష్ట్రుల ఆక్రమణము :—

సీ. మహారాష్ట్రమున కొంతమంది దుర్మార్గులు
బహుసేనలను గూర్చి భయదమైన
కత్తులీటెలు బట్టి కంఖాణములనెక్కి
భేరి వాద్యంబులు ఘోరుకొనగ
పట్టణంబులు జొచ్చి భాగ్యవంతుల యిండ్లు
దూరి సర్వంబును దోచుకొనుచు
మహానాదయుని జనుల్ తహతహ నొందగా
మాచేశ్వరస్వామి మఠము చుట్టు

గీ. సేనలనుడించి కొందరు శీఘ్రముగను
అందలములాది వస్తువులపహరించు
చుండగ సంతలొ శిష్యులు చూచిపోయి
స్వాములకు విన్నవించిన సంతసించి ౬౦

గీ. శిష్యులకు నభయదానంబుజేసి గురుడు
భయముపడనేల మన వీరభద్రుడుండ
తీసుకొనిపోవు సొత్తులు తెచ్చి మనకు
యిచ్చిపోదురు జూడుడీ యింతలోనె ౬౧

వ. గురుండు శిష్యులకు భయనివారణంబు నేయు-
చున్న సమయంబున ౭౨

సీ. ఆరాత్రిరౌతులకు నశ్వసంఘములకు
కాల్బలంబులకును కడుపుశూల
లధికమై పొర్లుచు నరచుచునుండగ
వీరభద్రుడు వారి వీక్షణలకు
విశ్వరూపముజూప వెలివెలి బోవుచు
కన్నుల మూయుచు తన్నుకొనుచు
నుండగా కావలియుండు ఫణీంద్రుండు
కొందరు పంచత్వ మొందునటుల
చేసి తనంతట యోచనల్ జేసి వారు
తీసికొనియున్న వస్తువుల్ దెచ్చి గురుని
పాదములకును ప్రణతులై భక్తితోడ
నర్పణముజేసి మాతప్పులన్ని గాచి ౭౩

సీ. రక్షించవలెనంచు రమ్యమైనటువంటి
తురగముల్ ఛత్ర చామరములొసగి
ప్రార్థించగా కృపాపారీణుడానంద
హృదయుడై వారలకొసఁగినట్టి
యాపదల్ తొలఁగు నంచాశీర్వచన మిచ్చి
సెలవొసఁగిన సకల సైన్యమెల్ల
తాపసేంద్రుని మహిమ భూర్జమార్గంబును
పొగడుచుపోయిరి పూర్వదిశకు

గీ. వారలరిగిన పిమ్మట వరగురుండు
శివమత గ్రంథ సారముల్ శిష్యులకును
బోధసేయుచు నానంద పూర్ణుడగుచు
మహిమ చూపుచునుండెనా మతమునందు ౬౪

—మాచేశ్వరస్వామి హండే పవాడ భూవల్లభునికి రోగనివారణంబొనరించుట—

సీ. మాచేశ్వరస్వామి మహిమ గురువులటంచు
యుర్విలో ప్రచురమైయుండగాను
భూరియనంతాఖ్య పురము పాలన సేయు
వాడు పవాడ భూవల్లభుండు
నతనికి కుష్ఠురోగము సంభవించిన
వైద్యౌషధములతో వదలకున్న
మంత్రులన్వీక్షించి మానిమిత్తము మీరు
మాచేశ్వరస్వామి మతముజేరి

గీ. యెటులనైనను యిచటకేతెంచునట్లు
చేసి తోడ్కొనిరమ్మని జెప్పిబనుప
వారలును బోయి గురువుల వద్దచేరి
అంచితంబుగ సాష్టాంగ మాచరించి ౬౫

ఉ. దేవ పవాడ భూవిభుని దేహములో౯ గుష్ఠరోగము౯
తావుగనున్నదంచనుచు దర్శనమబ్బిన దోషనంచు నో
పావనమూర్తి౯ మీకడకు బంపిన వచ్చితిమార్యసన్నుతా
మావచనంబు లాత్మనిడి మక్కువతో విజయంబు సేయవే

సీ. అనిన సద్గురుమూర్తి యానంద హృదయుడై
సకలభటయుతముగా స్వారివెడలి
పోయి యనంతాఖ్య పురమధ్యమందును
వెలయు పవాడ భూవిభుని నగరు
జేరినయప్పుడె సంజీవ మహాకరణి
సోకినట్లుగ పరిశుద్ధుడగుచు
భార్యసహితంబుగా ఫలములర్పణజేసి
సాష్టాంగమొనరించి సన్నుతించి

గీ. పావనంబాయె గృహమును భక్తవరద
తాపసేశ్వర మీపాద దర్శనమున
ధన్యుడైతిని నాయందు దయదలంచి
కుష్ఠరోగంబు (౧) బాపవే గురువరేణ్య ౬౬

వ. అని పవాడ భూవల్లభుండు గురుమూర్తిని ప్రార్థించి మరియును ౬౭

సీ. మాచేశ్వరస్వామి మజ్జనం బొనరించు
సలిలంబుగొని తాను స్నానమాడి
విమలాత్ముడిచ్చిన విభూతి ధరియించి
నిత్యంబు గురువుల నేమముగను
కొల్చుచునుండగా కుష్ఠరోగము బాసి
వజ్రకాయంబైన వానిచూచి

(౧) బాపుమో.

ఆ పురి జనులెల్ల యాశ్చర్యహృదయులై
కొనియాడుచుండగా మనుజ విభుడు

గీ. నవ్య మణిమయ భూషణాంబరములొసగి
కొన్ని గ్రామంబులర్పించి కుతుకమలర
అందలంబును వస్తువాహనములిచ్చి
యంగనయు తాను సాష్టాంగమాచరించి ౬౦

వ. యివ్విధంబున భూవల్లభుండు భక్తిపూర్వకంబుగా
గురుసేవ చేయుచున్న సమయంబున ౬౧

—ధర్మవరపాలుడగు కోనేటినాయుని సన్మానము—

సీ. అచ్చోట కొన్నిమాసంబులు వశియించి
ధర్మవర పురమునకు తాపసేంద్రు
డరుదెంచుచుండగా నాపుర నాథుండు
నిశ్చలాత్ముడు కోనేటి నాయు
డమ్మహాత్ముని మహిమ లాలించి భక్తితో
జని ఫలములర్పించి వినయముగను
సాష్టాంగముగ నమస్కారంబులొనరించి
వసియించియుండగా వస్త్రికారు

గీ. లమృత తుల్యంబులగు ఫలాలందమైన
పళ్ళెరంబుల నిడుకొని భక్తితోడ

నర్పణముజేసి సాష్టాంగమాచరించి
యుండిరప్పుడు కోనేటి యుర్వీవిభుడు ౭౦

చం. పురమున దివ్యయుత్సవము భూరితరంబుగ జేసి వేడ్కతో
వరభవనంబులోనిలిపి వజ్రమణీమయ భూషణావళుల్
గురునకు ప్రీతిగానొసగి గొప్పమఠంబును నప్పురంబులో
నిరుతమునుండు శిల్పులకు నిష్కములిచ్చిన కట్టిరచ్చటన్

కం. ఆ మఠమున గురుమూర్తిని
క్షేమముగా జేర్చి విభుడు సిత ఛత్రంబున్
చామరములిచ్చి పోయిన
స్వామియు సంతోష మానసాంబుజుడగుచున్ ౭౧

—జగద్గురు కరిబసవ దేశికేంద్ర శివాచార్యుల పట్టాభిషేకము—

గీ. పండితారాధ్య వంశసంభవుని బిలిచి
హస్తమస్తక సంయోగ మాచరించి
వాసిమీరంగ మంత్రముపదేశమిచ్చి
ఘనతకెక్కంగ పట్టంబు గట్టి మరియు ౭౨

గీ. కరిబసవ దేశిక స్వామిగారటంచు
నామధేయంబు నియమించి ప్రేమతోడ
నతులితంబైన బిరుదులర్పించె గురుడు
శిష్యులందరు చూడంగ శివునిజేరె ౭౩

భుజంగ ప్రయాతం. దయాంభోధిదేవా సదానందభావా
జయాయాగదక్షా నిశాచారశిక్షా
భయారాశిభంగా ప్రభాశోభనాంగా
వయోరూపగాత్రా భవానీశపుత్రా ౨౪

గద్య.—ఇది శ్రీవీరభద్ర కరుణామృత రససంపూరిత కవితా లతాలవాల పుల్లకవిప్రణీతంబైన పండితారాధ్య చరిత్రంబను మహాప్రబంధంబునందు మరికరిబసవ దేశికేంద్రస్వామి సుబ్రహ్మణ్యంబునకు విజయము చేయుటయు, ప్రణవస్వరూప ప్రభావంబుగ్గడించుటయు యందుండి గరళపుర ప్రవేశంబును, గజప్రాణ పరిపాలనంబును. శ్రీరంగపట్టణంబున కేతెంచుటయు, నిజతురగ పంచత్వంబును, తత్తురంగ రక్షణంబును. యాదవగిరి దర్శనంబును, గొడ్డావుతోడ పాలుపిదికించుటయు, గుయలూరు గ్రామంబుజేరుటయు, శ్రీ మాచేశ్వరస్వామి పట్టాభిషేకంబును, మరి కరిబసవస్వామి లింగైక్యంబగుటయు, నారికేళఫల చోరానుగ్రహంబును, గతప్రాణ భుజంగరక్షణంబును, గురుమఠద్రవ్యాపహరణార్థమాగత రాహుతుల సైన్యంబుల నిగ్రహానుగ్రహంబును, హండే పవాడ భూవల్లభు రోగనివారణంబును, ధర్మవరంబున కోనేటినాయక కృత సన్మానంబును, మఠంబు నిర్మాణంబుగావించుటయు, శ్రీకరిబసవస్వామి పట్టాభిషేకంబును, మాచేశ్వరస్వామి లింగైక్యంబగుటయు నను కథలుగల పంచమాశ్వాసము సంపూర్ణం. ౨౫

—: షష్ఠాశ్వాసము :—

జగద్గురు కరిబసవ దేశికేంద్ర శివాచార్యుల ప్రభావములు.

కం. శ్రీకరుణారస వార్ధీ
ప్రాకటముగ భక్తకోటి పాలనవర్తీ
భీకర రిపుసమవర్తీ
రాకాశశి రుచిర కీర్తీ రాజితమూర్తీ ౧

సీ. అల ధర్మవరమునందలరారు మఠములో
కరిబసవస్వామి పరమనియత
తపమాచరించుచు తత్వయోగానంద
ధాముడై యుండగా ధర్మగురుని
మహిమలఁ విని భక్తి మార్గధురీణుడై
బరగు గుమినాయుని పాళ్యమేలు
విభుడు సేనలతోడ యిభరథాశ్వములతో
జనుదెంచి గురుపాద జలజములకు

గీ. మ్రొక్కి గురువులదోట్కొని మోదమలర
రమ్యమైనట్టి యొక మందిరముసదించి
సకలమైన పదార్థముల్ స్వామికదకు
బంపు నిత్యంబు వేట్కలో పార్థివుండు ౨

సీ. అంతమాత్రమె గాక నచ్చోట గురునకు
మఠమొకటి నిర్మించి మాన్యములను
యుంచి పూదోటలు యొప్పుగా వేయించి
భావులఁ ద్రొవ్వించి భాసురముగ
గ్రామంబులర్పించి నేమంబుతో సేవ
చేయుచునుండగా శివరహస్య

—మ్లేచ్ఛుల జయించి యిమ్మడి పవాడ భూవల్లభుని ఉద్ధరించుట—

కాండలఁ బోధించు కాలంబునందనం
తాఖ్యపురంబున కధికమైన
గీ. ఖానులందరు కరుల కంఖాణములను
నెక్కి బత్తి సునాయుధములక్కజముగ
బట్టి వచ్చిన సేనల పాదధూళి
పట్టణమునిండగప్పిన పౌరజనులు 3

సీ. దిక్కుతెలియక నాల్గు దిక్కులకేగిన
మ్లేచ్ఛులఁ జనుదెంచి స్వేచ్ఛగాను
పురములోపలఁజొచ్చి ధరణీశ్వరుని జూచి
యొప్పించు కానుక కప్పములను
అనిన పఠాణుల నాలోకనముజేసి
పలికె పవాడ భూపాలవరుడు
కానుకల్ మీకీయ కానేరదనిన చో
పటపట మని వారు పండ్లుతీడి

గీ. పెక్కు రూక(లను) వుంచిన బొక్కసంబు
చేరునంతలో జననాథు సేనలరిగి
యడ్డగించిన వారల సడ్డగొనక
ఖండనముసేయ రమ్మని బలుకుచుండ

సీ. అదియెల్ల విని విభుండారాత్రి భక్తితో
గురుని దలచుచు కన్ను గూర్కెనపుడు
కరిబసవస్వామి కలలోన గనుపించి
భయపడవలదంచు బలుకుచుండ
నిద్రతేరిన ధారుణీశ్వరుండాత్మలో
సంతసిల్లుచునుండు నంతలోన
తన శిష్యునకు కష్టదశ సంభవించిన
వార్తవిని స్వాముల వారు వెడలి

గీ. భైరవుని వీరభద్రుని భాసురముగ
దుర్గతో గూడ వారికి తోడుజేసి
గురువరేణ్యుడనంతాఖ్య పురముజేరి
వనములోవల వసియించె ననఘమూర్తి

ఉ. ఖానులనెల్ల గన్గొనుచు గ్రక్కున బంపిన వీరభద్రుడున్
భానునిభ ప్రకాశకుడు భైరవుడాదిగ ఖడ్గహస్తులై
యానగరంబునందిరుగు నశ్వ సవారుల ద్రుంచివేసినన్
పీనుగ వెంటవై బడిన భీషణమయ్యె రణంబు చూడగన్

ఉ. వెండియు వీరభద్రుడును వీరులనెల్లను తుండ్లుతుండ్లుగా
ఖండనజేసినం బెగడి కాల్బలమంతయు దిక్కుదిక్కులన్
మెండుగ బెబ్బులింగనిన మేదిని బర్విడు గోగణంబుగా
కొండలచాటుకుం జనిరి కొందలమందుచు ఖానులందరున్

ఉ. అంత పవాడభూవిభుడునాగురు చెంతను చేరి మ్రొక్కిమీ
రెంత మహానుభావులని యెన్నదు సన్నుతిసేయ శక్యమే
దంతి తురంగ యూథముల దాకొని సేనల మీద దాడిగా
నంతకు మాట్కియై రిపుల నాహవరంగమునందు ద్రుంచితే

వ. అని ముకుళిత కరాంబుజుండై మరియు నిట్లనియె

చం. గురువులనేకులుంగలరు కుంభినిమీదను మీ సమానమా
పరులరుదెంచి శిష్యునకు బాధలఁబెట్టిన చూచి ధీరతన్
ధురమొనరించి వైరులను ద్రుంచి సుఖస్థితినుండ జేసి తా
పరమ కృపాసముద్ర మిము బ్రస్తుతిసేయను నాకు శక్యమే

చ. అని బహుభంగులన్ బొగడి యద్భుతమైన మహత్వమెన్నుచున్
ననిమొనజొచ్చి శాత్రవులు నాశనమొందగజేసి ప్రేమతో
నను బ్రతికించినట్టి గురునాథ చరిత్రములేమి జెప్పుదున్
జననములెన్ని యెత్తినను స్వామిరుణంబును బాపుకొందునే

కం. అని వినుతించిన రాజున్
గనుగొని గురుమూర్తి పలికె కరుణాలయుడై

ధవర్యుని (జ.ప్రతి)

ఘనమగు విభవము తోడఁ
మనుడనియాశీర్వదించె మంజుల ఫణితిఁ ౧౧

గీ. యిటులనాశీర్వదించి యోగీశ్వరుండు
సకల పరివారయుతముగా స్వారి వెడలి
అవనిలోపల నిడుమామిడనెడు పురికి
నుత్తరంబున మఠములోనుండ గురుడు ౧౨

—పెనుగొండ మ్లేచ్ఛాధిపుడగు హైదర్‌ఖానుని యపరాధంబులు మన్నించుట—

సీ. అచ్చోట కొన్నియేండ్లానందమూర్తియై
శివయోగ సామ్రాజ్య శీలుడగుచు
శిష్యులు బహుమంది సేవించుచుండగ
గర్వాత్ములదిచూచి యోర్వలేక
కొందరు జని పెనుగొండ హైదరుఖాను
జేరి సల్లాములు జేసి వారు
నిడుమామిడి సమీప మడవిలో మఠమందు
లింగధారులగురుడు జంగమయ్య

గీ. చేరియున్నాడు ద్రవ్య నిక్షేపమతడు
పెట్టుకొన్నాడు యితరుల ముట్టనీడు
పట్టి నిర్బంధపెట్టితె భయముగలిగి
అంత యింతైన యిచ్చు రమ్మంచు బలుక ౧౩

సీ. కూహకుల్ జెప్పిన కొండెముల్ విని మ్లేచ్ఛ
వల్లభుండుత్సాహ వంతుడగుచు
పరివారయుతముగా తురంగంబు పైనెక్కి
నిడుమామిడికివచ్చి నిలచి మఠము
చేరి సల్లాపములు చేసి గురువుల చూచి
స్వామి మీరిపుడు మా గ్రామమునకు
దయసేయవలెనంచు తంటతనంబుతో
ద్రోహమానసుడగుచు దోడుకొనుచు

గీ. సుందరంబైన మందిరంబందు నిలపి
గురుని, శిష్యుల బైటికి గొట్టి విభుడు
యోగివరుడున్న యింటికి బీగమేసి
భటుల కావలియుంచె పాపాత్ముడచట ౧౪

సీ. యీవిధంబున గురుని యింటిలోపలజేర్చి
నిర్బంధనంబులో నిలపియున్న
గురుమూర్తికిని నిత్య కృత్యంబు జరుగక
యుపవాసములనుండి యొక్కనాడు
నాత్మలో నేమముగ నార్యగురువుల దలచి
జపము సేయుచునుండు సమయమందు
మ్లేచ్ఛనాథునియింట మెలతలందరికిని
యుదరశూలలు బుట్టి యుర్విమీద

గీ బొరలువారును లుంగిలు బెనుకువారు
దిక్కుదోచక నందందె దిరుగువారు
కొడుకులనుజూచి యేడ్చుచు మిడుకువారు
చన్నుదాగెడు బుడతలందన్నువారు ౧౫

సీ. ఆ సమయంబునందా సత్యమూర్తిపై
తురకలెవరైనను దుడుకుపనులు
సేయబోదురటంచు శేషాంశజుడు వచ్చి
భద్రాత్ముడుండిన భవనమెరిగి
యచట గవాక్షిలోః నాతపంబధికమై
బర్విన ఫణమెత్తి భానురస్మి
జొరనీక పట్టిన చూఛి మ్లేచ్ఛులు దాని
మర్దింపబోయిన మాయమైన

గీ. నపుడు వారలు చిత్రమనుచుసుండ
మరల సర్పంబు దోచిన మట్టుబెట్టి
పోయి చూడంగ మాయమైపోవునదియు ౧౬

వ. అట్టి సమయంబున

సీ. వెండియు శ్రీస్వామి వేసటజెందుచు
శివపూజలేదంచు చింతజేసి
భైరవుండును వీరభద్రుండు దుర్గయు
మటమాయమైరి యేమందు నేను

అని తలచుచుండగా నామ్లేచ్ఛ జాతికి
బాధలు మెండైన భయముజెంది
యోచించునప్పుడు యొకఝామ రాతిరి
మ్లేచ్ఛదొర కలలోన స్వచ్ఛమైన

గీ. కీర్తి వెలసినమేటి పక్కీరు మాట్కి
యెదుట నిలుబడి యార్యుల కిటుసేయ
చేటు గలుగును మనుజేంద్ర నేటినుండి
పోకు యిటువంటి పనులకు బుద్ధిరహిత ౧౭

చం. యతులు తపోధనాఢ్యులు మహామహిమోన్నతులిద్ధతేజుల
ప్రతిమలు వారలంజనక పాడియె నీకు వివేకహీన నీ
కతమున మ్లేచ్ఛ సంతతికి కష్టము సంభవమయ్యె దుర్మతీ
సతిసుత మిత్రసంఘముల జాడ్యముపోవును వారిబంపినన్

సీ. అని యిట్లు పలికిన యమ్మహాత్ముని మాట
లాలించి మ్లేచ్ఛావనీశ్వరుండు
కన్నులదెరచి తానన్ని దిక్కులచూచి
తన భార్యలకు గల్గు తాపమెల్ల
కనుగొని భయముతో కడువేగమున వచ్చి
తలుపులన్ దీయించి తత్తరించి
సద్గురువర్యునకు సల్లామును జేసి
అపరాధినైతి నాయందు మీకు

గీ. కరుణజేసిన నాపదల్ గడచిపోవు
ననుచు బహుమానములొసంగి ఘనతజేసి
సాగనంపిన హైదరసాబు సతుల
బాధలన్నియు పరిహారంబాయెనపుడు ౧౯

కం. పుడమీశుడిటుల బంపిన
నిడుమామిడి మఠముజేరి నేమముతోడన్-
తడయక స్నానము సేయుచు
కడువేడ్కతో శివునిపూజ గావించి తగన్ ౨౦

వ. ఇవ్విధంబున శివపూజాది కృత్యంబులుదీర్చి సరస పదార్థ సంపన్నంబైన అన్నంబు శివార్పితంబు జేసి తానును భుజియించి సుఖంబుగా కొన్ని వత్సరంబులచ్చోటనుండి తదనంతరంబున ౨౧

—శివగంగ పాంచాలుని రక్షించుట; గంగాధర గౌడ కృత సన్మానము—

కం. శివగంగ మహాస్థలము
దవనిం బ్రఖ్యాతి జెందినట్టి నగేంద్రం
బవలోకించెదననుచును
రవితేజుండరిగె సైన్య రథ హయముఖుడై ౨౨

సీ. శివగంగ పర్వతశ్రేష్ఠుని చరితంబు
వివరించి చెప్పెద వినుడటంచు

యొకదిక్కు వీక్షింప యురగేంద్ర ఫణముగా
నొకదిక్కు గజముఖుండుండినట్లు
యొకదిక్కు లింగమై ప్రకటంబుగా దోచు
యొకదిక్కు వృషభమై యెప్పుచుండు
నట్టి పర్వతరాజమందు ప్రకాశించు
గోపురోన్నతమైన గోపురంబు

గీ. చుట్టు ప్రాకారమంటప శోభితంబు
తపముగావించు మునులకు స్థావరంబు
సకల భక్తుల ముక్తికి సాధకంబు
నలరు గంగాధరేశ్వరునాలయంబు ౨౩

కం. ఆ కోవెల కనుగొనుచున్
ప్రాకటముగ స్నానమాడి బహువేడుకతో
లోకస్తుత చారిత్రుడు
శ్రీకరముగ లింగపూజ జేయుచు నచటన్ ౨౪

కం. యీమాట్కిన్ కరిబసవ
స్వాములు వసియించియున్న సమయమునందున్
గ్రామములో పాంచాలులు
స్తోమముగావచ్చి గురుని స్తుతియించి తగన్ ౨౫

కం. మ్రొక్కుచు తమవారలతో
చక్కని కొమరునకు తిక్కసంభవ మగుచున్

యెక్కువ యేడులు జరిగెను
యెక్కడకేగినను మానదీ జాడ్యంబున్ ౨౬

కం. అని యున్మాదిం జూపిన
ఘనుడా గురులింగమూర్తి గ్రక్కున వానిన్
గనుగొని ప్రీతిగ చెవిలో
నొనరగ నొక మంత్రరాజముపదేశించెన్ ౨౭

కం. అనఘుండుపదేశించిన
యినరశ్మిన్ సోకి చీకటరగిన భంగిన్
తనువున నుండక వెడలిన
మనుజుడు సుజ్ఞానియగుచు మహనీయునకున్ ౨౮

కం. ధరపై సాగిల మ్రొక్కుచు
కరుణాకర నాకు గలుగు ఘన రోగంబున్
పరిహరమాయెను దేవా
శరణాగత రక్షకుడవు శెలవిమ్మనినన్ ౨౯

కం. మంచిది కానిమ్మనుచును
బంచిన శ్రీసత్య గురుని భావములోనన్
మెంచుచు సంతోషముతో
పాంచాలుడు పోయి గ్రామపతికెరగించన్ ౩౦

కం. గంగాధర గౌడప్పుడు
బంగారపు పళ్లెరముల ఫలములు గొనుచున్

ముంగిట నిడి ప్రీతిగ స
వాఙ్గంగము ధర సోక మ్రొక్కి వాసిగ గురునిన్ ౩౧

గీ. యుత్సవముతోడ దోడ్కొని యొక్కచోట
చేరి శివపూజ సేయించి శ్రేష్ఠమైన
ఛత్రచామర యుతముగా సత్యమూర్తి
కర్పణముజేసి సాగనంపించె గురుని ౩౨

వ. అట్టి సమయంబునందు

కం. అందలమెక్కి మహాత్ముడు
నందికి జని శిష్యకోటి నానందింపన్
సుందరమగు నందీశ్వరు
మందిరమున్ జేరి యొక్క మంటపమందున్ ౩౩

కం. గురునాథుడు లింగార్చన
సరసిజముల బిల్వములను చంపకములతో
స్థిరమానసుడై సేయుచు
పరమానందంబుతోడ భక్తులకెల్లన్ ౩౪

—నంది పురాధీశ పుత్ర సంరక్షణము—

గీ. వీరశైవంబు బోధించు వేళయందు
నందిపురమును పాలించు నందిగౌడు
పుత్రునకు శ్వాసజాడ్యంబు పుట్టి దేహ
మస్థిమాత్రంబుగానున్న యతని దెచ్చి ౩౫

గీ. నందిగౌడును గురునకు నమస్కార
మాచరించుచు రోగిష్ఠుడైన సుతుని
చూపి శ్రీస్వామి పాదప్రసూనములకు
శిరముసోకంగ ధరమీద పేర్చిరవారు ౩౬

వ. సద్గురు శిఖామణిఁ జూచి కరాంబుజంబులు ముకుళించి యిట్లనిరి.

గీ. పెక్కువైద్యులు వచ్చి వారెక్కువైన
ఔషధంబులు బోసిన వేపగింజ
యందు సగమైన సుగుణంబు నెరుగమయ్య
పుట్టిలో బోసినట్లాయె బుధవరేణ్య ౩౭

గీ. తీర్థయాత్రలు పలుమారు తిరిగిదిరిగి
ముఖ్యమైనట్టి వేల్పుల ముడుపులొసగి
దానములు ధర్మముల్ చేయ దేవరాయ
బూదిలో హోమమైపోయె భువనగేయ ౩౮

కం. అని తమ కష్టములన్నియు
వినుపించిన వారిజూచి వేడుకపడుచుఁ
దనముంగిట పడియుండిన
ఘనరోగిఁ జూచి స్వామి కరుణాలయుడై ౩౯

గీ. లెమ్ము లెమ్మంచు సెలవిచ్చి నెమ్మదాను
భయముచెందకురాయని యభయమిచ్చి

దివ్యపాదోదకము వాని దేహమునకు
జల్లి విభూతినుదటపై చక్కనిడిన ౪౦

కం. అనఘుని పాదోదకమున
యినుమువయిన్ పరుసవేది యేసినరీతిన్
మనుజుని మీదన్ జల్లిన
కనకము గతి దేహకాంతి ఘనమై తోచెన్ ౪౧

కం. అకుటిలుడై వాడప్పుడు
ప్రకటితముగ మేనుకాంతి భాసిల్లంగా
సుకుమారునివలె దోచుచు
నకలంక ముఖారవిందుడై యిట్లనియెన్ ౪౨

గీ. కలియుగమునందు తాపసుల్ గలరువారు
కపట సన్యాసులని పేరుగాంచినారు
నరయ మీబోటివారలీ ధరణిలేరు
వరము భక్తులకిచ్చిన వారు మీరు ౪౩

శా. కైలాసంబుననున్న శంకరుడవో గాకున్న మాహాత్మ్యమున్
యేలాగల్గును నాదుపుణ్యఫలమున్ యేమందు భద్రాత్మకా
చాలా రోజులనుంచియున్న రుజ మీసామీప్యమున్ జేరినన్
యేలోకంబునకేగెనో తెలియరానీ మర్మమున్ దేవరా ౪౪

కం. అని వినుతించుచునుండగ
జనకుండానందిగౌడు సంతోషముతో

ఘనవస్తు వాహనంబులు .
కనకాభరణాంబరములు కానుకలొసగెఁ ౪౫

వ. అదియునుం గాక ౪౬

గీ. మఠముగట్టించి గురుని సన్మానమొప్ప
పిలుచుకొనిపోయి యచ్చోట ప్రేమతోడ
నిలిపి లింగార్చనకు కావలసినట్టి
సకలమైన పదార్థఁ సంచయముచేర్చిఁ ౪౭

సీ, నందిగౌడును గురునాథునకు సాష్టాంగ
దండప్రణామముల్ తగనొనర్చిఁ
శెలవు గై[1]కొని తన సదనంబునకు బోయి
యుల్లాసకరముగా నుండెనపుడు
కరిబసవస్వామి కరుణాలవాలుడై
శరణాగతుల బ్రోచు బిరుదుదాల్చి
సకలభటయుతముగా జను దెంచి నూతన
పద్మాకరంబను పట్టణమున

గీ. మఠములోపల శివయోగ మహిమ గలిగి
వీరశైవ మతగ్రంథ సారములను
శిష్యులకు బోధచేయుచు చిద్విలాస
మూర్తియైయుండి యొకనాడు మోదమునను ౪౮

1 నేగి (జప్రతి)

జగద్గురు మరికెరిబసవస్వామి పట్టాభిషేకము.

కం. లాలితముగ నారాధ్యుల
బాలుని శిరమందు హస్త పంకజమపుడుఁ
శీలమున చేర్చి దువ్వుచు
మాలిమితో గట్టె పట్టమతనికి గురుడుఁ ౪౯

గీ. యిటుల పట్టంబుగట్టి యాందోళికాది
వస్తువాహన బిరుదులు వారికొసగి
కూర్మి మరికెరి బసవేంద్ర గురుడటంచు
నామధేయంబు గావించె నేమముగను ౫౦

గీ. ఆశీర్వదించి సింహాసనంబునకును
భైరవుండును వీరభద్రుండు దుగఁ
తోడునీడగ వర్తించి దుష్టజనుల
మట్టుబెట్టుచురవనిలో మహిమవెలయ ౫౧

వ. అని యుపదేశించి కరిబసవస్వాములవారు లింగైక్యంబు బొందిరంత

చం. నిజగురు సత్కటాక్షమున నిశ్చలవృత్తిదనర్చఁ ధాత్రిలో
సుజనులు మెచ్చగా విభవ శోభితుడై శరదభ్రచంద్రికా
రజితగిరీంద్రహార సురరాజ గజేంద్ర హరీంద్ర కాంతులఁ
గిజిబిజిజేసి సద్గురుని కీర్తిఁ ధరాస్థలి నిండియుండగఁ ౫౨

—అనంతపురరామభూవల్లభుని శపించుట—

సీ. భూరియనంతాఖ్య పురముపాలనసేయు
హందె రామేంద్రుండు చండకోపి
రాజ్యమధాంధుడై రాజ్యంబు సేయుచు
నొకనాడు గురుమూర్తియున్నచోటు
దెలిసి తనయింటికి పిలిపించుకొని వాడు
పరుల దుర్బోధకుఁ బాలుమాలి
వచ్చిన స్వామికి వందనాదిక్రియల్ జరుపక
గర్వించి సరకుగొనక

గీ. పాపహృదయుండు పదిలోన పదనుకొంతు
కరణి దలచుచు దౌలతు కార్యములను
సేయుచుండంగ విని చాల చింతనొంది
సకల జనములు వినుచుండ స్వామి బలికె ౪౩

కం. పుష్టికరించడహహా!
భ్రష్టుని వీక్షింపతగదు భండనమంచుఁ
దుష్టులరుదెంచి సేనల
నష్టముగావించి వీని నరికెదరనుచుఁ ౪౪

కం. శాపముబెట్టి మహాత్ముడు
పాపాత్ముని యింటనుండ పనిగాదనుచుఁ

ఆపుర మఠమునకుఁ జని
దీపితముగ లింగపూజ దీర్చఁ గురుఁడుఁ ౫౫

కం. గురువులనవమానించిన
దురితంబిది యేలపోవు దోర్బలరిపుల్
తురగారోహకులగుచుఁ
పురమునకేతెంచి రామ భూధవుతోడఁ ౫౬

ఉ. కయ్యముజేసి రామవిభు కాల్బలమంతయు రూపుమాపి యా
త్మీయులనెల్ల ఖడ్గముల మేదిని గూల్చిన వారి బంధువుల్
కుయ్యిడుచుండ రామనృపుకుంజము ద్రుంచిన శేషసైన్యముల్
యెయ్యడకేగినఁ విడక యీసున వారల కట్టివేసిరిఁ ౫౭

ఉ. ఆ విధమంత రామవిభునంగనయుఁ విని రాత్రివేళలఁ
కావలియున్న వారలకు గన్పడకుండగ తాను పుత్రుడుఁ
పావనమూర్తిఁ సద్గురుని పాదములఁబడి వారలివ్వారుఁ
లేవకయున్న వారిగనిలెమ్మని బల్కుచు భీతిమాన్పుచుఁ

సీ. శరణాగతత్రాణ బిరుదుదాల్చిన గురుడు
భైరవుని వీరభద్రు జూచి
దుర్గనుఁగనుగొని తోడుగాబంపిన
మారురూపములతో చేరివారు
ఖడ్గముల్ ధరియించి ఖానులఁ బరిమార్చి
తురగ సైన్యంబుల తుమరుజేసి

కాల్బలంబులనెల్ల కాందిశీకులజేసి
శత్రురహితంబుగా సలపివారు

గీ. గురుని సన్నిధిలోనిల్చి ధురమునందు
శత్రుశేషంబులేకుండ చక్కబెట్టి
వచ్చినామని వినుపించిన వారిజూచి
గురువరుండును వారతోగూడ నరగి ౫౯

—రామవిభుని పుత్రుడగు సిద్ధరామభూపతికి పట్టంబుగట్టుట—

కం. పురమ్ముఁ పాలన సేయును
సురుచిరముగ రామవిభుని సూనుండనుచున్
పురజనులందరు చూడగ
పరమానందంబుతోడ పట్టముగట్టెన్ ౬౦

గీ. పట్టమునుగట్టి శ్రీస్వామి దిట్టముగను
సిద్ధరామేంద్రుడను పేరు బద్ధమనుచు
పౌరులందరు వినుచుండ బలికి బాలు
నంచితముగ నాశీర్వదించె గురుడు ౬౧

సీ. అచ్చోటనుండి తానానంద మూర్తియై
సంచారమును వెళ్లు సమయమందు
సకల భటులును శిష్యసంఘమ్ము ముదముతో
శ్వేతఛత్రంబులు చామరములు

గగ్గెరీటులతోడ కాంచన బెత్తముల్
పట్టుకొని పాలకీ చుట్టు నడువ
కరడి సమ్మేళంబు కరతాళములు భేరి
భాంకార వాద్యముల్ పరిఢవిల్ల

గీ. ధర్మగురుడును వేడ్కతో తాడిపర్తి
పట్టణంబున కతుల వైభవముతోడ
నరిగి రామేశ్వరుని యాలయంబునందు
భాసురంబైన యొక మంటపంబుజేరి ౬౨

—తాడిపత్రి వైష్ణవ సంరక్షణము—

కం. స్నానముజేసి శివార్చన
సూనములను బిల్వములను సుస్థిర మతితో
ధ్యానమొనర్చుచు జేసెను
భానునిభ ప్రకాశమూర్తి బహువేడుకతో ౬౩

సీ. అచ్చోట కొందరు అవివేకులైనట్టి
వైష్ణవుల్ గుమిగూడి వాయురోగ
బాధితుండై కాళ్ళు పడిపోయియుండిన
వానిని గొనితెచ్చి దుర్వారమైన
జాడ్యపరిహరముగా సెలవుగావలెనంచు
ప్రార్థించు వారితో భయముపలదు
అని బల్కి బాలుని యమితవిద్యాప్రౌఢి
నాలించి సంతోషితాత్ముడగుచు

గీ. హస్తకమలంబు బూని మస్తకంబు
కాయమంతయు స్పర్శ గావించి గురుడు
ప్రీతికరముగ నుదట విభూతిబెట్టి
ఆయురారోగ్యమనుచు యాశీర్వదించె ౬౪

కం. రోగము పరిహారమైనన్
వేగంబున పైకిలేచి విమలాత్మునకున్
సాగిలి మ్రొక్కుచు ఋణమున్
యేగతి నే బాపుకొందు యీజన్మమునన్ ౬౫

కం. అని వినుతించుచు పోయిన
కనుగొని శ్రీ వైష్ణవులును ఘనగురుడనుచున్
కొనియాడుచు బహుభంగుల
జనిరందరు ముదముతోడ సదనంబులకున్ ౬౬

గీ. భక్తవరమంతు యచ్చోటుబాసి వెడలి
కాళహస్తీశుకోవెల గాంచి యచట
నిత్యకృత్యంబులొనరించి నేమముగను
అంచితంబుగ సభవునర్చించి మరియు ౬౭

గీ. ఆపురాధీశ్వరుని చేత యాగురుండు
మానసన్మానములుబొంది మణిమయంబు
లైన భూషణచేలంబులమితమైన
వస్తువాహన బిరుదులు వారుగొనుచు ౬౮

కం. కంచియను పట్టణంబున
కంచితముగ పోవుచుండ నాపురభక్తుల్
మంచి ఫలంబులు గైకొని
పంచమహా వాద్యనాద వైభవములతోన్ ౭౯

కం. జనుదెంచి మ్రొక్కులిడుచున్
వినయాన్వితులగుచు పురము వీథులవెంటన్
జనుచుండగ శ్రీవైష్ణవు
లనఘాత్ముని యండలమున కడ్డముజనుచున్ ౮౦

—కాంచీ వైష్ణవులతోడ ప్రసంగించుట—

సీ. సంన్యాసి యేమేమి చదివియున్నాడవో
వాదించుమనిన శ్రీవైష్ణవులను
వీక్షించి గురుమూర్తి వేదాంతశాస్త్రంబు
వెల్లడిగా జనునెల్ల వినగ
నతులితంబుగ యుపన్యాసంబుగావించి
తర్కశాస్త్రము కొంత తడవుజేసి
సంస్కృత శబ్దార్థ సాహిత్యమును కొంత
సేపు ప్రసంగింప బాపులంత

గీ. యతని విద్యాప్రభావంబు యతని రూప
మతని వాచాలికత్వంబు యతని విభవ
మతని సత్యంబు కారుణ్య మతని బుద్ధు
లరసి యోర్వక పాపాత్ములంత కలసి ౮౧

కం. చాపర విద్యాయోగముల
బాపలుగావింప తేళ్ళు పాషాణముల్గా
దాపట వలపట భటులకు
మూపులపై తలలమీద మునుకొనిబడినన్ ౬౨

గీ. ఆ విధంబంత విని గురుండార్యగురుని
దలచి దుర్మార్గుణాలొనరించు కంటకంబు
మాయమగునంచు బల్కగా మాయమైన
తెలసి శ్రీ వైష్ణవోత్తముల్ దిగులుజెంది ౬౩

ఉ. వచ్చి మహానుభావునకు వారలు వందనపూర్వకంబుగా
మెచ్చితిమయ్య మీ మహిమ మేమెరుంగక మూఢచిత్తులై
యిచ్చట దుష్టకార్యమనియెంచక జేసితి మార్యసన్నుతా
మచ్చరముంచగావలదు మానసమందు మనీషభూషణా ౬౪

చం. అని జనులందరున్ వినగ నాగురునాథుని మాటమాటికిన్
వినుతులొనర్చి యావరపవేలుపు కోవెలజేరిన్ వారికిన్
మనమలరంగ సత్క్రియలు మక్కువతోడనొనర్చిబంపినన్
ఘనమగు యార్యసద్గురుని గట్టిగలున్న మఠంబు లోపలన్

—రాజవీటి కేశవరాయుని నిగ్రహానుగ్రహము—

ఉ. చేరి శివార్చనంబునకు శిష్యులు దెచ్చిన బిల్వపుష్పముల్
కూరిమితోడ దీస్కొని కొన్నిదినంబులు నిల్పి యంతటన్

(౧) విద్యాప్రయోగము (?)

చారుమనీషుడాగురుడు సంభ్రమమొప్పగ రాచపీటికిన్
భూరివిభూతితో భువనపూజ్యుడు మార్గముబట్టి పోవుచున్

సీ. శ్రీ వీరభద్రుని కోవెలకును పోవు
 టరసి కేశవరాయుడనెడివాడు
దేవదేవుని గుడికి దిక్కుతోచక వీడు
 అందలంబున పోవుటనుచితంబు
అని తన భటులతో నందలంబును నిల్పి
 పొమ్మని శలవియ్య పోయివారు
అడ్డగించిన గురుండాత్మలో చింతించి
 సింహాసనమునకు శిష్యుడైన

గీ. వీరభద్రుండు యెక్కడ వెళ్లినాడొ
గురువునవమానపరచిన కుత్సితునకు
శిక్షచేయకనుండుట చిత్రమనుచు
బలుకుచుండంగ యావీరభద్రుడపుడు ౭౬

గీ. రాచవీడేలు కేశవరాయుడున్న
భవనమందును ఫెళఫెళార్భటులుజేసి
అశనిపాతంబు దొడగింప నతనిసుతుడు
నుత్తమాశ్వంబు మడిసిన యుర్విజనులు ౭౭

కం. కేశవరాయుడు గురునకు
 చేశినయవమానమునకు సిద్ధించెను యీ

ఘూశియని పురములోపల
వాశిగ యిటులాడుచున్న వార్తలు వింటె౯ ౭౮

కం. ఆయడ భయమున కేశవ
రాముడు జరి గినపాప రాశివరుల౯
బాయక శిరము౯ జేర్చుచు
నాయపరాధముల నాత్మ నతజనరక్షా ౭౯

కం. మీ మహిమ తెలియనైతిమి
నా మందిరమందు గలిగె నానా బాధల్
యేమని జెప్పుదు దేవా
సోముని కళ మోముగల్గు సుగుణ౯ హాయము౯ ౮౦

కం. పంచత్వమొందిరయ్యా
వంచించక కరుణజేసి వరమిమ్మనిస౯
సంచితము తప్పదనుచును
మంచిది బోయెవనటంచు మనమున కనగె౯ ౮౧

వ. అట్టి సమయంబున

కం. గురుమూర్తి౯ వెంటనంటుచు
శరణాగత రక్షకుడవు చావుమనిషా
పరిణామంబుగ భక్తుని
మొరవిని రక్షించవయ్యా మునిజనవర్యా ౮౨

వ. అని యిట్లనేక విధంబుల బ్రార్థించు కేశవ
రాయునిం జూచి గురుండిట్లనియె

గీ. నీవానర్చిన పాపంబు నీకు దగిలె
పూర్వకృతమిది యింక వాపోవనేల
యిలను సుఖదుఃఖములు సమంబెంచిచూడ
కర్మఫలానుభవ మందగా గడప దరమె ౧౩

కం. అని గురుడానతి యిచ్చిన
విని కేశవరాయుడప్పుడు విహ్వలమతితో
జని తన సదనమునందుఁ
గొనకొని యుపవాసి కట్టి గూర్చుండంగ ౧౪

సీ. ఆవేళ కేశవరాయుని స్వప్నంబులో
వీరభద్రుడు పోయి వేడ్కతోడ
స్వప్నమున నీవు సాష్టాంగమునరించి
దివ్యోత్సవంబుతో దేవళంబు
చేర్పి కరుణార్ద్ర చిత్తుడై రక్షించు
పొమ్మంచు జెప్పిన సమ్మతించి
మఱునాడు గురుసన్నిధానమున కేతెంచి
సాష్టాంగముగ మ్రొక్కి సన్నుతించి

గీ. వీరభద్రుని గుడికి వేంచేయవలయు
ననుచు బ్రార్థించి సకల వాద్యంబు లొలయ

మకర తోరణమాదిగా ప్రకటమైన
బిరుదులందందు బట్టించి ప్రేమతోడ ౧౫

కం. పురజనులాదిగ భక్తులు
సురచిరముగ నందలంబు చుట్టును గొల్వన్
విరవిగ వీధులయందును
పరమోత్సవ మొప్ప వీరభద్రుని గుడికిన్ ౧౬

సీ. చేర్చి యంతలో వేగ శ్రీ గురునాథుండు
శిష్యులన్ వీక్షించి చిత్తమలర
పొసగ మహాన్యాస పూర్వకంబుగ వీర
భద్రున కత్యంత భక్తితోడ
అభిషేకమొనరించి యానందముగ మీరు
షోడశ యుపచార సూక్తముగను
నర్చించి కనకాభిషేకంబు గావించి
శ్రీ రుద్రునకు ప్రీతి జెందునటుల
గీ. జేయుడని నాజ్ఞజేసిన శిష్యులెల్ల
గురుని యనుమతి గావింప గురుడు చూచి
పరమ సంతోష చిత్తుడై భద్రమూర్తి
కొంతకాలంబు వసియించె కోవెలందు ౧౭

గీ. అట్టి సమయంబులో కేశవాహ్వయుండు
సద్గురుని పాదములకును సాగమ్రొక్కి

బుత్రదానంబు దయసేయు బుధవరేణ్య
యనిన భక్తుని వీక్షించి యాదరించి ౮౮

గీ. నారికేళంబు వీభూతి నతనికొసగి
నిత్యమును పూజజేసిన నీకు యిద్ద
రాత్మజులు గలుగు పొమ్మంచు నానతిచ్చి
పంపగా నేగె తన దివ్య భవనమునకు ౮౯

వ. తదనంతరంబున

—కంబళి దేశికేంద్రస్వామికుపదేశము—

కం. అంబరము లేని జంగము
కంబళమును మేనగప్పి ఘనగురుమూర్తిన్
సంబరమున గనుగొనుచును
పంబిన వినయంబుతోడ ప్రణతుండగుచున్ ౯౦

కం. మ్రొక్కిన జంగమ వటునిన్
చక్కగ దీవించి శివరహస్యములెల్లన్
మక్కువతో బోధించుచు
మిక్కుటముగ ధరణియందు మెలగు మటంచున్ ౯౧

వ. అని మరియు నిట్లనియె

గీ. దివ్యమైనట్టి కంబళి దేశికేంద్రు
డనగ భక్తులచే బూజలంది నీవు

వీర శైవ ప్రభావంబు వెల్లడించి
సౌఖ్యముగ నుండుమనిన యా జంగమయ్య ౯౨

వ. ఇవ్విధంబున కంబళి దేశికేంద్రుడను యభిధానం
బుతో శ్రీ గురుస్వామియనుగ్రహంబు వడసి యచ్చోటు వెడలి
నిజేచ్ఛం జనియె నా సమయంబున ౯౩

చం. గురుడును కొన్ని మాసములు కోవెలయందు వసించి పిమ్మటన్
ధరణిలో వార్తగాంచినవి ధర్మపురంబను పట్టణంబులో
కరుణ(?)సముద్రమనాగ్రగురుగద్దిగయున్నదియమ్మతానటన్
విరవిరవెళ్లి తోషములు ప్రేమ మిళింపగ దర్శనార్థమై ౯౪

వ. అని నిశ్చయించు సకల భట పరివార సహితం
బుగా మహోత్సవంబుతో ధర్మపుర పురంబుజేరి కొన్ని దినంబు
లుండి తదనంతరంబున ౯౫

— జగద్గురు యమ్మడి [illegible] స్వామి శివాచార్యుల పట్టాభిషేకము —

గీ. పండితారాధ్య వంశ సంభవుని బిలచి
హస్తమస్తక సంయోగమాచరించి
దివ్యమైనట్టి మంత్రముపదేశమిచ్చి
ఘనత వెలయంగ పట్టంబుగట్టి మరియు ౯౬

కం. యిమ్మడి కంబళిదేశ్యుడు
దిమ్మహిలో ధర్మకోటికెల్లను గురుడై

నెమ్మదిగ బ్రోచుననుచును
సమ్మానముగ పేరుబెట్టె సభ్యులు వినఁగన్ ౯౭

కం॥ మరి కరిబసవేశ్వరుడున్
స్థిరమతితో లింగపూజ సేయుచు ప్రీతిన్
పరమామోద మనీషను
చిరతరముగ శివునియందు చేరిరి వారున్ ౯౮

వ. ధర్మవరంబున లింగైక్యంబు నొందిన గురుండు

పఞ్చ్వ. సదాశివ కుమార వీరసహస్రాక్ష ముఖ్యసుతా
మదాంధ పరిపంథిగర్వవిరామ ప్రతాపాసురా
నదీనసదృశా గభీర సమనాది శౌర్యాకరా
యుదార సురసాల వర్షభ్రమయూఖతుల్యాసిధీ ౯౯

గద్య—ఇది శ్రీ వీరభద్ర కరుణామృత సంవర్ధిత కవితాలతా సముత్ఫుల్ల వచోవల్లరీమతల్లిజ సముల్లస త్ఫుల్లకవి ప్రణీతంబైన పండితారాధ్య చరిత్రంబను మహా ప్రబంధంబునందు మరికరిబసవరాజ దేశికేంద్రస్వాములవారు మ్లేచ్ఛుల రణంబున జయింపంజేసి పవాడ ఘావల్లభునుద్ధరించుటయు, పెనుగొండపురంబున మ్లేచ్ఛాధిపతి చేసిన యపరాధంబుక్షమించుటయు, శివగంగయందు పాంచాలకుని రక్షించుటయు, నందిపురంబున నందిగౌడసువాని పుత్ర రక్షణంబును, అచ్ఛోటనుండి నూతన

తటాక పురంబునకు వచ్చుటయు, మరికరిబసవరాజస్వాములకు పట్టాభిషేకంబును, అనంతపురరామవల్లభునిశపించుటయు, మరల మ్లేచ్ఛుల జయింపజేసి తత్పురంబునకు సిద్ధరామేశునకు పట్టంబు గట్టుటయు, కంచిపురంబునందు వైష్ణవులతో ప్రసంగంబు సేయుటయు, రాజవీటి పురప్రవేశంబును, కేశవరాయుని నిగ్రహానుగ్రహంబును, కంబళిదేశికేంద్రునకు కొన్ని రహస్యంబులుపదేశించుటయు. తదనంతరంబ ధర్మవరంబునకు విజయంజేయుటయు, యిమ్మడి కరిబసవదేశికేంద్రస్వాముల పట్టాభిషేకంబునను కథలుంగల షష్ఠాశ్వాసము సంపూర్ణం.

—.సప్తమాశ్వాసము:—

జగద్గురు యిమ్మడి కరిబసవదేశికేంద్ర శివాచార్యుల ప్రభావములు.

కం. శ్రీ శరభమూర్తీ ౧ వీరా
వేశ ప్రభావ త్రిభువన విక్రమశూరా
వాశిగ దక్షాధ్వరమున
కాశను ధరియించినట్టి ఘనరణధీరా ౧

కం. ధరణీస్థలిలో నిమ్మడి
కరిబసవస్వామి భక్తగణముల మీదన్
పరమప్రీతిగ కరుణా
వరుణాలయుడగుచు ధర్మవరముననుండెన్ ౨

సీ. వీరశైవమతంబు వేడుకతో భక్త
జనులకు బోధించి ఘనత గాంచి
నేమంబుతోడను నియతమైన తపంబు
సేయుచు నానందశీలుడగుచు
శరణాగతులనెల్ల పరిణామముగనుండు
డనుచు యాశీర్వాద మాచరించి
పండితారాధ్య సంభవ డింభకులకెల్ల
పాఠముల్ జెప్పించి పండితులకు

౧ భావతార (?)

గీ. భూషణాంబర వస్తువుల్ పొసగపొసగి
పరమ కరుణాంతరంగుడై భక్తులకును
గోర్కె లీడేర్చి యచ్చట కొన్ని దినము
లుండి యొకనాడు మౌనినాథుఁ డటంచు ౬

వ. ప్రాతఃకాలంబున శివపూజాది కృత్యంబులు దీర్చి దివ్య తేజోమూర్తియై నిజాసన సింహాసనంబున మహిమాతిశయ ప్రభావసంపన్నుండును శాస్త్రార్థ మందారబృందారక సంతాపశాంత డిండీర సంపుల్ల మల్లికామరాళ సుధారసనీహార పరిపూరిత పాటీరహార కీర్తివిసరుండును వీరశైవాచారశీలుండును, మరి కట తిర్యగాందోళిక ఛత్రచామర మకరతోరణ పంచకలశ హరిద్వర్ణకేతనాది బిరుదావళీ వైభవుండును, యమనియమ ప్రాణాయామ ప్రత్యాహార సమాధ్యష్టాంగయోగ నిష్ఠాగరిష్ఠుండును, శరణాగత జనత్రాణపారీణుండును, లాటవరాట పాంచాల మగధ కొంకణ కేరళ కురుచోళాంగ వంగ కళింగ మలయాళ ద్రావిడ కర్ణాటాది దేశాగత శివభక్తాళిపూజితుండును, షడ్వర్గవిజయాధ్యక్షుండును, కారుణ్యపూరిత కటాక్షవీక్షణుండై యున్న సమయంబున నొకరాత్రియందు సుఖసుప్తినున్న సమయంబున

—ఆయన [illegible]—

సీ. శోభిత మకుటాగ్ర సూన [illegible]
బాలేందుకాంతులు వర్ధిల్ల

పవేణీందురుచి ప్రభాభీలమై సాంద్రమై
మోమున విభవమ్ము మొలకలెత్త
రుద్రాక్ష సరముల రుచులు ప్రకాశించ
భుజగభూషణములై పొలుచుచుండ
కటియందుఁగట్టిన కావిచేలద్యుతుల్
ఘన వ్యాఘ్రచర్మంబు గతివెలుఁగ

గీ. శూల డమరుగ మొదలైన సుఘచిరేణ
కలిత కరములు వెలయ శ్రీకరముగాను
శంభుమూర్తిఁయో యనగ సంరంభముగను
స్వప్నమున వచ్చి గురుడు సాక్షాత్కరించె ⁕

సీ. యిటుల ప్రత్యక్షమై యిమ్మడి కరిబస
వేశ్వర స్వామితో యిట్టులనియె
నీయందుగల్గిన నియతమైన తపంబు
నిశ్చలభావంబు నేనెరింగి
బోధింపవచ్చితి భూలోకమున కలి
కలుషంబు ప్రబలమై కలియుగంబు
నందు శ్రీశివ మతంబందు దుర్మార్గులు
ఆచారహీనులై యచ్చటచట

గీ. భవుల రీతిగనుందురు భక్తిలేక
తిరుగు మూఢులు వశియించు దేశములకు

సకల పరివారయుతముగా స్వారి వెళ్ళి
శివమతంబును యభివృద్ధిచేసి మరియు ౯

కం. మన సింహాసనమునకుఁ
అనుకూలముగాగ శిష్యులై వర్తింపఁ
ఘనముగ పూజలు గైకొని
దినకర తేజప్రకాశ దీప్తులగుచుఁ ౭

వ. శివయోగ తపస్సామ్రాజ్య వైభవంబులతో నుండుమని యానతిచ్చి యమ్మహాత్ముఁడంతర్ధానంబు నొందె నా సమయంబున

గీ. యుదయమగుటయు మేల్కాంచి యెదుటనున్న
శిష్యులను జూచి యానందశీలుడగుచు
ఆర్యగురుడును స్వప్నమందరుగుదెంచి
దేశ సంచారమున కీర్తిఁ దిశలునించి ౯

గీ వీరశైవ మహత్వంబు విశ్వమందు
భక్తులందరికుపదేశపరచు మనుచు
సెలవు దయచేసి నంతలో తెలిసిచూడ
గోచరము గాకపోయెను గురువరుండు ౧౦

—ద్రావిడ దేశ సంచారము ; కాళహస్తి క్షేత్రాగమనము—

సీ. అని యిట్లు స్వప్నవిధమంతయుఁ బ్రీతితో
శిష్యకోటికి జెప్పి శీఘ్రముగను

సకల భట పరివార సందోహములుగొల్వ
కరితురగాందోళికములతోడ
చారుశ్వేతచ్ఛత్ర చామరంబులతోడ
పంచవన్నెలకేతు ప్రకటమైన
మకర తోరణమాది సకల బిరుదులతోడ
ద్రవిడ దేశమునకు తరలి గురుడు

గీ. పోవుమార్గంబులో కొన్ని పురములందు
గలుగు భక్తులు గనుగొని కరము భక్తి
దివ్య ఫలములు తట్టలందీసుకొనుచు
నొకరితో నొకరు దెల్పుచు నుత్సవమున ౧౧

సీ. అదె వచ్చె సద్గురుండని సంభ్రమంబుతో
వలనొప్పగా నెదురు వచ్చువారు
వచ్చి మ్రొక్కి మహాత్మ వడుసమాయింటికి
వేంచేయుమని విన్నవించువారు
విన్నవించుచు గురుని వేగ దోడ్కొనిపోయి
సద్భక్తి సేవలు సలుపువారు
సలిపి యభ్యంగన స్నానంబు గావించి
దివ్యాంబరంబులందిచ్చువారు

గీ. దేవునకు బిల్వపుష్పముల్ దెచ్చువారు
శివున కభిషేక పూజ జేయించువారు

అతి రసంబుల వంటలర్పించువారు
శిష్యులును తాము భోజనల్ సేయువారు ౧౨

ఉ. పల్లెలు పట్టణంబులను భాసురమొప్పగ భక్తులందరుఁ
మొల్లముగాగ సద్గురుని మోదమలర్పగ సేవసేయగా
యుల్లము పల్లవింప కరుణో దధివారల కోర్కెఁదీర్చిఁ సం
ఫుల్ల పదారవిందుడును భూరి విభూతితొ కాళహస్తికిఁ ౧౩

వ. పోవుచున్న సమయంబున ౧౪

సీ. చలదూర్మికా సంఘ జాత సీకరములు
భంబుల మాట్కిఁగన్పట్టుదాని
పాండురద్యుతి ఫేన పంక్తి తెప్పలుగొప్ప
యిసుక దిబ్బలరీతి పొసగుదాని
ప్రచుర సౌరభసూన ఫలవిశేషంబుల
వృక్షజాతులతోడ వెలయుదాని
స్నానసంధ్యాద్యనుష్ఠాన క్రియల్ దీర్చు
మౌనులకుపయోగమైనదాని

గీ. అవనిజనులకు పావనంబైనదాని
పతగకుల పటిమకాధారమైనదాని
స్వర్ణముఖియను పేరుతో జనెడుదాని
సద్గురుడు చూచి సంతోషస్వాంతుడగుచు ౧౫

కం. స్నానముజేసి మహాత్ముం
డానదిలోనుంచి వెళ్ళి యాలయమున నా
సీనుం డై యచ్చోటను
సూనంబుల లింగపూజ స్థిరమతిదోడన్ ౧౬

—కంచి క్షేత్రాగమనము—

సీ. చేసి శ్రీ గురుమూర్తి సిద్ధమైన పదార్థ
మర్పించి సవుర్ణలందారగించి
కొన్ని దినంబులా కోవెలందు వసించి
ఘన వైభవముతోడ కంచికరిగి
ముందు సద్గురుడిందు ముద మొప్ప దయజేసి
ఘనత యేకామ్రేశుగాంచు చోటు
వరదవేలుపువచ్చి వజ్ర భూషణములు
మెచ్చుగా గురుమూర్తి కిచ్చుచోటు

గీ. దొంగ గురుడని వైష్ణవుల్ దూరుచోటు
తప్పు తమదంచు మరల వారొప్పుచోటు
నీళ్లు బోసిన దీపముల్ నిల్చుచోటు
చూచితిమటంచు గురుమూర్తి చూచుచుండె ౧౭

కం. ఆ పురిగల శివభక్తులు
వైపున సద్గురునిజేర వచ్చి వినయ మె
ధాపరులై దోడ్కొని జన
గా పౌరజనంబులెల్ల గని మోదముతోన్ ౧౮

ఇచ్చటనుండి ఈ ఆశ్వాసాంత్యమువరకు పుల్లకవి ప్రణీతము (సం.)

సీ. కంటిరే యీతని చెంగట భూరిభేరికా
ఝాంకృతులదరి దిక్పటలి నిండ
కంటిరే యీతని ముంగల వచ్చు పంచ
వర్ణముల నిశాని హోరంగురీతి
కంటిరే యీతని కదళి పార్శ్వంబుల
నొలయు మేల్ చామరంబుల బెడంగు
కంటిరే యీతని దగ్గర వచ్చు ధవళ
ముక్తాతపత్ర ప్రకాశాతిశయము

యంత వేడుక పల్లకి యెక్కి గురుడు
వచ్చుచున్నాడు వీథుల ముచ్చటలర
భళిరె చూడగగంటి మీ లలిత చరితు
నిండు వేడుక కన్నుల పండువయ్యె ౧౯

వ. అని యిట్లు సకల పౌరజనంబు చూచుచు సంభ్ర
మించు నెడ నిజ శిష్యులెల్ల నమ్మహాత్ముని దోడ్కొని చని నిజ
మందిరంబులయందు విడియించి యొక్క గద్దియపై యాసీనుం
జేసి యత్యంత వినయ భక్తిపూర్వకంబుగ దివ్య కుసుమ ఫలం
బులు దెచ్చి యతనియొద్ద నునిచి మజ్జనాదికంబు దీర్చి యుప
చర్యలుజేసి పరమ నిష్ఠాగరిష్ఠత వెలయ శివపూజ గావింపజేసి
శివార్పితంబు జేయు తదీయ పాదారవింద జలంబులు తత్ప్రసా
దంబులుం గొని సంతోషించి యనేక ప్రణతులొనర్చి యా

ప్రతి గృహంబులను గురుని సంతుష్ట హృదయారవిందుఁ
జేసి యతని యాశీర్వాదంబులు బడసి అనేక దివసంబులచట
సేవలు సేయుచుండ నగ్గురుండు సంతుష్టాంతరంగుండై
వారల ప్రీతి నొందించి యచ్చటనుండి దేశసంచారంబు
వెడలి యంత—

--సజ్జనకుల నిగ్రహానుగ్రహము--

గీ. మున్ను క్షత్రియ కులమున బుట్టినట్టి
సజ్జనులు కొందరా దేశములయందు
దుష్టరాజులవలని యుత్కృష్టబాధ
గలుగ లింగవిహీనులై తొలగి వారు ౨౧

వ. ఇట్లు సజ్జనులు దుష్టరాజ బలాత్కార మాత్సర్యంబులవలన లింగంబులు గోల్పోయి యిట్టి యుపద్రవ స్థలంబుల నుండరాదని విషణ్ణహృదయులై తద్దేశంబులు విడిచి దక్షిణ దేశంబున కృష్ణగిరి కావేరిపట్టణంబు, కొరమంగలంబు మొదలైన గ్రామంబులయందు సుఖ వసతి శూద్రత్వంబున ననేక వత్సరంబులుండుటఁజేసి, యాచారంబులు మరచి యుండు నప్పుడా గురువర్యుండచ్చటికి వేంచేసి, మహాగురు సింహాసన శిష్యాభిమానంబున వారినిం బిలుపించిన యప్పుడు మేము గురువుల నెరుంగము రాబనిలేదని బలుకరించిన సమయంబున

వారికి లింగధారణాదికంబులు గలవని దెల్పించినంగాని వినక
వారు మూర్ఖులై యిట్లనిరి. ౨౨

కం. లింగము లేదది మాకును
జంగమగురుడెట్లు గలిగె నటలీమాటల్
సంగతి జూడగ నిట్టి ప్ర
సంగములేమో యెరుంగజాల మటన్నన్ ౨౩

వ. అని వారలకు లింగధారణ ప్రమాణాచార గురూప
దేశాదికంబుల వివరంబులు సవిస్తారంబుగ వినుపింపంజేసినం
గాని యత్యంత మూర్ఖులై వినకయున్న నగ్గురుండొక్కనాడు
వీరు మా సింహాసనంబునకు శిష్యులయ్యును పూర్వ మర్యాదులు
దెలియక యెదిరించి వ్యవహరింపుచున్నారు వీరికేవిధంబున
బోధింపవలయు నెట్లు సాధ్యులయ్యెదరు, శిష్యాభిమానంబున
(నొక్క రాత్రియందు సుఖసుప్తినున్న సమయమునందు)

శా. శ్రీరుద్రుండును సద్గురుండును దయా శీలాత్ములై వచ్చి ప్రే
మారంభంబలరంగ చెంగటను డాయన్ నిల్చినన్ జూచి యా
ధీరుండప్పుడు లేచి మేలనుచు భక్తిన్ మ్రొక్కి హర్షోదయ
స్ఫారాశ్రుల్ నయనంబులందు దొరగన్ సద్భావుడై యుండగన్

ఉ. వారలు జూచి యిట్లనిరి; వత్స, మదిన్ వగ చెందకింత నీ
కోరికయట్లనే యిచట గొబ్బున సజ్జన వంశ సంభవుల్

కూరిమితోన శిష్యులయి గొల్చెదరందరు రేపె వేడుకన్
సారతరైక భక్తితగ సంతత సద్వినయానుషక్తులై ౨౬

వ. యివ్విధంబున బల్కి యంతర్ధానులైరి, యనం
తరంబ సూర్యోదయంబగుటయు నగ్గురుండు మేల్కాంచి స్వప్న
వృత్తాంతంబు దలచుకొని సంతోష హృదయుండగుచు నా
స్వప్న విచారంబు నిజ శిష్యులతో సవిస్తారముగా దెలిపి కృత
స్నానుండై యొక్క శుచిస్థలంబున శివపూజాది కృత్యంబులు
దీర్చి గురు ధ్యానారూఢుండై యున్నంత, ౨౭

కం. ఆ సమయంబున వేగ గు
ణాసాధ్యులునైన వారి యాలయముల బల్
గాసి బొడమంగ నేయుచు
భాసురమతి రుద్రుడడరి బాధలుబెట్టెన్ ౨౮

వ. ఇట్లు గురు మర్యాదోల్లంఘనంబువలన పీడితులై
వగచుచు నందరు గుమిగూడి యప్పుడా గురు సాన్నిధ్యంబునకు
వచ్చి ౨౯

చ. ఫలములు భూషణంబులు నపారవిచిత్ర తరాంబరంబులన్
చెలగుచు దెచ్చి యిచ్చి యతిశేఖరు దివ్యపదారవిందముల్
వెలయగ గాంచి మ్రొక్కి కడువేగమె యంజలిబద్ధులైమనం
బుల భయభక్తి సద్వినయమొందగ వచ్చియు నిల్చిరందరున్

కం. స్వామీ యపరాధుల మిక
పామరులము తెలియలేక భవదీయ శుభో
ద్ధామ మహిమంబు దెలియగ
మేమెంతటివారమయ్య యిద్ధచరిత్రా ౩౧

ఉ. యెన్నిదినంబులాయనొకొ యేమిటు సద్గురు పాదపద్మ సే
వోన్నతిగానకర్మ దురితయుక్తులమై భువి శూద్రవృత్తిచే
మిన్నక వ్యర్థులైతిమిక మీకృపచేతను నేడు శిష్య సం
పన్నతగాంచి శైవపదభక్తిదలిపన్చరింతు మింతటన్ ౩౨

వ. అని యిట్లు బహువిధంబులన్ గొనియాడి మహు ర్ముహుః ప్రణామంబులాచరించి యా సద్గురుని నిజనివాసంబులకు బిల్చుకొనిపోయి యుపచరింపుచు శివపూజాది కృత్యంబులు సేయించి శివార్పితంబుగావించి మరియును ౩౩

సీ. భూరిసౌరభ మనోదార నానావిధ
పుష్పమాలికలను పూజజేసి
చారువిచిత్ర ప్రభోరు దుకూలాఖ్య
లలిత దివ్యాంబరంబులనొసంగి
నవ్యకాంతి ఛటానవరత్నమయములై
పొలుపొందు భూషణంబుల నొసంగి
కదళికా ఖర్జూర ఘన నారికేళాది
ఫల సమూహము సమర్పణంబుజేసి

గీ. యలర దండప్రణామంబు లాచరించి
యధిక భక్తిని తదనుగ్రహంబు వడసి
పావనతైర్థ్వక శీల సంభావ్యులగుచు
నందరును శిష్యతనుగాంచిరతిముదమున ౩౪

వ. అప్పుడా సజ్జన కులమువారందరు సబంధు పుత్రం
బుగా నంజలిబద్ధులై యిమ్మహానుభావునితో నిట్లనిరి ౩౫

సీ. గురునిగానక మేము తరుచుగా నూరకె
దరిగానకుంటిమో ధన్యచరిత
కుల ధర్మములరీతి కొలది గాంచకలేక
తడబడుచుంటిమో తరణితేజ
దైవంబునెరుగక తద్దయునే దిక్కు
దోచకయుంటిమో దురితదూర
యిదిపుణ్య మిదిమోక్ష మిదియది తెలియక
యుంటిమో తత్వ ప్రమోదవేద్య

గీ. యిన్నినాళ్ళకు గల్గెగా హితముతోన
గురుడటంచును కులధర్మ సరణియనుచు
దైవమనుచును మోక్ష సాధనమటంచు
మీ కటాక్షంబున సుశ్లోక విభవ
కంటిమింతయు నిపుడు నిక్కముగ ధరణి ౩౬

—అరుణాచల క్షేత్ర దర్శనము—

వ. ని పెక్కువిధంబుల స్తోత్రంబులు జేసిన వారి భక్తి తాత్పర లకు సంతసించి యాశీర్వదించి యచ్చట కొన్ని దినం లుండి మరియు దక్షిణదేశ సంచారంబునకు నుద్యోగించి దీనోద్ధరణ నిశ్చలంబైన యరుణాచలంబునకుం బోయి యచ్చట సింద్ర తీర్థాది సకల తీర్థానగాహనంబుజేశి యప్పుడు ౩౯

ఉ. అక్షర భక్తితోడ కనుమానసుడెంతయు శిష్టుడై సహ
స్రాక్షముఖామరుల్ గొలువనందు మహాధ్వర మాచరింప న
ధ్యక్షత తత్కృతంబునకు నాత్మను మెచ్చి వరంబొసంగ ప్ర
త్యక్షమునైన యట్టి యరుణాచలనాథుని గాంచి యచ్చటన్

వ యిట్లరుణాచలస్వామి దర్శనంబొనరిచి శివపూజాది కంబులు దీర్చి యప్పర్వతంబు గాంచి యాత్మగతంబున 3న్

కం. ఆ చక్ర రూప మీ యరు
ణాచల మఖిల ప్రశస్తమగుచును తేజః
ప్రాచుర్యతగల దీనిన్
వాచస్పతికైన దరమె వర్ణింపంగన్ ౪౦

—చిరుతని పుణ్యక్షేత్ర గమనము—

వ, అనుచు తదీయ మహత్వంబులెన్నుచు పరమా నందంబున నచ్చట కొన్నిదినంబులుండి సకల శైవజన జేసియ

మాన పరమపవిత్ర చరిత్రుండగు నగ్గురుండు ముంగల ననేక
దేశ సంచారంబొనర్చి చిరతని యను మహా పుణ్యస్థలంబు
నకు వచ్చి యందు ౪౧

చం. సరస రసాల సాల పనసాదిమ భూరుహ నవ్య మల్లికా
మరువక వేల్లికా కుసుమ మంజుళ సౌరభసాంద్రమై నిరం
తర బహుభక్తియోగ జనతాకృత నిత్యమహోత్సవంబు నా
చిరతరణీయ పర్వతము చేరి గురుండు సదానుమోదియై ౪౨

గీ. చేరి యాపర్వతంబెక్కి చెలువుమీర
నందు చెంగల్వ కొలని మహత్వమరసి
సాధుభక్తిని కృత్తికోత్సవము లెలమి
గాంచి సంతతమందుచు గౌరవమున ౪౩

సీ. అసురుల బరిమార్చి యమరుల రక్షించి
యెన్నగా జయము గైకొన్నవాని
దేవసేనను పెండ్లియై విలాసంబున
నమరేంద్రునకు నల్లుడైనవాని
అలచంచు రాకూతురైన వల్లీదేవి
నేలిన సొబగైన మేలువాని
ననువంద కొలనిలో ననుదినంబును బట్టి
తళుకైన చంగల్వ దాల్చువాని

గీ. నారుమోములచే చెల్వమైనవాని
నచల భక్తులకాధారమైనవాని
ఘనుని చెంగల్వరాయుని గాంచి మించి
యమ్మహాత్ముఁడు సంభ్రమాయత్తుఁడగుచు ౪౪

—నిజోష్ట్రింబునకు పునర్జీవదానంబొనర్చుట—

వ. యిట్లు చంగల్వరాయుని దర్శించి యతనికి పూజోత్సవంబు లొనర్పఁగావించి తాను శివపూజాది కృత్యంబులు దీర్చి యచ్చట శైవజన కృతోపచారుండై యచ్చటనుండి వెడలి మార్గంబున వచ్చునంత నొక్క గ్రామంబున తదీయ మహిమావిధానంబు చూడఁజాలక నొక్క దురాత్మకుండు నమ్మహాత్ముని భేరీవాహయోగ్యంబైన యుష్ట్రింబునకు కృత్రిమ ప్రయోగంబొనర్చి దాని సమయింపఁ జూచిన యది నెరింగి యిమ్మహానుభావుఁడు తత్సమయంబున ౪౫

చ. పొలుపుగ నిత్య భక్తి శివపూజయొనర్చి గురుల్ దలంచుచున్
చెలుగుచు నుష్ట్రిరాజమును జేరి వెసన్ గురు పాదతీర్థము
జ్వల భసితంబు దానిపయి జల్లిన మెల్లనె లేచి ముంగలన్
నిలిచె నిరామయత్వమున నీరును ద్రావుచు మేత మేయుచున్

గీ. గురు కటాక్షమువలన నయ్యుత్తరోష్ట్రి
మపుడు వజ్రాభ దేహమై యలరుటయును

జూచి జనులెల్ల నెంతయు చోద్యమంది
గురుని కీర్తించిరపుడు బేర్కొనుచు మిగుల ౪౭

కం. సాధుల కుపకృతిజేసిన
మేధాత్మునకెపుడు సిరులు మేలిమి గలుగుఙ
సాధుల కపకృతిజేసిన
యా ధర్మవిహీనులకు మహాపద లొదవుఙ ౪౮

వ. యిట్లు గురుండు నిజ తపః శివపూజా ప్రభావంబు గలవాడు గావున నతనిమెడ దురాత్మకులచేత ప్రయోగింవబడిన కృత్రిమంబులు సాగవయ్యె నంత నమ్మహనీయ తపోధనుండు వివిధ దేశంబులయందు గల శిష్యవర్గంబుల నాలోకించుచుఙ జనుచున్న సమయంబున ౪౯

—కంబళి దేశికేంద్ర శిష్యుడగు రాచూటయ్యననుగ్రహించుట—

కం. వినయంబు మీర నట వ
చ్చెను కంబళ దేశికేంద్ర శిష్యుండగు స
ద్ఘన రాచూటయ దేవర
యన నొక జంగమవరేణ్యుడధిక ప్రీతిఙ ౫౦

వ. యిట్లు వచ్చి యమ్మహా గురునింగాంచి పాదంబులకు ప్రణమిల్లి మహాత్మా నేను మీ శిష్యుండను ; నన్ను కటాక్షింపవలయునని ప్రార్థించిన నతండు, కరుణాంతరంగిత హృదయుండై ౫౧

చ. వలసుగ నిండువేడుకను వాసిగ నాతని రమ్మటంచు ని
ర్మల మతి వీరశైవ బహుమంత్ర రహస్యములన్ని దెల్పి ని
శ్చల కృప తత్వబోధనము సమ్మతిజేసి నిజాంఘ్రి నీరజ
మ్ములకును శిష్యుగా వెలయు బ్రోచె గురు ప్రతిభా మహోన్నతిన్

వ. యివ్విధంబున నతనికి నడిగినవెల్ల యుపదేశంబులుజేసి యాశీర్వదించి దేశసంచారంబు జేసుకొని మాకు ప్రియ శిష్యుండవై సుఖంబుననుండు పొమ్మని సెలవొసంగిన నతండు మహా ప్రసాదంబని గురుని యాజ్ఞా ప్రకారంబున నేను యిమ్మడి కరిబసవరాజస్వామికి శిష్యుండనై తత్కటాక్షంబున ధన్యుండనైతినని సంతోషింపుచు జనియె. నంత నమ్మహా గురుండు చనిచని పూర్వగురు మహిమాతిశయంబుల కాలవాలంబైనగ[౧] గుయలూరు గ్రామంబునందు పూర్వగురువర్యా శ్రమంబు గావున నచట కుమార వీరభద్ర-భద్రకాళికా ప్రతిమా నిర్మాణంబుగావించి ప్రతిష్ఠింపదలంచి యొక్క శుభవేళయందు

—కుమారవీరభద్ర భద్రకాళీప్రతిమానిర్మాణంబును ; తద్దేవతా ప్రతిష్ఠయు—

కం. వలను గల భద్ర కాళిని
బలువేడ్క కుమార వీరభద్రుని ప్రతిమా
విలసిత లావణ్యముగా
చెలగుచు చేయించి మిగుల శిష్టప్రౌఢిన్ ౫౪

---

౧ మహిమాతి లతాలవాలంబైన

వ. యిట్లు సౌందర్య లక్షణ లక్షితంబుగా రచియింపం జేసి క్షీరనదికి నుత్తర ప్రదేశంబునందు ౨౫

గీ. వీరశైవ మతాచార ధీరులలర
మేటియైనట్టి తిమ్మమ్మ పేటయనెడి
పురవరంబున శిరులతో పొలుపు మిగుల
బహుతర ఖ్యాతి వెలయ తత్ప్రాంతమునను ౨౬

శా. పున్నాగోరు కపిత్థబిల్వ కదళీ పూగామ్ర దాడింబ భా
స్వన్నారంగమ నారికేళ పనసాశ్వత్థాది వృక్షంబులున్
చన్నైనట్టి సుపుష్ప దివ్య ఫలరాజీ యుక్తమై గంధ సం
పన్నంబై శుక కోకిలారవములన్ భాసిల్లు భవ్యోన్నతిన్

వ. అది మరియును నీలకంఠ నివాసంబును మన్మథ ప్రశస్తంబై, శుక విహార యోగ్యంబైయును ప్రమదాళీ నివాస బంధురంబై, పుండరీక ప్రకటంబయ్యును సారంగంబై, మాధవాభిరామంబయ్యును మధూపన్నంబై, ప్రస్ఫురత్కేసరీ ప్రసవ ప్రకారంబయ్యును సురసాభియోగ్యంబునై యెప్పుచు జలయాత్ర సముదీర్ణ నిర్మల వారి కేళాకూళికల బొదలిన సికతాలవాల సంవర్ధిత సేవంతికా మరువక వాసంతికా మల్లికా కుంద బృంద జాజీవకుళలతావితాన సంఫుల్ల కుసుమ గుచ్ఛ ఛటా సౌరభ్య ఘుమఘుమిర దిశావలయంబును, సీతల ఛాయా భిరామంబును, సల్లలిత పల్లవ గ్రసన సముల్లసత్కల కంఠో

త్కృంత పంచమస్వర ముఖరితాంతరిక్షంబును, పరిపక్వ ఫల బుభుక్షాధౌరేయ శుకశారికాది పతగ కోలాహలంబునగుచు సకల జన మనోహరంబై చెలవొందు నయ్యారామంబునందు ఇల

చ. యెలమిగ పర్ణశాల రచియింపగజేసి విచిత్ర వస్త్రముల్
వెలయగ మేలుకట్లును ప్రవీణత మించగ భద్రలీల పెం
పలరగ జేసియందు విధివత్ప్రతిమాతిశయంబుతోన స
త్ఫల కుసుమాక్షతంబులును తద్దయు గూడ శివాగమంబునన్

గీ. ఇటులశైవాగమ ప్రోక్త మొసగనొక్క
భవ్యలగ్నమునందు కుంభములవారి
ధారనభిషేకమొనర్చి భూరిభేరి
కారవంబులు దిశలెల్ల గప్పుగొనగ ౬౦

వ. ఇట్లు మహాన్యాసపూర్వకంబుగ మంత్రంబులు పఠియింపుచు తత్ప్రతిమలకు కుంభాభిషేకంబాదిగాగల విధులొనర్చి పరివార దేవతాహ్వానంబులుజేసి తద్బలి ప్రకారంబులు నడిపి యా వీరభద్ర-భద్రకాళికా ప్రతిమలకు దివ్య వస్త్రభూషణ మాలికలనలంకరించి తదాగమోచిత హోమంబులొనర్చి విధ్యుక్తప్రకారంబుగా కలశవస్త్ర ప్రతిమాదానంబులొసంగి యా విగ్రహంబుల నొక మంటపంబునసునిచి ధూపదీప నైవేద్యాదికంబులు నొసర్చి యనంతరంబ జంగమార్చనంబు జేసి యుండుతరి యవ్వీరభద్రుండు తత్ప్రతిమలయందు మూర్తీభవించినవాడగుటంజేసి యప్పుడు. ౬౧

చం. గురు మహిమంబు నెంతయు నకుంఠిత లీల ప్రశస్తమొంద వి
స్ఫురదతిగాఢ వృత్తిని వసుంధర మానవ కోటి జూడ ని
బ్బరముగ నుగ్రభావమొకవ్యాజముచే వెలయింప నంతలో
గురుఁడవిగాంచి యంతటను గొబ్బున నందరు భీతిజెందగాఁ ౬౨

కం. నిజగురుని యాత్మలోపల
భజియింపుచు మిగుల వీరభద్రుని యుగ్ర
త్వ జనిత కలనా రూఢి స
హజ మహిమఁ శాంతి బొందునట్లొనరించెఁ ౬౩

వ. ఇట్లు తదీయాటోపంబు మాన్పి యొంచవలన నిట్టి యుగ్రత్వంబు చూపెనో యని వితర్కించుచున్నంతలో వీర భద్రుండు సకల జనంబులకు తెలియునట్లుగా సద్గురుని శిష్య వర్గంబుపై యావేశంబు నొంది యిట్లనియె. ౬౪

గీ. ఆగమక్రమలుప్తమైనందు కతన
శాంతి జాలక నిట్లు నల్పినాడ
గురుని యాజ్ఞావిశేషంబు గరిమెగాంచి
యూరకుండితి యాశ్చర్యమొంద జనులు ౬౫

వ. అని ఇట్లు, బలికిన విని యగ్గురుండు కాఁబోలునని తెలిసి యా భద్రకాళీ వీరభద్రునకు ననేక విధంబులుగా నభిషేకంబు లాదిగా గల శాంతులొనరించి తృప్తుల గావించి యనంతరంబ ౬౬

సీ. పటుశైవవేషావి పరమసత్కృత్యముల్
వేదోక్త రీతిగా వెలయజేసి
అంచిత లింగ రుద్రాభిషేకంబులు
నిశ్చితాగమ రీతి నియతి దీర్చి
కమ్మవెక్కసోకుత ఘనధూపదీపనై
వేద్యాదికంబులు వేడ్కజేసి
అలరంగ జంగమావళులకు తృప్తిగా
నన్నముల్ బెట్టించి యధికభక్తి

గీ. సకలలోకైకవిభవ ప్రశస్తమహిమ
భక్తజన బృందములు జూచి ప్రస్తుతింప
దివ్య మంటపమునను దీప్తముగను
వీరభద్రుని యునిచి యుదారముగను ౮౪

వ. అనంతరంబు మంటపాలంకారస్థాపనాదికంబులొనర్చి యా
రాత్రి యొక్క శుభ లగ్నంబునందు ౮౫

—భద్రకాళీ కుమార వీరభద్రస్వామి కల్యాణోత్సవము—

సీ. మొనరంగ నాగమోక్త శుభోచిత
మంత్రతంత్రములు మెలయుచుండ
పటహ భేరీ మహాఘంటారవములు తూర్య
రవములు దిక్కుల నెమ్మినలర

వైదిక స్తోత్ర మంత్ర సమూహంబులు
జయ జయ శబ్దముల్ చాల వెలఁగ
బంగారు పళ్లెలో పరిఢవిల్లిన దీప
కళికానికాయమంగళికె వెలుఁగ

గీ. భామినులు శుభ గీతముల్ పాడునపుడు
భద్రకాళికా శ్రీ వీరభద్రునకును
వరుసతోన వివాహోత్సవంబొనరిచె
సకల జనములు గనుగొని సంతసించ ౬౯

వ. ఇట్లు దేవతా వివాహోత్సవంబు గావించి, పురోహిత రవి గాయత్ర్యాది విప్రజనంబులకును వంది మాగధ భటులకును గంధమాల్య తాంబూల ఫలదానంబులొసంగి. మరియు కోరినయట్లు యథేచ్ఛలకు రత్న భూషణంబులొసంగి సంతుష్టహృదయులం గావించి యట్లు, విధివత్ప్రకారంబుగా దినచతుష్టయంబునఁ గడుపుటయు, తదనంతరంబ సమ్మహో గణంబు పరమ సంతోషహృదయుండై, సకల మణిభూషణంబు లలంకరించి అందోళికారోహణంబు గావించె. అది మహోగ్రుడు కళావిశేషంబువలన కరదీపికా సహస్రంబులు మెరయ భట్టు గాయక స్తోత్రంబులను బహు డక్కా మద్దెళాది వాద్య కోలాహలంబుల నినదంబులను చెలంగ, భద్రకాళీ-వీరభద్రుల దివ్య విచిత్రాంబరాలంకృత వితాన

శోభితంబైన విధియందు నిజ పురవీథులయందు వేంచేయు సవస
రంబున ౭౦

మ. పురభామామణులా మహోత్సవము సొంపుఁ జూడగా వేడ్క స
త్వర కౌతూహల మానసంబుల నిజాంతర్ధామముల్ వాసి బం
ధుర వీథీపద వేదికా స్థలుల దోడ్తో(డం) న వర్తించి యొం
డొరులఁ బల్కుచు వచ్చిరప్పుడు సమానోత్సాహ వీరామతిన్

సీ. చనుద్రావు బిడ్డనెంచక దిగ్గురన లేచి
విచ్చల విడిగను వచ్చెనొకతె
తొడవుల ధరియింప తొడబడనెంతయు
వలనొప్ప చేబూని వచ్చెనొకతె
గోవును బిదుకుచూ గొబ్బున తత్పాత్ర
మచ్చుగా ధరియించి వచ్చెనొకతె
కొమరొప్ప భోంచేయ గూర్చుండు నంతలో
పడి దిగ్గునను లేచి వచ్చెనొకతె

గీ. యివ్విధంబున నెంతయు పువ్వుల విల్తు
క్రొవ్వుగల నేనుగల రీతి నివ్వటిలగ
క్రొవ్విరులు పడ ముంగురుల్ ద్రువ్వుకొనుచు
జవ్వనులు చూడవచ్చిరి నవ్వుకొనుచు ౭౨

—రథసప్తమీ మహోత్సవము సల్పుట—

వ. ఇట్లు సకల జన నేత్రోత్సవంబుగా వేంచేపు జేసి నిజ నివాసంబు జేరి, సమస్త జనంబులును సంతోషచిత్తులు గావించి యిట్లు కొన్నిదినంబులు జనిన యనంతరంబ తత్కుమార వీరభద్ర భద్రకాళీ ప్రతిమలను గుయబూరి స్థలంబున దివ్యాలయం బున ప్రతిష్ఠించి సకలలోక సమ్మతంబుగా సద్గురు కటాక్ష సంపాదిత సంపత్ప్రభావంబులు జగత్ప్రసిద్ధియగునట్లుగా యావిగ్రహం బులకు నిత్యోత్సవ పక్షోత్సవ మాసోత్సవ రథోత్సవాదికంబులు సేయించుచు దినదిన ప్రవర్ధమాన విభవుండై మరియును. ౭౩

చం. అమిత విలాసరీతి ప్రతిహాయనమున్ వెస మాఘ శుద్ధ స
ప్తమిని మహోత్సవంబలర సర్వదిశాగత భక్త లోకముల్
క్రమమున వచ్చి కొల్వగ నఖండవిలాస మొలపర్ గద్దెపై
సముచిత పట్టభద్రుడన సారెకునొప్పుచు నిండు వేతుకన్ ౭౪

సీ. విద్యాధరోత్తమ వినతులు పొలుపొంద
దేవేంద్రుకైవడి తేజరిల్లు
బహుతర సత్కళా భ్రాజిష్ణుడై మించి
కైరవాప్త విలాస గరిమదనరి
పుష్కర పీఠిక భోగయోగాసక్తి
పరమేష్ఠి కైవడి పరిఢవిల్లి

అర్యానురాగ మహా వైభవోన్నతి
శ్రీరంగు కైవడి జెన్ను మిగిలి

గీ. భవ్యవైభవ భరము చూపరులకెల్ల
కన్నులకు పండువులుగాగ గద్దెమీద
తగ సుఖాసీనుడై వేడ్క దనరి శిష్యు
లింపు మీరంగ జేరి సేవింపుచుండ ౨౫

సీ. నవపల్లవాభాంఘ్రి నఖ చంద్రికల నెపుడు
నొప్పుగా కన్నుల నొత్తువారు
తనరు పట్టులదీప కళికలు వెలుగొంద
హెచ్చుగా నారతులిచ్చువారు
కమనీయ కలహంస కాంతులెల్లెడ జెంది
వెలయ వింజామరల్ వీచువారు
బహుదివ్య ఫలములు భక్తిగూడగ దెచ్చి
ప్రియమొప్పగను సమర్పించువారు

గీ. నిఖిల నిఖిల జనంబులు నెటువలనను
వచ్చి సేవింపగను గురువర్యుడపుడు
ఘన కృపాదృష్టి శిష్యుల గారవించి
రాజయోగంబుతో నుండె రేయుబవలు ౨౬

గీ. ఇలను మాహాత్మ్య మొందని యున్మడి కరి
బసవరాజ మహా గురు-స్వామితోన
సాటివచ్చునె ధరణి నిర్జర గురుండు
నల సుధర్మాభి సంగతుడైనగాని ౨౭

కం. దనరగ వేట్కని దానిం
తన గురుడై వీరశైవ తత్త్వజ్ఞుండై
ఘనత వహించగ వెలయును
జనునుత సత్కీర్తి దిశల సాకెను వెలయన్ ౨౮

కం. నిజగురు పరంపరా మహి
మజనిత వితత ప్రభావ మంజుల మతియై
సుజనస్తుత శైవకళా
వ్రజ భూషణుడగుచు వెలయు వసుధా స్థలిలోన్ ౨౯

వ. ఇట్లయ్యనఘ చరిత్రుండు సకల శైవజన జేగీయ
మాన విభవాభిరాముండై వెలయుచున్నంతయున్న శుభవాస
రంబున సాయంతన వేళయందు ౩౦

ఉ. పొందుగ భక్తితోడ శివపూజ యొనర్చి శివార్పితంబు సం
పొందగ దీర్చి నిత్యవిధపోన్నతి సద్గురుమూర్తియైన యా
యుండు కళా కిరీటకుడు నేర్పడ నిశ్చల బుద్ధిఁ బూర్చి దా
దేంపమునన్ దలంచుచు కడిందిగ యోగ కళాప్తి నుండగాన్ ౩౧

—పండితారాధ్య మహాకృతిని చేయించుట—

వ. ఇవ్విధంబున నర్ధ నిమీలిత నయనుండై ధ్యానంబు సేయుచున్న సమయంబున ౮౨

సీ. అమలఝరీ తరంగములు తుంపెసలాడు
ఘన జటా మకుటంబు గలుగువాడు
కమనీయమణి ఫణాకలిత భుజంగేంద్ర
ఘనహార మహిత వక్షంబువాడు
కలువలరాయని కళ మించుల జనించ
గలతల పువ్వుగా గలుగువాడు
సురుచిరడమరు త్రిశూల ఖట్వాంగేణ
శాబక కలిత హస్తములవాడు

గీ. నైన శ్రీ రుద్రమూర్తి యత్యనఘ కీర్తి
సాధు విస్ఫూర్తి భక్త రక్షానువర్తి
వెంట చదువగ కడువేగ వేడ్కలూర
సంభ్రమముతోడ గురుడు సాక్షాత్కరించె ౮౩

వ. ఇట్లు సాక్షాత్కరించి, మందార కుసుమ బృందారక ద్విరద మందాకినీ శరద కుందాభినవ చందన హీరావళీ తారా తుషారాచల వారాం నిధి రాజ శారదాంబుధర నారద సుధారస సాంద్ర చంద్రికా ముక్తాగుళుచ్ఛచ్ఛవి నిరసన విచక్షణ వళక్ష భూతి

లిప్తాంగంబును, రుద్రాక్షి కల్పిత కిరీట హార కేయూర కటకాది భూషణంబులును, విశాల వక్షస్థల విరాజమాన నిజగురు ప్రసాదితేష్టలింగత్కనక పేటికారత్నంబును, జంజప్యమాన పంచాక్షరీ మంత్రగణనా కలనాతినిపుణ జపమాలికాభిరామ కరపంకజ నిదర్శిత చిన్ముద్రయు, కాషాయ పరిధానంబును, నమ్రజన జనితాను బంధురాంధకార విదళన ధురంధర బాలచంద్రాయమాన నఖరేఖా విరాజిత పదపల్లవ సంసక్త పాదుకాయుగళంబునుం గల నిజ గురునిఁ గనుంగొని పీఠంబు విడిచి, దిగ్గున లేచి నెయ్యంబు మీర భయభక్తి సంతోషంబులు మనంబునఁ బెనుగొన నానంద బాష్పపూరిత నయనుండై సాష్టాంగనమస్కారంబులొనర్చి నిలిచినఁ గనుంగొని యగ్గురుండు కరుణారస సుధాధారలుప్పొంగ రంగదపాంగద్యుతులు నిగుడ నిజ శిష్యుండైన నతనితో నిట్ల నియె. ౨౪

మ. వినుమో శిష్యశిఖామణీ వినఁగనఁ వేడ్కయ్యె నీ బుద్ధి నీ
యనఘప్రాభవశక్తియుక్తియు మదీయాంఘ్రిద్వయీ భక్తియుఁ
దనరఁ నీ శివపూజ నప్రథిత మేధాభూతి భావింపగా
జనతా శ్లాఘన లీలగంటివి మహా సంతోషమయ్యెన్ మదిన్ ౨౫

కం. ధారుణిఁ బ్రసిద్ధిగా మహి
మాభూతిని గురు పరంపరాఖ్యానము వి

స్ఫార ప్రబంధ గీతిగ
సారెకు సేయించినావు సద్గుణవార్ధీ ౮౬

వ. గావున నేతత్ప్రబంధంబువలన మాకు పరమానందంబయ్యె నీప్రబంధంబు జగత్ప్రసిద్ధంబై వెలయునని మరియును ౮౭

కం. ఈ కృతి చదివిన వినినను
ప్రాకటముగ వ్రాశినట్టి ప్రాజ్ఞులు మహిత
శ్రీ కలితానంద గురు
శ్రీ కారుణ్యంబు వడసి చెంగెదరు భువిన్ ౮౮

వ. అని యిట్లు గురుండు బలికి యంతర్ధానుండయ్యె; తదనంతరంబ సద్గురుండు పరమ కౌతూహల రసభరిత హృదయాబ్జుండై యివ్విధంబంతయు సకలజనంబులకు చెప్పి. పరమోత్సాహంబుననేతత్ప్రతిరచన సువచన పారీణుండైన కవీంద్రుని రావించి. సకల భూషణాంబరంబులొసంగి సంతోషహృదయునిం జేసి, మరియు యాచక సందోహంబులకు కల్పవృక్ష కామధేను చింతామణుల ప్రవర్తిల్లి ధీరశైవాచారంబులు శిష్యులకు నుపదేశంబు సేయుచు, నిజగురు సింహాసనంబు ప్రబలింప సేయుచు నిరంతర కీర్తిబడసి పెంపొందగలడని జనులెంచ నాచంద్ర తారకంబుగా వర్ధిల్లి వెలయునని మరియును ౮౯

—శిరోష్ఠ్య కందము—

సకల సురయోగి నతరణ
చరితా శరఖడ్గదీనశరణజయకళా
నికర జగత్రయ రక్షా
ధిక కరుణారస నీరనిధి దుగ్రృహీత కళా౧ ౯౦

—కవిరాజ విరాజితము—

శ్రితజన రక్షిత శీల కటాక్ష విశేష విభూషిత వీక్షణ ధీ౨
తతిహృదయాబ్జ పతంగ బలారిమతంగ (శుభా) కరుణా లహరీ
శతమఖపూజిత సత్వవిరాజిత శాశ్వత శైవమతీసుకృతీ
నతముని పోష ఘనాఘన వేష సనాతన సవ్యపురీ వసతీ ౯౧

గద్యము :—ఇది శ్రీ వీరభద్ర కరుణారస సంవర్ధిత కవితాలతా సముత్ఫుల్ల వచోవల్లరీమతల్లజ సముల్లసత్పుల్లకవి ప్రణీతంబైన పండితారాధ్య చరిత్రంబను మహా ప్రబంధంబునందు బొమ్మడి కరిబసవరాజస్వామి, నిజగురూపదిష్ట మార్గంబున దేశసంచారంబు వెడలుటయు, కాలహస్తి కాంచీపుర్యాది దేశసంచారంబును, అరుణాచల దేశ సంచారంబును, చిరుతని పర్వతారోహణంబును, చంగల్వరాయ నిరీక్షణంబును, సజ్జనకులనిగ్రహా

౧ నీరనిధి సదుగృహీత కళా ౨ విభూజితశేషాణధీ

నుగ్రహంబును, నిజోత్ప్రపునర్జీవనంబును, కుమార వీరభద్ర భద్రకాళికా ప్రతిమానిర్మాణ—వివాహ మహోత్సవంబును, సుయలూరియందు ప్రతిష్ఠించుటయు, పండితారాధ్య చరిత్రయను మహాప్రబంధ స్వీకారంబును నను కథలుంగల సప్తమాశ్వాసము సంపూర్ణము. ౯-౨

గీ. వ్రాత తప్పులని - వాచకులలుగక
తప్పుగలిగెనేని - తగినయడల
వలయు వర్ణములను - నలవడి దిద్దుడీ
సుకవులైనవారు - సుముచిరముగ

—సీస మాలిక—

కైవారపద్యము—

శ్రీధరణీధర శృంగోద్భవ విరూ
పాక్ష కటాక్ష సాక్షాత్పరాకు
యూ విరూపాక్ష హస్తాబ్జ సంభవ శైవ
ధర చంద్రగుండేంద్ర బహుపరాకు
చంద్రగుండస్వామి సహిత యిమ్మడి కరి
బసవరాజ మహేంద్ర బహుపరాకు
యిమ్మడి కరిబసవేంద్ర మంత్రోద్భవ
కరిబసవయ్య శం - కరిపరాకు

కరిబసవయ్య సంఘటిత శాంతవీర
వర మహాస్వామి కే - వలపరాకు
శాంతవీరస్వామి చరణసేవక సదా
కరివిన మరుళయ్య గదపరాకు
ఆ శాంత వీర మహాస్వామి కృప కరి
బసవరాజ మృగేంద్ర బహుపరాకు
కరిబసవస్వామి కరకమలోద్భవ
మరి కరిబసవ దేవరపరాకు
మరికరిబసవ సన్మాన మాహేశ్వర
గుణ మహాంబుధి ధర్మ - గురుపరాకు
మాహేశ్వరానంద మార్గసంస్థాపిత
గురు కరిబసవ సద్గురు పరాకు
గురు కరిబసవ సద్గుణనిధి మరికరి
బసవరాజేంద్ర దే - వరపరాకు
మరికరిబసవ శంకర మంత్ర కలిత - యి
మ్మడి కరిబసవార్య బహుపరాకు
పండితారాధ్య కుల శిఖామణి పరాకు
ఛళిరె నిడిమామిడి ప్రభుపరాకు
ధర్మ మణి పీఠికావాస బహుపరాకు
ఫలద మరికరిబసవ దేవర పరాకు

సప్తమాశ్వాసము *

జగద్గురు మరికరి బసవరాజ దేశికేంద్ర శివాచార్యులు

గీ. పండితారాధ్య వంశసంభవుని జూచి
హస్తమస్తక సంయోగ మాచరించి
కడుముదంబున పట్టంబు గట్టి గురుడు
సురుచిరంబైన ముద్రటుంగరమొసంగి ౧

కం. మరికరిబసవేశ్వరుడని
కరముసుమగ పేరుబెట్టి ఘనగురుడపుడున్
పరమానంద మనీషను
పురహరుసంబైక్యమయ్యె బుధజనులలరన్ ౨

సీ. వసుధలో మరికరిబసవేశ్వరస్వామి
ధర్మగురుడని యెంచి దశనాకి
ముత్తరదేశమందుండిన భక్తులు
వసుధరితమైనట్టి వజ్రభరిత

---

* పుల్లకవి పండితారాధ్య చరిత్ర ఏడవ అశ్వాసమును జగద్గురు ఇమ్మడి కరిబసవ దేశకేంద్ర స్వాముల చరిత్ర పూర్తి జేయబడియున్నది. అప్పిన్ని కవి రచనలో ఏడవ అశ్వాసమున జగద్గురు మరి కరిబసవరాజ దేశికేంద్రుల చరిత్రను చెప్పబడినది. ఆ భాగము ఇప్పటనుండి ప్రారంభింపబడినది.

భూషణంబులు కొన్ని భూరిదుహాలముల్
గొనుచు వారందరు సయ్యలూరు
మఠములో శివయోగ మానసాంభోజుడై
యుండిన శ్రీ స్వామి దండచేరి
పుష్పఫలములు భూషణలో పొంకమైన
అంబరములాది కానుకలర్పించి వారు
అవనిపైదను సాష్టాంగ మాచరించి
కొన్నిరోజులు వశియించి గురునిగాంచి ౩

కం. శలవిమ్మని ప్రార్థించిన
ఫలములు మంత్రాక్షతములు బహువేడుకతో
శలవుగ నొసగుచుదీవెన
చెలిమితో గావించి శలవుయిచ్చినవారున్ ౪

కం. తమదేశమునకు బోయిన
సమయంబున గురువరుండు సంతోషముతో
రమణీయమైన ముహూర్తము వెదకుచు
నొకదినమునందు నిశ్చలమతితోన్ ౫

సీ. మఠమధికారితో మనసేనతో గూడ
భూరివిభవంబుతో పూర్వదేశ
సంచారమునకుగా సన్నాహ మొనరింపు
డనిన హసాదంచు నాత్మనెంచి

గురుడానతిచ్చిన మరునాడె యానంబు
సిద్ధంబుగావించి శిష్యకోటి
పిలుపించు సంతలోపల సైన్యయుతముగా
పాత్రపాళ్యము రాజు భక్తితోడ
వచ్చి సాష్టాంగముగ పాదవనజములకు
మ్రొక్కి కరములుముకుళించి ముదమునను
మాపురంబున కరుదెంచి మద్గృహంబు
పావనముచేసి రక్షించు భక్తవరద

కం. అని యీవిధమున గురునిన్
ఘనముగ ప్రార్థించి రాజు కడువినయముతోన్
కొనియాడుచు దోడ్కొనిచని
తనపురముంజేర్చి దివ్యధామమునందున్

గీ. పాదపూజలు జరిపించి భక్తిమించి
పెక్కు బహుమతులొసరించి మొక్కపైన
పాదరాజికెలపించి పరమగురుని
సాగనంపెను యారాజు సంభ్రమమున

కం. అంతట ఆ పురమునకున్
చెంతననున్నట్టి గ్రామజనముల భక్తిన్
యెంతొ వేడుకతోడన్
వంతులతో పాదరాజికొల్పించుటయున్

గీ. పళ్లెరముల మంచి ఫలములున్మొదలు
భక్తితోడ తెచ్చి పరమగురుని
సముఖమందు నునిచి సాష్టాంగమొనరించి
భక్తజనులు గురుని బంపిరపుడు ౧౦

కం. మరికరిబసవేశ్వరుడు౯
పరివారముతోడ వెడలి బహుబిరుదులతొ
నరుగుచు పథికులొనర్చిన
పరిచర్యల కాత్మనలరి పటువిభవముతో౯ ౧౧

కం. కంగొంది దేశమునకున్
అంగజహరతుల్యమూర్తి౯ యందలమెంటన్
మంగళవాద్యములాదిగ
యంగములుప్పొంగ భేరికాహళరవముల్ ౧౨

కం. మ్రోయగ వినికని వెంకట
నాయుడు మిట్టాధికారి నాలక్ష్యంబున్
చేయక యీ విభవముతో
నాయమట౯ బోవుటేమొ నాకద్భుతమై ౧౩

సీ. తోచుచున్నదటంచు దురితాత్ముడావేళ
కోపహృదయుండగుచు కొంతమంది
భటులరప్పించి పటువేగమున మీరు
పోయి పల్లకిలోన పోవువార

ఎవ్వరో తెలుసుకొని యాక్షణంబున వారి
నిల్పిరమ్మని చెప్ప నీతిమాని
నాయని భటులెల్ల నమ్మహాత్ముని చేరి
మీరు పోకూడదని మేరచేసి

గీ. మాకుదొరయైన వెంకటమహివిభుండు
శెలవుయిచ్చినమేరకు నిలిపినాము
మీరుచెప్పిన సంగతుల్ మేము పోయి
ప్రభువు కెరుగింతుమనివారు బల్కిరపుడు ౧౪

కం. ఆమనుజుల కని శిష్యులు
శ్రీమన్నిడిమామిడి రవి పీఠాధిపులై
యీమహికిం గురువరులీ
స్వాములవారనుచు దేశసంచారంబున్ ౧౫

కం. చేతురటంచని చెప్పిన
భీతితో వారపుడెపోయి వెంకటపతితో
ఖ్యాతిగ భూతలమునకున్
ఆతతముగ గురువటంచు వందురుబలుకన్ ౧౬

కం. వినియా వెంకటనాయుడు
తనుతానై యూరకుండె తదనంతరమున్
అనఘాత్ముడు గురువరుడొక
వనమునకుంబోయి రెండువారములుండెన్ ౧౭

సీ. పిమ్మట యీవార్త పెద్దకొళాలము
శెట్టి వరగప్పకు చెప్పి పనుప
గొబ్బున జనుదెంచి గురునిపాదములకు
సాష్టాంగముగ మ్రొక్కి సత్వరముగ
సన్నుదుల్ గైకొని సర్కారుకును
పోయి ఫిర్యాదిచేశి దుర్మార్గుడైన
వెంకటాహ్వాయునకు వేయివరహాలును
జుల్మాన వేయించి పేర్మిగాంచి
గీ. తక్షణంబున తహశీలుదార్డకపుడు
హుకుముచూపిన జనుదెంచి ప్రకటముగను
సకలవిభవంబుతోడను స్వామివార్ని
అందలముతోడ యుత్సవమాచరించి ౧౮

వ. ఇవ్విధంబున తహశీలుదార్డవారు శ్రీ స్వాముల వారిని వెంకటనాయని దేశంబువరకు సాగనంపించి శెలవుగైకొన్న సమయంబున ౧౯

కం. గురురాయ పట్టభద్రుడు
శరణాగతులుండు దేశసంచారములో
విరివిగ పూజలు గైకొని
మరిమరి చని గుయ్యలూరు మఠమున్‌చేరెన్ ౨౦

గీ. ఆమఠమునందున తోషితాత్ముడగుచు
శివరహస్యంబులెల్లను శిష్యులకును

బోధశేయుచు వారిచే పూజ్యులగుచు
మాససంవత్సరములుండె మహిమగుడుదు ౨౧

వ. అట్టి సమయంబున

గీ. అతులితంబైన పండితారాధ్య వంశ
క్షీరవారాశి చంద్రుని భర్తలెదుట
హస్తమస్తక సంయోగమాచరించి
ఘనతమీరంగ పట్టంబుగట్టిరపుడు ౨౨

వ. శిఖాముద్ర మొదలైన సకల దీక్షావిధులొసంగె
తదనంతరంబునా

కం. పరమప్రీతిగ యిమ్మడి
కరిబసవ స్వాములనుచు ఘనగురుడనుచున్
మురిపెముగ పేరుబెట్టెను
శరణాగతరక్షకుండు సంతోషముతోన్ ౨౩

గీ. భాసురంబుగ మరికరిబసవ గురుడు
రమ్యమైనట్టి యొకవాసరంబునందు
సకలభక్తులు చూడంగ ప్రకటముగను
శివుని చేరెను యానందశీలుడగుచు ౨౪

కం. కరఖడ్గ దక్షఖండన
శరణాగత దీనరక్ష శత్రుశిక్షణ దీక్ష

సురరాజార్చిత చరణా
ఖరకరజితకాంతికాయ ఘనబుధిగేయా ౨౫

చ. కరుణసముద్రప్రకాశ సురేంద్రసుతామరరక్ష మహేశసుతా
సురుచిరచంద్ర యశోదిత చారుమనీష విశేషరత్నాభరణా
సురరిపుభంజన సుందరవిగ్రహ కోటిప్రభాకర ధామనిధీ
సరసిజలోచన చంద్రనిభానన సద్గుణభూషణ సత్యవరా ౨౬

గద్య. శ్రీ వీరభద్ర కరుణామృతరస సంపూరిత కవితా లతా సముత్ఫుల్ల వచోవల్లరీమతల్లజ సముల్లసత్ పుల్లకవి ప్రణీతంబైన పండితారాధ్య చరిత్రంబను మహాప్రబంధంబునందు యిమ్మడి కరిబసవ దేశికేంద్ర స్వాములవారు నిజగురూపదేశంబున దేశ సంచారంబు వెడలుటయు, కాళహస్తి కాంచీపుర్యాది దేశసంచారంబు శేయుటయు, చిరుతని పర్వతారోహణంబును, చంగల్వరాయని దర్శించుటయు, సజ్జనకుల నిగ్రహానుగ్రహంబును, నిజోష్ట్ర పున జీవనంబును, కుమారవీరభద్ర-భద్రకాళీ విగ్రహంబుల నిర్మాణంబును, వారలకు వివాహోత్సవంబులును, గుయలూరు మఠమందు నిలుపుటయు, మరికరిబసవ స్వాములకు పట్టాభిషేకంబును, యిమ్మడి కరిబసవ స్వాములవారు గుయలూరు ఆశ్రమంబున లింగైక్యంబగుటయు, మరికరిబసవ స్వాములవారు దేశసంచారంబు శేయుటయు, వారు కొన్ని దేశంబులందు మహిమలు చూపుటయు, యిమ్మడి కరిబసవ స్వాములవారికి పట్టంబు గట్టుటయునను కథలుంగల సప్తమాశ్వాసము. ౨౭

అష్టమాశ్వాసము *

జగద్గురు యిమ్మడి కరిబసవేంద్ర మహాస్వాముల ప్రభావములు

కం. శ్రీకంఠ వరతనూజా
పాకారిప్రముఖ వినుత భాస్కర తేజా
రాకేందు రుచిర కీర్తీ
ప్రాకట రణరంగవర్తి భాసుర మూర్తీ ౧

సీ. యిమ్మడి కరిబసవేశ్వర స్వామియు
పట్టాభిషిక్తుడై పరమనియత
తపమాచరించుచు తత్వమార్గానంద
మానసాంభోజుడై మహిమవెలయు
యింద్రియ జైత్రుడై యిలమీద మిక్కిలి
సద్గురుండని జనుల్ సన్నుతింప
ఘనభక్తి సత్క్రియ గలిగి యెల్లప్పుడు
పూర్వ గురువులయందు బుద్ధిచేర్చి

గీ. నిత్యకృత్యంబులన్నియు నేమముగను
దీర్చి కొలువునకేతెంచి దివ్యమైన

---

* అష్టమాశ్వాసము సంపూర్ణముగా అప్పప్ప కవి ప్రణీతము.

కనకసింహాసనంబుపై జనులు చూడ
కొలువుదీర్చును యమ్మహా గురువరుండు ౨

కం. యీలాగున శిష్యాదుల
చాలా పాలనముజేసి సంతోషముచే
భూలోకంబున భక్తుల
శీలాశీలంబులెరుగి శిక్షించు తగన్ ३

వ. యివ్విధంబున ఆచార వ్యవహారంబుల దక్షుండై దురాచారులైన భక్తులకు నపరాధంబులు విధించుచు న్యాయ పరిశీలన సేయుచున్న సమయంబున ४

కం. యొకవాసరము నిశీథిని
యకలంక గుణాభిరాము డాగురుడెలమిన్
సుకరంబుగ నిద్రించిన
సకలము దెల్పెదనటంచు స్వప్నములోనన్ ౫

గీ. దేవదేవుండు జనుదెంచి దివ్యమైన
రూపమున నిల్చి యిట్లను ఋషివరేణ్య
సంగతులు కొన్ని వినుపింతు చక్కగాను
వినుడటంచును చెప్పియయ్యనఘమూర్తి ౬

శా. శ్రీశైలంబున పట్టమైన గురుడున్ శ్రీచంద్రగుండాఖ్యుడీ
దేశాభాగములందు కీర్తివెలయన్ దేదీప్యమానంబుగా

దోశిల్ జాచిన నారికేళ ద్రుమముఁ తోరంబుగా పంపుచుఁ
భాశిల్లఁ ఫలభిక్షబెట్టి చనియెఁ ధర్మాత్ముఁడు చూడగాఁ ౭

—గుయ్యలూరు సంస్థాన మఠ జీర్ణోద్ధారము—

సీ. అట్టి మహిమలు పెక్కులవనిలోపల చూపి
చంద్రగుండస్వామి సత్యమూర్తిఁ
దక్షిణాశకువారు దయచేశినప్పుడు
కుంభిని తిలకమీ గుయ్యలూరి
కసతి చూరంబులో ఘనముగా మఠమును
నిర్మించి యందులో నేమముగను
పట్టపట్టమువారు బహుకాలమీగీతి
శివయోగ సామ్రాజ్య శీలురగుచు

గీ. మఠము పెంపును సేయక మానుకొనిరి
యేమి కొదువాయెనోగాని యెఱుగరాదు
అందులోపల మరికొందరాశ్రమమున
సిద్ధిబొందిరి వారేమి సేయరైరి ౮

కం. యేలాగైనను నీవుఁ
వాలాయము మఠముజుట్టు వస్త్రమొసఁగఁ
కాలానుసారమునకుఁ
మేలగునని యాజ్ఞనిచ్చి మింటికి జనియెఁ ౯

వ. అట్టి సమయంబున ౧౦

గీ. మేలుకొనియుండు నంతలో మిహిరకిరణు
డుద్భవించిన వీక్షించి యుత్సహించి
స్నానమొనరించి శివపూజ జరిపిలేచి
అతిరయంబున కొల్వు కూటంబు చేరి ౧౧

గీ. వాశిమీరంగ విరుపాక్ష దేశికేంద్రు
డాదిగురుడును స్వప్నమందవతరించి
మోదమున బల్కు వాక్యముల్వేద శ్రుతుల
తెరగు భావించి భక్తులకెరుకజేసి ౧౨

సీ. ప్రస్తరభేదుల బలయులన్ రప్పించి
కొంతపైకము వారికొసగి గురుడు
చతుర్దిక్కులందును చోరులున్ జొరకుండ
కోటగట్టించి యా కోటద్వార
స్థలమును దృఢముగా తలుపులు బెట్టించి
ఆలోన మధ్యభాగంబునందు
ఆర్యగురు నిక్షేప మరసియచ్చోటను
బురుజును గట్టించి విరవిగాను

గీ. స్వార్జితంబైన విత్తమాస్థలములోన
లక్షలకు మీర భండారమక్షయంబు
గలుగవలెనంచు గావించి ఘనతమించి
ఖ్యాతిగాంచెను శ్రీస్వామి భూతలమున ౧౩

వ. అదియునుంగాక ౧౪

సీ. వెంటతోడుగబల్కు గంభీరభద్రునకుం
దేవళము గట్టించి దివ్యమైన
కనకకిరీటంబు కర్ణకుండలములు
ఘనమైన వజ్రాంగి కటకములను
కోరమీసంబులు గొప్పగా నిర్మించి
శృంగార మొనరించి శుభముహూర్త
మందు ప్రతిష్ఠించి పొందుగా స్వామికి
నర్చన ధూపదీపంబులచట

గీ. నేమముగ జరుపమని శిష్యు నిర్ణయించి
ఆర్యగురువుల గద్దిగ లచ్చటచట
శిథిలమైనవి గట్టించి శిఖరములను
పక్కజేయించి గురుమూర్తి సంతసించె ౧౫

కం. మనుజులకు తోచకుండగ
తనరసుచు రహస్యమైన ధామంబెలమిన్
మనసున నిడి కట్టించెను
ఘనగురుమహిమాతిశయము గానంబునను ౧౬

సీ. యిన్నటి కరిబసవేశ్వర స్వాములు
కొల్చితనామముల్ [illegible]

నిర్మించి పిమ్మట పేర్మితోపల్లముల్
మెరికె భూములు పెక్కు సరసముగను
స్థిరపరచి దవసంబు శ్రీస్వామి మఠమునకు
ఆచంద్రతారార్కమగుటవరకు
జరిగినట్లుగ స్థితులు సంపాదనము జేసి
శివయోగ సామ్రాజ్య శీలుడగుచు

గీ. కొంతకాలము గడచిన గురువరుండు
సంతసంబున దేశ సంచారమునకు
ఆత్మలోపలసంకల్ప మాచరించి
సకల పరివారములకెల్ల ప్రకటపరచి ౧౩

కం. ధరణీపతులర్పించిన
బిరుదులు పల్లక్కి గొడుగు భేరీఢంకా
సురటీలు చామరంబులు
పరివారము తోడవెడలి భద్రాత్మకుడున్ ౧౪

—బంగారునాయుని పాళ్యాధిపుడైన రామలింగప్ప నాయుని సన్మానము—

సీ. ప్రాగ్దేశమందును బహుమంది శిష్యులు
గురువుల పూజించి పరమభక్తి
పాదకాణికలిచ్చి పంపించినంతలో
బంగారునాయుని పాళ్యమునకు

అధిపుడు రామలింగప్ప నాయుడు విని
సైన్యసమేతుడై స్వామికడకు
జనుదెంచి సాష్టాంగమొనరించి దోట్కొని
పోయి పూజలుజేసి పొంకమైన

గీ. అశ్వములు కొన్ని భూషణాంబరములు
సమర్పణము సేయ గురుడుయాశీర్వదించి
ఫలము మంత్రాక్షత లొసంగి ప్రభువుతోడ
పోయివచ్చెదమనిజెప్పి పోవునపుడు ౧౯

—ఘట్టు రామభూపాలకృత సన్మానము —

చ. బలియుడు ఘట్టు రామజనపాలుడు సేనలు వెంటగొల్వగా
ఫలములు పుష్పహారములు భక్తితొగైకొని వచ్చి స్వామికిన్
యిలతలసొగి మ్రొక్కుచును యచ్చటనుండి సవారి యూరికిన్
శలవుమొసంగుమంచనిన సంభ్రమమొప్పగ రాజువెంబడిన్ ౨౦

వ. పోవుచున్న సమయంబున ౨౧

కం. పురవీధులయుత్సవమున
గురునిఁ దోట్కొనుచు పోయి గొప్ప నగరులో
పరమప్రీతిగ నిల్పుచు
కరమరుదుగ గురునకొసగె కనకాంబరముల్ ౨౨

వ. ఇట్లనేక వస్త్రభూషణంబులొసంగి ఆడంబరంబున

మహోత్సవంబుతో సాగనంపించిన శ్రీవారు పరివార సమేతంబుగ
ననేక పర్వతారణ్యంబులు గడచిపోవుచున్న సమయంబున — ౨౩

—పుంగనూరు శంకరరాజకృత సన్మానము—

సీ. సుపుతరోన్నతమైన కోటకొత్తళములు
పురుహూత పురిగేరు పుంగనూరు
అభ్రచుంబన గోపురాగ్రభాగద్యుతుల్
పురుహూత పురిదూరు పుంగనూరు
మణిమయోజ్వలమైన మందిరంబల శీవి
పురుహూత పురితీరు పుంగనూరు
శశికాంత మణిభర్మ సౌధవాటంబులు
పురహూత పురిమీరు పుంగనూరు

గీ. అట్టి పుంగనూరికధిపతి శంకర రాజ
శేఖరుండు రయమున జనుదెంచి
సత్య గురుని పాద జలజములకు
మ్రొక్కి యిట్టులనియెను ముదముతోడ — ౨౪

కం. కరుణా సాగర మాపుర
వరమునకరుదెంచి భక్తవత్సల మమ్ముఁ
పరిణామ పూర్వకంబుగ
స్థిరముగ యాశీర్వదించి సిరులిమ్మనుచున్ — ౨౫

కం. ఈ విధమున ప్రార్థించుచు
పావనుడా గురునితోడ భూపతి పేర్వ౯
ఆవన భూముల దాటుచు
పావనమగు పుంగనూరు పట్టణమునకు౯ ౨౬

కం. చనిచని పురవీధులలో
ఘనముగ యుత్సవముజేసి కరుణాకరుని౯
తననగరి మధ్య భవనము
నసమాత్ముని డించి రాజు యానందముతో౯ ౨౭

సీ. నిత్యంబు శివపూజ నేమముగ జరిపించి
తీర్థప్రసాదముల్ తీసికొనుచు
నుండగా రాజేంద్రు డొకనాడు గురునితో
మూడుమాసములకు ముందుగాను
కలిగియుండిన రాజకార్యంబు తనకును
ప్రతికూలమైనవని భక్తితోడ
మనవిజేసిన నీకు అనుమానమెందుకు
యెల్లుండి శుభవార్త యెరుగగలవు

గీ. వసుమతీశ్వర యోచించ వలదటంచు
పలుకు గురుమూర్తి వాక్యముల్ భావమందు
చేర్చి యారాజు సంతోష చిత్తుడగుచు
అతిశయంబుగ దాసోహమాచరించి ౨౮

వ. ఇట్లున్న సమయంబున ౨౯

కం. శ్రీగురు నాథుడు జెప్పిన
బాగున యూవాసరమున లక్ష్మీకరమై
బాగగు వార్తయు వచ్చిన
యోగము విని ధరణీవిభుడు యుల్లాసముతోఁ 30

కం. సామజమును యుష్ట్రంబును
హేమసుభూషణము రత్నమిష్టాన్నములుఁ
స్వాములకర్పణజేయుచు
భూమీస్థలిసాగి మ్రొక్కె భూవిభునపుడుఁ 31

సీ. తనదేశమునుండు ధనికులరప్పించి
భయనయోక్తులచేత పార్థివుండు
ఘనతమీరగ పాదకాణికెలిప్పించి
సకలవైభవముతో సాగనంపి
రంతట శ్రీగురుండాదేశమునకును
చేరిన గ్రామాలు సంచరించి
భక్తులర్పించిన బహుమతుల్ గైకొని
సేలము జిల్లాకు చక్కగాను

— ధర్మపురి యెలమరెడ్లు సన్మానించుట —

గీ. తాపసేంద్రుడు తాల్లూకు ధర్మపురము
పోలముజొచ్చిన యచ్చోట యలమరెడ్లు

వాసిమీరంగ వెయ్యిండ్ల వారువచ్చి
శిష్యులై మీరు పూజల చేతుమనుచు

కం. ధరపై సాష్టాంగముగా
శిరములు సోకంగ మ్రొక్కి శ్రీగురునాథా
శరణాగతులగు మమ్ముఁ
పరిపాలన సేయుమూర్తి పావనకీర్తీ

సీ. అనివారు శివపూజ కనుకూలమైనట్టి
మందిరంబునడింతి మంచిమంచి
ఫలములు చక్కెర పాలాదిగాగల్గు
సకలపదార్థముల్ స్వామి కడకు
పంపి గురునాథుని పరివారములు నిల్పి
కాంచన రత్న సంఘటితమైన
భూషణంబులతోడ భూరి దుకూలముల్
కానుకలర్పించి కౌతుకమున

గీ. యుత్సవంబులు గావించియొక్కనాడు
సాగనంపిన సంతోష స్వాంతుడగుచు
పోవుమార్గంబులో మహా భూధరంబు
నందుగల పంచతీర్థంబులందు గురుడు

—పంచతీర్థ స్థలమును దర్శించుట—

వ. తదనంతరంబున

గీ. స్నానమొనరించి కావివస్త్రములు దాల్చి
శ్రీకరంబుగ శివపూజ జేసి వెడలి
పాదుకలు మెట్టుకొని స్వామి భవనమునకు
పోవునప్పుడు గురుమూర్తి పొంతకరిగి ౩౬

కం. దేవుని యర్చకులనిరీ
కోవెల లోపలికి పావుకోళ్ళతొ నీవున్
పోవలదంచును నడ్డము
గావించిన వారి జూచి ఘనగురుడనియెన్ ౩౭

సీ. పూర్వకాలంబున బుధగురుండొకనాడు
గరళకంఠేశుని గాంచుటకును
పోవుచునుండగా పోగూడదని ద్విజుల్
గుజగుజలాడుచు గుంపుగూడి
అడ్డగించిన స్వామికభిషేకమును దెచ్చు
యేనుగజచ్చుట యెరుగరేమో
అనిన యాయర్చకులామాటలెందుకు
విడువమని జెప్పిన విధముదెలిసి

గీ. ఆర్యగురువుల ధ్యానించునంతలోన
అడ్డగించిన వారికి దొడ్డగాను
కడుపు శూలలు బుట్టిన ఘాసిజెంది
గురుని దోడ్కొని పోయిరా కోవెలకును ౩౮

వ. అట్టి సమయంబున ౩౯

కం. అభవునకా గురువర్యుం
డభిషేకము మంగళార్తుఁ లర్చరతతిలో
శుభకరముగ సేయించిన
విభవంబును పొగడ వశమె విబుధులకైనన్ ౪౦

—కూతండ్లపల్లె తిమ్మశెట్టి గద్దతేరు నిర్మించుటకు భక్తిమీర కానుకలిచ్చుట—

సీ. తరువాత గురుమూర్తి తద్దేశమునసుండు
కూతండ్ల పల్లెయను గొప్పగ్రామ
మనుచు పల్లకితోడ మార్గంబు బట్టిన
తెనుగు సజ్జనులందు తిమ్మసెట్టి
జనుదెంచి స్వామికి సాష్టాంగ మొనరించి
ఫలములర్పణజేసి భక్తితోడ
నొకభవనమున దించి సకలపదార్థముల్
పంపించి యచ్చోట భాసురముగ

గీ. గురుని శివపూజ చేయించి విరివిగాను
కనకమణి భూషణంబులు కాన్కలొసగి
తనకు గల బాంధవులచేత ఘనముగాను
పాదకాణికెలిప్పించె భక్తిమీర ౪౧

కం. మ్రొక్కిన శ్రీగురు నాథుడు
మక్కువతో ఫలచయంబు మంత్రాక్షతలున్

చక్కఁగ యాశీర్వచనము
మక్కువతో జేసి యతనికిట్లని పలికెన్ ౪౨

సీ. పూర్వంబు గుయలూరి భూరిమఠమున వీర
భద్రునికచ్చోట భాసురముగ
యిమ్మడి కరిబసవేశ్వర స్వాములు
పుష్పరథమును శాస్త్రపూర్వకముగ
చేయించిన రథంబు శిథిలమైపోయిన
రమణీయమగు గద్దరథము సేయు
సంకల్ప మొనరించి సంవత్సరంబాయ
దానికి తగినన్ని దారవులును

గీ. మఠము వద్దకు సాగించి మన్మనీష
కామ్యమును దీర్చుమనిన యాఘనుడు నవ్వి
శాశ్వతంబైన దారవుల్ శకటములకు
మెత్తి పంపించె స్వాముల చిత్తమలర ౪౩

ఉ. అప్పటనుండి పెళ్ళసమయంబున విప్రులు యాచకార్థమై
వచ్చిన వారలందరికి వాసిగ దానము జేసి ముత్యపున్
కుచ్చులనందలంబునను గూర్చొని సేనలు చుట్టుగొల్వగా
వచ్చిరి గుయ్యలూరి మఠవాసులు సంతసమంది చూడగాన్ ౪౪

సీ. మహనీయమూర్తి యా మఠముప్రవేశించి
భక్తులపిలిచించిన పైకమెల్ల

బొక్క సంబునవించి భక్తిచే దాసోహ
మొనరించగాను తక్షణమున
రథకారులను వేగ రప్పించి వారికి
కొంతపైకంబిచ్చి గురువరుండు
రమ్యంబుగా గడ్డ రథమును జేయించి
ప్రస్థర చక్రముల్ భద్రముగను

—గడ్డ తేరునకు శాంతి హోమాద్యుత్సవంబులు గావించుట—

గీ. తేరు యిరుసుల చేయించి దివ్యమైన
శాంతిహోమంబు గావించి చక్కగాను
అతులితంబైన శృంగార మాచరించి
మాఘశుక్ల పూర్ణిమ మడుగుతేరు ౪౫

వ. అట్టి రథంబున భద్రకాళీ వీరభద్రులను జేర్చి తేరు
నడిపించు సమయంబున ౪౬

గీ. ఆ రథమువెంట శ్రీగురుండండలమున
యుత్సవముతోడ పోవగాయువిజనులు
సంతోషయుక్తులై సాహసమున
రథము నడిపించిరచ్చోట ప్రథితముగను ౪౭

కం. మరునాడుత్సాహంబున
పరిపూర్తిగ నాజ్య భక్ష్య పాయసములతో

గీ. స్నానమొనరించి కావివస్త్రములు దాల్చి
శ్రీకరంబుగ శివపూజ జేసి వెడలి
పాదుకలు మెట్టుకొని స్వామి భవనమునకు
బోవునప్పుడు గురుమూర్తి పొంతకరిగి ౨౮

కం. దేవుని యర్చకులనిరీ
కోవెల లోపలికి పావుకోళ్ళతొ నీవున్
పోవలదంచును నడ్డము
గావించిన వారి జూచి ఘనసంయమియే ౨౯

సీ. పూర్వకాలంబున బుధగురుండొకనాడు
గరళకంఠేశుని గాంచుటకును
పోవుచునుండగా పోగూడదని ద్విజుల్
గుజగుజలాడుచు గుంపుగూడి
అడ్డగించిన స్వామికభిషేకమును దెచ్చు
యేనుగజచ్చుట యెరుగరేమో
అనిన యాయర్చకులామాటలెందుకు
విడువమని జెప్పిన విధముదెలిసి

గీ. ఆర్యగురువుల ధ్యానించునంతలోన
అడ్డగించిన వారికి దొడ్డగాను
కడుపు శూలలు బుట్టిన ఘాసిజెంది
గురుని దోడ్కొని పోయిరా కోవెలకును ౩౦

వ. అట్టి సమయంబున ౩౯

కం. అభవునకా గురువర్యుం
డభిషేకము మంగళార్తుఁ అర్చకతతితో
శుభకరముగ సేయించిన
విభవంబును పొగడ వశమె విబుధులకైనఁ ౪౦

—కూతండ్లపల్లె తిమ్మశెట్టి గద్దెతేరు నిర్మించుటకు భక్తిమీర కానికెలిచ్చుట—

సీ. తరువాత గురుమూర్తిఁ తద్దేశముననుండు
కూతండ్ల పల్లెయను గొప్పగ్రామ
మనుచు పల్లకితోడ మార్గంబు బట్టిన
తెనుగు సజ్జనులందు తిమ్మసెట్టి
జనుచెంచి స్వామికి సాష్టాంగ మొనరించి
ఫలములర్పణజేసి భక్తితోడ
నొకభవనమున దించి సకలపదార్థముల్
పంపించి యచ్చోట భాసురముగ

గీ. గురుని శివపూజ చేయించి విరివిగాను
కనకమణి భూషణంబులు కాన్కలొసగి
తనకు గల బాంధవులచేత ఘనముగాను
పాదకానికెలిప్పించె భక్తిమీర ౪౧

కం. మ్రొక్కిన శ్రీగురు నాథుఁడు
మక్కువతో ఫలచయంబు మంత్రాక్షతలుఁ

